కావ్యాలంకార సంగ్రహము

నరసభూపాలీయము

రామరాజ భూషణ ప్రణీతము

వ్యాఖ్యాత :

"భాషాప్రవీణ"

డా॥ పోచనపెద్ది వేంకట మురళీకృష్ణ

ఎం. ఏ. ఎం. ఫిల్, పి.హెచ్ డి.

తెలుగు లెక్చరర్

ప్రభుత్వ జూనియర్ కళాశాల

రోహిణీ పబ్లికేషన్స్

మెయిన్‌రోడ్, రాజమండ్రి-1

కావ్యాలంకార సంగ్రహము

(నరసభూపాలీయము)

వ్యాఖ్యాత :

డా॥ శ్రీ పోచనపెద్ది వేంకట మురళీకృష్ణ, ఎం.ఏ., పి.హెచ్.డి

ప్రథమ ముద్రణ : ఏప్రిల్ 1998

మూల్యం : రూ. 65/-

ముద్రణ :

వంశీకృష్ణా ప్రింటర్స్

విజయవాడ - 2.

ప్రకాశకులు :

రోహిణీ పబ్లికేషన్స్

మెయిన్ రోడ్, రాజమండ్రి - 1.

పీఠిక

అలంకార శాస్త్రములకు ప్రయోజనము కలదా? అను సందేహమునకు "కావ్య ఫలములే కావ్యశాస్త్ర ఫలములు" అని విశ్వనాథుడు సమాధానము చెప్పెను. శాస్త్రము ఎరుగనివాడు గుణదోషములను ఏ విధముగా విభజించును? అందునకు రూప భేద విజ్ఞానం కలుగనట్లే శాస్త్రజ్ఞానం లేని వానికి గుణదోషములు తెలియవని దండి చెప్పెను. కావున కావ్యమందలి గుణదోషములను తెలుసుకొనుటకు అలంకార శాస్త్రములు ఆవశ్యకము.

లక్ష్యము ముందుగా ఆవిర్భవించి లక్షణములు తరువాత జనించుట సహజం. కొన్ని సమయములలో లక్షణమును అనుసరించి లక్ష్యములు నిర్మించబడును. లక్ష్య, లక్షణములు పరస్పర సంబంధం కలిగి ఉండును. తెలుగు సాహిత్యంలో ఈ రీతిగనే లక్షణ గ్రంథములు ఆవిర్భవించినవి.

16 వ॥ శ॥ పాలించిన అళియ రామరాజునకు అల్లుడైన నరసరాజునకు అంకితముగా మూర్తి కవి నరసభూపాలీయమును రచించెను. ప్రతాపరుద్రీయము నందు ప్రతాపరుద్రుడు నాయకుడు కాగా నరసభూపాలీయమునందు నరసరాజు నాయకుడు. ఈ విధంగా మూర్తి కవి లక్షణములు ప్రతాపరుద్రీయము నుండి గ్రహించి, లక్ష్యములు స్వతంత్రముగా కల్పించి, అలంకార శాస్త్ర రచనలో స్వతంత్రతను కల్పించెను. ప్రతాపరుద్రీయములోని నాటక ప్రకరణము అనువదించక పోవుటకు గల కారణములు గమనించదగినది.

ఈ లక్షణ గ్రంథమునకు "కావ్యాలంకార సంగ్రహము" అనునది కవిపెట్టిన పేరు కాగా "నరసభూపాలీయము" అనునది లోక వ్యవహార

నామము. సంస్కృతమున విద్యానాథుడు రచించిన "ప్రతాపరుద్ర యశోభూషణమునకు" తగిన నామం ప్రతాపరుద్రీయము. అదే విధంగా తెలుగు సాహిత్యమునందు ఏర్పడినది.

ఈ కవికి రామరాజు భూషణుడు, భట్టు మూర్తి అను నామములు వ్యవహారమున గలవు. రామరాజ భూషణుడు అనునది బిరుద నామము అనియు "భట్టుమూర్తి" అనునది నిజనామమనియు పరిశోధకుల అభిప్రాయము. ఈ అభిప్రాయమునకు వ్యతిరేకంగా రామరాజ భూషణుడు, భట్టుమూర్తి భిన్నకవులు అను అభిప్రాయం ప్రచారమున గలదు. ఈ కవి జన్మస్థలము "భట్టుపల్లె" అను గ్రామం. కృష్ణదేవరాయలు, "ప్రబంధక మువారని" బిరుదు పొందిన వీరి పూర్వీకులకు భట్టుపల్లె దానం చేసిరి. ఈ భట్టుపల్లె బళ్ళారి మండలం పాలమండలమునకు సమీపమున ఉన్నదని కొందరు కడప మండలంలోని పులివెందల తాలూకాలో నున్నదని కొందరు వ్రాసియున్నట్లుగా వీరేశలింగం గారు రచించిరి. మూర్తికవి తండ్రి వేంకట రాయ భూషణుడనియు, రామరాజు భూషణుని తండ్రి సూరపరాజనియు ఆశ్వాశాంత గద్యముల వలన తెలియుచున్నది. ఈ విధముగా ఆశ్వాశాంత గద్యములు భిన్నముగా ఉండుటవలనను, కావ్యాలంకారము, వసుచరిత్ర, హరిశ్చంద్ర నలోపాఖ్యానము"శైలి భిన్నముగా ఉండుటవలన వీరిరువురు భిన్నకవులను అభిప్రాయం ఏర్పడినది."వేంకట రాయ భూషణ" అనునది బిరుద నామమేగాని, వ్యక్తినామము కాదని "వఙ్గూల"వారి అభిప్రాయం. వసుచరిత్ర, హరిశ్చంద్ర నలోపాఖ్యానములు ప్రౌఢ వయస్సున కావ్యాలంకార సంగ్రహము బాల్యమున రచించి యుండ వచ్చునని కొందరి అభిప్రాయం. సమర్థుడైన కవి వస్తువునుబట్టి

శైలి ఎన్నుకొనును. ప్రబంధాదులైన వసుచరిత్ర, హరిశ్చంద్ర నలోపాఖ్యానములకు వాడిన శైలి లక్షణ గ్రంథమైన కావ్యాలంకార సంగ్రహము నకు ఎట్లువాడును.

ఈ మూర్తి కవి అష్టదిగ్గజకవులలో ఒకడనియు,అల్లసాని పెద్దనామాత్యుడు ఈతని గురువనియు "ఆంధ్ర కౌముదీ" వివరణబట్టి తెలియు చున్నది. కాని, చారిత్రిక ఆధారములను పరిశీలించినచో మూర్తి కవి రాయల కాలమునాటి అష్టదిగ్గజ కవులలో ఒకడుగా ఉండుట పొసగదు. రాయల కాలము నాటికి, మూర్తి కవి బాలకవిగా ఉండి, 1541-64 సం॥ నడుమ కాలమున కృష్ణదేవరాయల అల్లుడయిన రామరాజు యొక్క ఆశ్రయమును పొందియుండవచ్చును.

రామరాజు, తిరుమల రాయలయొక్క ఆశ్రయము పొందుటకు పూర్వము మూర్తికవి వారి మేనల్లుడయిన నరసరాజును ఆశ్రయించి "కావ్యాలంకారసంగ్రహము" అంకితమిచ్చెను. నరసరాజు ఆశ్రయమున రామరాజు, తిరుమల రాయల యొక్క ఆశ్రయము, రామరాజుభూషణ బిరుదమును పొందెను మూర్తికవి 1510-1580, మధ్య కాలమున జీవించి యుండవచ్చును.

నరసభూపాలీయమునకు నాయకుడయిన నరసరాజు, రామరాజు, తిరుమలదేవరాయలకు మేనల్లుడు. నరసరాజు మాతామహుడయిన శ్రీరంగరాజునకు, కోనరాజు, తిమ్మరాజు, రామరాజు, తిరుమలరాజు, వేంకటపతి, అను అర్వురుగురు కుమారులు. లక్కమాంబ, జోబమాంబ, కోనమాంబ అను ముగ్గురు కుమార్తెలు గలరు. వారిలో లక్కమాంబ కుమారుడయిన నరసరాజు కావ్యాలంకార సంగ్రహము కృతి పొందెను.

రామరాజు భూషణుని కవితా ప్రతిభను చవిచూడవలయునన్న, వసుచరిత్ర, హరిశ్చంద్రనలోపాఖ్యానములు చదువవలయును. లక్షణ గ్రంథమయినను, నరసభూపాలీయమున అనేక చమత్కారములు ప్రదర్శించెను, మూర్తికవి తనలోని కవితామహిమనుగూర్చి యిట్లు తెలిపెను.

సీ॥ బాణవేగంబును భవభూతి సుకుమార
తయు మాఘుశైత్యంబు దండిసమత
యలమయూరు సువర్ణకళని చోరునియర్థ
సంగ్రహమ్ము మురారి శయ్య నేర్పు
సోమప్రసాదంబు సోమయాజుల నియ
మంబు భాస్కరుని సన్మార్గఘటన
శ్రీనాథుని పద ప్రసిద్ధధారాశుద్ధి
యమరేశ్వరుని సహస్ర ముఖ దృష్టి

తే॥ నీక కల దటుగాన ననేక వదన
సదన సంచార భేదంబునడలుపటిచి
భారతీదేవి నీ జిహ్వాబాదుకొనియె
మూర్తికవిచంద్ర! విఖ్యాత కీర్తి సాంద్ర.

ఇట్టి కవితాత్మ కలిగిన మూర్తికవి కావ్యాలంకార సంగ్రహము ప్రాచీన కాలము నుండి ప్రామాణిక గ్రంథముగా నుండి, ఆధునిక కాలమున పాఠ్యగ్రంథముగా ప్రచారము పొందినది.

బటుప్రోలు సంస్థాన పండితులగు శ్రీ వెల్లాలసదాశివశాస్త్రిగారు ద్వితీయ, తృతీయాశ్వాసములకు వ్యాఖ్యానము రచించిరి. పిదప 1863 సం॥ వి. కృష్ణమాచార్యులు, బి. సీతారామాచార్యులుగారు పరిష్కరించి, లఘుటీకతో ప్రచురించిరి. ఆటు తరువాత వావిళ్ళవారి ప్రోత్సాహముతో బులుసు వేంకటరమణయ్యగారి లఘుటీకతో కావ్యాలంకార సంగ్రహము ప్రచురించబడినది. సన్నిధానము సూర్యనారాయణ శాస్త్రిగారి వ్యాఖ్యానము కావ్యాలంకార సంగ్రహమునకు కరదీపిక. సుదీర్ఘమైన వారి వ్యాఖ్యానము లక్షణగ్రంధములోని లోతులను చూపించినవి.

ఈ వ్యాఖ్యానములలో కొన్ని చరిత్ర పుటలలో చేరిపోగా, మరి కొన్ని గ్రంథాలయముల గ్రంధులమధ్య నలిగి పోవుచున్నవి. అట్టి తరుణములో రోహిణి ప్రచురణ సంస్థ కావ్యాలంకార సంగ్రహమును ప్రచురింపబూవినది, నేటి పాఠకుల సౌకర్యమును, జిజ్ఞాసను దృష్టిలో పెట్టుకొని ఈ వ్యాఖ్యానము రచింపబడినది. పాఠాంతరముల సమస్యను చర్చింపక, సాధుత్వాసాధుత్వ చర్చలు విడిచిపెట్టబడినది. వావిళ్ళవారి ప్రతిని ఆధారగ్రంధముగా స్వీకరించి సరళ గ్రాంధికములో, సరళ భావనతో వ్యాఖ్య అందించ ప్రయత్నించితిని. కొన్ని పట్టికలను ప్రాచీన వ్యాఖ్యాతల నుండి గ్రహించి పాఠకుల సౌలభ్యమునకై అనుబంధముగా చేర్చబడినవి, ఈ వ్యాఖ్యలోని లోపములు సహృదయులు సౌహృదయముతో మన్నించ ప్రార్థన.

"మహో వావిశ్వ సంస్థ" ఆవిర్భవించినది అనునట్లుగా రోహిణి ప్రచురణ సంస్థ ప్రాచీన ఆధునిక సాహిత్య గ్రంధములను ప్రచురింప బూనినది. అధినేత శ్రీ॥ పైల అప్పారావుగారు ఈ వ్యాఖ్యాన రచనకు ప్రోత్సహించి అవకాశము కల్పించినందులకు సర్వదా కృతజ్ఞుడను.

ఈ ప్రథమ ప్రసూనమును మాతృశ్రీచరణారవిందములకు సమర్పించుకొనుచు

మీ

బుధజన విధేయుడు

మురళీకృష్ణ

రాజమహేంద్ర

25-3-1998

విషయానుక్రమణిక

ప్రథమాశ్వాసము

ద్వితీయాశ్వాసము

తృతీయాశ్వాసము

చతుర్థాశ్వాసము

పంచమాశ్వాసము

శ్రీ ర స్తు

కావ్యాలంకార సంగ్రహము

నరసభూపాలీయము

గ్రంథాదికృత్యములు

శా. శ్రీలీలావతి దా నరోమణి సభాసింహాసనత్కౌస్తుభా
వేలాభాప్రతిబింబితాంగియయిన న్వేఱొక్కతం దాల్చినాఁ
హా శేయంచుఁ దలంచునో యనినమందానందుఁడై లక్ష్మినే
వేళం గౌఁగిటఁ జేర్చు శౌరి నరసోర్వీనాథునిం బ్రోచుతన్ 1

సీ. ఏ లేమ కడలిరాచూలి యౌ టెఱిఁగించుఁ
గలితవళీతరంగములరంగు
ఏ మానినీరత్న మిందుసోదరి యౌటఁ
బ్రకటించు మొగముపోలిక తెఱంగు
ఏ తన్వి కందర్పుమాత యౌ టెఱిఁగించుఁ
గరగృహీతాంభోజకాండకలన
ఏ సాధ్వి దనుజారి యిల్లా లవుటఁ దెల్పు
వలి వినీలాబ్జజిన్న యనగరిమ

తే. యట్టిశ్రీదేవి సుకవి వాగమృతదంబు
నఖిలభువనోన్నతము నైన యౌబళేంద్ర
నరసవిభుమందిరం బాత్మశరణ మనుచు
నుండి యే కాలమును బాయకుండుఁగాత. 2

పలుకులకొమ్మనెమ్మొగముఁబార్వణచంద్రునిగాఁదలంచియు
జ్జ్వలనిజభద్ర పీఠజలజంబు నిమీలిత మౌనొ యంచు నే
ర్పలవడ భారతీవనిత నాత్మముఖంబులలోన గొల్పుచుం
జెలఁగువిధాత యోబయనృసింహున కిచ్చుఁ జిరాయురున్న
తుల్ 3

సీ. ఒకటి యక్షరవిలాసోల్లాసమున మించ
నొకటి తాళ ప్రౌఢి నుల్లసిల్ల
నొక్కటి నారికేళోన్నతిఁ దాల్ప నొ
క్కటి గోస్తనీ గుచ్ఛకలనఁ దనర
నొకటి సువృత్త భావోన్మేష మొంద నొ
క్కటి వల్లకీతుంబికలనఁ జెలఁగ
నొకటి భారవిశేషయుక్తిఁ బెంపొంద నొ
క్కటి గిరీశమతానుకారి గాఁగ

తే. నవమసాహిత్యసంగీతరసము లనెడు
గుబ్బపాలిండ్లు దాల్చు పలుకులవెలంది
సరసగుణహారు నోబయనరసధీరు
నవ్యకృతినాయకునిఁగా నొనర్చుఁగాత. 4

శా. గంగం దాల్చిశివుత్తమాంగమున నర్ఘైకోలుగావించిత
ర్థాంగీకారమునం, బురంధ్రి! నిమ్న వామాంగంబునం దాల్పనే
శృంగారోన్నతిఁ జూడు మంచు గిరిజ న్నీర్ష్యావగాబింబిత
స్వాంగానందితఁ జేయుశంభుఁడు నృసింహాధీశ్వరుం బ్రోవుతన్

చ. అరుదుగ వామభాగలలనాకలనాచలనాత్ముఁ డైన యా
హరుగుర్వుఁగాంచి కానునుదదాకృతియాకతినేకదంతుఁడై

కరికరిణీగుణంబులు మొగంబునందాల్చి జగంబు లేలు నాక
తరకరుణాసనాథు గణనాథు మరుద్గణనాథుఁ గొల్చెదన్. 6

సీ. తనయాస్యగహ్వరంబునకు ఖద్యోతజృం
భణము ఖద్యోతజృంభణము గాఁగఁ
దనకరాంభోజాతమున కల గంధమా
దన మొక గంధమాదనము గాఁగఁ
దనశౌర్యహార్యక్షమునకు మైరావణ
స్ఫురణ మైరావణస్ఫురణ గాఁగఁ
దనవాలదంభోళి కెనయు కర్బురగోత్ర
గరిమ కర్బురగోత్రగరిమ గాఁగఁ

తే. వఱలు రామానుజన్మజీవప్రదాన
ధుర్యవర్యాయుధాత మేదురవిరోధి
బలపయోధివిలంఘనప్రబలశక్తి
యోబయనృసింహభూభర్త కొసఁగుఁగాత, 7

సీ. ఎవ్వాఁడు మొదలఁ దా నిలకు భారతి డించెఁ
దగ భగీరథుఁ డభ్రతటినిఁ బోలె
భ్రమరకీటన్యాయభాతి నేకవిరాజు
వాగ్దేవి దానయై వన్నె కెక్కె
వరవృత్తములు మాని వాణి యెవ్వానికై
వలచి నానాశ్లేషములకుఁ జిక్కె
నెవ్వని వాఙ్మాత్ర మినుని ధాత్రికిఁ దెచ్చి
పేర్మితోఁ గరము లర్పించుకొనియె

తే. నట్టి మహిమాధికులఁ గొల్చి యఖిలమునివ
చోఽనుపమశక్తిభృతపురాణార్థవితతు

లసుఁగ దెసఁగను ధ్వన్యాదివ్యంజనమునఁ
గనుఁగొనఁగఁజేయు సద్బుధసత్కవులఁ దలఁచి. 8

సీ. ఏమహాత్ములు గల్గ భూమీశసభలలోఁ
 గవులకు సత్కీర్తివిఖ్యాతి గల్గె
నేకృతార్థులు గల్గ నెల్ల పామరులకు
 గణన మీఱఁ బ్రబంధకములు గల్గె
నేశాస్త్రవిధులు గల్గ నేవేళను రసికుల
 కమితలీలావినోదములు గల్గె
నేప్రవీణులు గల్గ నిల సలంకృతికృతో
 త్తమములకు దోషలక్ష్యములు గల్గె
తే. వేదశాఖలు బుధజనోహితచకిత
విసరదఘశబ్దధరణలాలసమహాబ్జ
లక్ష్మి నిఖిలోపకారధీరాత్ములయిన
సకలకవిభూష్యపాదులకు నంజలి యొనర్తు. 9

వ. ఇవ్విధంబున ప్రారిప్సితగ్రంథనిర్విఘ్నపరిసమాప్తిసంప్ర
దాయావిచ్ఛేద లక్షణ నిబంధనంబుగా నిఖిలాభీష్ట
దేవతా నమస్కారంబును, సుకవిబహూకరణంబును,
కుకవినిరాకరణంబును గావించి, యుదంచితవిరించి
సంచిత ప్రపంచ సంచారభంగ బుధపుంగవ హృదయంగ
మంబును, నిరవధిక రసము జృంభిత కవితాంభోధితరణ
కరణ ప్రవీణోత్కరకరణ పరిణతి తరణి ప్రకాండంబు,
నశేషగుణోపవిశేష నిరవద్యాదిసత్కీర్తి రవి వేచనోచితప్రశం
సితవాఙ్మయమాన ప్రతిభానుబంధంబునగు నొక్క
ప్రబంధంబు రచియింపఁ బూని యున్నసమయంబున. 10

సీ. లలితాకలంకకలాకలాపంబున
            నేరాజు రేరాజు సేవగించు
   భూభారధరణలీలాభిముఖ్యంబున
            నేమేటి తామేటి నెగ్గులాడుఁ
   జతురభాషామనీషావిశేషావాప్తి
            నేభోగి యాభోగి నీసడించు
   శరణాగతనిరాతిధరణాధికసుణాప్తి
            నేశౌరి యాశౌరి నీవు సూపు

తే. నతఁడు రిపురాడఖర్వ గర్వాంధకార
   గంధనిర్గంధనాంభోజబంధుబంధు
   బంధురావార్యశౌర్యధురంధరుండు
   నరసగుణహారుఁ డోబయనరసఘనుఁడు. 11

వ: వెండియుం బ్రచండభుజాదండతాండవమండలాగ్ర ఖండితారాతిమండలుండును, నఖండనవఖండపృథ్వీమండల ధురాభరణపరాభూతఖండపరశుగుండలుండును, నజాండ కరండ విచండేలయశఃపూరకర్పూరహారుండును, నరస్వతీ మనోభండారచౌర్యధౌరంధరుండును, నమరసమయసముజ్జృంభిత జంభారిదోస్స్తంభనమస్తంభితకుంభోళిధారా విదారితమహా భీల శైలాళిపశోలరవ కోలాహల లీలాహాళహాళికానమా రంభ సుభగంభావుక గంభీరనిజయభేరీభయంకర భాంకార సంకరసముత్కీర్ణదిగ్గిటంకుండును, నత్యుగ్రశతగసురక్షోభకర మదోన్మత్తగజోన్నతగజవాజి విక్షోదవిచక్షణాక్షీణ నృహార్యక్షయాక్షవిక్షణీభవదాశుశుక్షణిక్షణనముత్ప్లుతకీలా కరాళ విచ్ఛిన్నాచ్ఛచ్ఛాయాచ్ఛటాపటిమఘుటన చటుల

ప్రతాప వైభవుండును, నుభయరగండ గండభేరుండాది
బిరుదామంద సందీపిత ప్రాభవుండును, నసాధారణ మేధావ
ధీరిత వేధోమేధోవబోధనిర్విరోధమధుర మధురసావధీరణ
సమగ్ర వాగ్గ్రథనధన సుధీజనగృహద్వార నిర్నిద్రభద్ర
వారణ ఘటావికటకటాహతట పతదనూనదానాంభోఝరీ
పరిమళ పరిలబ్ధిలుబ్ధలబ్ధామోదమేదుర భృంగీ తరంగిత
భంగిప్రసంగత ప్రసంగాగీకృత నిరంతర దిగంతర విశ్రాంత
విశ్రాణన జయానకుండును, కుశికసుతకులజలధి జైవాతృ
కుండును, నానావిధఖానాధిక సేనాంబునిధానానుపమానా
హవమానామితామోఘవైఖరీ పరీతబరీదసపాద సప్తాంగ
హరుండును, భోజరాజవంశసంభవుండును, లక్కాంబాగర్భ
పావనుండును, బరమభాగవతసంభావనుండును, నోబభూపాల
పుత్త్రివరుండును, గడిదుర్గస్థాపనాచార్యుండును, సత్యభాషా
హరిశ్చంద్రుండును నగు నృసింహక్షితీంద్రుండొక్కనాఁడు
రుచిరరుచి శుచితావిశేషదూషితోషర్బుధులు బుధులు,
సరస్వతీ ప్రవాహసంతత విహరమాణమహాకవులుకవులు,
లజిహ్మజిహ్వారంగ నృత్యదుత్తుంగ గైర్వాణ వాణీప్రాకృత
శౌరసేన్యపభ్రంశ పైశాచికామాగధులు మాగధులు, నట
నజితమహానటులు నటులు, వరయౌవన సౌందర్యవసతులు
సతులు, నయవినయ సౌజన్యులు రాజన్యు, లవధీరితసుర
రాజమంత్రులు మంత్రులు, ప్రబలబలోద్భటులుభటులు, పురో
హితులు,హితులు, పౌరాణికులు, వైణికులు, గాయకులు, గణి
కులు నాదిగాఁగల నిఖిలనియోగిజనంబులుబలసికొలువమణివ

యాస్థాన మధ్యభద్రాసనంబున సుధర్మాసీనుం డగు శునా
సీరుచందంబున నందంబుగాఁ గొలువుండి యపుడు. 12

సీ. శతలేఖినీపద్యసంధానధౌరేయు
ఘటికాశతగ్రంథకరణధుర్యు
నాశుప్రబంధబంధాభిజ్ఞు నోష్ఠ్యని
రోష్ఠ్యజ్ఞు నచలజిహ్వోక్తినిపుణుఁ
దత్సమభాషావితానజ్ఞు బహుపద్య
సాధిత వ్యస్తాక్షరీధురీణు
నేకసంధోదితశ్లోకభాషాకృత్య
చతురు నోష్ఠ్యనిరోష్ఠ్యసంకరజ్ఞు
తే. సమితయమకాశుధీప్రబంధాంకసింగ
రాజసుతతిమ్మరాజపౌత్త్రు ప్రసిద్ధ
నరసవేంకటరాయభూమణిసుపుత్త్రు
నను బుధవిధేయు శుభమూర్తినామధేయు. 13

క. కనుఁగొని దయామరందము
గనుదమ్ములఁ గ్రమ్మ నుచితగౌరవలీలా
ఘనతరగభీరభావల
ననియె న్నరసింహుఁ డభినవానందముతోన్. 14

సీ. బాణవేగంబును భవభూతిసుకుమార
తయు మాఘుశైత్యంబు దండిసమత
యల మయూరుసువర్ణకలన చోరునియర్థ
సంగ్రహమ్ము మురారిశయ్యానేర్పు
సోముప్రసాదంబు సోమయాజుల నియ
మంబు భాస్కరునిసన్మార్గఘటన

శ్రీసాధునిషద్ప్రసిద్ధధారాశుద్ధి
యమరేశ్వరునిసహస్రముఖదృష్టి
తే. నీక కల దటుగాన ననేకవదన
సదనసంచారఖేదంబు సడలుపఱిచి
భారతీదేవి నీజిహ్వఁ బాదుకొనియె
మూర్తికవిచంద్ర! విఖ్యాతకీర్తిసాంద్ర! 15

ఉ. కావున నీయుదగ్రమతి గౌరవయోగ్యనిరూపణంబుగా
నీ వొనరింపఁబూనిన యనేకమహాకవివాఙ్మయోపకా
రావహమైన కావ్యము మదంకితమై వెలయంగఁ జేయు ము
ర్వీవలయప్రసిద్ధబుధవిస్మయదానధురంధరంబుగన్. 16

వ. అని సబహుమానంబుగా కర్పూరతాంబూల జాంబూనదాంబరాభరణచ్ఛత్రచామరాందోళికాచతురంతయానాగ్రహారాదిప్రదానంబుల బహూకరించుటయు నేను నానంద కందళిత తరంగితాంతరంగుడ నై. 17

సీ. నిజరూపమునకు వన్నియ దెచ్చు వేఱొక్క
బెళుకొందు ధ్వని హీరకళిక లమర
ఛాయాంతరాలక్ష్యసహజతేజములైన
లక్షణవైదూర్యలక్ష లలర
రతులతోఁ దులదూఁగు రమణీయరసవిశే
షము లను గారుత్మతములు మెఱయ
గురుసువర్ణగుణైకగుంభితస్థితిఁ దాల్చు
నాయకనాయకోన్నతులు సెలఁగ
తే. నిల నలంకారనికరంబు లిరవుకొలిపి
కమలభవగేహినీపరిష్కరణకరణ

యోగ్యములుగా నొనర్చిన భాగ్యనిధుల
భామహాదుల ననిశంబు ప్రస్తుతించి. 18

క. వారిప్రసాదమున నలం
కారము ధ్వని లక్షణాధికారరసాలం
కారము నొనర్తు నాంధ్రవ
చోరచనఁ జమత్క్రియాశోభితమతి నై. 19

తే. అసదృశరసప్రధానశబ్దార్థములును
రీతులును వృత్తులను నలంకృతులు గుణము
లాదియగు లక్షణంబుల నలరుఁ గావ్య
సరణి యండ్రు రలంకారసారవిదులు. 20

క. ఈకావ్యలక్షణంబు ల
నేకులు తొల్లింటిపెద్ద లేర్పఱచిన సు
శ్లోకనృపచరితనుతి దీ
ప్తాకలనయు నభినవాంధ్రకవితయు నగుటన్. 21

వ. ఏతత్ప్రబంధబంధురావ్యాజకావ్యాలాప లక్షణకృతక్షణ
ప్రసంగ సంగ్రహణ నిర్వహణకృత్యంబున నిత్యంబు
నత్యంత కృతావసరుండ నై. 22

క. బంధురతరప్రబంధుల
బంధముల కనంతకీర్తిభాగ్యప్రదధౌ
రంధర్యగ్రంథిలము వ
సుంధర ననవద్యరమణసుగుణస్తవముల్. 23

సీ. రామాయణాదిక గ్రంథంబు లనవద్య
నేతృవర్ణనల వన్నియకు నెక్కె

వైశేషికాదినానాశాస్త్రములు శివ
ప్రతిపాదనమున సన్నతి వహించె
సంధ్యాదిమంత్రముల్ శర్వదీశ్వరనామ
జపసాధనత ననశ్వరము లయ్యెఁ
బలుకు లొండొంటికిఁ బ్రాతికూల్యములును బర
బ్రహ్మగోచరము లై ప్రణుతిఁ గాంచె
తే. ననినఁ గావ్యం బమేయనాయకవికస్వ
రస్వరూపనిరూపణభ్రాజి యగుట
వేఱ వివరింప నేల? బంగారమునకుఁ
జెలువు సౌరభ్యలహరి యబ్బుటయ కాదె.

శా. వేదంబుల్ ప్రభుశాసనంబులు; సుహృద్విజ్ఞాపనంబుల్ పురా
ణాదిగ్రంథము; లంగనాజనవిలాసాలాపలీలాసమ
ప్రామాణ్యములౌర కావ్యములు కర్తవ్యోపదేశక్రియా
వాదప్రక్రియ లెన్నఁ గావ్యమహిమల్వర్ణింపఁగా శక్యమే!
మ. పరమజ్ఞానలతాలవాలము జగత్ప్రఖ్యాతివిఖ్యాతసా
గరచంద్రోదయ మిష్టసంఘటనరేఖా దివ్యధేనూత్తమం
బుపకార్పణ్యదశానిశాటసముఖం బుద్వేలనిర్వాణభ
వ్యరసాస్వాదరసాయనం బనినఁ గావ్యం బెన్న సామాన్యమే
క. కావున నేనందిదనుక
నానారసభరిత కావ్య మలరుసు నవర
త్నానేకహారవల్లిక
కైవడి నవనవ్యనాయకభ్రాజిత మై. 27
శా. అనునూహించిమదీయసంఘటితకావ్యాలంక్రియాసంగ్ర
హంబునకుం బై వెలుఁగొందకున్నరవివంశాధీశ్వరుం గొన్పసిం

హానృపాలాగ్రణికిఁ ద్రివర్ణనముచే నాశాంతవిశ్రాంతపా
వనమౌఁ గావున నందు నాయకమహావంశంబు వర్ణించెదన్

-: నాయకవంశవర్ణనము :-

సీ. శ్రీమించు పద్మినీభామామణికి నుండు
నితరసంసారవార్ధికిఁ దరణి
త్రిజగతీసజ్జనశ్రేణికి మిత్త్రుండు
బహుళతమోవనికి విభావసుండు
నమదమందేహదేహములకుఁ దపనుండు
చతురాగమార్థసంతతికి సవిత
సకలచోరపరంపరకు సహస్రకరుండు
వినతలోకవితానమునకు ద్యుమణి
తే. హరిహరవిరించిముఖదేవతానుభావ
ఘనతరస్వర్ణకారు లోకప్రతీయు కాఁగఁ
గరఁగి కూర్చిన యపరంజికడ్డి యనఁగ
సూర్యుఁ డిరవొందుఁ దేజోఽనివార్యుఁ డగుచు. 29

క. అతనికి వైవస్వతమను
వతనికి నిక్ష్వాకునృపతి యతనికిఁ గుక్షి
క్షితిపతి; యతఁడు వికుక్షిం
బ్రతాపఖనిఁ గనియె నతఁడు బాణునిఁ గనియెన్. 30

సీ. అనరణ్యుఁ డతని కాయనఘుఁడు పృథుఁ గాంచెఁ
బృథుఁడు త్రిశంకుధాత్రీంద్రుఁ గనియె
నతనికి ధుంధుమారాభిఖ్యుఁ డతనికి
మాంధాత; యతఁడు సుసంధిఁ గాంచె

నతనికి ధ్రువసంధి యతనికి భరతుఁ డా
ధన్వుఁ డసితుఁ డాతనికి సగరుఁ
డతనికి నసమంజుఁ డతఁ డంశుమంతునిఁ
గనియె దిలీపుఁ డాతనిసుపుత్త్రుఁ

తే. డతండు గాంచె భగీరథు నాత్మజుండె
పావనుని నాతనికిఁ గకుత్స్థుఁ డవనీశుఁ
డతఁడు రఘుఁ గాంచెఁ గనియె నాక్షితితలైక
పతి సునాభాగు నతఁడు నాభాగుఁ గాంచె. 31

చ. అతనికి నంబరీషుఁ డయుతాయువు తత్సుతుఁ డవ్వసుంధరా
పతి గనియె న్మహాత్ము ఋతుపర్ణు నతండును సత్యకాముని
తతబలుఁ గాంచె నాతఁడు సుదాసునిఁ గాంచెఁ దదీయుఁ డస్త్రకుం
దతనికి మూలకుం డతని కాశతసంఖ్యరథుండు వెండియున్

క. ఘనుఁ డతఁ డైలబిలేంద్రునిఁ
గనియెం బృథుధర్మవిభునిఁ గనియె నతఁ డతం
డును విశ్వసహునిఁ గనెం
గనియె న్ఖట్వాంగు నతఁడు గాంభీర్యనిధిన్. 33

సీ. భవ్యుఁ డాతఁడు దీర్ఘబాహునిఁ గనియె నా
తఁడు గాంచె రఘువు నాతనికిఁ గలిగెఁ
బురుషాదుఁ డతనికిఁ బొడమెఁ గల్మాషపా
దుఁడు తత్సుతుఁడు శంఖనుఁడు సుదర్శ
నుఁడు తత్తనూజుఁ డాతఁడు గాంచె నగ్నివ
ర్ణమహీశు నతఁడు శీఘ్రగునిఁ బడసె
నతనికి మరుఁడు తదాత్మజుఁడు ప్రశుశ్రుఁ డా
తని కంబరీషుఁ డాతనికి నహుషుఁ

తే. దతనికి యయాతి నాభాగుఁ డతని కతని
కజుఁడు దశరథుఁ డతనికి నతని కొదవ
రామభద్రుఁడు తద్వంశరత్న మయ్యె
సారిది గలివేళఁ గరికాలచోళవిభుఁడు. 34

సీ. ఏరాజువివిధపుష్పారాధనమున గం
గాధరుతలమీఁది కొంచు మాన
నేరాజుదివ్యాన్నసారార్పణంబున
శితికంఠుమెడ నున్న చేఁదు మాన
నేరాజురత్నోపహారానుభవభూతి
రుద్రుసెమ్ములదండ రోఁత మాన
నేరాజుకాంచనాగారరచనకేళి
భవునకు గిరు లెక్కుపాటు మాన

తే. జలధిదేవేరిఁ గావేరి జనులు సూడ
కుండ నాచ్ఛాదన మొనర్చెనో యతఁడు మెఱయ
సుభయతటములఁ దరుకుడ్య లునిచె నే న్ప
పాలుఁ డతఁ డొప్పుఁ గరికాలచోళవిభుఁడు. 35

చ. అతఁడు మహాదిగంతవిజయం బొనరించి సురాద్రియాలను
న్నతనిజమీనలాంఛన మొనర్చుటకై గిరిరాజుఁ ద్రిప్ప న
ప్రతిమతదీయదోర్యుగభరభ్రమితాచలశృంగసంగతా,మిత
జవరూఢి నేఁడును భ్రమించుఁ దద్గ్రగతిఁ గ్రహావళుల్.

తే. శ్రీలఁ జెలువొందు నాకరికాలచోళ
కుంభినీనాథుకులమున సంభవించె
ఘనఖనిక్షోణి రత్నంబు గలుగురీతి
భోగసౌభాగ్యసురరాజు పోచిరాజు. 37

సీ. తనకీర్తికజరవాహిని యీడుగామికి
నమ్మహానదితోడియమున సాక్షి
తనప్రతాపస్ఫూర్తి కిను వేఁడి సరిగామి
కతనిబింబము మాఁడునదులు సాక్షి
తనధైర్యమహిమకుఁ గనకాద్రి ప్రతిగామి
కచటఁ గాఁపున్న గోత్రాద్రి సాక్షి
తనకాంతికి మృగాంకుఁ డెనగామి కతనితో
సరిపొత్తు మను కర్మసాక్షి సాక్షి
తే. కాఁగ విలసిల్లు నంకుమత్కార్తికర్మ
వరత స్వావ క్షేత్రకీర్తిఁ బొడ్డబంతి యనఁగ
రాజమృగరాజు వైభవరాజరాజు
భూరిసౌందర్యరతిరాజు పోడిరాజు. 38

క. ఆపోడిరాజవంశను
ధాపాలాగ్రమునకుఁ దారాపతి యై
సోపానకుఁ డనుమలక్ష్మీ
చేపాలుఁ దనంతకీర్తిభాస్వజ్జ్వలుఁ డై. 39

సీ. రక్షించినాఁడు హిరణ్యధారావృష్టిఁ
జతురాశ్రిసంఘాతజాతకముల
శిక్షించినాఁడు సుగ్రీవక్షేయవనిధారఁ
బ్రతిపక్షగిరిలక్షపక్షగరిమ
వీక్షించినాఁడు సద్విభవావహవివాహ
నదనంబుఁ గదనంబు నరయఁ గాఁగఁ
బ్రోక్షించినాఁడు సంపూర్ణదయాధార
వితతాకదాతపావృతులమీఁద

తే. నతఁడు రాజన్యమాత్రుఁడె యపరశిఖరి
చరమగహ్వరబంహిష్ఠజరఠతిమిర
పటలపాటనపటుమహోభాస్వరుండు
రాజకుల హేళి తిరుమలరాయమౌళి. 40

క. ఆరాజశిఖామణికిన్
ధీరాత్ములు తనయులైరి తిప్పనిభుఁడు గం
భీరరణాంభోరాశి య
పారకృపామూర్తి వల్లభక్షితిపతియున్. 41

వ. అం దగ్రజుండు. 42

సీ. తనజయధ్వజమారుతములు వైరికిరీట
ఖచితసన్మణిదీపకళికల మలుపఁ
దనశిలీముఖము లుద్ధతవిరోధిశిరోధ
జలజశోణితరసాసవము లానఁ
దనతేజము లరాతిధరణీశమదవతీ
కబరికానిబిడాంధకార మడఁపఁ
దనవాహినీప్రౌఢి దర్పితప్రతికూల
భూమిభృన్మదభేదమునఁ దలిర్ప

తే. రాజ మాంధాత యనఁ బొల్చు రసికలోక
సతతసంరక్షణాస్తోకజాగరూక
నవనవానందహృల్లగ్న నందగోప
బాలకుండైన తిప్పభూపాలకుండు.

తే. అతఁడు రామప్రభునిఁ గానెపూంబయుండు
నోబళేంద్రుని లక్కాంబయుండుఁ గనియె

జలజనయనుండు రుక్మిణీజాంబవతుల
యందుఁ బ్రద్యుమ్నసాంబుల నందినట్లు. 44

క. వారలలోన ధురంధరుఁ
డై రామనృపాలుఁ డమరు నమరపురంధ్రీ
చారుకరగ్రహలీలా
కారణవోరగ్రకుటిలకౌక్షేయకుఁ డై. 46

చ హరిభజనప్రవీణుఁ డగు నాధరణీంద్రుఁ డుబై చమూంబికం
బరిణయమై తనూభవులఁ బ్రాజ్ఞులఁ దిమ్మనృపాలునోబభూ
వరు వరదేంద్రుఁ దిప్పమహీవల్లభుఁ బానమరాజు వేంకటే
శ్వరు నిలఁ జక్రవర్తిసదృశప్రథితాత్ములఁ గాంచెనార్యరక్

చ. అరయఁగ నమ్మహీవరుల కగ్రజుఁడై తగు తిమ్మరాజు ని
ర్భరతరధాటికాతురగపాటసమూర్ఛిత యా ధరాతలా
దరికి నిరామయౌషధవిధానము నిర్జరవైద్య వేఁడఁగా
నరిగెనులీల నద్భుతసముగ్రరజోవ్రజ మేఁగు సింగికిన్. 47

క. ధర నతఁడు రామనృపసో
దరి యగు కొండాంబయందుఁ దనయునిఁ గాంచెన్
నరనుతు నెఱ వేంకటవిభు
హరి నీరియుం దతఁడు గన్న యాకృతి దోఁపన్. 48

సీ. మిత్రిగేహముల నమిత్రిగేహమ్ములఁ
గనకసంఘాత మేఘుఁడు నిల్పె
ధర్మాగమమున సద్ధర్మాగమమున ని
ష్కారణాలోక మేరా జొనర్చె
సద్గ్రహంబున కీర్తిసద్గ్రహంబున మహా
వినమాంబకత్వ మెవిభుఁడు తాల్చెఁ

కృతులయందును బలాన్వితులయందును రాగ
భరితవీక్షణ మెన్నాళులుఁ జూచెఁ

తే. జగతి నే రాజు కువలయోత్సవ మొనర్చు
రాజుగావున నటు స్వీయరక్ష చేతఁ
గౌరి యన్వర్థ మగుచంద్రగుప్తిదుర్గ
మతఁడు విలసిల్లు వేంకటకృష్ణవరుండు. 49

తే. అతఁడు తిమ్మాంబయందుఁ దిమ్మావనీశుఁ
జిన్నతిమ్మప్రభునిఁ గాంచె సీతయందు
రవికులోద్ధారకుం డైన రాఘవుండు
గరిమఁ గుశలవవీరులఁ గన్నకరణి 50

క. ఈ సంతతిఁ దగు తిమ్మ
క్ష్మాసుత్రామునకుఁ గూర్మి సహజన్ముం డనన్
భాసిల్లు నోబనృపతి శు
నాసీరమహీజవితరణగుణాఢ్యుఁడై 51

చ. సరసనఖప్రసూనఘనశాఖలఁ జెంది పచోమరందమా
ధురిఁ జెలువొందికీర్తియుతతోరపువాసనఁ బొందిసొంపునం
బరఁగు దళంబులం బ్రబలి పండితకీరపరంపరాఫల
స్ఫురణ మొసంగు నోబనృపపుంగవుఁ డాశ్రితపారిజాతమై

ఉ. భూనుతశౌర్యుఁడోబనృపపుంగవుఁ డుగ్రరణోర్విభీమబా
హానిశితాసిధారననతాహితకోటియుదస్తహస్తము
లూని వారింపఁ దద్గళితభూషణమున్నతఖడ్గము ల్వర
స్థానము చేసిన ట్లమరు సారెకు వారికి నూర్ధ్వయాత్రకున్.

క. అతఁ డోబళాంబయం ద
ప్రతిముని నోబళనృపాలు రాజమహేశున్

క్షితిఁ గాంచె విద్యయం ద
ద్భుతధీనిధి వినయబోధములఁ గాంచుగతిన్.

క. తదనుజుఁడు వరదభూపతి
సుదతీమకరాంకుఁ డామరు సురపురవనికా
విదితవరదానచాతురి
గదిసినయాత్మీయనామకము సార్థముగన్.

వ. తత్క్రమంబున.

సీ. అవనినభోఽంతరం బాస్యరంధ్రము గాఁగ
ఘనపంక్తి మోముపై కప్పు గాఁగ
హిమశైలవింధ్యశైలములు కొమ్ములు గాఁగఁ
బూర్ణచంద్రుండు మూఁపురము గాఁగ
శరధులు నాలుగు గొరిజపట్టులు గాఁగ
నైలింపనది గంగడోలు గాఁగ
వాసుకి యాభీలవాలదండము గాఁగ
దారకల్ కింకిణితతులు గాఁగ

తే. గరిమఁ జెన్నొందు బసవశంకరమహాంక
మాజి నేరాజశేఖరుం డావహించె
నతఁడు నిలువెల్ల మగఁటిమి యనంగఁ బరఁగు
రామవిభుతిప్పశౌరి నిర్వారితారి.

సీ. బలధూతధూళిచేఁ బందిళ్ళు సమకట్టి
యహితరక్తము కలయంపి చల్లి
నవయశోరుచివితానవితానములు గట్టి
వివిధవాద్యధ్వను ల్వెలయఁ జేసి

విమతాస్థికటలచూర్ణముల ముగ్గులు పెట్టి
ద్విజపరంపరలకు విందొసర్చి
దళితారికుంభిముక్తాఫలంబుల సేస
చల్లి ప్రతాపాగ్ని సాక్షిగాఁగ
తే. మెఱయునే రాజు విజయలక్ష్మి వివాహ
విదితసన్నాహుఁడై యతఁ డెదురు గుండె
పిఱికితండయు లేని గభీరఘోర
రణజయోత్సాహి పానుగామవిభుఁడు 58

చ. అతని సహోదరుండు చతురంబుధివేష్టితభూధురంధరుం
డతులిత శౌర్య భీకర భుజాగ్రుఁడు వేంకటరాజు వొల్చునా
క్షితిపతి దానవాసవల ఖేచరశాఖిఁ దిరస్కరింపఁగా
వితతతదీయమర్యశము విస్ఫుటమౌ నలిమండలాకృతిన్. 59
క. ఈవంశకర్త యగు తి
మ్మావని పాలునకుఁ గూర్మి యనుజన్ముఁడు తా
నై వెలయు న్వల్లభధా
త్రీవల్లభుఁ డఖిలరాజతేజోనిధియై 60
సీ. కమలాప్త కమలాప్త కమలాప్తసన్నిభుం
డేవిభుండు రుచి ప్రభావ దయల
గోరాజ గోరాజ గోరాజసంకాశుఁ
డేరాజు మతి భోగ గౌరవముల
హరిపుత్త్రి హరిపుత్త్రి హరిపుత్త్రిసదృశుఁడే
ధన్యుండు జయ భూష దానవిధుల
నాగారి నాగారి నాగారికల్పుఁడే
మేటి ప్రాభవ వేగ పాటవముల

తే. సతతశుచి సువిచారుఁ డవికారుఁ డనఘుఁ డలఘుఁ
డప్రమేయుఁ డజయ్యుఁ డతిప్రతాపు
డప్రతీపుఁ డనేకలోకాభివంద్య
చరితుఁ డింపొందు వల్లభక్ష్మావరుండు. 61

ఉ. వల్లభరాజశౌర్యగుణవైభవ మెన్న విచిత్ర మమ్మహీ
వల్లభువైరిరాజి వనవాటికఁ జొచ్చె నిజాంబుజాస్య త
న్వల్లభ! యంచుఁ బిల్వఁగ నవార్యతదుజ్జ్వలనామసంస్మృతిం
బెల్లువడంకుఁ గాంతకుఁ బ్రేముడిఁ గొంత నెపంబు సేయుచున్.

క. అతులప్రతాపుఁ డా భూ
పతి ప్రోద్ధతవైరియముఁ బ్రబలునిఁ దిమ్మ
క్షితిపాలునిఁ గాంచెం బశు
పతి పార్వతియును గుమారునిఁ బడసిన భంగిన్, 63

సీ. భోగి మట్టినవానిఁ భోగిఁ జుట్టినవాని
భోగిఁ బట్టినవానిఁ బోలనేర్చుఁ
దమ్మిఁ దాల్చినవానిఁ దమ్మి దాల్చినవానిఁ
దమ్మి మొల్చిన వానిఁ దారసించు
మృగము నుంచిన వాని మృగముఁ ద్రుంచినవాని
మృగముఁ బొంచిన వాని మీఱఁజాలుఁ
గొండ నెక్కినవానిఁ గొండఁ జెక్కిన వానిఁ
గొండఁ ద్రొక్కినవానిఁ గోదవ సేయు

తే. భరణభూతిజనప్రభాబాహుశక్తి
మతికళాశౌర్యసత్త్వశుంభద్విభావ
భోగగాంభీర్య గుణములఁ బుడమి నేఁడు
పాలకులు సాటి యౌరా తిమ్మక్ష్మాధిపునకు. 64

తే. అతఁడు గంగాంబయందుఁ దాఁబళావనీంద్రు
మూర్తిఘను సింగవిభుఁ గాంచెఁ గీర్తినిధుల
నత్రియనసూయయందు మున్నబ్జగర్భ
61, కమలనాథకపర్దులఁ గన్నయట్లు, 65

ఉ. వారలలోఁ గభీరగుణవారిధి వారిధి వారిధిపంక్తిలో సుధా
వారిధిపోలె భూమిధరవర్గములోఁ గనకాద్రిపోలె దో
స్సారము ధీరముం దెలుపసత్యము శౌచము సద్విచార మా
చారము గల్గి పొల్చె బుధసన్నుతుఁ డౌబళరాజు ధన్యుఁడై.

సీ. అప్పుపాలైన శుభ్రాబ్జంబు రుచి యెంత
మూటమోచినయంచ తేట యెంత
నీళ్ళు మోచినభవానీభర్త కలి మెంత
63 బిలము దూఱినశేషుబలిమి యెంత
తమ్ములతోఁ బోరు తారేశుకళ యెంత
తృణమైన శరపుంజదీప్తి యెంత
పండ్లిగిలించు కల్పకశాఖదళ మెంత
విరిసినమల్లెలవీఁక యెంత
తే. యనుచుఁ దనకీర్తిధవళాబ్జహంసమదన
మథనవరభోగివిధుశరామర్త్యవిటపి
వికచవిచికిలమాలికావితతిఁ దెగడ
వసుధఁ బాలించు నోబభూవల్లభుండు. 67

సీ. ఇతనివైరులు వనవ్రతతిలోఁ గాఁపుండ
సపర్ధమై ధాత్రి యుపవని యయ్యె
నితఁ డంతరీపంబు లేల ముద్దానము
64 న్నిద్రుఁడై జలధి సముద్రుఁ డయ్యె

వితనిరయాలము చూచి యెల్ల వేల్పులు నిమే
    షము మాని యనిమేషసంజ్ఞ గనిరి
యితని సేనాధూళి హిమసేతువులు గప్ప
    శార్ఙ్గిశుఁ డవు డంధకారి యయ్యె
తే. వితనికరుణాంబురాశిసంభ్రాంతతరంగ
సంగతం బైన మనమున సంచరించి
శౌరి నారాయణుం డయ్యె జగతి ననుచు
సుకవులు నుతింతు రాబళిక్షోణివిభుని ౬౮

వ. తత్క్రమంబున. ౬౯

సీ. చతురాననాధికశ్రుతిహితశీలుఁడై
    విబుధాన్నదానప్రవీణుఁ డగుచు
వసుమతీభారధూర్వహుఁడై నృసింహతా
    భాతిజి యై బలిశిరోరత్నమగుచు
సర్జునకరగర్వహరణసత్కీర్తియై
    యతనుశాస్త్రపథధర్మహారి యగుచుఁ
గామపాలాఖ్యుఁడై గరిమసర్వజ్ఞుఁడై
    వరవరోచిత మైన నడత యెఱిఁగి
తే. శౌరి బహురూపవిహరణశ్రమముఁ జెంద
లేక యన్ని గుణంబులు నేకమూర్తి
యందు నిరవొందఁ జేసినయట్లు వొల్చు
మూర్తినిర్జితరతి రాజు మూర్తిరాజు. 70

చ. చిరతరకీర్తి మూర్తినృపశేఖరుఁ డాహవదుర్మదారిభూ
వరులఁ గరాగ్రలోకకర వాలముఖమ్మున గ్రుచ్చి యెత్తుఁడ

ద్వరవరణాభిలాష యుత హాసనలోక విలాసినీపరం
పరులకు వీరు వల్లభులు పట్టుగ బట్టుదు నాసంగుకై వడిన్. 71

సీ. గురువనీపకుల కాదర మొప్పఁ గొండని
యొసఁగియుఁగొండని యొసఁగకుండు
నమితలావణ్యలీలావాప్తిచే మారుఁ
గినిసియు వేమారు గినియకుండు
సత్కీర్తిచే సుధాకరదేవసరసుల
నాడియు సరసుల నాడకుండు
నరులపై నిశితసాయకపఙ్క్తి చేపట్టి
విడిచియుఁ జేపట్టి విడవకుండు

తే. ఫణిపతికినైన భారతీపతికినైనఁ
బశుపతికినైన నలబృహస్పతికినైన
నవని నవలీలఁ బొగడంగ నలవిగాని
చరితములఁ బొల్చు నాసింగజనవిభుండు. 72

చ. చకచకమించుసింగనృపచంద్రునికీర్తికృపాణవల్లికిన్
బ్రకటవిరోధియు ధరథభద్రగజాశ్వవరూథినీకదం
బకములు గానవచ్చు సులభప్రతిబింబితమూర్తులై మహా
జకలితసాధ్వసోదయముచే ననిగన్నముఁ జొచ్చనోయనన్

తే. ఇట్లు సుగుణాభిరాములై యొనయుమూర్తి
ఘనుఁడు సింగక్షితీంద్రుఁడుఁ దను భజింప
నెలమి భీమార్జునులు గొల్వ నింపు మీఱు
ధర్మసుతుమాడ్కిఁ దగు నోబధరణివిభుఁడు. 74

సీ. ఘనభుజాశౌర్యరాఘవుఁడు రాఘవదేవ
ధరణీశుఁ డారాజు తాతతాత

నరసుతుఁడై నపిన్నమరాజు సౌజన్య
  ధన్యుఁ డీ రాజన్యు తాతతండ్రి
యమితవైభవుఁడై యార్వీటిబుక్క భూ
  తలనాథుఁడీ రాజు తండ్రి తండ్రి
యనమానదానవిద్యాధురంధరుఁడగు
  రామరాజేంద్రుఁడీ రాజుతండ్రి

తే. యట్టిసోమాన్వయాబ్ధిశీతాంశుఁ డనఁగ
నమరుశ్రీరంగవిభుపుత్త్రియై చెలంగు
లక్కమాంబను వరియించె లలితశీల
నమ్మహాసాధ్విసోదరు లధికయశులు. 75

క. కోనక్షితిపతి తిమ్మమ
హీనాథుఁడు రామనృపతి యెఱతిమ్మధరా
జానియును వేంకటేంద్రుఁడు
భూనాయకతిలకు లగుచుఁ బొల్తురు ఘనులై. 76

వ. అందగ్రజుండు. 77

సీ. లాటీకుచాభోగపాటీరపంకంబు
  బోటీముఖాబ్జకస్తూరికలన
గౌళీనవీనాంకపాళీదుకూలంబు
  చోళీకుచాళీప్రసూనరాజి
యంగీముఖాభంగసంగీతవాణి క
  ళింగీవిలాసకేళీమరాళి
భోజీకరస్వచ్ఛరాజీవకాంతి కాం
  భోజీమహాహారముకురరేఖ

తే. కుంతలీకర్ణమాక్తికకుండల ప్ర
కాశ మెవ్వానియభినవాకాశదేశ
చంద్రికాయితసత్కీర్తిజాల మతఁడు
ప్రబలు శ్రీరంగవిభుకోనపార్థివుండు. 78

వ. తదనుజుండు. 79

శా. శ్రీరంగప్రభుతిమ్మశౌరి భుజశాత్త్రేయంబుచే నాజుల
న్వీరారాతులఁ ద్రుంప నాక్షితిపతు ల్వేవేగ మార్తాండునిం
దూఱందూఱఁ దదీయమండలసముద్భూతవ్రణశ్రేణికి
న్నీరంధ్రావధమార్గభాతిఁదగు నెంతేఁదచ్ఛమూరేణువుల్.

వ. తత్క్రమంబున. 81

సీ. ఖలు నతి ద్రోహి నల్కయతిమ్మని హరించి
సకలకర్ణాటదేశంబు నిలిపె
నతుని వర్ధితునిఁ దత్సుతునిఁ బట్టముఁ గట్టి
కుతుకవనమల్కన క్షోణి నిలిపెఁ
బదిలుఁడై రాచూరుముదిగల్లుగవ్వంబు
సేయఁ గాంచి నపాదనీమ నిలిపె
శరణన్న మల్కనిజామునికభయం బొ
సంగి తదీయ రాజ్యంబు నిలిపె

తే. నవని యంతయు రామరాజ్యంబు సేసెఁ
దనగుణంబులు కవికల్పితములు గాఁగ
నలవిమె రచింప సత్కావ్యములను వెలయ
భూమి నొకరాజమాత్రుఁడే రామవిభుఁడు, 82

సీ. ఖరదూషణాఖర్వగర్వనిర్వాపణం
బాజినవ్వానిసాయకనికాయ

మధికతారావరాహంకారవారణో
ద్వేల మెవ్వనియశోవిమలశోభ
వివిధారికామినీవిఘటనాటోపమే
యువనీశురోషారుణాక్షిరేఖ
పౌలస్త్యనిరసనప్రౌఢిమాఢౌకితం
బే రాజుచారిత్రచారుభూతి
తే. యతఁడు కలియుగనవ్యరామావతార
చారుతాసార్థనామప్రచారుఁ డగుచు
వెలయు బ్రహ్మాండపేటికావితతకీర్తి
ధనుఁడు శ్రీరంగవిభురామధరణిధవుఁడు. 33

సీ. తనభుజాదండ కోదండ మఖండమై
యనువేలశరవృష్టి నాచరింపఁ
దనహేతిశతకోటి ఘనధాళధళ్యమై
ప్రతిపక్షబలభిదాపటిమ నెఱపఁ
దనవిగ్రహంబు సజ్జనమనోహారియై
మంజుఘోషాశ్లేషమహిమఁ జెలఁగఁ
దనవైభవంబు సంతాన సమగ్రమై
సురభిసంభృతగుణస్ఫురణఁ జెంద
తే. రాజదేవేంద్రుఁ డితఁ డనఁ దేజరిల్లు
ననఘచాళుక్యనారాయణాంకవివిధ
బిరుదమన్న విభాళాదిబిరుదశాలి
ప్రాభవోపేంద్రుఁ డెఱతిమ్మపార్థివుండు 34
సీ. అసురారిరాణి వే నధివసించుట యెట్లు
బహువిధానూనవంశభవులయందు

సురలోకధేనుసోదరి నేను నిలుచుటె
ట్లకట గోఘాతపాతకులయందుఁ
త్రైలోక్యమాత నేఁ దగిలియుండుట యెట్లు
త్రైలోక్యకంటకోద్ధతులయందు
దేవతారాధ్య నేఁ దిరముగాఁ దగు టెట్లు
కడుదేవతాద్రోహకరులయందు
తే. ననుచు యవనులఁ దెగడి తన్నాశ్రయించు
వారి సామ్రాజ్యలక్ష్మి నవ్వాండు గొనియె
నాహవోగ్రబరీదసప్తాంగహరణుఁ
33 డతఁడు విలసిల్లు శ్రీ వేంకటాద్రి విభుఁడు 35

మ. ప్రతికూలావనిభృద్విభేదనకళాపారీణమై సంగర
క్షితిలో వేంకటరాజశేఖరునికౌక్షేయంబు కృష్ణాధిక
ద్యుతిఁ జెన్నొందఁ దదీయధారఁ బడి కాదోహాకరుల్యావన
క్షితిపుల్గాంచిరి నాకలోకవనితాశృంగారసాంగత్యముల్. 36

మ. బలధుర్యుండగు వేంకటేంద్రునిమహాబాహాబలాటోప వి
హ్వలుఁడై మున్నతిధావనక్రియ సపాదాభిఖ్యుఁడై నట్టియే
దులఖానుం డిదె నేఁడుఁ గ్రమ్మఱ సపాదుండయ్యెనా నర్మిలిం
దలఁదత్పాదముఁ దాల్చి భీమరధిపొంతంగాననిత్యోన్నతిన్.

మ. స్థిరసంగ్రామజయాభిరాముఁడగు నా శ్రీ వేంకటక్ష్మావరుం
డరయ న్రాజశిఖావతంసుఁ డగుఁ దథ్యం బుర్విఁ గాఁబున్న నీ
34 ధరణీపాలకు లెల్లమెచ్చఁగ సపాదక్షోణిభృత్ప్రాప్తిభా
సురదుర్గాధిపతిత్వవైభవభవస్ఫూర్తి న్విజృంభించునే. 38

క. ఈరాజమణులసోదరి
యై రాజిలు లక్కమాంబ యమృతాశనధా

త్రీరుహముల కై దింటికి
నారయఁ దోఁబుట్టు వగు రమాంగనవగిదిన్.

సీ. ప్రతివచ్చునన్న పూర్ణాదేవి భైష్మాన్న
మిడక సంయమి నలయించవకున్నఁ
బాటి సేయఁగవచ్చు భాగీరథి నభంబు
ముట్టి పెట్టాఁగమై మొరయకున్న
సరి వచ్చు భూకాంత సకల ప్రజాభార
పూర్ణానహత్వంబుఁ బూనకున్న
రూపింపవచ్చు నరుంధతి నేర్పొద్దుఁ
దనయుల్పభావంబు దాల్పకున్న

తే. నిమ్మహాసాధ్వి కవి జను లెల్లఁ బొగడ
నలరు నోబళిశాను నర్ధాంగ లక్ష్మి
బాంధవావనధుర్య వైభవకదంబ
లలితసద్గుణనికురుంబ లక్కమాంబ.

క. పౌలోమికి నింద్రునకు మ
హాలలితాకృతి జయంతుఁ డాత్మజుఁ డైన
ట్లా లక్కమాంబ కోబన్న
పాలునకు నృసింహధరణిపతి జనియించెన్.

సీ. కాశ్యపి కా నాటఁ గశ్యపోద్భవుఁ డైన
కాకోదరస్వామిఁ గలయు పెట్టు
ధాత్రి యా తపనయోధారచేఁ బెరిఁగినఁ
గమఠకులాధిపుఁ గవయు పెట్టు
తగ ధేను వగువేళఁ దర్లకం బకుధరా
ధరశిరోమణిఁ గూడఁ దలఁచు పెట్టు

తనక యావిర్భవించెన వంచనామహా
89 క్రోడంబుతోఁ గూడి యాడు లెట్టు
తే. తగవుగా దంచు ఫణికూర్మ ధరణిధరవ
రాదిభూదారముల నూని యవని కాంత
తనభుజాదండమున నుండఁ దనరుచుండు
సరసగుణహారి యోబయసరసశౌరి. 92

క. అతఁ డిల రామయతిమ్మ
క్షితిపతినత్పుత్త్రిఁ దగుచుఁ జెలు వొందు గుణా
న్వితుఁ దగు తిరుమలథాత్రీ
పతితనయుం దిరుమలాంబఁ బరిణయ మయ్యెన్. 93

సీ. పోలు పగు నేసాధ్వీభుజవల్లి రుక్మిణి
సత్య యేగరితవాచావిశుద్ధి
జనకనందిని యేవిశాలాక్షిమతిరేఖ
90 భద్ర యేమగువ శోభనవినీతి
యనసూయ యేకుటుంబిని దృష్టి సర్వమం
గళ యేశుభాంగనలలితరీతి
ధృతి సుదక్షిణ యేపతివ్రత కరుణనం
91 పత్కాంత యేయింతి భవ్యమూర్తి
తే. యట్టిగుణధన్యయై తనయాత్మయెల్ల
నఖలపతిదేవతాసంగ్రహం బనంగ
నలరు నలపీరవల్లి తిమ్మావనీంద్ర
శరధిమందారవల్లి యై తిరుమలాంబ. 94

తే. ఆమగువయందు నరసింహభూమివిభుఁడు
రసిక సారంగరాజు శ్రీరంగరాజు

గనిరొ నసఘుని దేవకీకాంతయందు
ఘనుఁడు వసుదేవుఁ డచ్యుతుఁ గన్నపగిది.

క. అతఁ డుభయవంశపావనుఁ
డితఁ డన బాలార్క విజయ హేవాకవిభా
వితతియు నమందమంద
స్మితచంద్రాతపముఁ దాల్చి శ్రీ రంజితుఁడై.

సీ. ఘనతఁ జేపాఁప నేర్చిన నాఁటనుండియు
శత్రులమీఁదఁ జేఁ జాఁప నేర్చె
నసయంబు నడుగు వెట్టిన నాఁటనుండియు
నరిశిరంబులమీఁద నడుగు వెట్టె
నవనీతము గ్రసించునాఁటనుండియు వైరి
కులముకో నవనీతములు గ్రసించె
నవపాంసుగతిఁ జెందునాఁటనుండియు ఖలా
భీలధాటీపాంసుకేళిఁ జెందె

తే. నిలువ నేర్చిననాటనుండియు విరోధి
నృపతిసేనాపతుల గెల్చి నిలువ నేర్చె
నరసవిభుని సిరంగభూనాథవిభుఁడు
ప్రబలెఁ బ్రబలుచునున్నాఁడు ప్రబలఁగలఁడు.

వ. ఈకుమారనారాయణుం గాంచినరాజన్యపుంగవునకు.

క. ఏతాదృశగుణమణిక ధ
రాతలపరిపూర్ణ కీర్తి రమణికి జలధి
వ్రాతవృతధరణిభరణస
మాతతనిజభుజభుజంగమగ్రామణికిన్.

కం. ధన్యునకుఁ దరణికులమూ
ర్ధన్యునకు నిజప్రధానిరత్నవదాన్యం
మన్యున కరాతినృపప
ర్జన్యనిబంధనవిశేషశతమన్యునకున్. 100

కం. అజరగజరజతరజనికృ
దజతనుజద్యుతిజపురజిదజభుజగజరు
గ్వ్రజవిజయినిజయశోమయ
సుజనసుతధ్వజున కధికశోభానిధికిన్. 101

కం. గండరగండని కభినవ
మండలికాఖండమన్న మార్తాండునకున్
జండప్రతాపపిహితా
జాండునకున్ లోభిమన్నియురగండనికిన్. 102

కం. లక్కాంబానందనునకు
దిక్కాంతాచికురనికరదీపితకుసుమ
స్రక్కాంతదంతురయశో
ధక్కానిధి కహితకరిఘటాభీమునకున్. 103

కం. గాధేయగోత్రసవనధు
రాధేయున కఖిలసుకవిరాజశ్లాఘా
రాధేయదానవిద్యా
రాధేయునకును ధరామరధేయునకున్. 104

కం. గర్వితబరీదసేనా
సర్వస్వహరానివార్యశౌర్యునకు నము
ద్ధూర్వహానపాదభయదా
ఖర్వమహావిజయభేరికాభాంకృతికిన్. 105

క. పీనసమలాక్షస్థాపన
మానితకరుణా ప్రసంగ మాంగళ్యనకుఁ
ధీనిధికి నృహరిచరణ
ధ్యానవిధానావధాన ధౌరేయునకున్.

క. ఓరగంటి దుర్గరాజ్య
స్థిరసింహాసన నివాసదీక్షానిధికిఁ
వరయంత్రమత్స్యభేదన
బిరుదోద్దండునకు గండభేరుండునకున్.

క. ప్రతిదినకనకవసంతా
శ్రితకృతికాంతునకుఁ దురగ రేవంతునకుఁ
గ్రతుపురనారాయణగృహ
వితతప్రాకారఘటనవిఖ్యాతునకున్.

క. అరుణారుణకరుణారస
పరిణామసముగ్రనయనపద్మాభునకుఁ
శరణాగతభరణాకర
నరసింహున కోటశౌరిపురసింహునకున్.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన యి
మ్మహాలంకారప్రబంధంబునకు నాదికారణం బగు నాయక
గుణవ్రాతం బభివర్ణించెద.

నాయకగుణములు

క. కులము మహాభాగ్యము ను
జ్జ్వలత యుదారత మహావిశాలత ధర్మా
కలనయు వైదగ్ధియు నన
నిల నాయకగుణము లరయ; నవి యేర్పడుతున్.

క. ఏనికి లక్ష్యము లెల్లను
శ్రీనరసింహేంద్రుఁ డనఁ జెప్పఁదగు నెలమి
న్నానావిధభక్తిసూచిత
నానావిధపద్యగుంభనసమగ్రముగాన్. 112

కులీనత :—

సీ. ఏవంశమునఁ బుట్టెఁ బావనశ్రుతిధర్మ
మర్మకర్మఠుఁడైన మనునృపాలుఁ
డేవంశమునఁ బుట్టె నింద్రాదు లరుదంద
సత్యమూఁడిన హరిశ్చంద్రనృపతి
యేవంశమునఁ బుట్టె నిలఁ జతుర్దశలోక
రక్షణాక్షముఁడైన రావణారి
యేవంశమునఁ బుట్టె నిహపరాద్భుతపుణ్య
చరితధుర్యుఁడు చోళచక్రవర్తి
తే. యట్టి యిందుగ్రహాదిసేనాధిపత్య
సత్యయశుఁడైన భానువంశమునఁ బుట్టి
పరఁగు భూపాలసింహుఁ డోబయనృసింహుఁ
దలఁపఁ గలికాలదోషంబు దొలఁగు టరుదె. 113

మహాభాగ్యము :—

మ. ప్రకటాభీలవిరోధిసైన్యములఁ ద్రుంపం జాలునాకొక్కఁ డొక్కఁ డనే
పనుఁడే వారణవాజిశాలలు సమద్ద్వైరిక్షితీంద్రార్పితా
ధిక వేదండహయాన్వితంబులు భుజాదీప్తాంగదం బుర్విభా
[1] గ్యకళావైభవ మెన్న శక్యమె నృసింహక్ష్మాతలస్వామికిన్

ఔజ్జ్వల్యము :—

మ. స్థిరసోమాన్వయదుగ్ధవార్ధిజనియించె న్వెంకటాద్రీంద్రదక్ష
వరచంద్రుండు తదీయసోదరి రమావామాక్షి లక్కాంబకై
వరగం దద్వనితాశిరోమణికి నోబక్షోణిపాలేంద్రు శ్రీ
నరసింహాధిపుఁడై జనించె మరుఁడౌ తన్యంబుదీపింపఁగన్

ఔదార్యము :—

సీ. అల బలీంద్రునిచేత నడుగు పెట్టఁగ నేర్చి
ధారాధరముచేత నీరువోసి
కానీనుచేఁగంచుకముఁ బూనఁగా నేర్చి
యెలమి దధీచిచే నెముక బలిసి
క్షీరాంబురాశిఁద్రచ్చిన వెన్న నీడేరి
నైలింపగవి చన్నుపాలఁ బెరిఁగి
కల్పపాదపఫలోత్కరములఁ జవి గాంచి
వనజారినెమ్మేన ననఁగి పెనఁగి
తే. ధరణిఁ బ్రోదివహించిన దానకన్య
సకలయాచకబాంధవు ల్మన్న తింప
నీకరగ్రహణావాప్తి నెఱసె నౌర
సరసగుణహార యోబయనరసధీర.

తేజస్విత :—

సీ. బహుళతరాశాభ్రాంతి బయలు ప్రాఁకక యున్నఁ
గువలయద్వేషంబు గోరకున్న
మీఁటి తమ్ములవిరిపోటు సేయక యున్న
పాకశాసనక్రికిఁ బ్రాపు కన్న

జగతి నందఱకును బగ లొనర్పక యున్న
దోషాభిభూతుఁడై తొలఁగ కున్న
ద్విజరాజపరిభవోద్వృత్తి సేకొనకున్న
సరసుల నింకింపఁ జాల కున్న
తే. సాటి యగు విశ్వవినుతశశ్వత్ప్రతాప
వైభవధ్వస్తదుర్వారవైరి రవిఁ
డైన యోబయనరసింహ సమితభువన
భవనభృతతేజమున కబ్జబాంధవుండు. 117

ధార్మికత్వము :—

చ. పలుకుట సత్యవాసన కపారవిరోధిజయోత్సవంబు దా
నలఘుయశోధనంబుకొఱ కంబుధివేష్టితభూపరిగ్రహం
బలరు నగణ్యపుణ్యచరితాచరణంబున కాత్మజీవనం
బలసుజనావలంబుకొఱ కౌర నృసింహనృపాలమౌళికిన్ 118

వైదగ్ధ్యము :—

సీ. వనజారి కళలచేఁ దనివి నొందించిన
నిల ఖేచరుఁడు ప్రాణ మిత్తు ననిన
వనదంబు తనదుజీవన మెల్ల నొసఁగిన
నెమ్మను శిబి కోసికొమ్మటన్న
నీగి ప్రమానేసొమ్ము లిచ్చిన సురమణి
మిన్నంది తలఁపులో మెలఁగుచున్నఁ
శౌరి పాదము బలి శిరసావహించినఁ
బాథోధి దా నెంత భంగపడిన
తే. వారి నవ్వారిఁగా దని వసుధ నౌర
నిక్కముగఁ గీర్తికామిని నీకుఁ దక్కె

సీమ నైసర్గ్యగుణము వర్ణింపఁదరమె
నరసకాటోప తోరగంటి నరసభూప.

క. అనయము నాయకగుణము
లనేకములు గలవు; కాని నతివిస్తరభీ
తి నిరూపింపఁగ లే నిఁకే
ననుపమకీర్త్యాద్యాళి నభివర్ణింతున్. 12

నాయకస్వరూపము

క. కీర్తిప్రతాపసుభగుం
డార్తావనుఁ డఖిలగుణగణాఢ్యుఁడు బాహా
వర్తితభూభరుఁ డై వరి
కీర్తితుఁ డగు భర్త కావ్యగీఃప్రియుఁడై. 12

కీర్తిప్రతాపసుభగత్వము :—

మ. అరినిర్భేదనధుర్య! రామభుజనన్నసింహ! సింహాసనత్వాఢ్య!
వరసత్కీర్తివధూటి బాలిక భవద్వర్ధిష్ణుశౌర్యప్రభా
భరితారుణ్యముఖాగ్రయై పరఁగుచుం బాల్పారు నేకంబుగా
ధరఁ గావించు సమస్తవిస్మయకళాదానప్రవీణోన్నతిన్ 12

ఆర్తావనత్వము :—

మ. ఒక ప్రహ్లాదుని నార్తుఁ గాచితి మదీయోత్సేక మేకావనః
ప్రకటంబౌ నె యటంచుఁ దా బహుళరార్తత్రాణపారాయణో
త్సుకత న్నీ నరసింహుఁ డిట్టి నరసక్ష్మోశుఁ డై పుట్టెఁ గా
కొకఘాపాటన కీర్తియార్తభరణోద్యోగంబు వాటిల్లునే

గుణాఢ్యత్వము :—

చ. అరయఁ బయోధి పాత్రము సుపంజనశైలము శజ్జలంబుఁ ద
త్సురతరుశాఖ లేఖిని వసుంధర పత్రిమఁ జేసి వేడ్కతో

గరలి విరించి గేహిని లిఖించినఁ బారము పొందదౌర! మా
నరసనృపాలమౌళిసుజనస్తుతసద్గుణసంప్రదాయముల్. 124

భూభరణము :—

చ. విపులఫణాసహస్రమున నిల్చి ధరింపఁగ లేని మేదిని
న్నిపుణతబాహుపీఠమున నిల్పి నృసింహుఁడటంచుఁ బన్నగా
ధిపతి నిరంతరాద్భుతమతిం దల లూఁచ జరావిహీనుఁడుం
డెవుడుఁ బురాణభోగి యని యెన్నెడు నా భుజగేంద్రు
నందఱున్. 125

కావ్యగీతప్రియత్వము:—

మ. నరసింహుం డతిధీరవీరరసవన్నాహంబు లాటించియుం
గరుణాకోమలుఁడై రమావిమలశృంగారార్ద్రుఁడై బాల్యచా
తురి సాహిత్యజమర్మకర్మకనోద్యోగాద్భుతుం డయ్యె నీ
నరసింహేంద్రుఁ డనూనగానరససంధానప్రియుం డెంతయున్

మ. అమరక్ష్మాధరధీర! ధీరజిత శార్యారంభ! రంభాసమ
ప్రమదభవ్యమనోనురాగఘటనాపాంచాల! పాంచాలగా
ళముఖోర్వీనుతశౌర్య! శౌర్యనవలీలాలోల! లోలాభవ
ద్రమణీయాగమధర్మ! ధర్మతనయప్రఖ్యాతసత్యవ్రతా 127

క. కుటిలారిభయదధాటీ
పటుపటహాధ్వమన్నినాదపరిపాటితది
క్తటపటల! చటులమేధా
పటిమపరాభూతభూతపతిరాణిహారా! 128

మాలిని. అలఘునయవిహారా! హారనీహారతారా!
హాలధరరుచిధారా! హారకీర్తిప్రచారా!

జలధివరగభీరా! జైత్రకౌక్షేయధారా!
లలితగుణవిచారా! లక్కమాంబా కుమారా! 129

గద్యము. ఇది శ్రీహనుమత్ప్రసాదలబ్ధకవితాసారసారస్వతాలంకారసంకలిత ప్రతిభాబంధుర ప్రబంధపరసరచనాధురంధర ప్రబంధాంక వేంకటరాయభూషణసుపుత్త్రి తిమ్మరాజపౌత్త్రి సకలభాషావిశేషనియమావధానశారదామూర్తిమూర్తి ప్రణీతం బైన కావ్యాలంకారసంగ్రహం బను మహాప్రబంధంబునందు నుపోద్ఘాతప్రకరణంబును నాయకగుణవర్ణనంబును నాయకస్వరూపకథనంబు నన్నది ప్రథమాశ్వాసము.

శ్రీ ర స్తు

కావ్యాలంకార సంగ్రహము

నరసభూపాలీయము

ద్వి తీ యా శ్వా స ము

క. శ్రీరాజితసదన! కలా
ధార! నిరంతరతరార్థిదారిద్ర్యహరా!
నారాయణచరణార్చన!
నారీజనతారతీశ! నరసాధీశా! 1

తే. అవధరింపు లక్ష్మలక్ష్యములనెల్ల
ననఘ! భవదీయనామధేయాంకితముగ
బహువిభక్తుల నొసరింతుఁ బద్యవితతి
నిచట; నాయకభేదంబు లెట్టులనిన. 2

క. ధీరోదాత్తప్రముఖులు
ధీరోద్ధతధీరశాంతధీరలలితు లీ
ధారుణి నలువురు నాయకు;
లారయఁ దల్లక్షణంబు లభివర్ణింతున్. 3

వ్యాఖ్య: ధీరోదాత్తుడు, ధీరోద్ధతుడు, ధీరశాంతుడు, ధీరలలితుడు అని నాయకులు నాలుగు విధములు. వారి లక్షణములు ముందు తెలుపబడును.

శా. ధీరాత్ముండవికత్థనుండు కరుణోద్వేలుండు నత్యాగ్యుఁడా
ధీరోదాత్తుఁడు; శౌర్యదర్పకుహనాసాధీనుండు ధీరోద్ధతుం;

డారూఢి న్నమధీరుననున్నుఁ జెప్ప న్బ్రాజ్ఞలోకీరశాంతుండు; వృ
త్రారిం బోలినభోగి ధీరలలితుండంచు బోల్పన్ సశ్చింతతన్. 4

వ్యాఖ్య: క్లేశములకు సహించువాడు, ఆత్మశ్లాఘచేయనివాడు, కరుణాకరం
వాడు, సుఖదుఃఖాదులకు లోబడక స్థిరమైన మనసుగలవాడు ధీరోదాత్తుడు.
శౌర్యము, దర్పము, మాయలమారితనము గలవాడు ధీరోద్ధతుడు. ధీర
త్వమును, శాంతత్వమును సమానముగాగల బ్రాహ్మణుడు ధీరశాంతుడు.
ఇంద్రునితో సమానముగు భోగములను అనుభవించువాడు ధీరలలితుడు.

ధీరోదాత్తుఁడు :

సీ. చలిచీమనేనియుఁ జంపఁ గ్రోత్కఁగాఁ జాలఁ
డేరీతిఁ గల్పనో వైరిపరులఁ
గలనైన నిజవర్ణనలు సేయ వినఁ జాలఁ
డెట్లందుకొనియెనో కృతిచయంబు
చెలువొందు నాకారచేష్ట లెయ్యెడఁ గానఁ
డెట్లు నవ్వునో యాత్మహితులతోడఁ
బరుషాక్షరంబులు పలుకఁ డెక్కాలంబు
భర్జించెనో హీనవంతులనెట్లు
తే. బరులఁ జేపట్టఁ దలఁపఁడు చేపట్టి విడువఁ
దలయఁ జేమఁ దరినైన నవగుణంబు
లెన్నఁ డోపఁడు నరసధాత్రీశతిలక
మరయ నరలోకభాగధేయంబు గాదె. 5

వ్యాఖ్య: నరసభూపాలుడు చలిచీమనుకూడ క్రోత్కఁజాలడు అనుట
వలన కరుణాళువనియు, నిజవర్ణనలు వినజాలడు అనుటవలన ఆత్మశ్లాఘ
లేనివాడనియు, ఆతనియందు ఆకారచేష్టలు గోచరింపవు అనుటవలన

గాంభీర్య గుణము కలవాడనియు, పరుషాక్షరములు పలుకడు అనుట వలన సత్వగుణసంపన్నత గోచరించుచున్నది. కావున నరస భూపాలుడు ధీరోదాత్తుడు.

ధీరోద్ధతుఁడు :

మ. బలవద్వైరిభిదామదాభిరతమై భవ్యప్రతాపోజ్జ్వల
జ్వలనజ్వాలజటాలమై రణభయవ్యాసక్తశత్రున్మనో
జలజాంధంకరణప్రగల్భబహుమానానంపాదియై పొల్చుఁ దా
నిల ధీరోద్ధతవృత్తియై నరసధాత్రీశోగ్రఖడ్గంబిలన్, 6

వ్యాఖ్య: ఇందు నరసభూపాలుని ఖడ్గము ధీరోద్ధత లక్షణము కలదానిగా అభివర్ణించెను. శత్రుబలమును భేదించు మదము కలిగినది అనుటచే దర్పము, ప్రతాపాగ్ని జ్వాలరూపమైనది అనుటవలన శౌర్యము యుద్ధముచే భయపడిన శత్రువుల మనస్సులందు చీకట్లు క్రమ్మునట్లుగా చేయుటవలన మాయలమారి లక్షణము గోచరించుట వలన ఖడ్గమునకు ధీరోద్ధత లక్షణము కలది

ధీరశాంతుఁడు :—

చ. ఇనకులభుప్యుఁడైన నరసేంద్రునిచేతఁ బ్రతిష్ఠితంబు లా
ననఘమహాగ్రహారములయందలిభూసురకోటి మేటియై
ఘనతరశాఖలం జెలఁగి శాంతశుకక్రమమై మెలంగున
య్యనిమిషభూజపాటిక్రియ నుత్తమశుచిప్రసవాభిరామమై. 7

వ్యాఖ్య: నరసభూపాలునిచే ప్రతిష్ఠింపబడిన అగ్రహారమునందలి బ్రాహ్మణులు కల్పవృక్షమువలే గొప్ప శాఖలు గలిగి, శుక సంచారము కలిగి, శుచి ప్రసవముతో ఒప్పుచున్నది అని వర్ణించుటవలన బ్రాహ్మణులు ధీరశాంతులు. ఇందు శాంతత్వము గోచరించుచున్నది. గాని, ధీరత్వము గోచరించుటలేదు. చారుదత్తాదులు ధీరత్వశాంతిత్వమునకు ఉదాహరణకాగలరు.

8)

ధీరలలితుఁడు :

ఉ. కుంతల గౌళ చోళ కురు ఘూర్జర హూణ శకాదిమేదినీ
కాంతులు సంతతంబు నిజగాఢబలశ్రుతిమాత్ర భీతులై
యింతుల రత్నహారముల నెల్ల ధనంబుల నిచ్చి కొల్వ ని
శ్చింతతఁ దాల్చెనోబయనృసింహుఁడు భోగకళా ప్రవీణుఁడై

వ్యాఖ్య: కుంతలాది నానాదేశరాజులు నరసభూపాలుని ప్రతాపాదులను విని భీతులై, స్త్రీలను, రత్నహారములను, ధనమును ఇచ్చి కొలుచుచుండగా నరసభూపాలుడు నిశ్చింతతో భోగకళా ప్రవీణుడై ఉండెను అని వర్ణించుట వలన నరసరాజును ధీరలలితునిగా వర్ణించెను. ఇందు నరసభూపాలుని ధీరత్వము గోచరించుచున్నది. కాని లలితత్వము గోచరించుట లేదు. వాస్తవదత్తలోని వత్సరాజు ధీరత్వ, లలితత్వములకు ఉదాహరణ.

తే. మఱియు శృంగారలీలాసమగ్రయోగ్య
కానిశవిచక్షణులు దక్షిణానుకూల
ధృష్టశఠు లనఁ గాంతు లభీష్టమతులు
గలరు; తల్లక్షణంబులు తెలివిపఱతు. 9

వ్యాఖ్య : దక్షిణుడు అనుకూలుడు, ధృష్టుడు, శఠుడు, అను శృంగార నాయకులు నాలుగు విధములుగా ఉందురు.

చ. చెలఁగుబహుప్రియాసదృశశీలుఁడు దక్షిణుఁడొక్క కాంత
కే. వలచి గుణాభిరాముఁ డగువాఁ డనుకూలుఁడు సాపరా
ధాఘుఁడై. యలుకనివాఁడు ధృష్టుఁడు; ప్రియాశయ
మాత్రనివేద్యవిప్రియుం, డలశఠుఁడంత్రు, వీరల కుదాహ
రణంబులు నిర్ణయించెదన్. 10

వ్యాఖ్య : బహు నాయకలయందు సమానమైన ప్రేమగలవాడు దక్షిణుడు. ఒక్కకాంతయందే ప్రీతిగలవాడు అనుకూలుడు. అపరాధము నర్చియు భయపడనివాడు ధృష్టుడు, ప్రియురాలికి మాత్రమే తెలియదగిన అప్రియము చేయువాడు శఠుడు. వీరికి ఉదాహరణము ముందు పద్యములో తెలియబరచబడును.

దక్షిణుఁడు :—

ఉ. సాగరమేఖలానతికిఁ జారుభుజాపరిరంభ మిచ్చెఁ వా
ణీగగనావలగ్నకును నేర్పు మెయి నొ్మగ మిచ్చె; వీరల
క్ష్మీగజరాజగామిని కమేయభుజాంతర మిచ్చె సంతత
త్యాగినృసింహభూవిభుఁడు దక్షిణనాయకుఁ డెన్నిభంగులన్ 11

వ్యాఖ్య : నరసరాజు భుజములపై భూభారమును, వాక్కుల యందు విద్యను, వక్షస్థలమునందు శౌర్యమును వహించెను. అని వర్ణించుటవలన భూదేవి, సరస్వతి, వీరలక్ష్మిని సమానముగా గౌరవించుట వలన దక్షిణ నాయకుడు అయ్యెను.

అనుకూలుడు :—

చ. కనకము లంబరంబులును గ్రామములుజ్జ్వలదివ్యరత్నముం
దనములు వాజివారణఘటల్ ఘన సారసుగంధసారము
ల్దనివి దలిర్ప వేఁడినకొలంది నొసంగుచు నోబభూపనం
దనుఁడగు నారసింహుఁ డిల దానరమా ప్రియుఁడయ్యె
నెంతయున్. 12

వ్యాఖ్య : నరసరాజు యాచకులకు అడిగినవన్ని దానముచేయుటచే దానలక్ష్మికి అనుకూలుడని తెలియుచున్నది. ఒకే నాయకుడు అవస్థా భేదమును బట్టి మార్పుచెందుచున్నట్లుగా వర్ణింపవచ్చును.

ధృష్టుఁడు :—

చ. ఉరమున నున్న కుంకుమ ముదుజ్జ్వలరోషకషాయవీక్షణా
స్ఫురదరుణాంశుపుంజ మని బొంకితి; కన్గవ కెంపుభాగ్యసం
భరనహజాగరమ్ముని నా [illegible]వనాడితి; వెట్లు దాఁచెదీ
పరిమళ[illegible]లహరిక ర్వెడు మేను నృసింహభూవరా! 13

ఓ నృసింహ భూషణ! నీ [illegible]మున ఉన్న కుంకుమ రోషారుణ కాంతిపుంజమని [illegible] కంటిలోని కెంపువర్ణము నిద్రలేమిచే కల్గినదనియు పలికితివి. నీ శరీరమునకు పరస్త్రీ సంయోగము వలన అంటిన పరిమళమును [illegible]. అనుటచే అన్యాయంగా భోగరూపమగు అపరాధము తనయందు [illegible] ధృష్టనాయకుడు

శఠుఁడు :—

చ. కనుఁగవఁ బాలుఁ జూచెదవు కానిమనంబునఁ జూడ; వుక్తులం
దనిశము గాని భావమునఁ దన్పవొకప్పుడు, నీ ప్రవీణత
ల్వినుపడ నింక నీనటలు బచ్చెనచేతలు చాలుఁ జాలు న[illegible]
[illegible]కీర్తికాంతి యొ నృసింహ! ప్రియాంగన నీ కెఱుంగుదున్

వ్యాఖ్య : ఓ నృసింహ! నీవు నన్ను కనులతో చూచెదవు కాని మనస్సుతో చూడవు. మాటలతో సంతృప్తి పఱచెదవు కాని నీ భావమున ప్రేమలేదు. కాని నీ నటనలు, ఇప్పటి మాటలు మాయచేష్టలు చాలును. ఇట నాయకుడు ప్రియురాలియందు చేయు అప్రియములు ప్రియురాలికి మాత్రమే తెలియుటవలన నసనరాజు శఠునిగా వర్ణించబడినది.

క. ప్ర[illegible]
[illegible]
వ[illegible]
[illegible]చార్యుల్. 15

వ్యాఖ్య : పై నాయకులకు విట, పీఠమర్ద, చేట, విదూషకులను సహాయకులు ప్రియులాలితో పొత్తు కూర్చు సహాయకులు కలరు.

చ. వసుమతి నేకవిద్యగలవాఁడు విటుం డనఁబొల్చు నాయకో
ల్లసనము కన్నఁ గొంతగుణలక్షణహీనుఁడు పీఠమర్దకుం
డసదృశ బాలికాసుఘటనాది రహస్యవిదుండు చేటకుం
డనఁగ సజ్జనహాస్యరస హేతువు వాఁడు విదూషకుం డిలన్.

వ్యాఖ్య : ఏకవిద్యగలవాడు విటుడు. ఏక విద్య అనగా వేశ్యా నాగరకులకు సందేశము చెప్పువాడు అని "యశోధర" నిర్వచనము ప్రధాన నాయకుని కన్న కొంచెము గుణలక్షణహీనుడు, పీఠమర్దకుడు. నాయికతో సంఘటనాది రహస్యములు తెలిసినవాడు చేటకుడు. హాస్యరసమునకు హేతువగువాడు విదూషకుడు.

నాయికలు :—

క. ఈమతమున స్వీయాన్యా
సామాన్య లనంగఁ గలరు సతు; లందుఁ బ్రపా
సాను గ్రీశీలార్జవ
కోమలకమనీయ స్వీయగుణములఁ జెలఁగున్. 17

వ్యాఖ్య : ఈశృంగార మతమున స్వీయ, అన్య, సామాన్య అనుసతులు గలరు. లజ్జ, సుజాశీలము, పాతివ్రత్యము, కోమలత్వము, కమనీయత్వము లక్షణములుగా గల నాయిక స్వీయ.

క. అన్య యనఁగ నన్యోఢయుఁ
గన్యయు; సామాన్య యనఁగ గణికామణి; యీ
మాన్యల కుదాహరణముల
నన్యాదృశవిశదఫణితి నాపాదింతున్. 18

వ్యాఖ్య : అనోఢ, కన్య, అని అన్యస్త్రీ రెండు విధములు కలదు. అనోఢ అనగా పరుని వివాహమాడిన స్త్రీ. సామాన్య అనగా వేశ్య.

స్వీయ :—

చ. అమృతమువంటి సద్గుణము సంచిత చంద్రకలావిలాస
వముశివగోత్రభూతియు నవారణఁదాల్చ యశఃపురంధ్రి శా
గమలవసీహితాన్వయశిఖామణియైన నృసింహమేదినీ
రమణున కేకపత్నియన రంజిలులోకము లెల్లమెచ్చఁగన్.

వ్యాఖ్య : అమృతమువంటి సద్గుణములు కలిగి, చంద్రకళ వంటి కాంతిగలిగి, కైలాసమువంటి తెల్లదనము కలిగిన కీర్తికాంత సూర్యవంశ శ్రేష్ఠుడగు నరసభూపాలునికి ఏకపత్నియై రాజిల్లుచున్నది అని వర్ణించుటవలన కీర్తికాంత స్వీయ నాయిక.

అనోఢ :—

సీ. పారసీకక్ష్మాపతులచొ క్కపడఁగించి
వేర్పు మీరఁగ మోహనిద్రవుచ్చి
యావనసేనాధినాయకులచోః స్తంభనం
భోగత్రపతాకదీపంబు లడఁచి
యభిభూతఖానమల్కా విపక్షాకాయశో
సంతసంతతి కాత్మ సంతసిల్లి
హరతురుష్క ప్రాప్తసీమల
గు మోవఁగనీయక యరుగుదెంచి

తే. ప్రాజ్యసామ్రాజ్య యగు వారి రాజ్యలక్ష్మి
కదనసంకేతమున జారకాంత యగుచు
నంచితస్ఫూర్తి నిన్ను వరించె నౌర!
వైరిగజసింహ! యోబయనారసింహ! 20

వ్యాఖ్య: పారసీక రాజ్యలక్ష్మి నేర్పుతో వారిని నిద్రపుచ్చి, యవన నాయకులను ప్రతాపదీపములను ఆర్పి, మల్కాఖానుకు వచ్చిన అపయశస్సును చీకట్లకు సంతోషించి, యుద్ధరంగమును సంకేతస్థలమున నిన్ను వరించుచున్నది. ఇట పారశీకాదుల రాజ్యలక్ష్ములు అన్యోఢలుగా వర్ణించబడినది.

కన్య :—

ఆజానేయము నెక్కి యోబయనృసింహస్వామి వాహ్యాళిరా
నోజం గాంచనసౌధవీథికఁ దద్వీయోల్లాసముం జూచి మా
తేజోవిభ్రమ మధన్యకన్య మదనార్తిం జెంది ప్రాసాదవా
టీజాగ్రన్మణిపుత్రికాస్థితిఁ దాల్చెం దద్గతస్వాంతయై 21

వ్యాఖ్య: నృసింహస్వామి ఉత్తమాశ్వమునెక్కి, వ్యాహాళికై వచ్చుచుండగా ఒక కన్య బంగారు మిద్దెపై నెక్కి, అతని అందమును చూచి మదన పరవశయై, ఆ ప్రాసాదములోని మణిపుత్రికవలె ఉన్నది అని కన్యను వర్ణించెను.

సామాన్య :—

క. ఏరీతివారు చెందిన
నారీతిఁ దదీయరాగ మందెడి నౌరా!
వారాంగన యది సాక్షా
త్కారపుఁ జటికంపుబొమ్మ కాఁబోలుఁ జుమీ. 22

వ్యాఖ్య : ఈ వారాంగన సాక్షాత్కరించిన స్ఫటికపు బొమ్మవలె

ఏ రీతివాని పొందుకూడిన ఆ రీతి అనురాగమును పొందు చుండిం చున్నది అని వర్ణించెను.

౪. ఈమగువల కాద్యయము

గ్ధామధ్యాప్రౌఢ లనఁగఁ దగు నవ్యవయో
వ్యామిశ్రిత యోగ్యము లగు
నామములు; తదీయలక్షణము తేర్పెఱుతున్.

వ్యాఖ్య : స్వీయ నాయిక ముగ్ధా, మధ్యా, ప్రౌఢ, అను ములు నూతన వయస్సంబంధమువలన ఏర్పడినవి. వారి లక్షణములు [illegible] రించబడును.

చ. నవనవకామయౌవననవాఢయు నల్పరతంబు గల్గున
య్యువిద యెముగ్ధ; మధ్యసదృశోదితయౌవనకామయైరతా
తవివశయౌ లతాంగి, నతత్రపధిశోల్బణకామయౌవనో
త్సవయురతాదిమోహమునుదాల్చులోదరిప్రౌఢతానగున్

వ్యాఖ్య : నూతనమగు కామము, యౌవనము, అల్పరతము [illegible] ముగ్ధ. [illegible], కామము, సమానముగా కలిగినదియు, ర[illegible] తమున [illegible] మధ్య, [illegible] కలిగి, రత్యార[illegible] నందే పారవశ్యము పొందునది ప్రౌఢ.

ముగ్ధ :—

శా. ఆలాపంబున కుత్తరం బొసఁగ; దాయాసంబునం గాని
నాలోకింపదు; పాటలాధరమరందాస్వాదసమ్మర్థముం
జాలేంజాలదు; కౌఁగిలీయదు; తనూతాపంబు చల్లాఱఁగా
నే లజ్జావతి తల్పతంబు దయితాభీష్టంబు గాకుండునే.

వ్యాఖ్య : ముగ్ధనాయిక సిగ్గుతో మాటలాడుటలేదు, చూచుటలేదు; ముద్దుపెట్టుకొనుటను సహించుటలేదు. కౌగిలించుకొననీయదు, అని వర్ణించుటచే నాయికలోని నవయౌవన లక్షణము, ముగ్ధత్వము గోచరించుచున్నది.

మధ్య :—

ఉ. మానితవై ఖరీస్మణితమంత్రములం గబరీవిసిర్గళ
త్సూనములం బ్రసూనశరశూరునిపూజ లొనర్చి తా రతి
న్మానిని యొప్పె నవ్వాడననాననునోంబుజపీథి నాతనిన్
ధ్యానము సేయుకై వడి రతాంతనితాంత నిమీలితాక్షియై.

వ్యాఖ్య ; ఆ యువతి మణిత యంత్రముల చేతను, జడనుండి జాలువారుచున్న పుష్పములతోను, మన్మథ పూజచేసి వివశురాలై నాయకుని ధ్యానము చేయుచున్నట్లుండినట్లుగా వర్ణించుటవలన నాయిక రతాంత వివశురాలగు "మధ్యగా" తెలియుచున్నది.

ప్రౌఢ :—

మ. నటదుత్తుంగపయోధరంబు జితమందాక్షక్రియోదార మ
స్ఫుటవాగంకుర మక్షికోణనివసత్పుష్పేషుదర్పంబు సం
ఘటితాలింగన వామనీకృతకుచాగ్రప్రౌఢవోమాంచమై
విటుఁజొక్కించెఁబ్రఫుల్లపద్మనయనావీరాయితం బెంతయున్.

వ్యాఖ్య : నాట్యమాడుచున్నదై ఎత్తయిన పయోధరములు గలదియు, సిగ్గును జయించినదియు అస్ఫుటమగు మాటలు కలదియు, కను చూపులయందు మదన దర్పము కలదియూ అలింగనముచే ఒత్తబడిన

రోమాంచము కలదియు అగు ఆ తరుణి పురుషాయితమున విటుఁ
జొక్కించెను. ఇట విట శబ్దమునకు నాయకుడు అని అర్థము గ్రహిం
వలయును. లజ్జ, లేమి, రతి ప్రౌఢిను వర్ణించుట వలన నాయిక ప్రౌఢ.

క. ధీర యధీరయు ధీరా
ధీరయు నగునందు మధ్య; ధీరా ధీరా
ధీరాధీరాహ్వయముల
ధారుణిఁ బ్రౌఢయుఁ జెలంగుఁ దల్లక్షణముల్ ౨౭

వ్యాఖ్య : మధ్యప్రౌఢ నాయికలు ధీర, అధీర, ధీరాధీర అను భేదములతో ఒప్పుచుందురు. స్వీయ నాయికకు భేదములు లేవు.

తే. తప్పుగల భర్త్రమోల సోత్ప్రాసఫణితిఁ
గేరడము లాడు నతి మధ్యధీర; సాస్రు
పరుషవచన యధీర; సబాష్పకుటిల
హారివచన ధీరాధీర యనఁగఁ జెలఁగు. ౨౮

వ్యాఖ్య : అపరాధ మొనర్చిన భర్తను ఎత్తిపొడుపు మాటలతో పరిహాస మొనర్చునది మధ్యధీర, కన్నీటితో పరుషవచనములాడునది మధ్యాధీర, కన్నీటితో కుటిల వచనములాడునది మధ్యధీరాధీర.

తే. కాంతుఁ డపరాధియైన నాకారగుప్తిఁ
బరఁ రతివేళ నలయించుఁ బ్రౌఢధీర;
తాడనోగ్ర యధీర; యుదగ్రకుటిల
ఫణియుభయాఖ్య: పిరి నేర్పుతుతు పరుస. ౩

వ్యాఖ్య : కాంతుడపరాధము చేసినను ఆకారగోపనము చేసి, రతి వేళ అలయించునది ప్రౌఢాధీర, తన్నులు తన్నునది ప్రౌఢ అధీర, వంకర మాటలచే బాధించునది ప్రౌఢ ధీరాధీర.

మధ్యధీర :—

ఉ. మోమున ఘర్మశీకరసమూహముగానఁగనయ్యెనిప్పుడా
రామవిహారకేలిని భరంపడినాఁడవొ నన్నుఁ బాసి యీ
రే మదనాస్త్రఘాతముల వ్రేగితొ నీయుర మెల్లఁదద్వ్రణ
స్తోమము సోఁకి యున్నయది చొప్పడఁ గాంత! యెఱుంగఁ
జెప్పుమా.

వ్యాఖ్య : నీ మొగమున చెమటలు కనబడుచున్నవి, తోటలో విహరించుటవలన అలసితివో, నన్ను ఎడబాయుట వలన మదన బాణముల వలన నీ ఉరమంతయు గాయపడి ఉన్నది అని నాయిక పర కాంతతో భోగించి వచ్చిన నాయకుని ఎత్తిపొడుపు మాటలతో పలకరించు చున్నది కావున నాయిక మధ్యా-ధీర.

మధ్యాధీర :—

శా. చాలుంజాలుఁబిసాళిసేఁతలుపదాబ్జాతంబుపైమాటికిన్
వ్రాలంబోకు భవత్ప్రియానఖవిభిన్నంబైన నీవక్షమీ
నీలస్థాపితకుట్టిమం బొరసిన న్వేధించు లే లెమ్ము నీ
బాలసంగమసౌఖ్యవైభవము సూపన్వచ్చితే యిచ్చటన్.

వ్యాఖ్య : నీ ఇచ్చకపు చేతలు చాలు, నా పాదములపై వ్రాల కుము. నీ ప్రియురాలి నఖక్షతములతో గాయపడిన వక్షస్థలము నేలకు తగిలినచో బాధకలుగును. నీ బాల సంగమ సౌఖ్యము చూపించుటకు వచ్చితివా అని నాయిక అన్యకాంతా సంభోగ మొనర్చిన నాయకునితో పలుకు చున్నది. ఇట నాయిక సాక్షుపరుషవచనము గోచరించుచున్నది కావున మధ్య-అధీర.

మధ్యధీరాధీర:—

చ. పలుకవటంచు నేమిటికి బాములఁ బెట్టెదు, కాంత! నీయెడం
దెలియఁగఁ దప్పు లేమికిని నిన్ననఁ జాలక యూరకుంటి నం
బలుమఱు సాపరాధునిగఁ బల్కెద వెన్నఁడు దప్పు నీయెడం
గలుగునె? యంచు నించెఁ జెలి గన్నులనీరుల తాంగియంతటన్

వ్యాఖ్య : నేను మాటలాడుట లేదని, తప్పులు పట్టుచున్నావు. నీ యందు తప్పు లేదని నిన్నేమియు అనలేక ఊరకుంటిని. అయినను నీవే అపరాధుని వలె పల్కుచున్నావు.... ఎన్నడయినను తప్పు నీయందు కలుగునా అని బాష్పాకులితలోచనయై పలుకుచున్నది. ఎన్నడు తప్పు నీ యెడం గలుగు అనుచోట ధీరత "నించె చెలి గన్నులనీరు" అనుచోట అధీరత గోచరించుచున్నది.

ప్రౌఢధీర :—

చ. హితమతి ధూర్తభర్త కెదురేఁగదు నేర్పున నేకపీఠ సం
గతి వారించి పల్కుటయుఁ గ్రక్కున నచ్చెలి కూడి గంబులం
జతురత నేర్పుచందమున జాఱఁగఁ ద్రోచి యతిప్రగల్భ యా
సతి యుపచారగౌరవము సల్పెడునట్లు వహించుఁ గోపమున్

వ్యాఖ్య : ధూర్తుడైన భర్తకు ఎదురేగు నెపమున తానుకూర్చుండిన పీటను తీసివేసి, అతడు పలుకరించగా చెలికత్తెకు పనులు పురమాయించు నెపమున పంపించి వేసెను. ఇట నాయిక తనకుగల కోపమును కప్పిపుచ్చి వేఱునెపముతో నాయకునితో కలసి ఉండుటచే ప్రౌఢధీర నాయిక.

ప్రౌఢాధీర :—

చ. వదలఁగ సాపరాధుని సవారణయాన యీసునం
గెరలి ధమ్మిల్లగణాంబుజ బిగించి ప్రతంసితసారసంబునం

గరము దమించఁగాఁ దొడఁగెఁ గాంతుని సాంత్వవశీతలోక్తులాం
తరనిజకోపతప్తఘృతధారక కారణవారిధారగాన్. 36

వ్యాఖ్య : అపరాధుడగు ప్రియుని ప్రియురాలు తన కరపాశముచే బిగించి పట్టి, నాయకుని సాంత్వన వాక్యములచే కోపాగ్ని ప్రజ్వరిల్లి కర్ణావతంసముగా నున్న తామర పువ్వుతో కొట్టెను అని వర్ణించుట వలన నాయిక నాయకుని తాడనము చేయుచున్నది. కావున ఈమె ప్రౌఢా, ధీర.

ప్రౌఢధీరాధీర :—

చ. కోమమునుడిపాటుజంకెనయుఁ బూని పురంధ్రులు సాదరా
తులా
రమణులు వేడుకొన్న ననురాగము దాల్తురు దట్లు కాదు మ
త్క్రమ మపరాధలేశమును దాల్పవిసీ విభుఁడెంత మ్రొక్కినం
దెమలదు శాంతిఁ బొందదు మదీయమనంబిఁకఁ జాలుఁ బ్రార్థనల్

వ్యాఖ్య : అపరాధుడగు ప్రియుడు ప్రియురాలను కోమముడిపాటు జంకెనయు వహించి వేడుకొనగా క్షమతో అనురాగమును పొందెదరు, కాని నా పద్ధతి అటుకాదు. నీవు ఎంత మ్రొక్కినను నాకు శాంతి కలుగదు. నీ ప్రార్థనలు చాలును. అని నాయిక పలుకుటలో "అపరాధలేశము దాల్పను" అనుటలో ధీరతను, "మదీయమనంబు ఎంత మ్రొక్కినన్ దెమలదు శాంతిఁ బొందదు" అనుటలో అధీరతయు సూచించు చున్నది. కావున నాయిక ప్రౌఢ ధీరాధీర.

క. ధారుణి మధ్యయుఁ బ్రౌఢయుఁ
ధీరాధీరాదిభేదదీపితలై వే
ర్వేరను జ్యేష్ఠ కనిష్ఠయు
నై రంజిల ద్వాదశాఖ్యలగుదురు వరుసన్. 37

వ్యాఖ : మధ్య ప్రౌఢలు, ధీర, అధీర ధీరాధీరాది భేదములచే ఆరు విధములు, ఆరుగురు తిరిగి జేష్ఠ్య, కనిష్ఠా భేదములచే మొత్తము పండ్రెండు విధములు.

క. కావున స్వీయ త్రయోదశ
భావంబు నహించు; నన్య పరఁగు ద్వివిధ యై;
యీవారాంగన యేకవి
ధావహః యస్లెన్నఁగాఁ బదార్వురు సుదతుల్. 38

వ్యాఖ్య : స్వీయనాయిక ఈ పై విధమున పదమూడు విధములుగా నుండును. అన్య, అనోఢ, కన్యా భేదముచే ద్వివిధము సామాన్య ఏక విధము. మొత్తము నాయికలు పదునారు విధములు

తే. మఱియు శృంగారశంభుసంభావితాష్ట
తనువు లన నీమృగాక్షులు వినుతిఁ గాంతు
రష్టవిధభేదముల; వీరియాహ్వయములు
లక్షణము తేర్పరించెద లలితఫణితి. 39

వ్యాఖ్య : శృంగార రసము పరమేశ్వరునకు అష్టమూర్తులవలె అవస్థా భేదములను పట్టి నాయికలు ఎనిమిది విధములుగా నుందురు.

సీ. వరుఁడు కై వసమైన వనిత స్వాధీనభ
ర్తృక; ప్రియాగమవేళ గృహముఁ దనువు
నవరించునింతి వాసకసజ్జ; పతి రాక
తడవుండ నుత్కంఠఁ దాల్చునింతి
విరహోత్క; సంకేత మరసి నాథుఁడు లేమి
కనినార్తయగు కాంత విప్రలబ్ధ;

విభుఁ డన్యసతిఁ జెంది వేకువ రాఁ గుందు
నబల ఖండిత; యల్క నధిపుఁ దెగడి

తే. యనుశయముఁ జెందు సతి కలహాంతరిత; ని
జేశుఁడు విదేశగతుఁడైన గృశతఁ దాల్చు
సతివ ప్రోషితపతిక; కాంతాభిసరణ
శీల యభిసారికాఖ్యయై చెలువు మెఱయు 40

వ్యాఖ్య : భర్త తన స్వాధీనమయిన వనిత స్వాధీన పతిక. ప్రియాగమన సమయమున తన శరీరమును, గృహమును అలంకరించుకొను స్త్రీ వాసక సజ్జిక. పతి రాకకు ఆలస్యము చేయగా మిక్కిలి తడబాటు పడి స్త్రీ విరహోత్కంఠిత. సంకేత స్థలమునకు ప్రియుడు రాకపోవుటచే స్మరార్తిని పొందు స్త్రీవి ప్రలబ్ధ. ప్రియుడు పరకాంతతో గడిపి సంభోగచిహ్నములతో ఉదయమునరాగా బాధపడునది ఖండిత. కోపముతో భర్తను దూషించి వెడలగొట్టి, అతడు వెళ్ళిన తరువాత పశ్చాత్తాప పడునది కలహాంతరిత. ప్రియుడు పరదేశగతుడయిన కృశించునది ప్రోషిత భర్తృక. ప్రియుని వద్దకు తానే పోవునది అభిసారిక.

క. ఈరీతిఁ జెలఁగు సతిశృం
గారకలాకలితనాయికామణులకు వే
ర్వేర నుదాహరణంబులు
భూరిమధురవచనరచనముల నేర్పఱుతున్ 41

వ్యాఖ్య : ఈ శృంగార నాయికామణులకు ఉదాహరణాలు ముందు చెప్పబడును.

స్వాధీనపతిక :—

ఉ. శ్రీనిధి యోబళభూవరున్నృసింహునకు దైవసమై చెలంగఁగా
భూనుతవైభవస్ఫురణఁ బొల్చు యశోజలజాక్షి నిత్యస
న్మానితశీలయై ధవుని మన్నన నొదల నెక్కినట్టిదై
మానికవాహిని న్నగు సమంచనిజాతిశయంబు పేర్మికిన్. 42

వ్యాఖ్య : యశఃకాంత నృసింహునికి దైవసమం చెంది మహావైభవముతో భర్తృ సమ్మానం పొంది అతని నెక్కి కూర్చున్నదై గంగా నదిని చూచి నవ్వుచున్నది. ఇట నరసరాజు కీర్తి ఆకాశగంగ వలె స్వచ్ఛమై లోకమున నిండినదని భావము. కీర్తి కాంత స్వాధీన పతిక.

వాసకసజ్జిక :—

చ. యవనచమూనమూహములనాజిజయించియుదగ్రదిగ్జయో
త్సవవిభవాభిరాముఁడయి సారెకు నోబయనారసింహభూ
ధవుఁ డరుదెంచు లగ్నమునఁ దత్పురలక్ష్మివిభూషితోల్లస
ద్భవనవిశేషయై మృగమదాంబువవాసనఁ జాల్చునిచ్చలున్.

వ్యాఖ్య : నరసభూపాలుడు యవన రాజులను యుద్ధమున జయించి దిగ్జయోత్సవముతో తిరిగి వచ్చుచున్న సమయమున ఆపుర లక్ష్మి, గృహలక్ష్మి కస్తూరి వాసనలను వహించి యుండెను. ఇట పుర లక్ష్మిని వాసకసజ్జికగా వర్ణించెను.

విరహోత్కంఠిత:—

ఉ. నెచ్చెలులీ నృసింహధరణీవరుఁ దెచ్చెదమంచుఁబోయిరా;
రిచ్చట నీవునుం గరుణ యించుకలే కలరంపగుంపులన్
గ్రుచ్చెదవేలమత్ప్రియునిఁగూర్పుముమన్మథనీకుమద్విభుం
దెచ్చుటకై యొసంగెద మదీయకటాక్షములన్జయాస్త్రముల్.

వ్యాఖ్య : ఓ మన్మథా నా ప్రియుని తీసుకొని వచ్చెదమని నా చెలి కత్తెలు పోయి యింకను రారైరి. నీవు నిర్దయుడవై పుష్పబాణములతో కరుణలేక నన్ను బాధించుచున్నావు. నా కటాక్షములను జయాస్త్రములను నీకు ఒసంగెదను, నా ప్రియుని జయించి తీసుకొని వచ్చి నాకు కూర్పుము. ఈ నాయిక విరహోత్కంఠిత.

విప్రలబ్ధ:—

చ. ఎనయఁగ నీనివాసమున కే నరుదెంచెద నంచు నాపయిం
గనుఁగొన నిక్కపుంబ్రియము గల్గినవాఁడునుబోలెఁ బల్కి యీ
మనికికి రాక తక్కనను మానెడుఁగాక; మదీయదృష్టికిం
బనుపడి ముందునున్నగతి మాయలు సేయఁగ నేలభర్తకున్.

వ్యాఖ్య :- నా ప్రియుడగు నరసభూపాలుడు నీ నివాసమునకు నేనే వచ్చెదనని నాపై ప్రేమ కలిగినదానినివలె పలికి ఇటకు రాక మానెను. మానిన మాను గాక, ఎదుట నున్నట్లుగా నా దృష్టి కగపడు మాయలు పన్నుట ఎందులకు అని నాయిక తన ప్రియుడు సంకేత స్థలమునకు రాక పోవుటచే విచారించుచున్నది కాన విప్రలబ్ధ.

ఖండిత:—

చ. నృపులకు నెల్లవారల భరించుట యోగ్యముగాన నేఁటిరే
యపరిమితోత్సవంబునఁ బ్రియానదనంబులకేఁగి యే గియా

నరమున మధ్యాహ్నంబునకు నీ వరుదేరఁ బ్రభాతమయ్యెఁగా
కిపుడు నృసింహ! నీవయినొకించుక వంచనలే దెఱుంగుదున్

వ్యాఖ్య :- ఓ నృసింహ! రాజులు అందరిని సమానముగా భరించవలెను కాన నేటి రాత్రి ప్రియా సదనములన్ని చుట్టుముట్టి నా గృహమునకు వచ్చునరికి సూర్యోదయమయినది అని నాయిక, నాయకుడు అన్యకాంతా సంగమ మొనర్చి వచ్చినసంగతి కనిపెట్టి సోత్ప్రాసముగా పలుకుచుండుటచే ఖండిత నాయిక.

కలహాంతరిత:—

ఉ. అనఁగరాని కోపమున నప్పుడు కాంతుని ధిక్కరించుచో
మానదురాగ్రహాగ్రహము మానుపలేకపు డెందుఁబోయెనో
యీసనవింటిదంట యిపు డేఁపఁ దొడంగె భవిష్యదర్థము
ల్గానని నామనంబునకుఁ గావలె నిట్టి విషాదవేదనల్. 47

వ్యాఖ్య :- పట్టరాని కోపముతో ప్రియుని ధిక్కరించుటచే ఆతడు ఎచటకు పోయెనో, ఆ మన్మథుడు నన్ను బాధింప సాగెను. భవిష్యదర్థము గ్రహింపక వర్తించిన నా కిట్టి ప్రాయశ్చిత్తము కావలసినదే! అని నాయిక ప్రియుని నిందించి వెడలి పోయిన పిదప పశ్చాత్తాప పడుటచే కలహాంతరిత.

ప్రోషితభర్తృక:—

చ. చిరయశ! మోబభూవరునృసింహ! భవద్రిపుభామ
కాననాం
తరమున కేఁగి యందు నిజనాథుని గానక మన్మథార్తయై
వరుని సరోజపత్రమున వ్రాయునెడం గరము ల్సెమర్పఁగా
నరయ నిజాంగకంబె పగమయ్యె నటంచుఁ దలంచు దైవమున్.

వ్యాఖ్య:- ఓ నృసింహ నీ శత్రువు భార్య భర్తకు దూరమై మన్మథా ర్తితో సరోజపత్రము పై ప్రియుని చిత్రము లిఖించు చుండగా చేతులు చెమర్చుచుండుటచే తన అవయవములే తనకు శత్రువులయ్యెనని బాధపడు చుండెను. నాయకుడు పరదేశగతుడగుటచే నాయిక దుఃఖించుచుండి నట్లుగా వర్ణించుటచే ప్రోషితభర్తృక.

అభిసారిక:—

ఉ. నాతి మదిం బ్రియాభిసరణం బొనరింపఁదలంచెదీవు; చం
ద్రాతపసాంద్రదీధితు లజాండకటాహము నిండఁ బర్వఁగా
నీతలఁ బెట్లు గూడు రమణీ! వలెనే నొకవన్నెఁగాఁగ ము
క్తాతతులుం బ్రసూనములు జాల్వములందుము గంధసారమున్.

వ్యాఖ్య:- ఓ రమణీ! వెన్నెల లోకమంతయు వ్యాపించి యుండగా నీవు ప్రియుని అనుసరించుటకు పోవుచున్నావు. నీ కోరిక ఎట్లు తీరును. నీవు ముత్యాలహారము, తెల్లని పుష్పములు, మంచి గంధము ధరించి, వెన్నెలలో కలసి పొమ్ము. ఇట నాయిక ప్రియుని అభిసరించి పోవు చున్నది కాన అభిసారిక.

క. ఈయెనిమిది భేదంబులఁ
బ్రేయసులు పదార్వురుం బ్రభిన్నాత్మికలై
యాయతగతి నిల నూటిరు
వైయెనిమిది భేదములను వఱలుదు రెలమిన్. 50

వ్యాఖ్య :- వెనుక చెప్పబడిన విధముగా పదారు నాయికలు అష్ట విధ నాయికా భేదముచే నూటిరవై యెనిమిది భేదములతో ఒప్పుచుందురు.

క. ఇల నీసంఖ్యలఁ దగు సతు
లలయుత్తమమధ్యమాధమాభిఖ్యలఁ జె

న్నలరఁగ మున్నూటెనుబది
నలువురు నాయిక లటంద్రు నవరసరసికుల్. 51

వ్యాఖ్య :- నూట యిరువది యెనమండ్రు నాయికలు, ఉత్తమ, మధ్యమ అధమ భేదములచే మూడువందల యెనుబది నాలుగు విధములుగా నుందురు.

కావ్య స్వరూపము

తే. ఇంకఁ గావ్యస్వరూపంబు నేర్పరింతు
విగతదోషంబులును గుణాన్వితము లధిక
లసదలంకారభావోపలక్షితములు
నైన శబ్దార్థములు కావ్య మనఁ జెలంగు 52

వ్యాఖ్య:- దోష రహితము, గుణ సహితము, అలంకారయుక్తము అగు శబ్దార్థములు కావ్యమనగా చెల్లును.

క. తనువగు శబ్దార్థంబులు
ధ్వని జీవ మలంక్రియావితానము సొమ్ముల్
తనరుగుణంబులు గుణములు
ఘనవృత్తులు వృత్తు లౌర! కావ్యేందిరకున్. 53

వ్యాఖ్య :- కావ్యమునకు శబ్దార్థములు శరీరము, ధ్వని జీవము, అలంకారములు అలంకారములు, గుణములు గుణములు, వృత్తులు వృత్తులు

తే. అందు వాచకలక్షకవ్యంజకంబు
లనఁగ శబ్దప్రపంచంబు వినుతికెక్కుఁ;
ద్రివిధమై యర్థజాలంబు తేజరిల్లు
నవని వాచ్యంబు లక్ష్యంబు వ్యంగ్య మనఁగ

వ్యాఖ్య ; శబ్దము వాచక, లక్షక, వ్యంజకమను భేదములచే

మూడు విధములుగా నుండును. అర్థము వాచ్యము, లక్ష్యము, వ్యంగ్యము అని మూడు విధములు.

తే. శబ్ద వృత్తులు నభిధ లక్షణ యనంగ
వ్యంజన యనంగఁ బెనుపొందు; నంచు నభిధ
సంతతసంకేతితార్థ గోచరసుశబ్ద
ధామమై యోగ రూఢి భేదములఁ జెలఁగు. 55

వ్యాఖ్య : శబ్ద వ్యాపారమును అభిధ, లక్షణ, వ్యంజన అని మూడు విధములుగా విభజింపబడినది. ఒక శబ్దమునకు అర్థము తెలియ జేయునప్పుడు నడుమ జరుగు ప్రక్రియే శబ్ద వ్యాపారము. అభిధ సంజ్ఞా రూపమగు అర్థమును తెలియజేయును. అది యోగము, రూపము అని రెండు విధములు. కేవల సంజ్ఞా రూపమగు అర్థమూ కలది రూఢము, వ్యుత్పత్త్యర్థము కలది యోగము.

యోగమూలాభిధ :-

చ. అలఘుబలాభిరాముఁ డగు నా బలిరాజనృసింహమేదినీ
తలబలవైరిదానజలధారల నిచ్చలుఁ దేలి తేలి త
ద్గళితవిరోధిశోణితపదమ్ముల నిమ్ములఁ గూడి కూడి యా
జలధులు వాహినీశులనఁ జాలఁ జెలంగుఁబయో నిధానముల్.

వ్యాఖ్య : నరసరాజుగారి దానజలధారలను, వారి శత్రువాహినుల శోణితనదములు తమలో కలియుట వలన మొదట జలధులు అని పేరు బడిన సముద్రమునకు వాహినీశుడని పేరు కలిగినది. ఇచ్చట బలవైరి, వాహినీశులు యౌగికము. ఈ శబ్దములకు వ్యుత్పత్త్యర్థమును బట్టి ఇంద్రుడు, సముద్రుడు అని అర్థము. ఇవి యౌగికములు.

రూఢిమూలాభిధ :–

క. కులమణియై బలవత్ప్రభు
కులగిరికులిశంబునై యకుంఠితసధర్మా
కలనకలాలాలసుఁడయి
వెలయు న్నరసింహవిభుఁడు విశ్వోన్నతుఁడై. 57

ఇచట కుల, మణి, కులగిరి కులిశాది పదములన్నియు రూపములే కనుక, ఈ శబ్దశక్తి రూఢమూలాభిధ.

తే. ఇంక లక్షణ వివరింతు; నిందు గౌణ
వృత్తియు నభిన్నమై పొల్చు; నెట్లటన్న
క్షోణిసురుఁ డగ్ని యను నెడ శుచిగుణంబు
వాచ్యనిభవాభిధావిధియై చెలువుకతన. 58

వ్యాఖ్య : ఈ పద్యమునందు "క్షోణీసురుడగ్ని" అను నప్పుడు బ్రాహ్మణుడగ్ని వంటివాడు అను అర్థమున వాచ్యరూపమున గాక వ్యంగ్యరూపమున అతని శుచిత్వము మనకు అవగతమగుచున్నది. గౌణ వృత్తియు, లక్షణావృత్తియు ఒక్కటే భేదము లేదు.

క. బంధుర యోగ లక్షణ సం
బంధాశ్రయ వృత్తిమూలలక్షణ; నది సం
బంధనిబంధన [illegible]
[illegible] బరఁగుచు నుండున్. 59

వ్యాఖ్య : [illegible] లక్షణ మేర్పడును. ఈ లక్షణ సంబంధనిబంధన [illegible] నిబంధన అని ద్వివిధము. ఇట నిబంధన మనగా మూలము అని అర్థము.

తే. అందు జహదభిధేయము నజహదర్థ
యనఁగ సంబంధలక్షణ యలరు; సామ్య
గుణనిబంధన తాను ద్వైగుణ్య మందు
జగతి సారోప సాధ్యవసాయ యనఁగ. 60

వ్యాఖ్య : సంబంధ నిబంధన జహద భిధేయము (జహద్వాచ్యము), అజహదర్థము (అజహదభిధేయము, అజహద్వాచ్యము, అజహల లక్షణము) అని రెండు విధములు. సామ్య నిబంధన సారోప, సాధ్య వసాయి అని రెండు విధములు.

సీ. అల "గంగలో ఘోష" మను నెడ గంగాప
దంబు సంబంధి యౌ తటముఁ దెలుప
సంబంధలక్షణ జహదర్థ యగు నందు;
"మంచె ల్మ్రోసె" నటన్న మంచగతులు
దోఁచుఁ; "గోదండపఙ్క్తులు వచ్చె" నన విండ్ల
నమరు యోధులఁ దోఁప నజహదర్థ
"యవనిపాలుఁడు సింహ" మనువేళ సదృశతా
గుణసిద్ధిసామ్యలక్షణ చెలంగు;
తే. నందు నుపమాన ముపమేయ మప్రభిన్న
మైన సారోప; యుపమాన మగడితోఁప
మేయమై యున్న సాధ్యవసాయ; యిట్టి
లక్షణల కన్నిటి కొనర్తు లక్ష్యములను.

వ్యాఖ్య : "గంగలో గొల్లెత్త" అను పదమునందు గంగాపదము స్వార్థమును విడిచిపెట్టి గంగా తీరము అను అర్థమును తెలుపుచున్నది. కావున జహల్లక్షణ. అదేవిధంగా "మంచెలు మ్రోసెను" అను వాక్య

ములో మంచెలు మ్రోయవు. మంచెలపై నున్న జనులు అరచుచున్నారు అని అర్థము. ఇచట తన అర్థమును విడిచి వేరొక అర్థమును స్ఫురింప చేయుచున్నది కనుక జహల్లక్షణ, "కోదండ పంక్తులు వచ్చె" అను వాక్యంలో కోదండమును ధరించనవారు వచ్చిరి అని అర్థము. ఇట కోదండము ధరించినవారితోబాటుగా కోదండము కూడా వచ్చినది. ఇచ్చట స్వార్థమును విడిచిపెట్టలేదు. కావున అజహల్లక్షణ "అవనిపాలుడు సింహము అను వాక్యమునందు రాజుయందు సింహమునకున్న క్రౌర్యాది లక్షణములు గోచరించుచున్నవి. ఇందు ఉపమాన, ఉపమేయములు ప్రత్యేకముగా ప్రయోగించుటవలన సారోపలక్షణము. ఉపమేయమును చెప్పక ఉపమానము మాత్రము చెప్పినచో సాధ్యవసాయి లక్షణ అగును. ఉదాహరణ "సింహము వచ్చే" ఇందు సింహ సదృశుడగు రాజు వచ్చుచుండెనని అర్థము. రాజునకు సింహమునకు అభేదము పాటింపబడినది.

జహల్లక్షణ :-

చ. అగణితశౌర్యధైర్యవిభవాన్విత! యోబయనారసింహ! నీ
గగనచరామరాగశిబికర్ణ జయోన్నతదానలక్ష్మికిన్
జగములు సంతసిల్లె; నతిసాంద్రభవజ్జయ భేరిభాంకృతి
ద్విగుణితపైన్యఘోషముల వే వడఁకె న్రిపుపట్టణావళుల్.

వ్యాఖ్య : ఓ నరసరాజా! నీ దానలక్ష్మిని చూచి లోకములు సంతోషించినవి. నీ జయభేరి ధ్వనిని విని పట్టణములు వణకుచున్నవి. ఇట జగములు సంతసిల్లినవి, "వే వడకేన్ రిపు పట్టణావళుల్" అను స్థలంనందు అచేతనములగు లోకములు, పట్టణములు సంతసిల్లుట వణకుట జరుగదు. కనుక ఆ శబ్దములు తమ స్వార్థమును విడిచి లోకములోని ప్రజలు, పట్టణములోని శత్రువులు అని అర్థము గోచరించుచున్నది. గావున ఇది జహల్లక్షణ.

అజహల్లక్షణ :—

క. అనమరణరంగమున నీ
యసినటి నటియింపఁ గరుల హరుల న్నిరులన్
వెన నొసఁగు నార యెంతటి
రసికుఁడు నీవైరి యోబరాజన్నసింహా. 63

వ్యాఖ్య:- ఓ నరసరాజా! రణరంగమున నీ కత్తియను నాటకత్తె నటియించుచుండగా శత్రువులు నాట్యమును మెచ్చుకొని, గజతురగములు, సంపదలను కానుకగా ఇచ్చు చుండిరి. ఇట వాచ్యార్థమగు "సమర్పించు" అను అర్థమును విడిచిపెట్టక యే లక్ష్యార్థమగు "ఉపహార రూపమున సమర్పించుచున్నారు" అను తాత్పర్యార్థము గోచరించుచున్నది కాన ఇది అజహల్లక్షణ.

సారోపలక్షణ :—

మ. అమరద్వీపవతీర్ఘురాంతరపములం దాయాఢి నీలాంబుపూ
రము సూర్యాత్మజఁగాఁ దలంపుదురసారప్రౌఢిమైఁ గొందఱు
ద్యమతేజోఽధిక! నారసింహ! భవదుద్యత్కీర్తినిర్ధూతసం
భ్రమయౌగంగయకీర్తి దాల్చె నని నేభావింతుఁ జిత్తంబునన్.

వ్యాఖ్య :- గంగానదిలోని నల్లని ప్రవాహమును యమునా నదిగా భావించు చుందురు కాని గంగానది నీ కీర్తి వలన తన గర్వమును కోలుపోయి అపకీర్తిని ధరించినదని నేను భావించుచున్నాను. ఇట యమున ఉపమేయము, అపకీర్తి ఉపమానము, ఉపమానమానోపమేయములు అభిన్నముగా గోచరించుటచే సారోపలక్షణ.

సాధ్యవసాయలక్షణ :—

క. నిరతబుధప్రహ్లాదా
దరకరుఁడు హిరణ్యకశిపు దానోన్నతుఁడై
ధరఁ బోచిరాజవంశ
స్థిరరత్న స్తంభమున నృసింహాఖ్యుఁడు పుట్టెన్. 65

వ్యాఖ్య :- ప్రహ్లాద, హిరణ్యకశిపుల రాజ వంశమున నరస భూపాలుఁడను నృసింహుఁడు పుట్టెను. ఇట "నృసింహుఁడు పుట్టెన్" అనుట వలన ఉపమానము ఒక్కటియే గ్రహించబడినది కావున ఇట సాధ్యవసాయలక్షణము.

క. సంగతములగు పదార్థము
లం గల వాక్యార్థమున కలంకారంబై
రం గగు నర్థాంతర మర
యం గావ్యములందు వ్యంజనాఖ్యఁ జెలంగున్. 66

వ్యాఖ్య :- పద పదార్థములకు అన్వయము కలుగుటచే వాక్యార్థము కలుగును. కావ్యములందు ఆ వాక్యార్థములకు శోభాహేతువగు అర్థాంతరము గోచరించు చుండును. దీనినే వ్యంజన అందురు.

క. ప్రకృతోతపన్న కభిధకుఁ
బ్రకృతానుపపత్తిగోచరకు లక్షణకున్
బ్రకటితవిభేద్య వ్యంజన
ప్రకృతాప్రకృతోపపత్తిఁ బరఁగెడుకతనన్. 67

వ్యాఖ్య :- అభిధ ప్రకృతార్థమును మాత్రమే గోచరింప చేయును. లక్షణ ప్రకృతార్థము గోచరింపక పోగా, లక్ష్యార్థమును తెలుపును. వ్యం

జన ప్రస్తుతార్థము, అప్రస్తుతార్థమును తెలుపును, కాని వ్యంజనా శక్తి అభిధా లక్షణా శక్తుల కంటె విలక్షణమైనది.

ఆ. జగతి నదియు శబ్దశక్తిమూలంబును
నర్థశక్తిమూల మరయ నుభయ
శక్తిమూల మనఁగ సన్నుతిఁ గాంచుఁ; ద
దీయలక్ష్యములను దేటపఱతు. 68

వ్యాఖ్య :- ఆ వ్యంజనా వృత్తి శబ్ద శక్తి మూలవ్యంజన, అర్ధ శక్తి మూలవ్యంజన ఉభయశక్తిమూల వ్యంజన అని మూడు విధములు.

శబ్దశక్తిమూలవ్యంజన:—

క. ఘనత నృసింహానికరమునఁ
దనరెడు నసి నిజనమ్రగధారాగ్రనిమ
జ్జనతత్పరు లగు నరులకు
ననిమిషభావం బొసర్చు ననవరతంబున్. 69

వ్యాఖ్య :- నృసింహుని చేతికత్తెకు గురికాదలచిన నరులు తప్పపాటులేనివారై చూచుండిరి అని వాచ్యార్థము. నృసింహావతారము ధరించిన విష్ణువు చేతి ఖడ్గము, తన ఖడ్గధారలో మునగదలచిన వారికి దేవత్వము నొసగును అని వ్యంగ్యార్థము. ఇట శబ్దముల నానార్థశక్తిని ఆధారముగా నరస భూపాలుని వర్ణన ప్రస్తుతము, నరసింహావతార వర్ణన అప్రస్తుతము నృసింహ, తత్పరులగు నరులు, అనిమిషభావము అను శబ్దములు నానార్థ బోధకము కావున ఇట వ్యంజన శబ్దశక్తి మూలము.

అర్థశక్తిమూలవ్యంజన :—

చ. అలఘువరాక్రమక్రమసమగ్రభుజాగ్ర! నృసింహభూప! నీ
విలసదనూనదానగుణవిభ్రమ మెంతయు నాలకించి తా

వెలవెలఁబాఱె మేఘ మరవిందవిరోధియుఁ గందువాఱె నా
కులపడెఁ గల్పశాఖి తృణకోటిఁ గ్రసించె సురధేనువున్.

వ్యాఖ్య :- ఓ నృసింహా నీ దానగుణమును విని మేఘుడు తెల్లబోయెను. చంద్రుడు నల్లబడ్డను పొందెను కల్పవృక్షములు వ్యాకులపాటుచే ఆకులను రాల్చెను కామధేనువు గడ్డి కఱచెను (అవమాన పడెను). ఇట వెలవెల బాఱు, కందువాఱు, గడ్డి కఱచు అను శబ్దములు ప్రస్తుతార్థములను తెలుపుచు, అర్థాంతరమున సిగ్గుపడెను అను వ్యంగ్యార్థమును గోచరించుటచే ఇట అర్థశక్తిమూల వ్యంజన.

ఉభయశక్తిమూలవ్యంజన :—

క. అరిదరకరుఁడై సుమనో
వరభరణధురీణుఁడై యనివారితలక్ష్మీ
స్థిరవాసభాసురుఁడై
నరసింహుఁడు వొల్చుఁ ద్రిభువనస్తుతమహిమన్. 71

వ్యాఖ్య :- నరసరాజు శత్రు భయంకరుడై, పండితులను ఆదరించువాడై, రాజ్యలక్ష్మి స్థిరనివాసముతో, త్రిభువనస్తుత మహిమతో వెలుగొందుచుండెను అని వాచ్యార్థము.

నృసింహావతారము దాల్చిన విష్ణుమూర్తి దేవతలను భరించుట యందు ధైర్యము గలవాడై, లక్ష్మీదేవి స్థిర నివాసముచే, త్రిభువన స్తుత మగు మహిమతో వెలు గొందు చుండెను అని వ్యంగ్యార్థము. ఇట అరిదరకరుడు అనుచోట అర్థశక్తిమూలమును మిగిలినచోట్ల శబ్దశక్తిమూల వ్యంజన ఉండుటచే నిది ఉభయశక్తిమూల వ్యంజన.

తే. మఱియు రచనాశ్రయంబులై మధురరసవి
వేశయోగ్యత వృత్తులు కైశికియును

నారభటియును సాత్వతి భారతియును
నాఁగఁ బొగడొందుఁ దల్లక్షణము లొసఁగ. 72

వ్యాఖ్య :- కైశికి, ఆరభటి, సాత్వతి, భారతి అను వృత్తులు రచనాశ్రయములై, మధుర రస విశేష యోగ్యముగా నుండు.

మ. చెలఁగుం గైశికి కోమలార్థ రచనాశ్రీ: నుద్ధతార్థక్రమా
చలితాడంబరబంధ స్ఫూర్తి యారభటి; యీషత్ప్రౌఢసందర్భని
శ్చలయా సాత్వతి; పొల్చు భారతియు నీషత్కోమలార్థ
క్రమం
బుల; నీ వృత్తులకున్యథోచితరసస్ఫూర్తుల్నిరూపించెదన్ 73

వ్యాఖ్య : కోమలమైన అర్థమును వర్ణించుటకు కైశికి వృత్తియు, ఉద్ధతమైన అర్థమును వర్ణించుటకు ఆరభటి, ఈషత్ప్రౌఢమయిన అర్థమున వర్ణించుటకు భారతియు ఈషత్కోమలమయిన అర్థమును వర్ణించుటకు సాత్వతి వృత్తులను ఆశ్రయించవలయును.

ఈ వృత్తులకు ఏయే రసము లుచితములో నిరూపింపబడును.

తే. కైశికి చెలంగు శృంగార కరుణాలందు;
నారభటి రౌద్రబీభత్సహారిణి యొసఁగు;
నలరు భారతి హాస్యశాంతాద్భుతముల;
నమరు సాత్వతి వీరభయానకముల 74

వ్యాఖ్య : కైశికి శృంగార కరుణరసములయందు, ఆరభటి రౌద్ర బీభత్స రసములయందు, భారతి హాస్య, శాంత, అద్భుతములయందు సాత్వతి వీరభయానకముల యందు అమరును.

కైశికి :-

ఉ. తిన్నని మేనుగన్నుఁగవ తేటలుఁ దేనియలొల్కు మాటలున్
సన్నపుఁ గౌనుఁ గుంకవపుఁ జాయలుఁ దేఱు మెఱుంగుఁ జెక్కు
లున్
గ్రొన్నెలవంటి నెన్నుదురు గుబ్బచనుంగవ తళ్కుఁజూపులున్
జెన్నెసలారఁ గన్య నరసింహనృపాలునిఁ జూచె విలాసధన్యయై. 77

వ్యాఖ్య : ఇందు నృసింహుని చూచుచున్న విలాసవతియైన కన్యను వర్ణించెను. కైశికీ వృత్తిని ఆశ్రయించి వైదర్భీరీతిచే శృంగార రసము వ్యక్తమగుచున్నది.

ఆరభటి:-

మహాస్రగ్ధర. ప్రతిపక్షక్ష్మాపవక్షః ఫలకవిదళనప్రౌఢగాఢ
ప్రతాప
ప్రతిభాసంరంభగుంభ ప్రబలసుబల శుంభన్నృసింహో
గ్రగంభీరో,యుత మై కల్పాంతదృశ్యద్ద్యుమణి ధగధగ
ప్రోద్యత్జ్వాలజ్వాల, ప్రతికూలప్రక్రమం బై వరఁగు నరస
భూపాలదోఃఖడ్గ మాజిన్. 78

వ్యాఖ్య: నరసరాజు చేతి ఖడ్గము శత్రువులగుండెలను చీల్చుటయందు ప్రళయకాలాగ్నివలె [illegible] మండుచున్నది. యుద్ధమునందు తాండవించుచున్న నరస భూపాలుని ఖడ్గము వర్ణించుట వలన గౌడీ రీతిచే రౌద్రరసము అభివ్యక్తమగుచున్నది. మిక్కిలి ఉద్ధతార్థ సందర్భమును వర్ణించుట వలన ఆరభటీ వృత్తి గోచరించుచున్నది.

భారతి :-

సీ. నీ కీర్తి కెన యని నెగడిన సురదంతి
శిరము మధ్యే భిన్నతరము గాదె
నీ కీర్తితోఁ బ్రతి నెరసిన యిందుమం
డలము పదాఱు ఖండములు గాదె
నీ కీర్తి నోరసిన శాకోదరస్వామి
తల సహస్రచ్ఛిదాకులము గాదె
నీ కీర్తిఁ బోలఁ బూనిన ధవళాంభోజ
తతి శతధా దళితంబు గాదె

తే. యహహా! నీ కీర్తి కవనిలో నమరకరియు
గిరియు నిందుండు గిందుండు సురగవతియు
గిరియుఁ దెలిదామరచాలు గీలు నెనయె
యాబళేంద్రునినారసింహక్షితీంద్ర? 77

వ్యాఖ్య : ఓ నరసరాజా నీ కీర్తితో సాటి వచ్చునట్లుగా ఏనుగు తల ద్వీధాభిన్నముగా నుండుట, చంద్రుడు పదాఱు కళతో నుండుట, అనంతుడు వేయి తలలతో నుండుట, తామర పూవునకు నూఱు దళము లుండెను అని వర్ణించెను. యిది అద్భుత రసానుకూలమగు వస్తువర్ణ మగుటచే వైదర్భీతిని ఆశ్రయించి కొంచెము మృదు సందర్భమున వర్ణించుటచే భారతివృత్తిని ఆశ్రయించినది

సాత్వతి :-

చ. ఉభయురగండ! తావకరణోగ్రజయానకము ల్ఘుభుల్ఘుభు
ల్ఘుభు లని మ్రోయఁగా భపదకుంఠితవీరభటు ల్ప్రభుల్ప్రభు

ప్రభు లని శత్రుభూపతులపైఁ జొరఁ బాఱు నెడ న్విభు
ల్విభు, ల్విభు లని సంభ్రమించుచును వేడ్కఁ బఠింతు సురవర్య
భామినుల్. 78

వ్యాఖ్య: ఓ శుభయురగండ- నీ భయములు విని శత్రువులు గుబులు చెందుచుండగా, వీర భటులు శత్రువులపై ప్రభుల్, ప్రభుల్ అని పొరవడుచుండగా శత్రురాజుల భార్యలు భర్తలు, భర్తలు" అని సంభ్రమముతో నుండిరి ఇది వస్తువు కిన్న రసానుకూలము. కావున పాంచాలి రీతి వ్యక్తమగుచున్నది ఈ ప్రౌఢార్థసందర్భము కావున సాత్వతీ వృత్తిని ఆశ్రయించినది.

తే. ఇంక రీతులు వివరింతు; వృత్తు లట్ల
నమరు కావ్యార్థపదవిన్యాససౌష్ఠవములు
గాన సందర్భమాత్రసంగతము లైన
కతన రీతులు వృత్తిభిన్నలఁ జెలంగు. 79

వ్యాఖ్య: వృత్తులవలె రీతులకు అర్థముతో సంబంధములేదు. పదముల కూర్పును ఆశ్రయించి యుండును కనుక వృత్తులు, రీతులు భిన్నములు.

తే. సరసగుణరీతు లవి కోమల ప్రౌఢపదవి
న్యాసములను; నందు వైదర్భి యనఁగ
గౌడి పాంచాలి యనఁ బొల్చు; గ్రమముతోడ
వీనికి లక్షణంబులు విశదపఱతు. 80

వ్యాఖ్య: కోమల పదరచనను, ప్రౌఢ పదరచనను ఆశ్రయించియు, ఉభయ పదరచనను ఆశ్రయించియు రీతులు వైదర్భి గౌడి, పాంచాలి, అని రీతులు మూడు విధములు.

తే. అల్పసమాసబంధయుత యనాయతసమాస
యగుచు వైదర్భి, మాధుర్యయుతయును ఖరస

మాన యగు గౌడి; యుభయాత్మమహిమ గల్గి
యలరుఁ బాంచాలి; పీని లక్ష్యము లొనర్తు. 81

వ్యాఖ్య :- మృదు పదములు, అల్ప సమాసములుగల రచన వైదర్భి, పరుషాక్షరములతో గూడి, దీర్ఘ సమాసములు గల రచన గౌడి, కొంత మృదు పదరచన కొంత పరుషపద రచన గలది పాంచాలి.

వైదర్భి :—

శా. ఆలావణ్య మగణ్య మాగుణగణం బవ్యాజ మాతేజము
ద్వేలం బావినయం బమేయతర మావీర్యం బనిర్వాచ్యమా
యాలాపం బతిసత్య మావితరణం బాశాంతవిశ్రాంత మా
శీలం బార్జవమూల మెన్నఁదరమే శ్రీనారసింహేంద్రునిన్.

వ్యాఖ్య:- ఇందు నారసింహుని లావణ్యము, తేజము, వినయము, వీర్యము, ఆలాపము, వితరణము, శీలమును, మృదు పదములచే వర్ణించెను. "ఆశాంత విశ్రాంత" అను స్థలమునందు అల్ప సమాసమును ప్రయోగించెను కావున ఇది వైదర్భిరీతి.

గౌడి :—

శా. అంభోరాశిగభీర! యోబయనృసింహా! నీ రణోదస్తదో
స్స్తంభోత్తంభితజృంభితాసిలతికాసంరంభసంభావనా
దంభానర్గళదుర్గ దుర్గమమదోద్యద్దుష్టధృష్టారిరా
ట్శుంభచ్ఛుంభనిశుంభసంభ్రమహరస్ఫూర్తిన్వి
జృంభించురా.

వ్యాఖ్య :- నీ చేతియందు విజృంభించుచున్న ఖడ్గమను కాళికాదేవి శత్రురాజులను శుంభ నిశుంభులను సంహరించు చున్నది. ఈ పద్యము

ందు పరుషాక్షర పదములు (స్తంభ, జృంభిత, అదోర్ధుష్ట), అదోర్ధుష్ట కృష్టారి....స్ఫూర్తిన్ వంటి దీర్ఘ సమాసములు కలవు కావున ఇది గౌడి వృత్తి.

పాంచాలి :—

శా. ఆరూఢిం దప మాచరించెదవు చంద్రా! యుల్ల మందాకినీ
తీరక్షోణితటీన్మహానటజటాదీర్ఘాటవీవాటిలోఁ
బ్రారబ్ధం బగు మేనియంకము హరింప న్వేఁడి యింతేల? నీ
కారాధింపఁగ రాదె యోబయనృసింహాధ్యక్షుసత్కీర్తులన్.

వ్యాఖ్య :- ఓ చంద్రా! నీ మేని అంకమును హరించుటకై తప మాచరించు చుంటివి కాని, నృసింహుని సత్కీర్తులను ఆశ్రయించవచ్చును కదా. ఇందు మృదుపద బంధములతో, "మహానటజటా దీర్ఘాట వీ వాటి" వంటి దీర్ఘ సమాసములు ప్రయోగించుట వలన ఇట పాంచాలి వృత్తి.

ఉ. పాక ముదీరితార్థపరిపాక మనం దగు; నందు గోస్తనీ
పాకము నారికేళఫలపాక మనన్ ద్వివిధంబు; గోస్తనీ
పాకము సంవృతార్థ పరిపాకనివేద్యము; నారికేళపా
కాకలనంబు గూఢ నిబిడార్థవిచార్యము; వీనిలక్ష్యముల్.

వ్యాఖ్య :- భావసుబోధకత్వమును బట్టి పాకమును రెండు విధములుగా విభజింప వచ్చును. ద్రాక్షాపాకము (గోస్తనీ పాకము), నారికేళ పాకము. ద్రాక్షా పాకమనగా భావము రహస్యముగాక సుబోధకమైనది నారికేళ పాకము నందు భావము గూఢముగా నుండును ఇట అర్థము అను పదమునకు భావమని గ్రహించ వలయును.

ద్రాక్షా పాకము :—

క. వాలికలై వెలిదమ్ముల
పోలికలై చందమామపులుఁగులకును వా

మేలికత్తైన నిరీక్షణ
మాలికల నృసింహుఁ జూచె మదవతి వేడ్కన్. 86

వ్యాఖ్య :- ఇందు నృసింహుని చూచుచున్న మదవతియొక్క చూపును వర్ణించెను. ఇట భావము సుబోధకముగా నుండుటచే నిది ద్రాక్షాపాకము.

నారికేళపాకము :—

మ. వరభూషాదులపై మనంబిడక దృగ్వ్యాపార మెంతేఁ బర
స్పరసందర్శనాతిభిన్న మయి చూపట్టంగఁ గార్యాంతర
స్మరణం బేమియు లేక నిశ్చలత నీసాంగత్యముం గోరి మా
హరిణీలోచన యాత్మయందు నరసింహా! నిన్ను భావించెరా!

వ్యాఖ్య :- మా చెలికత్తె తన మనస్సును ధనకనక వస్తు వాహనాదులపై పోనీక, పరస్పర సందర్శనాతి భిన్నము కానిది కాగా కార్యాంతర స్మరణము లేనిదై యుండెను. అర్థము స్పష్టముగా గోచరింపక క్లేశముగా నుండుటచే నిది నారికేళపాకము.

క. కదిసి పదంబులు ముందటి
పదములతోఁ బరమమైత్రిఁ బరఁగి పరపదా
స్పద మన కుండినఁ గృతులం
దది శయ్య; తదీయలక్ష్య మాపాదింతున్. 88

వ్యాఖ్య :- ఒక పదమునకు ముందటి పదముతో కూర్పు మైత్రియే శయ్య. అనగా ఏ పదము తరువాత ఏ పదమును కూర్చిన సౌందర్యము కలుగునో అట్టిమైత్రి శయ్య అని భావము. రీతులయందు పదములు మార్చినను సౌందర్యము చెడదు. శయ్య యందు పదముల మార్పు పొనగదు.

క. రతిపతివో చెలువున భా
రతిపతివో సుతగుణాభిరామత రామ
క్షితిపతివో ధర నోబ
ళక్షితిపతివరసింహా శౌర్యజితనరసింహా! ౮౯

వ్యాఖ్య :- ఓ నరసింహా నీవు రతిపతివా, భారతి పతివో, రామ క్షితిపతివో, జోబళక్షితిపతివో అని అను ప్రాసభూయిష్ఠమైన శబ్దములను ప్రయోగించి శయ్యా సౌందర్యమును సాధించెను.

కా వ్య వి శే ష ము లు

తే. ఇట్లు కావ్యస్వరూపంబు నేర్పరించి
యింకఁ గావ్యవిశేషము లొప్పఁగ నుతు
నటనకటుధూర్జటిజటాగ్రచటులసింధు
ఘుమఘుమారంభగంభీరగుంభనముల. ౯౦

వ్యాఖ్య :- ఈ విధముగా కావ్య స్వరూపమును తెలియజేసిన పిదప కావ్య విశేషములను తెలుపుదును.

తే. వ్యంగ్యము ప్రధానమైనను నప్రధాన
మైన నస్ఫుటమైన గావ్యము త్రిసంఖ్య
నమరు నుత్తమమధ్యమాధమత, ధ్వని గు
ణీభూతవ్యంగ్యమును జిత్రమై కడంకి

వ్యాఖ్య :- వ్యంగ్యము ప్రధానమైన కావ్యము ఉత్తమ కావ్యము. వ్యంగ్యము అప్రధానమైన (వాచ్యము ప్రధానమై నది) మధ్యమ కావ్యము వ్యంగ్యము అస్ఫుటముగా లేనిది అధమ కావ్యము.

ధ్వని:-

సీ. తల యెత్తుకొనఁ గల్గెఁ గులమువారలలోనఁ
బదివేలు శిరముల పాఁపఱేని;
కనుచుమచ్చాయనిహార మొందఁగఁ గల్గె
జిమ్మచీఁకటిమ్రింగు నెమ్మి కాని;
కమృతాబ్ధిలో నిద్ర యొనరింపఁగఁ గల్గె
వెలిదమ్మిపొక్కిటి వేల్పుసామి;
కల మహానటజటావలభి నుండఁగఁ గల్గె
నెలకొన్న చల్లనివెలుఁగువాని;
తే. కవుర! భువనాతిశాయియై భవవిభూతిఁ
బూని జగదేకజేగీయమానుఁడైన
యోబభూపాలునరసింహుఁ డుర్వియందు
నవతరించి శుభస్ఫూర్తి నతిశయిల్ల. 92

వ్యాఖ్య : ఆదిశేషుడు తన కులము వారిలో తలయెత్తుకొని విశ్రాంతిగా తిరుగుచుండెను. సూర్యుడు ఛాయదేవితో విహారము చేయగలిగెను. విష్ణువు పాలసముద్రంలో విశ్రాంతిగా నిద్రింపగల్గెను. చంద్రుడు శివుని జటాజూటములో విశ్రాంతిగా నుండగలిగెను. నరసరాజు భూమి యందు అవతరించుటచే వీరందరికి విశ్రాంతి చిక్కెను అనుటలో నరస రాజు భూభారమును వహించుటవలననే శేషుడు, సూర్యుడు, విష్ణువు, చంద్రుడులకు విశ్రాంతి లభించినదని భావము."

తే. ఇందుఁ "దలయెత్తుకొనఁ గల్గె దండశూక
పతికి" నన నారసింహభూపాలుఁ డుర్వి

తాల్చె నను వ్యంగ్య మాదియా ధ్వనులు దోఁచఁ
దనరు నుత్తము కావ్యమై ధ్వని యనంగ. 93

వ్యాఖ్య: నరసరాజు భూభారమును వహించుటవలన ఆదిశేషుడు తన తలపై నున్న భారము తగ్గి తలయెత్తుకొనగలిగెను ప్రతాపమును వహించుటచే సూర్యునకు, ఆర్తరక్షణ వహించుటచే విష్ణువునకు, కీర్తిని వ్యాపింపచేయుటచే చంద్రునకు విశ్రాంతి లభించినదను వ్యంగ్యం గోచరించుటచే ఇది ఉత్తమ కావ్యమునకు ఉదాహరణ.

గుణీకృతవ్యంగ్యము :-

క. కొలు వాస మొసఁగి సురగవి
వెలికిలఁబడు; గల్పతరువు వేఁడిన మఱి యా
కులపడి పండ్లిగిలించును;
నలువుగ నినుఁ బోలఁగలవె నరసింహనృపా. 94

వ్యాఖ్య: ఓ నరసరాజా కామధేనువు తన్నుకొలుచువారికి వెలికిలబడును. (పొదుగు చూపును) కల్పతరువు తన్ను వేడుటకు వచ్చిన వారిని చూచి ఆకులపడి (ఆకులను రాల్చి) పండ్లిగిలించును (పండ్లను రాల్చును) కావున అవి నిన్ను పోలగలవా.

క. "నినుఁ బోలఁగలదె సురతరు"
వను నెడ లే దనెడి వ్యంగ్య మరయఁగ వాచ్యం
బు నతిక్రమించ మించమిఁ
దనరు నర్థ మిది గుణీకృతవ్యంగ్యంబై. 95

వ్యాఖ్య: ఇది "పోలఁగలదె సురతరువు" అను స్థలమునందు పోలలేదు అను వ్యంగ్యము గోచరించును. వాచ్యార్థమును మించి

వ్యంగ్యార్థము గోచరించుచున్నది కావున గుణీభూత వ్యంగ్యము అనగా మధ్యమ కావ్యమునకు ఉదాహరణ.

క. చిత్రము శబ్దార్థోభయ
చిత్రము లనఁ ద్రివిధగతులఁ జెలఁగు; నదియు నం
స్మాత్రితమగు ముందఱ నా
చిత్రాలంకారతతులు చెప్పెడిచోటన్. 96

వ్యాఖ్య : చిత్రకావ్యము శబ్దచిత్రము, అర్థచిత్రమూ శబ్దార్థోభయ చిత్రము అని మూడు విధములు.

క. ద్వివిధం బగు ధ్వని కృతులం
దవిరళగతి లక్షణాభిధాయోజితమై
యవివక్షితవాచ్యంబును
వివక్షితాన్యపరవాచ్యవృత్తియు ననగన్. 97

వ్యాఖ్య : కావ్యములందు ధ్వనిలక్షణామూలధ్వని, అభిధా మూల ధ్వని అని రెండు విధములు. లక్షణా మూల ధ్వనికి అవివక్షిత వాచ్య మనియు, అభిధామూలమునకు వివక్షితాన్య పరవాచ్యమని పేరు. అవి వక్షత వాచ్యధ్వనియందు వాచ్యార్థములకు వివక్షలేదు. వివక్షితాన్య పర వాచ్య ధ్వనియందు వాచ్యార్థమున్నను వ్యంగ్యమును చమత్కరింప చేయును.

క. చను నత్యంతతిరస్కృత
మన నర్థాంతరసమేత మనల ద్వివిధతఁ గై
కొని; యవివక్షితవాచ్యం
బినుమడి యగు వాక్యపదము లెనసిన నదియున్. 98

వ్యాఖ్య : అవివక్షిత వాచ్యధ్వని అత్యంత తిరస్కృతి వాచ్యము

అర్థాంతరసంక్రమిత వాచ్యము అని రెండు విధములు. ఈ ద్వివిధము లయిన ధ్వనులు వాక్యగతము, పదగతము అని రెండు విధములు.

చ. నను పుగపీఁ చెలక్ష్యములోన 'త్రాధరిత్రిం దిరుఁ'డన్న ధృష్టుఁడ
న్ధ్వని యభిభూతవాచ్యముగఁ దత్ప్రథమంబు చెలంగు; 'యౌ
వను, త్రసరంగఁ గ్రొవ్వుమానుఁ'డనం దద్యువనాళిని ద్రుంచు
నీతఁ డ,న్ధ్వని యితరార్థ సంక్రమిత వాచ్యముగాఁగ ద్వితీయ
మింపగున్. 99

వ్యాఖ్య : నరసభూపాలుడు ధృతీందిరుడు" అనుచో అత్యంత తిర స్కృత వాచ్యమై నరసభూపాలుడు ధృష్టుడు అను వ్యంగ్యార్థము గోచ రించుచున్నది "యౌవనుల్ మనమున గ్రొవ్వుమాను "అనుచోట" "నీతడు మదించిన తురుష్కులను సంహరించునని వ్యంగ్యార్థము. ఇందు వాచ్యార్థము, అర్థాంతరమున సంక్రమించుటచే నిది అర్థాంతర

అరయ మఱియు వివక్షితాన్యపరవాచ్య
మవని లక్ష్యక్రమవ్యంగ్య మన నలక్షి
తక్రమవ్యంగ్య మన ద్వివిధంబు; వీని
లక్ష్యముల నేర్పరించెద లలితఫణితి. 100

వ్యాఖ్య : వివక్షితాన్యపరవాచ్య ధ్వని సంలక్ష్యక్రమ వ్యంగ్య మనియు, అసంలక్ష్య వ్యంగమనియు రెండు విధములు. సంలక్ష్యక్రమ వ్యంగ్యమనగా వాచ్యార్థ వ్యంగ్యార్థములు క్రమము స్ఫుటముగా గోచరిం చుట. వాచ్యార్థ, వ్యంగ్యార్థముల క్రమము ఎచట సూక్ష్మముగా గోచరించి వదో అది అసంలక్ష్యక్రమ వ్యంగ్యము.

తే. 'ఇతఁడు నరసింహుఁ' డనుచోట నిది యు వ్యంజ
కం బగుచు ధృష్టుఁ డనెడు వ్యంగ్యమును వరుసఁ

దెలుప లక్ష్యక్రమవ్యంగ్య; మిల నలక్షి
తక్రమవ్యంగ్య మిట్లవేద్యక్రమంబు. 101

వ్యాఖ్య :- "ఇతఁడు నరసింహుఁడు" అనుచోట ముఖ్యార్థమునకు బాధ కలుగక "నరసింహ" శబ్దశక్తినిబట్టి "విష్ణువు" అను అర్థాంతరము గోచరించుచున్నది. నరసింహ పదమునకు, భూపాలుడనియు, విష్ణువనియు అర్థక్రమము గోచరించుటచే సంలక్ష్య క్రమ వ్యంగ్యము. అసంలక్షితక్రమ వ్యంగ్యమున వాచ్యార్థ, వ్యంగ్యార్థముల క్రమము గోచరింపదు.

తే. అందు లక్ష్యక్రమవ్యంగ్య మమరు శబ్ద
శక్తిమూలం బనఁగ నర్థశక్తిమూల
మన నుభయశక్తిమూలంబు ననఁ ద్రిసంఖ్య
దాల్చు; వేర్వేఱు వీనిభేదము లొనరు. 102

వ్యాఖ్య :- ఈ లక్ష్య క్రమవ్యంగ్యము శబ్దశక్తిమూల, అర్థశక్తిమూల, ఉభయశక్తిమూల అని మూడు విధములుగా నుండును.

క. తనరారు వస్తురూపం
బనఁగ నలంకారరూప మనఁగ ద్వివిధ మై
ఘనవాక్యపదగతత్వం
బున నాల్గగు శబ్దశక్తిమూలము ధరణిన్. 103

వ్యాఖ్య :- శబ్దశక్తి మూలధ్వని వస్తుధ్వని (శబ్దశక్తిమూలవస్తుధ్వని) అలంకారధ్వని (శబ్దశక్తి మూలాలంకారధ్వని) అని రెండు విధములు. ఈ శబ్దశక్తిమూలధ్వని పదవాక్య భేదములచే మొత్తము నాలుగు విధములు.

సీ. సమధికం బగు నర్థశక్తిమూలము స్వతః
ప్రతిపన్నమును గవి ప్రౌఢవచన
సిద్ధంబు సుకవినిబద్ధోక్తి సిద్ధంబు
ననఁ ద్రిరూపం బగు; నవియు వస్తు
కలితవస్తుధ్వని యన వస్తుభవదలం
కృతిమయధ్వని యలంకృతినిరూఢ
వస్తుధ్వని యలంకృతిస్తుతాలంకృతి
ధ్వని యన నాల్గుభేదములు వరుస

తే. నొక్కొకటి దాల్చు రవిసంఖ్య నొనరు నవియుఁ,
దనరు ముప్పదియా ఱై పదప్రబంధ
వాక్యగతభేదముల నిట్లు వఱలు; నుభయ
శక్తిమూలంబు నేక మై జగతియందు. 104

వ్యాఖ్య :- స్వతస్సిద్ధార్థ శక్తిమూల వస్తుధ్వని, స్వతఃసిద్ధము, కవి ప్రౌఢ వచన సిద్ధము, సుకవి నిబద్ధోక్తము అని మూడు విధములు. ఈ మూడును ప్రత్యేకముగా వస్తుధ్వని, అలంకార ధ్వని అని రెండేసి విధములు. అందు వస్తుధ్వని వస్తుకృత వస్తుధ్వని, వస్తుకృత అలంకార ధ్వని అని రెండు విధములు. అట్లే అలంకార ధ్వని, అలంకారకృత వస్తుధ్వని, అలంకార కృత అలంకార ధ్వని అని రెండు విధములు. మొత్తము మూడర్థములకు పండ్రెండు భేదములగును. ఈ భేదములన్నియు ఒక్కొక్కటి వాక్యగతము, పదగతము, ప్రబంధ గతము, అని మూడేసి భేదములుండును. ఇట్లు అర్థశక్తి మూలధ్వని ముప్పదియారు విధములు. ఉభయ శక్తి మూలము ఒకే విధము.

క. నలువదియొక రూపంబులఁ
బొలుపగు నీరీతిభేదముల కాస్పద మై
యల సంలక్ష్యక్రమమున
నలరెడు వ్యంగ్యం బశేష మొప్పాదింతున్. 105

వ్యాఖ్య :- శబ్దశక్తి మూలధ్వని నాలుగు విధములు. అర్థశక్తి మూలధ్వని ముప్పదియాఱు భేదములు. ఉభయశక్తి మూలధ్వని ఏక విధము. మొత్తము సంలక్ష్యక్రమ వ్యంగ్య ధ్వనికి నలువది యొక్క భేదములు.

క. అసమవిభావాదులచే
రసధ్వని జనించువేళఁ గ్రమ మొదవమిఁ బెం
పొసఁగు నలక్ష్యక్రమమై
యొసఁగిన వ్యంగ్యంబు; దీని కెల భేదంబుల్. 106

వ్యాఖ్య :- విభావానుభావ, వ్యభిచారుల సంయోగము వలన రసము నిష్పన్నమగును ఆ రసము వ్యక్తమగునప్పుడు వాచ్యార్థ, వ్యంగ్యార్థముల క్రమము గోచరింపదు కావున రసాది ధ్వని అసంలక్ష్య క్రమ వ్యంగ్యమగును.

క. పదవాక్యవర్ణరచనా
పదైకదేశములఁ గృతులఁ బరఁగుచు నారా!
యిది గూడ, నలువదే డగుఁ
బదిలముగ వివక్షితాన్యపరవాచ్య మిలన్. 107

వ్యాఖ్య :- అసంలక్ష్య క్రమ వ్యంగ్యము పదగతము, వాక్యగతము, వర్ణగతము, రచనాగతము, పదైక దేశగతము, ప్రబంధగతము, (కావ్యగతము) అని ఆఱువిధములు. సంలక్ష్య క్రమ వ్యంగ్యము నలువది యొక్క భేదములు, అసంలక్ష్య క్రమ వ్యంగ్యము అరు విధములు మొత్తము వివక్షితాన్య పరవాచ్య ధ్వని నలువదేడు భేదములు.

క. మును నవివక్షితవాచ్యం
బునఁ గలిగిన నాలుభేదములు నివి గూడరి
దనరుఁ గృతి జీవశుద్ధ
ధ్వని యేకశతార్థభేదసంతతం బగుచున్. 108

వ్యాఖ్య :- అవివక్షిత వాచ్యధ్వని నాలుగు విధములు. అవివక్షిత వాచ్యధ్వని, వివక్షితాన్యపర వాచ్యధ్వని భేదములు కలసి ఏబది యొక్క భేదములగును. ఇవి శుద్ధభేదములు (అసంకీర్ణధ్వనులు)

క. ప్రకృతంబు లైన యీధ్వను
లొకటొకటిం గూడ నేఁబదొక భేదములం
బ్రకటిత మగుఁ బ్రాగ్భేదం;
బకట! ద్వితీయంబు నేఁబ దగు నీరీతిన్. 109

వ్యాఖ్య :- ఈ యేబది ఒక్క భేదములలోను ఒక్కొక్క దానితో, వేఱొక్క దానికి సంబంధముక్షి కల్పించినచో ఎక్కువ భేదములు కలుగును. అప్పుడు మొదటి భేదము ఏబది యొక్క విధములు. రెండవది ఏబది భేదములు అగును.

క. కృతి నన్నియు నేకైకో
న్నతసముచితసంఖ్య గైకొనఁగ మిశ్రంబుల్
క్షితి వడ్వింశత్యుత్తర
శతత్రయాన్వితసహస్రసంఖ్యఁ జెలంగున్. 110

వ్యాఖ్య :- అవివక్షిత వాచ్యధ్వనికి, వివక్షితాన్య పరవాచ్యధ్వనితో గాని, వివక్షితాన్య పర వాచ్యధ్వనికి అవివక్షిత వాచ్యధ్వనితోగాని, వస్తుధ్వనికి అలంకార ధ్వనితోగాని, అలంకారధ్వనికి వస్తుధ్వనితోగాని సంబంధము కలిగిన భేదములు అభిన్నములు కావున ధ్వని భేదములు 1326 మాత్రమే అగును.

తే. త్రివిధ మగు సంకరమున సంసృష్టిచేత
నొకటొకటి నాలుగై యివి యొప్పువిూఱు
నవనిఁ జతుర త్తరశతత్రయాభిరామ
పంచదశశతభేదప్రపంచగరిమ. 111

వ్యాఖ్య : ఈ 1326 ధ్వనులు త్రివిధమగు సంకరముచే (సందేహ సంకరము, అనుగ్రాహ్యానుగ్రాహక సంకరము) ఏక వ్యంజకాను ప్రవేశ సంకరము, ఏక విధమగు సంసృష్టిచే నాలుగురెట్లయి ధ్వని 5304 భేదములగుచున్నవి.

క. ఎన్నిక వీనికి లక్ష్యము
లన్నిటికి నొనర్పఁ జాల మగు ననుభీతిన్
గొన్నిటి కొనర్తు; వినుఁడు ప్ర
సన్నలసన్న వచోవిచారధురీణుల్. 112

వ్యాఖ్య : స్పష్టము

అత్యంతా తిరస్కృతావివక్షితవాచ్యధ్వని :-

క. ఖరఖురకుట్టనఘట్టిత
ధరణీరజస్స్థగితసద్మశతామదవిచల
త్తరతరతురగోత్కర మై
కర మమరు నృసింహధాటి కాహాయ మవనిన్. 113

వ్యాఖ్య : నరసరాజు యుద్ధాశ్వములు తమ గిట్టలచే భూమి దుమ్మును ఎగరగొట్టి సూర్యుని గుఱ్ఱములను కప్పివేచి వాని గర్వమును హరించుచున్నవి. ఇట వాచ్యార్థము పొసగుటలేదు. భూమిపై సంచరించు గుఱ్ఱములు, సూర్యాశ్వములను ఎదిరించలేవు. కావున వాచ్యార్థము తిరస్కరించి వ్యంగ్యార్థమున నచురాశ్వములు యుద్ధరంగమున అతి సాహస

ముతో తిరుగుచున్నవి అను భావము వ్యక్తమగుచున్నది. కావున ఇట అత్యంత తిరస్కృతా వివక్షిత వాచ్యధ్వని.

క. "ఖరఖురకుట్టనఘట్టిత
ధరణీరజస్స్థగితసద్వృశతామధవిచల
త్ఖరకరతురగం" బనఁ బడఁ
దిరస్కృతస్వార్థమగునది బహువ్రీహిన్. 114

వ్యాఖ్య: ఖరఖురతురగోత్కరమై అనుచో బహువ్రీహిని గ్రహించినచో వాచ్యపద్ధతినే అర్థము సిద్ధించును.

అర్థాంతరసంక్రమితావివక్షిత వాచ్యధ్వని:-

ఉ. ఇంద్రసుతుంజయించినరపేంద్రుఁ డొకమ్మునమత్స్య యం
త్రముఁ, సాంద్రవిరూఢి నేసె నని సంతతము న్విని తత్త
ఱించి మ, త్స్యేంద్రుఁడు యోగముద్ర ధరియించి చరింపఁ
దొడంగు నార! వి, న్సంద్రజవంబున న్విపినశైలగుహాగహ
నాంతరంబులన్. 115

వ్యాఖ్య: అర్జునునివలె నరపేంద్రుడు మత్స్యయంత్రమును గొట్టగా మత్స్యదేశాధీశుడు యోగముద్రను వహించి పర్వతారణ్యముల సంచరించుచుండెను.

తే. "నరసభూభర్త మత్స్యయంత్రంబు నేయ
నలుక మత్స్యేం[illegible] [illegible] నాత్మమత్స్య
శబ్ద [illegible] కనదు
[illegible] నవుచు. 116

వ్యాఖ్య: ఇట [illegible] పీనము, మత్స్య దేశము అను అర్థము [illegible] మత్స్యయంత్రమును గొట్టగామత్స్య

రాజు భయపడెను అని అర్థము గోచరించుచున్నది. మత్స్యేంద్ర శబ్ద ములో వాచ్యార్థము మత్స్య దేశమనియు, వ్యంగ్యార్థము మీనము, మీనము లకు రాజు అని వ్యంగ్యార్థము గోచరించుచున్నది. ఇట వాచ్యార్థమును తెలుపుటకు అనావశ్యమగు పదములతో గూడి విశేషార్థము గోచరించుట వలన అర్థాంతర సంక్రమితా విపక్షిత వాచ్య ధ్వని యగుచున్నది.

శబ్దశక్తిమూలాలంకారధ్వని :—

క. ఈకోమలి పద్మిని యుంట!
యెకాలముఁ బ్రోచునినుఁడ వీ వంట! సతి! తా
నీకరసంస్పర్శనహీన
గాక చెలంగునె నృసింహ ఘనబలసింహా! 117

వ్యాఖ్య : ఈ కోమలి పద్మినీ జాతి స్త్రీ. నీవు ఎల్లకాలము రక్షించు ప్రభువు. నీ కరస్పర్శ లేకుండగా ఆమె ఎట్లు జీవించగలదు అని వాచ్యార్థము తెలియుచున్నది.

పద్మిని, ఇన శబ్దములచే వ్యంగ్యార్థము గోచరింపగా ఈ తామర తీగసూర్యుడువైన నీ కిరణముల స్పర్శ లేనిదే జీవించ లేదు కదా అని భావము.

తే. ఇందుఁ బ్రకృతంబు లగు వధూనృపతివాచ
కంబు లల పద్మినీనశబ్దంబు లెలమిఁ
గమలినీభాస్కరులఁ దెల్పఁ గలుగునుపమ
వ్యంగ్యముగ నీయలంకృతిధ్వని చెలంగు. 11

వ్యాఖ్య : ఇట పద్మినీ, ఇన శబ్దములు.... వాచ్యార్థమున పద్మినీ జాతి స్త్రీ యనియు, ప్రభువనియు వాచ్యార్థములు గోచరించిన పిదప వ్యంగ్యార్థమును పద్మము సూర్యుడు అను అర్థములు స్ఫురించుచున్నవి.

ఇట వ్యంగ్యార్థమున తామరతీగను సూర్యుడు తన కరస్పర్శచే వెలయించినట్లుగా నీవును హస్త స్పర్శచే ఈ కోమలిని విలసిల్లజేయుము అని ఉపమానము గోచరించుటచే శబ్దశక్తిమూల అలంకార ధ్వని అగుచున్నది. ఇట ఉపమాలంకారమే గాక ఇతర అలంకారములు గూడ గోచరించవచ్చును.

శబ్దశక్తిమూలవస్తుకృతవస్తుధ్వని :-

క. ఆపన్నులార! చెప్పెద
మీ పాలిటికిని హితంబు; మెఱయు నృసింహ
శ్రీపాదకమలసేవా
వ్యాపారము మఱవకుండుఁ డాత్మలలోనన్. 119

వ్యాఖ్య : ఓ ఆపన్నులార! మీరు నరస భూపాలుని పాదపద్మముల సేవను ఆత్మతో మరవకుంటినట్లయిన హితము కలుగును అని వాచ్యార్థము.

ఓ ఆపన్నులార! మీరు నృసింహుని పాదపద్మముల సేవను ఆత్మలో మరవకుండినట్టయిన హితము కలుగును అని వ్యంగ్యార్థము.

తే. ఇచ్చట "నృసింహపదసేవ నెనయుఁ" డనెడు
శబ్దశక్తిని ప్రకృతుఁడైన జనవరేంద్రుఁ
గొలువుఁ డతఁ డాపదలు మాన్పుఁ గొలుచువారి
కనెడు వస్తువు వ్యంగ్యమై యతిశయిల్లు. 120

వ్యాఖ్య : "నృసింహ పదసేవ" అను వస్తువుచే ప్రకృతుడగు నరసభూపాలుని కొలిచినచో ఆపదలు పోవును అను వస్తువు వ్యంగ్యమై భాసిల్లుచున్నది కాన ఇది శబ్దశక్తి మూలవస్తుకృత వస్తు ధ్వని.

స్వతస్సిద్ధార్థశక్తిమూలవస్తుకృతవస్తుధ్వని:—

ఉ. చల్లనివాఁడు మా నెలవుచందురు మామకడం గివేఁడుముల్
చల్లనివాఁడు మాయచటిచందన శైలనమీరుఁ డంచుఁ ద
ద్భిల్లవధూమతల్లి కలఁ బేర్కొని పల్కు నృసింహమేదినీ
వల్లభ! నీవిరోధినృపవల్లభ దుర్లభశైలవాస యై 121

వ్యాఖ్య :- ఓ నరస రాజా నీ విరోధి భార్య అరణ్యమున పర్వతముపై నివసించుచు, అచటి కిరాత స్త్రీలతో మా ఊరిలోనున్న చంద్రుడు చల్లనివాడు, అచటి మలయ మారుతములు చల్లనివి అని పలుకుచున్నది.

ఉ. 'చల్లనివాఁడు మా నెలవుచందురు మాకు' యటన్నఁ దద్ద్విష
ద్వల్లభ మౌగ్ధ్యవైభవము వ్యంగ్యము; తద్ధ్వనిచేత నాయకా
యల్లకమగ్నయౌ ననుటవ్యంగ్యము, తద్ధ్వనిచేతవ్యంగ్యమౌ
నెల్లవిరోధిరాజుల జయించె విభుం డనువస్తు వెంతయున్.

వ్యాఖ్య :- మా ఊరిలోని చంద్రుడు చల్లనివాడు'' అని పలుకుటలో ఆమె మూగ్ధ్యమును వస్తువు వ్యంగ్యముచే తెలియుచున్నది. ఆ వ్యంగ్య వస్తువుచే నాయిక భర్తృవియోగమును అనుభవించుచున్నదని తెలియుచున్నది. ఆ వ్యంగ్యముచే నరస భూపాలుడు శత్రువులను జయించెనని తెలియుచున్నది. చల్లనివాడు చంద్రుడు, చల్లనిది మలయ పవనము మొదలగు వాని అర్థము స్వతస్సిద్ధము కాని కల్పన కాదు. కనుక ఇచట స్వతస్సిద్ధార్థమూల వస్తు కృత వస్తుధ్వని.

వస్తుకృతాలంకారధ్వని:—

మ. సలిలచ్ఛాయఁ గుఱించియంత్రకృతమత్స్యం బీనృసింహ
క్షమా, తలనాథాగ్రణి యేసె నంచు విని తద్వంశాధిపుం

బట్టినన్, సలిలచ్ఛాయఁ గుతెంచి యేయు నని యంచద్భీతి
మార్తాండునిన్; బలిమిం బట్టఁడు వేగ రాహు విధునిం
బైకొన్న చందంబునన్. 123

వ్యాఖ్య :- నరసభూపాలుడు నీటిలోని నీడను జూచి మత్స్య యంత్రమును కొట్టినట్లుగా తన వంశాధిపుడగు సూర్యుని పట్టుకొనినచో, నా నీడను చూచి సంహరించునని భయపడి చంద్రుని పట్టుకొని నట్లుగా సూర్యుని పట్టుకొనదు.

తే. యంత్రమీనంబు దునుమాడినట్లు దునుము
ననియ కాఁబోలు రాహు వర్కుని గ్రహింపఁ
డనెడు నుత్ప్రేక్ష వాచకం బెనయ కేమి
వ్యంగ్య మగు నిట్టి వాక్యార్థవైభవమున. 124

వ్యాఖ్య :- యంత్రమీనము కొట్టినట్లుగా కొట్టునని రాహువు సూర్యుని పట్టుకొనడు అనుటలో ఉత్ప్రేక్షాలంకారము. ఇట "తద్భీతి" అను వస్తువుచే ఉత్ప్రేక్ష వ్యంగ్యమగుచున్నది.

అలంకారకృతధ్వని :—

ఉ. భూరిభుజాప్రతాపగుణభూషణ! యోబయనారసింహ! నీ
చారుయశోవధూమణికిఁ సారసవైరి ముఖంబు; తారక
ల్సారసఖాంకురంబు; లల శంకరశైలహిమాద్రు లాత్మవ
క్షోరుహము; ల్సితాబ్జములు సొంపగులోచనపంకజాతముల్.

వ్యాఖ్య:-ఓ నరసరాజా నీ కీర్తి కాంతకు చంద్రుడు ముఖము నక్షత్రములు గోళ్ళు, కైలాస హిమవత్పర్వతములు స్తనములు, తెల్లతామర పూవులు కన్నులు.

తే. తనదు సత్కీర్తి కాంతకుఁ దారకాదు
లరయ నంబుగంబై వేడ్కఁ బరిణమింపఁ

గలుగుపరిణామమునఁ ద్రిలోకములు నిండు
నరసవిభుకీర్తి వ్యంగ్య మనం జెలంగు. 126

వ్యాఖ్య :- "నీ కీర్తి కాంతకు చంద్రుడు ముఖము, తారకలు నక్షత్రములు అని చెప్పుటచే నిట పరిణామాలంకారము దీనివలన నరస రాజు కీర్తి ముల్లోకములు తెలిసినవని వ్యంగ్యము పరిణామాలంకారముచే వస్తువు వ్యంగ్యమగుచున్నది. కావున స్వతస్సిద్ధార్థ శక్తిమూల అలంకార కృత వస్తు ధ్వని.

అలంకారకృతాలంకారధ్వని :—

చ. అరిపురభంజనోజ్జ్వల బలాధిక! శ్రీనరసింహరాజశే
ఖర! భవదీయకీర్తిరుచి గంగ యనంగఁ జెలంగుఁబొంగుచున్
హరిపదసంగసంకిలితయైభువనత్రయపూర్ణయై నిరం
తరతరహంసజాంశుసముదాయసమన్వితయై వసుంధరన్. 127

వ్యాఖ్య :- ఓ నరసరాజా! నీ కీర్తి గంగవలె హరి పదమును ముట్టుచు, మూడు లోకములు నిండి, నిరంతరము హంసలతో నిండినదై ఒప్పుచున్నది.

ఇట "హంస జా" అనగా హంసల కాంతివంటి కాంతి గలదై, సూర్యుని బిడ్డయగు యమునా (కాంతి) సముదాయముతో అని అర్థము గలదు. యమున గంగానదితో కలియుట కలదు కదా.

తే. 'రాజశేఖర! భవదీయరమ్యకీర్తి
యొనరు నల గంగవలె' ననునుపమచేతఁ
బరఁగుదు నృసింహ! నీవు శంకరుని కరణి
ననునుపమవ్యంగ్యమా నిందు నరసిచూడ. 128

వ్యాఖ్య :- ఓ రాజా "నీ కీర్తి గంగవలె నున్నది" అనుటచే వాచ్యమగు ఉపమ వ్యక్తమగుచున్నది. దీని వలన "నీవు శంకరుని వలె

నుంటివి" అను ఉపమ వ్యంగ్యమగు చున్నది. అలంకారముచే అలంకారము భాసిల్లుచున్నది కావున ఇది స్వతస్సిద్ధార్థ శక్తిమూలాలంకార కృత వస్తుధ్వని.

కవిప్రౌఢోక్తి సిద్ధార్థశక్తిమూల వస్తుకృతవస్తుధ్వని:—

సీ. ఒంటిగా మడికాసుగుంటిపైఁ గూర్చుండి
సంజకెంజాయ పెన్జడలు దాల్చి
సారిది నేకాలంబు సురనదీస్నాతుఁడై
నిద్దంపుబూది మైనిండ నలఁది
యచ్చుగాఁ బులితోలు కచ్చడంబు ఘటించి
యొడలఁ బాములు ప్రాఁక నోర్చు గలిగి
హాలాహలానలాభీలధూమము గ్రోలి
యఱచేత హవ్యవాహనముఁ బూని
గీ. నీయశోలక్ష్మిఁ బోలు పూనికలఁ దపము
నేఁడు నాచరించుచున్నాఁడు నీలగళుఁడు
కానియెడ నేల యతని కీగతిఁ జెలంగ
నరసగుణహార యోబయనరసధీర? 129

వ్యాఖ్య :- ఓ నరసరాజా! పరమేశ్వరుడు ఒంటరిగా కైలాస గిరిపై కూర్చుండి సంజకెంజాయ జడలు ధరించి గంగానది స్నానము చేయుచు, శరీరమునిండా బూదిదను పూసికొని, పులితోలు ధరించి, శరీరముపై పాములు ప్రాకుచున్నను ఓర్చుకొని, హాలాహల రూపమగు పొగను త్రాగి, అగ్నిని చేతబట్టుకొని, నీ యశోలక్ష్మినిపొందుటకై తపము చేయుచున్నాడు.

క. 'నరసవిభుకీర్తిఁ బోలఁగ
హరుఁడు దపము సేయుచుండు' నను వస్తువుచే
సరిగా దాతనికీర్తికి
హరుఁడును నను వస్తు వఱను వ్యంగ్యం బగుచున్. 130

వ్యాఖ్య :- నరస విభుని కీర్తిని పొందుటకై పరమేశ్వరుడు తపస్సు చేయుచున్నాడు అను వస్తువుచే శివుడు కూడా నరసవిభుని కీర్తికి పోలడు అను వ్యంగ్యము గోచరించు చున్నది. శివుడు తపస్సుచేయుట స్వతసిద్ధము. కవి ఆ తపస్సు చేయుట నరసవిభుని కీర్తిని పొందుటకై అని కల్పితము. కావున ఇట కవిప్రౌఢోక్తి సిద్ధార్థ శక్తి మూలవస్తుకృత వస్తుధ్వని. ప్రౌఢోక్తి అన కవికల్పితోక్తి అని అర్థము

కవిప్రౌఢోక్తిసిద్ధార్థశక్తిమూలవస్తుకృతాలంకారధ్వని:—

క. మేలిమి నృసింహధరణీ
పాలు ప్రతాపాగ్ని దిశలఁ బ్రబలినఁ గీలా
భీలదవానల మడవుల
పాలయ్యె; న్జలధిఁ బడియె బడబానలమున్. 131

వ్యాఖ్య :- నరస భూపాలుని ప్రతాపాగ్ని నలుదిశల వ్యాపించుటచే దావాగ్ని అడవుల పాలయ్యెను, బడబాగ్ని సముద్రము పాలయ్యెను.

క. 'జనపతిప్రతాప మమరఁగ
వనవాటికి నరిగె దావవహ్ని' యనిన చో
మనముసఁ గలఁగియునుం బలె
ననియెడు నుత్ప్రేక్ష వ్యంగ్యమగు వస్తువుచేన్. 132

వ్యాఖ్య :- నరస విభుని ప్రతాపాగ్నికి కలతచెంది దావాగ్ని అడవుల పాలయ్యెను అనుట వలన "దావాగ్ని కలత చెందినట్లు" అను

ఉత్ప్రేక్షచే వ్యంగ్యము గోచరించు చున్నది కావున ఇట కవి ప్రౌఢోక్తి శక్తిమూల వస్తుకృత అలంకార ధ్వని.

కవిప్రౌఢోక్తిసిద్ధార్థశక్తిమూలాలంకారకృతవస్తుధ్వని:—

ఉ. అంచితవిక్రమంబున మహాసమరవ్రతదీక్షచే సుపో
షించిన కారణంబుననొ శ్రీనరసింహకృపాణ మాజులం
బొంచి మదించి మించు సరిభూభృదకుంఠిత కంఠపీఠముల్
ద్రుంచియు వాఁతనంట దలకుఁక్షితిపక్షతజప్రవాహముల్.

వ్యాఖ్య :- నరస భూపాలుని ఖడ్గము యుద్ధమనెడి వ్రతదీక్షను గైకొని, ఉపవాసమున్న కారణముచే శత్రురాజుల ఖండము త్రుంచియు, వారి రక్తమును గ్రహింపకున్నది.

క. 'అలఘుగతి సుపోషించియు
బలె నంటదు రక్త మతనిపటుఖడ్గ' మనం
గలిగిన యుత్ప్రేక్షవలన
నల ఖండనవేగ వస్తు వలరున్ ధ్వనియై. 134

వ్యాఖ్య :- ఖడ్గము ఉపవాసముండుటచే శత్రురాజుల రక్తము గ్రహించుటలేదు అనుటచే ఉత్ప్రేక్ష గోచరించుచున్నది ఖడ్గము యొక్క వేగ రూపమగు వస్తువు వ్యంగ్య మొనర్చు చున్నది. అలంకారముచే వస్తుధ్వని గోచరించుచున్నది కావున యిట కవిప్రౌఢోక్తి సిద్ధార్థశక్తిమూలాలంకార కృత వస్తుధ్వని కలదు.

కవిప్రౌఢోక్తిసిద్ధార్థశక్తిమూలాలంకారకృతాలంకారధ్వని:

శా. ఆమోదంబున శ్రీనృసింహవిభుదానాంభోనదు ల్సాగర
స్వామిం జెంద యశంబు మేఘములఁ బర్వం గల్గ వర్షాశర
త్సామానాధికరణ్యశంక నచట న్దామోదరుం డొందు ని
ద్రాముద్రాసుగతప్రబోధములఁ జిత్రం బేకకాలంబునన్. 135

వ్యాఖ్య :- నృసింహ ప్రభుని దానజల ప్రవాహములు సముద్రములో పడుటచే వర్షా కాలమనియు, యశస్సు మేఘముల చేరుటచే శరత్కాలమనియు విష్ణువు ఏకకాలమున వర్షాకాల, శరత్కాల భ్రాంతిని పొంది నిద్రా ప్రబోధములు పొందుచుండెను.

తే. 'హరికి వర్షాశరద్భ్రాంతి యొదవు'ననెడి
భ్రాంతిమదలంక్రియా యూథిక్ప్రబలు నిద్రఁ
దెలివి నున్నట్లు యోగనిద్రలు వహించు
ననెడి యుత్ప్రేక్ష వ్యంగ్యమై యతిశయిల్లు. 136

హరికి వర్షాకాల, శరత్కాల భ్రాంతి ఏకకాలమున కలిగెను అనుటచే భ్రాంతి మదలంకారము. దీనివలన విష్ణువు తెలివితో కూడిన యోగనిద్రలో నున్నట్లుగా, అను ఉత్ప్రేక్ష వ్యంగ్యముచే గోచరించుచున్నది.

కవినిబద్ధవక్తృప్రౌఢోక్తిసిద్ధార్థశక్తిమూలవస్తుకృతవస్తుధ్వని:

మ. అనురాగాంబుధి యుబ్బి వెల్వడినయట్లాపూర్ణ
ఘర్మాంబువుల్
దనువల్లిం దిగజాఱఁ గన్నుఁగవ లేఁదళ్కుల్ప్రసాళించుచున్
ననవిల్కానిపురప్రవేశకలనానాళీకదామంబులై
తనరం గోమలి నిన్నుఁ జూచె నరసేంద్రా సాంద్రతేజోనిధీ!

వ్యాఖ్య :- ఓ నరసేంద్ర ఆ కోమలి అనురాగాంబుధిలో మునిగి తేలినట్లుగా ఘర్మాంబువులు దిగజారుచున్నవి. కనులు తళ్కులు కనబడుచు, మన్మథుని గృహ ప్రవేశమును గోరి నిన్ను చూచున్నది.

క. ఈవాక్యార్థముచేతను
'భూవల్లభ! నిన్నుఁ గోరి పొలఁతి విరహతా
పావృత్తి నున్నదివు' డను
నావస్తువు వ్యంగ్యమగుచు నతిశయ మొందున్. 138

వ్యాఖ్య :- ఈ పై పద్యముచే ఈ కోమలి నిన్ను కోరి విరహతాపమున నున్నది అనువస్తువు వ్యంగ్యముచే తెలియుచున్నది. "మేనెల్ల చెమర్చెను" అను వస్తువుచే విరహతప్తగాత్రయై యున్నది అను వస్తువు వ్యంగ్యముచే ప్రతిపాదిత మగుచున్నది. కావున ఇచట కవినిబద్ధవక్తృప్రౌఢోక్తిసిద్ధార్థ శక్తిమూల వస్తుకృత వస్తుధ్వని గోచరించుచున్నది.

కవినిబద్ధవక్తృప్రౌఢోక్తిసిద్ధార్థశక్తిమూల వస్తు
కృతాలంకారధ్వని:-

చ. సురగిరిచుట్టునుం బవరిచుట్టెద వేల దినేశ? రత్నసం
భరితము దేవతాధనముఁ బాయక కాచెద నంచు నేఁటికిన్
సురతరులంగ రాంగుళులఁ జొప్పడఁ దాల్చి యశోఽభ్రగంగచేఁ
బరఁగి నృసింహుఁడే విబుధపంక్తులఁ బ్రోవ నిదేల యేరికిన్।

వ్యాఖ్య :- ఓ సూర్యుడా! దేవతల ధనమును కాపాడుటకై ప్రతి దినము మేరు పర్వతము చుట్టును ప్రదక్షిణములు చేయుట ఎందులకు ఆ ధనమును ఎవరికి కావలయును, మా నరస విభుడు చేతివేళ్లకు కల్పవృక్షములు తగిలించు కొనెను. కీర్తి గంగను ధరించెను, సుకవి పంక్తులను పోషించెను. ఇంతకన్న మేరువు మాత్రము ఏమి చేయగలదు.

క. తనరెడు నీవాక్యార్థం
బున "శ్రీనరసింహుఁడఖిలమును బ్రోవఁగ నా
యనిమిషగిరివలెఁ దగు" నను
ననుపమ మగు నుపమ వ్యంగ్యమై పొగడొందున్. 140

వ్యాఖ్య :- ఈ పై పద్యముచే నరసింహుడు అఖిల లోకములను మేరు పర్వతమువలె రక్షించు గుణము కలవాడు అను ఉపమానము వ్యక్తమగుచున్నది ఇట వస్తు కృతమైన అలంకారముచే వ్యంగ్యము

ధ్వనించుచున్నది కావున యిది కవినిబద్ధ వక్తృ ప్రౌఢోక్తి సిద్ధార్థ శక్తి మూల వస్తుకృత అలంకార ధ్వని.

కవినిబద్ధవక్తృప్రౌఢోక్తిసిద్ధార్థశక్తిమూలాలంకార కృత వస్తుధ్వని

చ. ధరణి ననంతకీర్తియుఁ బ్రతాపముఁ గల్గిన రాజపౌటనిన్
దరుణి మనోఽరవిందమునఁ దాల్చిన చుట్టుఱికంబు పేర్మినో
కరివరయానకు న్విశద కాంతియుఁ గాఁకయు నై కడంగి చి
త్రరమగు మేనఁ గీర్తియుఁ బ్రతాపము నిల్చె నృసింహ భూవరా. 141

వ్యాఖ్య :- ఒక దూతిక నరసరాజుతో ఈ విధముగా పలుకు చున్నది. కీర్తి ప్రతాపములు గల నిన్ను మనస్సునందు దాల్చుట చేత కాబోలు రమణికి దేహమున తెల్లదనము, వేడిమియు కలిగినవి.

తే. "నెఱియు కీర్తిప్రతాపాఢ్యు నిన్నుఁ దలఁప
యశము శౌర్యంబు గలిగిన ట్లలరు పొలరు
గాఁకయును" నను నుత్ప్రేక్షఁ గాంత నేలు
విరహమున కోర్వ దను వ్యంగ్యవిభవ మలరు. 142

వ్యాఖ్య : "నిన్నుఁదలఁప యశము, శౌర్యము గలిగినట్లలరు" అను ఉత్ప్రేక్షాలంకారముచే ఆమె విరహ తాపముచే బాధింపబడుచున్నది అను వస్తువు వ్యంగ్యమగుచున్నది. అలంకారకృత వస్తుధ్వని.

కవినిబద్ధవక్తృప్రౌఢోక్తి సిద్ధార్థశక్తిమూలాలంకార కృతాలంకారధ్వని:-

చ. చెలువ! యదేమి యూఁపుగుప చిత్రమునందు నృసింహభూ
వరుఁ, గలయ లిఖించు వేళఁ బులకంబులుఁ గ్రొంజెమరుం దలి

ర్పఁగా, నొలయు వడంకుచున్నది; సముజ్జ్వలమైన నృపాల
రూపముక్, వలపులు రేఁచుచున్నరతివల్లభురూ పని భీతి
జెందెనో. 143

వ్యాఖ్య: ఓ చెలియా! నరసరాజు చిత్రము లిఖించుచున్నప్పుడు మన చేతిహస్తము వడంకుచున్నది. దేహము చెమర్చుచు పులకరించు చున్నది. ఆ నృపాలుని రూపము రతివల్లభుని రూపమని భీతి చెందుచున్నదో అని ఒక చెలియతోటి చెలికత్తెతో పలుకుచున్నది.

క. "వరుని లిఖించుచు వడఁకెడి
సరోజశరుఁ డనియొ" యనెడి సందేహమున
న్నరసింహ్మఁడు మరుకై వడిఁ
బరఁగు ననెడి యుపమ వ్యంగ్య భావము నొందున్. 144

వ్యాఖ్య:- వరుని లిఖించుచు వడకుటచే మన్మథుడను సందేహము కలుగుటచే ఆ సందేహాలంకారముచే నరసరాజుమన్మథుడనెడుఉపమానము వ్యంగ్యము గోచరించుచున్నది. అలంకారముచే అలంకారము ధ్వనించు చున్నది. కావున ఇట కలినబద్ధ వక్తృ ప్రౌఢోక్తి సిద్ధార్థ శక్తి మూలాలం కార కృతాలంకార ధ్వని కలుగుచున్నది.

క. ఈవరుసఁ బ్రబంధాదిగ
తావేలధ్వనులు బుద్ధి ననుమేయయములౌ;
నావల రసధ్వనులు రస
భావప్రకరణములం బ్రపంచితము లగున్. 145

వ్యాఖ్య: ఈ విధముగ ప్రబంధగత ధ్వనులు ఊహించు కొనవలయును. రసధ్వనులు రసభావ ప్రకరణమున చెప్పబడును.

తే. ఇచట మధ్యమకావ్యమైః రుచిరమగు గు
ణీకృతవ్యంగ్య విభవంబు నిశ్చయింతు;

నిదియు నెనిమిది భేదంబు లెనయు; వీని
భవ్యనామంబు లెఱిఁగింతుఁ బ్రక్రమమున. 146

వ్యాఖ్య : మధ్యమ కావ్యమగు గుణీకృత వ్యంగ్యము ఎనిమిది విధములు. గుణీకృత వ్యంగ్యమనగా వాచ్యార్థము ప్రధానముగా నుండి, వ్యంగ్యార్థము అప్రధానముగా నుండును.

క. అగూఢము నపరాం
గము వాచ్యాంగంబు నప్రకాశము సంది
గ్ధము నల తుల్యప్రాధా
న్యము కాక్వాక్షిప్త మరుచి రాఖ్యము లనఁగన్. 147

వ్యాఖ్య :- అగూఢము, అపరాంగము, వాచ్యాంగము, అప్రకాశము, సందిగ్ధము, తుల్య ప్రాధాన్యము కాక్వాక్షిప్తము, అరుచిరము అని గుణీభూత వ్యంగ్యము ఎనిమిది విధములు.

క. వనితాకుచకుంభముగతి
ధ్వని గూఢంబైనఁ గాని వైదగ్ధ్యము లే
మినిఁ దగు మధ్యము కావ్యం;
బెనిమిదివగలకు నొనర్తునిల లక్ష్యంబుల్. 148

వ్యాఖ్య : వనితాకుచములవలె ధ్వన్యర్థము కావ్యమున గూఢముగా నున్నగాని రమణీయముగా నుండదు. కొన్ని కావ్యములందు ఆ రమణీయకము తగ్గుటచే మధ్యమ కావ్యములగుచున్నవి.

అగూఢము:-

క. పరిపతితశరవాటము లై
పరిపాటితకనక కూటపుటవాటములై
యరినికరపుర ప్రకరము
లరుదుగ నరసింహు శౌర్య మంతయుఁ దెలుపున్. 149

వ్యాఖ్య : పడిపోయిన వాకిళ్ళను, హరింపబడిన గుడారములు కలవై సౌధశృంగములమీద చింపివేయబడిన జెండాలుగల శత్రుపట్టణములు నరసరాజు శౌర్యమును చాటుచున్నవి.

క. "పరిపతితకవాటములై
యరిపురములు దెలుపు శౌర్యమంతయు" ననుచో
నరివరుల గెలిచె విభుఁడని
పరఁగెడి వ్యంగ్యం బగూఢభావము చెందున్. 150

వ్యాఖ్య : "పడిపోయిన గృహములు నీ శౌర్యము తెలుపుచున్నవి అను వాచ్యార్థముచే నరసభూపాలుడు శత్రువులను గెలిచెను అను వంగ్యార్థము గూఢము లేక తెలియుచున్నది. కావున ఇట అగూఢ గుణీభూత వ్యంగ్యము. వ్యంగ్యము గూఢముగా లేనిది అగూఢము.

అపరాంగము :-

క. మెడ గ్రుచ్చి కౌఁగిలించును
నొడ లెల్లం బారవశ్య మొందించు నరిన్
బడి మోహనిద్రఁ బుచ్చును
బుడమిని నృసింహేంద్రుఖడ్గపుత్రిక యౌరా. 151

వ్యాఖ్య : నరసరాజు ఖడ్గపుత్రిక శత్రువుల మెడను గృచ్చి, కౌగలించి కావి శరీరమంతయు పారవశ్యము కలిగించుచు, మోహనిద్ర పుచ్చుచున్నది.

క. రంగుగ నీయెడ ధ్వని యగు
శృంగారము రౌద్రరసవిశేషమునకుఁదా
నంగంబై విలసిల్లుచు
సంగతి నపరాంగ మనఁగ సన్నుతి కెక్కున్. 152

వ్యాఖ : ఇట శృంగార రసము, రౌద్రరసమునకు అంగమై భాసిల్లుచున్నది. నరనరాజు కత్తి యొక్క శృంగార చేష్టలు వర్ణించినప్ప

శక్తిని, ధ్వనిచే క్షత్రియొక్క రౌద్రచేష్టలు స్ఫురించుచున్నవి. కావున ఇది అపరాంగము. రస, భావములకు రసభావాదులు అంగములయినచో అపరాంగము.

వాచ్యసిద్ధ్యంగము :-

క. ధారుణి శ్రీనరసింహుని
నీరంధ్ర ధనుర్వినీలనీరద మహురుక్
దారుణతరశరధారా
వారితరిపు శౌర్య సూర్య వైభవ మగుచున్. 153

వ్యాఖ్య : నరసరాజు ధనుస్సు అనెడి మేఘము తన శర ధారలచే, శత్రు శౌర్య రవము అనెడిసూర్యుని వైభవమును హరించుచున్నది.

క. శరధార యనఁగ ధ్వనియై
పరిణత మగు సలిలధార పార్థివుని ధను
శ్శరద మను వాచ్యమునకు
ద్వారలో సంగంబు గాఁగ వాచ్యాంగ మగున్. 154

వ్యాఖ్య : శరధార అనెడి వాచ్యార్థము వలన జలధార అనెడి వ్యంగార్థము గోచరించుచున్నది. ధనుశ్శరదము అనెడి వాచ్యార్థమునకు మేఘము అనెడి వ్యంగ్యార్థము గోచరించుచున్నది. ఈ వ్యంగ్యము లేనిచో ధనుస్సు కారుమబ్బు అనెడి రూపకము కుదరదు. కావున ఇచ్చట వ్యంగ్యము వాచ్యమునకు అంగమైనది. కాన యిది వాచ్యసిద్ధ్యంగము.

అస్ఫుటము :-

క. శ్రీ నరసింహుని భుజస
న్నావితకౌక్షేయకంబు మహీమండలిలో
నానారిపుభూనాథవి
తానార్జితకీర్తిదుగ్ధధారలు గ్రోలున్. 155

వ్యాఖ్య : నరసింహుని చేతిలోని కత్తి భూమండలములో శత్రు రాజుల కీర్తి అనెడి పాలను త్రాగుచున్నది.

క. "అరికీర్తిదుగ్ధపానను
ధరణీశ్వరుఖడ్గ" మనుడు దర్వీకరశే
ఖరముగఁ బోల్చ ననియెడి
సరసోపమ కృతులయందుఁ జను నస్ఫుటమై 156

వ్యాఖ్య : నరసరాజు ఖడ్గము కీర్తిదుగ్ధమును గ్రోలుచున్నది అనుట వలన నరసరాజు ఖడ్గము పామువలె నున్నది అను ఉపమ స్పష్టముగా లేదు, వ్యంగ్యము స్పష్టముగా లేకున్న అస్పష్టము.

సందిగ్ధము :-

క. నరసింహ నభంగురసం
గరమున నెదురించు రిపులు కడు ముందఱగా
నరుగుదు రాయితపడుదురు
శరములు విడుతురు సముగ్రసంభ్రమపరులై 157

వ్యాఖ్య : నరసరాజు శత్రువులు సంభ్రమముతో కూడి ముందుగానే వెళ్లి బాణములు విడుచుచున్నారు.

క. "అరివరు లాయితపడుదురు
వరజాలము విడుతు" రని సమరంబునకో
గిరిగుహల కరుగనో యన
నరి వ్యంగ్యము లలరుచుండు సందిగ్ధములై 158

వ్యాఖ్య : శత్రురాజులు సిద్ధపడుచున్నారు, బాణములు విడుచుచున్నారు. అనుట వలన యుద్ధరంగమునకు వెళ్ళుటకా, గిరి గుహలకు వెళ్ళుటకా? అనునది సందిగ్ధముగానున్నది అదియో, ఇదియో నిశ్చయింప వీలుకానిది సందిగ్ధము.

తుల్యప్రాధాన్యము :-

క. నరసింహేంద్రుని చరణం
బరుణంబుగ సంఘటింపుఁ డరులార! భవ
ద్వరమకుటస్ఫురణంబుల
నరుణం బగు నతనినయన మటు గాకున్నన్. 159

వ్యాఖ్య : ఓ శత్రువులారా, మీ కిరీట కాంతులచే నరసరాజు పాదములను ఎఱ్ఱగా చేయుడు, అటులకాదేని అతని కన్నెఱ్ఱబడును.

క. 'నరసింహేంద్రునకు నమ
స్కరణం బొనరింప కున్నఁ గాంతారం బే
శరణం బగు' నను వ్యంగ్యము
నిరవగు వాచ్యంబు సమము లిచ్చటఁ దలఁపన్. 160

వ్యాఖ్య :- నరసింహేంద్రునకు నమస్కరింపనిచో మీకు అరణ్యమే గతియగును అను వ్యంగ్యార్థము, నరసభూపాలుని పాదములను మీ కిరీటముచే ఎఱ్ఱగా చేయుడు అను వాచ్యార్థము సమానముగనే ఉన్నది. వాచ్య, వ్యంగ్యముల ప్రాధాన్యము సరిసమానముగ నుండిన తుల్య ప్రాధాన్యము.

కాక్వాక్షిప్తము :-

క. ఒసఁగునెడఁ గసరు గర్జిలు
నొసఁగి యొసఁగి వెల్లఁబాఱు నొగి నీకరణిన్
విసువక యొసఁగఁగ నేర్చునె
యసదృశగతి నంబువాహ మాబళినరసా. 161

వ్యాఖ్య :- మేఘము దానము చేయుచు గర్జించును, దానము చేసి, చేసి, తెల్లబోవుచుండును, కావున మేఘము నీ వలెనే దానము చేయగలదా.

క. 'ఒసఁగునెడఁ గసరు గర్జిలు
నెసఁగఁగ నీలాంబువాహ మిల నీవలెఁ దా
నొసఁగఁగ నేర్చునె' యనవుడు
నొసఁగఁగ లే దనెడి వ్యంగ్య మొగిఁ గాకు వగున్. 162

వ్యాఖ్య :- మేఘము నీ వలెనే దానము చేయగలదా అనగా, దానము చేయలేదని వ్యంగ్యార్థము. ఇట వాచ్యార్థముతో బాటుగా, వ్యంగ్యార్థము స్ఫురించుచున్నది కావున ఇది కాక్వాక్షిప్తము.

అరుచిరము :—

మ. బలితంబైన మనోజబాణహతిచేఁ బల్ప్రాణము నిల్పవలే
కలికీలాలక ప్రాణము ల్వెడలి నేత్రాంభోజమార్గంబునం
గలయం బ్రాఁకుచు వచ్చి యున్నిలవునఁ గన్నీటియేఱడ్డమై
నిలుపన్నిల్చె నృసింహభూరమణ! మన్నింపఁగఁ బాడింతటన్.

వ్యాఖ్య :- నాయిక మన్మథుని బాణహతిచే ప్రాణములు నిలుపలేక, కన్నుల వెంబడి పోవుదమని చూచిన కన్నీటి ఏఱు అడ్డమై నిలచినవి కావున ఆమెను రక్షింపవలయును.

క. 'ఏణాక్షి, రాకయున్నను
బ్రాణంబులు విడుచు,' ననెడి వ్యంగ్యంబునకున్
క్షోణి న్వాచ్యముకన్నఁ బ్ర
వీణత్వము లేమిఁ దనరు నెన నరుచిరమై. 164

వ్యాఖ్య :- ఆమె ప్రాణములు కన్నులలో పెట్టుకొన్నది, నీవు రాకపోయినచో ప్రాణములు విడుచును, అన్నది వ్యంగ్యార్థము. ఇది వాచ్యార్థము కన్న సుందరముగా లేదు కావున అరుచిరము.

తే. ఇంక(గావ్యప్రభేదంబు తేర్పరింతు
వరుస నష్టాదశవిశిష్టవర్ణనములు
గలుగవలయు మహాకావ్యతిలకమునకు
నెలమిఁ దన్నామధేయంబు లెట్టి పనిన. 165

వ్యాఖ్య :- అష్టాదశ వర్ణనలతో కూడిన దానిని మహాకావ్యము అందురు.

క. పురసింధునగ ర్త్వినశశి
సరసీవనమధురతిప్రసంగరహాముల్
పరిణయతనయోదయనయ
విరచనయాత్రాజిదౌత్యవిభువర్ణనముల్. 166

వ్యాఖ్య :- పురము, సముద్రము, శైలము, ఋతువు, సూర్యోదయము, చంద్రోదయము, సరఃక్రీడా, వనక్రీడా, వసంత, రతిప్రసంగ, విరహ, పరిణయ, పుత్రోదయ, నయ విరచన, దండ యాత్ర, యుద్ధ, దౌత్య, ప్రభువర్ణనము అనునవి అష్టాదశవర్ణనములు గల మహాకావ్యము.

తే. ఇందు నొకకొన్ని కడమైన నెంచిచూడ
నదియు నవని మహాకావ్య మనఁగఁ బరఁగు;
మఱియు క్షుద్రప్రబంధనిర్మాణమర్మ
లక్షణము తేర్పరించెద లలితమతి. 167

వ్యాఖ్య :- పై అష్టాదశ వర్ణనలో కొన్ని విడిచి వ్రైచినను అది మహాకావ్యమగును. క్షుద్రప్రబంధ నిర్మాణము వివరించబడుచున్నది.

క్షుద్రప్రబంధము :—

కలికోత్కలికలు పద్యము
లలరారు విభక్తులుం దదాభాసయుతో

త్కలికలు నజయతిపదమా
నల మాలిని మొదలఁ దగ నుదాహరణ మగున్. 168

వ్యాఖ్య :- కళికోత్కళికలు, పద్యము, విభక్తులతో అలరారు చున్నవి. ఉత్కళికలు, విభక్త్యాభాసముతో నుండును. "జయతి" అను పదము మొదటగా గల మాలిన్యాది వృత్తములతో కూడినది ఉదాహరణ కావ్యమగును.

క. అందు విభక్త్యాభానము
లందుఁ జతుర్థికని దెనుఁ గుదాహరణము పెం
పొందం, గలికోత్కలికల
నందీప్తవిభక్తి తాలసంప్రాసంబై. 169

వ్యాఖ్య :- అందు చతుర్థివిభక్తి తెలుగు ఉదాహరణము తాళముతో కూడి ఉండును.

క. ముక్తపదగ్రస్తంబై
సత్త్వాదిమపద్యమై ససంబోధనమై
ప్రోక్త మగుఁ జక్రవాళము
ముక్తమహాధీరశబ్దమోహన మగుచున్. 170

వ్యాఖ్య :- ముక్త పద గ్రస్తమై, మొదట ఒక పద్యము గలిగినదియు, సంబోధన సహితమునగు కావ్యము చక్రవాళము. మొదట ఒక పద్యము అనుటచే మిగిలిన కావ్యము గద్యము, ఆ గద్యము కళికలు అయి ఉండును.

క. ఆచక్ర వాళలక్షణ
సూచితమై బిరుదభరితశుభవాఙ్మయమై
యాచక్రవాళవిపుల
త్వోన్నచక్రమునందు బిరుద గద్యము వొల్చున్. 171

వ్యాఖ్య :- ఆ చక్రవాళము బిరుద పదములతో కూడియున్న అది బిరుదావళి అగును.

క. తరుణీమణి శృంగారము
విరహము మధుమదనగర్వవిభవంబు సరో
వరవనఖేలనములు గల
చరయు న్మంజరి యనంగ నభినుతి కెక్కున్; 172

వ్యాఖ్య :- స్త్రీల శృంగారము, విరహము, వసంత మన్మథాదుల వైభవము, సరఃకేళి, వనకేళి మొదలగు వాని వర్ణనము మంజరీ కావ్యము.

క. తారక లిరువదియేడును
నారయ నొక్కొక్క పద్యమందుఁ జెలంగం
గూరిచిన పద్యమాలిక
తారావళి యనఁగ నభినుతంబై పొల్చున్. 173

వ్యాఖ్య :- ఒక్కొక్క పద్యమునందు ఇరువది ఏడు నక్షత్రములు వచ్చునట్లు ఇరువది ఏడు పద్యములు గల కావ్యము తారావళి.

మ. ఫణిశుంభద్భుజసార! సారసముఖీవంచాయుధాకార! కా
రణనంతత్యవతార! తారగిరిధైర్యస్థేమదుర్వార! వా
రణసన్మాద్భలభార! భారవిశవిస్ఫూర్తోక్తిసంచార! చా
రణసంస్తుత్యవిహార! హారహారవిభ్రాజద్యశోవైభవా. 174

ఓష్ఠ్యము :—

క. భూమిసుమనోఽమరద్రుమ!
వామాక్షద్యుమ్న! భానువంశోద్భవ! పౌ
లోమీవిభుశుభవైభవ!
భీమావమ! భీమభీమపృథుపోర్వైభవా. 175

పంచచామరము. ఘనాఘనాఘనాశదాధిక ప్రదానరంజనా!
జనావనాదినాగతల్పసత్కవిప్రసాధనా!
ధనాధినాథనందనాబ్జదర్పకాంగ వాసనా!
సనాతనాధునాతనాతిశౌర్యధుర్యలంఘనా. 176

గద్యము: ఇది శ్రీహనుమత్ప్రసాదలబ్ధకవితాసారసారస్వతా లంకారనిరంకుశప్రతిభాబంధుర ప్రబంధపరనరచనాధురంధర ప్రబంధాంక వేంకటరాయభూషణసుపుత్త్రి తిమ్మరాజపౌత్త్రి సకలభాషావిశేష నిరూపమూపథానశారదా మూర్తిమూర్తి ప్రణీతంబైన కావ్యాలంకారసంగ్రహం బను మహాప్రబంధంబునందు సర్వరససాధారణనాయక వర్ణనంబును, శృంగారనాయికాఖ్యానంబును, రీతివృత్తి ప్రశంసయుఁ, బాకశయ్యాప్రపంచనంబును, గావ్యభేద ప్రకరణంబును, మధుకావ్యప్రకటనంబును, క్షుద్ర ప్రబంధమార్గదర్శనంబు నన్నది ద్వితీయాశ్వాసము.

—[0]—

శ్రీ ర స్తు

కావ్యాలంకార సంగ్రహము

నరసభూపాలీయము

తృ తీ యా శ్వా స ము

క. శ్రీరమణచరణసేవా
పారాయణ! యుభయవంశపావన! లక్కాం
బారచితభాగధేయ! య
పారకృపానరస! యోబపార్థివనరసా. 1

తే. అవధరింపుము లక్ష్మలక్ష్యముల నెల్ల
ననఘ! భవదీయనామధేయాంకితముగ
బహువిధోక్తుల నొనరింతుఁ బద్యవితతి
నిచ్చటఁ; బ్రబంధజీవితం బెల్లటన్న. 2

తే. మహితకవితావిలాసినీమధురతరవి
లాసవిన్యాసములలీల వాసి కెక్కు
నవరసంబుల నెఱిఁగింతు నవరసార్థ
గుంభగంభీరతరవచోజృంభణముల. 3

క. పులకండంబులు గలిపిన
నలువగు సలిలము రసాయనం బగునగిదిన్
లలితవిభావాదులచే
నలఘుతరస్థాయిభావ మమరున్ రసమై. 4

వ్యాఖ్య :- పంచదార, నీరు కలిసిన మధురమగు రసాయనము అగునట్లుగా లలిత విభావాదులచే నేర్పడు స్థాయి భావము రసమగును.

విభావ, అనుభావ, సాత్త్వికభావము, వ్యభిచారిభావము, అను నాల్గు విధముల భావములచే కలుగు ఆనందాను భావమే స్థాయి భావము.

స్థాయిభావలక్షణము :—

తే. గరిమ నదులెన్ని గలిసినఁ గప్పుకొనుచు
జలధి కనుపట్టురీతి సంచారిభావ
సంచయము లెన్ని గలిసిన మించనీక
తాన కనుపట్టు భావంబు స్థాయి దలఁప. 5

వ్యాఖ్య :- సముద్రము నందు నదులు ఎన్ని కలసినను క్షార గుణము స్థిరముగా ఎట్లుండునో అదే విధముగ కావ్యమునందు సంచారి భావములు ఎన్ని కలసినను తానే కన్పడు భావమును స్థాయి అందురు.

క. ధర శృంగారము హాస్యము
కరుణము వీరము భయానకము బీభత్సం
బును రౌద్ర మద్భుతము శాం
తరసంబును రసము లనఁగఁ దనరుం గృతులన్. 6

వ్యాఖ్య :- శృంగార, హాస్య, కరుణ, వీర, భయానక, బీభత్స, రౌద్ర, అద్భుత, శాంతము, అనునవి తొమ్మిది కావ్యరసములు.

క. రతిహాసశోకయత్నము
లతిభీతి జుగుప్స రోష మచ్చెరువు శమం
బతులక్రమమున నివి సాం
ప్రతము రసస్థాయి భావభావనఁ జెందున్. 7

వ్యాఖ్య :- నవరసములకు వరుసగా శృంగార, హాస్య, కరుణా, వీర, భయానక, బీభత్స, రౌద్ర, అద్భుత, శాంతములు క్రమముగ స్థాయి భావములు అగును. స్థాయి భావమనగా సహృదయ హృదయములయందు వాసనా రూపమున ఉన్న భావనయే స్థాయిభావము.

క. రసములకుఁ దొమ్మిదింటికిఁ
బొసఁగిన యాస్థాయిభావములకు నొనర్తున్
రసికత లక్షణలక్ష్యము
లసదృశరసశాస్త్రవేత్తలౌ నౌ ననఁగన్. 8

వ్యాఖ్య :- రసములు తొమ్మిదింటికి, వాటి స్థాయి భావములకు లక్షణ, లక్ష్యములు వివరించబడును.

రతి :—

క. తరుణీమణులకుఁ బురుషుల
కరయఁగ సంభోగవిషయ మగు నభిలాష
స్ఫురణము మనములఁ బొడమిన
ధరలో నది రతి యనంగఁ దగు నెట్లన్నన్. 9

వ్యాఖ్య :- యువతీయువకులకు మనస్సు యందు కలిగిన సంభోగ విషయమగు అభిలాషను "రతి" అందురు.

ఉ. చల్లఁదనంబె చంద్రునకుఁ జక్కఁదనంబె ప్రసూనధన్వికిన్
సల్లలితోరుసౌరభమె చైత్రున కొక్కని కొక్క మేలిమే
తెల్లము గాక; నాపతి యుదీర్ణగుణాఢ్యుఁడు నారసింహభూ
వల్లభుఁ; డట్లు సర్వగుణవైభవ మెవ్వరికైనఁ గల్గునే. 10

వ్యాఖ్య :- ఒక నాయిక నరసభూపాలుని గుణములను ఇట్లు వర్ణించుచున్నది. చంద్రునకు చల్లదనము మాత్రమే గలదు. మన్మధునకు చక్కదనము మాత్రమే గలదు. చైత్రునకు ఒక్క సౌరభము మాత్రమే కలదు. కాని నా ప్రియుడగు నరసభూపాలుడు సర్వగుణములు కలవాడు. ఇట్టి సర్వగుణాఢ్యత్వము ఎవరియందైనను కలదా! ఇట నాయిక మనస్సునందు నరసభూపాలుని యెడ కలిగిన అనురాగభావము వర్ణింపబడినది. కావున "రతి"కి ఉదాహరణ.

హాసము :-

క. చేకొని యక్రూరము లగు
నాకారవికారచేష్ట లాలోకింపన్
గైకొను మహావికాస
స్వీకారమును హాసమయ్యె; విను మెట్లన్నన్. 11

వ్యాఖ్య :- అతి వికృతమగు ఆకారము, వికార చేష్టలు చూచుట వలన కలుగు మనో వికాసమే హాసము. ఇట "అక్రూరములగు" అను పాఠము కన్న" "అతి వికృతములగు" అను పాఠాంతరము సమంజసము.

చ. అదెయదెవచ్చె వచ్చె నరసాధిపుఁ డాడి యటంచుఁ బాళెము
ల్బెదరి బరీదుఁ డేఁగు నెడఁ బెంపతిఖానులు వెన్కముందుగాఁ
గదిసి హయాళి నెక్కి హయకంధరము ల్గొప్పడగాన కప్పుడే
చదిపిరి వాజిమస్తముల శత్రువు లటంచు భ్రమింతు రెంతయున్

వ్యాఖ్య : నరసాధిపుడు వచ్చెనని "బరీదు" ని యొక్క సైన్యం బెదరి పారిపోవుచుండగా, అతని సేనా నాయకులు గుఱ్ఱముపై వెనక ముందుగా కూర్చుండి గుఱ్ఱము యొక్క తలను కానక నరసరాజా సైన్యము తన గుఱ్ఱము తలను త్రుంచివైచిరని భ్రమపడుచుండిరి. ఇందు సేనా నాయకులు తొందరలో వెనకా ముందుగా కూర్చుండుటచే కలుగు వికారచేష్ట హాసమును కలిగించుచున్నది.

శోకము :-

క. హితజనవిరహవ్యథచే
నతిశయమై జనులమానసాంభోజమునన్
బ్రతిదినముఁ బొడము దుఃఖం
బతిభూమి వహింప శోక మగు నెట్లన్నన్; 13

వ్యాఖ్య : హితజన విరహ వ్యథచే, మనస్సులో కలుగు దుఃఖము శోకమగును. పుత్ర వియోగము, మరణము, ఇష్టజన వినాశము,

క్లేశము, బంధనము, వ్యసనము మొదలగు వాని వలన శోకము కలుగు నని లాక్షణికులు వివరించిరి.

చ. పతుల నృసింహశౌర్యశిఖిపాలుగఁ జేసినయట్టి పావపు
న్నతధృతి కింతటం జలము జాలదు; మమ్మును దావపావక
ప్రతతులపాలు చేసె నని పల్కులు రోదనమందువిద్విష,త్సతు
లకు బాష్పపూరములె చాలు వనానలముక్ హరింపగన్.

వ్యాఖ్య : మా భర్తలను నరసరాజు శౌర్యాగ్ని పాలు చేసినది చాలదా, మమ్ములను అడవిలోని దావాగ్నిపాలు చేయుచున్నావు అని శత్రురాజుల శోకము వర్ణింపబడినది.

ఉత్సాహము :-

క. అత్యున్నతలోకోత్తర
కృత్యంబులు సేయ వేఁడి కృతకృత్యు లిలన్
నిత్యము దలఁచు ప్రయత్నం
బత్యంతోత్సాహ మయ్యె; నది యె ట్లన్నన్ 15

వ్యాఖ్య :- లోకోత్తరములయిన పనులయందు కృత కృత్యులగుటకు నిత్యము చేయు ప్రయత్నము ఉత్సాహము అందురు. లోకోత్తర కార్యములనగా దాన, ధర్మ, దయా, యుద్ధాదులు.

మ. అసిఁజెండాడివిపక్షవృక్షముల శౌర్యాగ్నిచ్ఛటం బేల్చిశ
స్త్రసరత్సీరములన్ రణోర్వితలముఁ నంత్భుణ్ణముం జేసివై
రస్రుంగార్ద్రముం బొనరించి ప్రోదిగొనఁ ద్యత్కీర్తిసస్యౌఘము
ల్వెససిద్ధించు నెయంచుఁ బల్కు నరసోర్వీనాథు యోధావళుల్.

వ్యాఖ్య :- శత్రువులనెడి వృక్షములను చెండాడి, శౌర్యాగ్నితో కాల్చి, శస్త్రములను నాగళ్ళతో దున్ని, శత్రువుల రక్తముతో తడిపినగాని

కీర్తి నశ్యము వందదు. ఇట సైన్యము యొక్క రణోత్సాహము వర్ణింప బడినది.

భయము :-

క. క్రూరాకారము చూచిన
నారయ నేజనునిహృదయమందు ననర్థాం
కూరాశంక న మగు నది
ధారుణిలో భయమనంగ దగు; నెల్లన్నన్. 17

వ్యాఖ్య : క్రూరమయిన ఆకారమును చూచుట వలన మనస్సు నందు కలుగు మరణాది శంకలను భయము అందురు. వ్యాఘ్రాది జంతు దర్శనము వలన కలుగు మరణాది శంకలను భయమని లాక్షణికులు వివరించిరి. జనుని హృదయము నందు అనుటవలన పశుపక్ష్యాదులు భయమును గ్రహింపరాదని భావము. భయము వలన కలుగు శంక త్రాసము. ఇచట వ్యభిచారి భావము.

చ. అనఘ! నృసింహ! నీయరివనావళి కేగి గుహాగ్రసుప్తుడై
యని మరలం గలం గని భయంపడి పాఱుచు నాజి కాదు కా
దని సతి దెల్పినం దెలియ డౌర! నిషాదుల జావహస్తులం
గని విపినేభపంక్తి గని క్రమ్మఱ నాజియకా దలంచుచున్

జుగుప్స :-

క. కలలాస్థిశోణితాదుల
బలుమాఱును జూడ నరుచిభావము లోనం
దళుకొత్తి నిగర్హణ మది
తలపోయ జుగుప్స యనంగ దగు; నెల్లన్నన్. 19

వ్యాఖ్య :- రక్తమాంసాదులను చూచుటవలన కలుగు ఏవగింపు జుగుప్స.

చ. తలలునగోజము లెమ్మెదడు తెండము క్రొన్నెరు వంత్రజాలముల్
జలఫణు లస్థిఖండములు శంకములై తగునెత్తు ఱేర్లలో
గలభకపాలనౌచయము గ్రక్కున నెక్కి చరించు సంగర
స్థలుల నృసింహనిర్దళిత శత్రువసారసమత్తభూతముల్. 20

వ్యాఖ్య :- చచ్చినవారి తలలే తామర పూవులుగా మెదడే మరువుగా, ప్రేగులే నీటి పాములుగా, ఎముకలే శంఖములుగా, ఏనుగుల కపాలములే నావలుగా, అచటి భూతములు నరసరాజుగారి శత్రవుల రక్తము త్రాగి మత్తెక్కి విహరించుచున్నవి. ఈ వర్ణనయందు జుగుప్సాకరమగు రక్త, అస్థి- వర్ణనలు చేయుటవలన జుగుప్సా రసము జనించుచున్నది.

క్రోధము :-

క. అపకారకారు లగు నరు
లపరాధ మొనర్ప నే మహామహునిమనం
బు పరిజ్వలితం బగు నది
యపరిమితక్రోధ మయ్యె; నది యెట్లన్నన్. 21

వ్యాఖ్య :- అపకారులవలన ఏ మహానుభావుని మనస్సు ప్రజ్వలించునో అది క్రోధము అగును గురు, బంధు వధాదుల వలన కలుగు చిత్త వృత్తి విశేషము క్రోధము.

చ. స్థిరభుజవిక్రమక్రమ నృసింహ! భవత్కరాగ్రభీ
కరకరవాలసిద్ధుఁ డతిగాఢయశోరససిద్ధిఁగోరి బం
ధురహయసింధురావళులతో రణదుర్గ కనర్గళోన్నతి
న్నరబలి వెట్టుదుర్మదసహ్నధరిపుక్షితినాథయూథమున్ 22

వ్యాఖ్య:- ఓ నృసింహా! నీ చేతియందలి కత్తి అనెడి సిద్ధుడు యశోరస సిద్ధునికోరి రణమనెడి దుర్గకు ఏనుగుల, గుర్రములను మదిం

చిన శత్రురాజులను బలిపెట్టుచుండెను. ఇచట "నరబలి వెట్టు" అనుట వలన నరసరాజు యొక్క క్రోధము వ్యక్తమగుచున్నది.

విస్మయము :—

క. వివిధాపూర్వము లగు వ
స్తువులు గనుంగొనినయెడల సుజనునిమదిలోఁ
దవిలిన ప్రమోదవిస్తర
మవిరళవిస్మయ మనంగ నగు; నెట్లన్నన్. 23

వ్యాఖ్య :- అపూర్వములగు వస్తువులను చూచుటవలన కలుగు ప్రమోదమే విస్మయము.

చ. ధరణి నృసింహభూవరు ప్రతాపమహాతప మబ్జజాండక
ర్పరములు నిండి తీవ్రగతిఁ బర్వ నఖర్వసగర్వవైరిభూ
వరులు వడంకసాగుదు; రవార్యనవవ్యజనాతపత్ర వై
ఖరులు దొలంగఁ జేయుదురు కన్నులఁ జీఁకటికప్పుచుండఁగన్

వ్యాఖ్య :- నరసభూపాలుని ప్రతాపమనెడు ఎండ లోకమంతయును మిరుమిట్లు గొల్పుచు ప్రకాశించుచుండగా, శత్రురాజుల కన్నులు మిరుమిట్లు గొల్పుచుండగా, వడకుచు తమ ఛత్ర చామరాదులను తొలగించుకొనుచుండిరి. ఇట "కన్నులఁ జీకటి కప్పుచుండగన్" అనగ మిఱుమిట్లు గొనుటయే విస్మయము.

శమము:-

క. నిరుపమవైరాగ్యాదుల
కిరవై విశ్చలత పూని హృదయము తిరమై
నరులకుఁ బరిణతిఁ జెందిన
ధరలో నది శమ మనంగఁదగు; నెట్లన్నన్. 25

వ్యాఖ్య :- వైరాగ్యాదులచే మనస్సు నిశ్చలతో నిండి మనస్సు—విషయ సుఖముల నుండి నివృత్తియగుటయే శమము అగును.

ఉ. ఘోరభవాదిదుఃఖములఁగుందఁగనీక నృసింహాఁడౌర! దు
ర్వారఫలప్రదం బగు విరక్తిసుఖం బొనరించె నంచు నీ
వైరులు మౌనులై విపినవాటిః నీవ గురుండ వంచు నీ
పేరిటి యక్షరంబులె జపింతురు శ్రీ నృసింహాభూవరా. 26

వ్యాఖ్య :- నరసింహ భూవరా! నీ శత్రువులు "ఘోరభవాది దుఃఖములు కలుగకుండగా విరక్తి సుఖము కలుగ జేసితివని ఆనందించుచు ఆరణ్యమునందు మునీశ్వరులై నీ నామజపమును చేయుచుండిరి.

ఇట శత్రువులు నామజపము చేయుట శమమునకు ఉదాహరణ. మొదట ప్రాణభీతితో అరణ్యమునకు చేరినను తదుపరి శమత్వమును పొందిరని భావించవలయును.

స్థాయిభావకారణము :-

క: ఈరసముల కుత్పాదన
కారణము విభావ మనఁగఁ గల; దది ద్వివిధం
బై రంజిలు నాలంబన
మారయ నుద్దీపనంబు నఁనఁగ ధరిత్రిన్. 27

వ్యాఖ్య :- ఈ రసోత్పాదనమునకు కారణము విభావము. అది ఆలంబనము, ఉద్దీపనము అని రెండు విధములు.

విభావస్వరూపము :-

క. వనితయుఁ బతియునుఁ నాలం
బన మగు; నుద్దీపనంబు ప్రాయంబును సా
మ్యును జ్యోత్స్నయు మదనాదులు
ననఁ దగు; నేర్పులుతు వీనికగు లక్ష్యంబుల్. 28

వ్యాఖ్య :- కావ్యమునందు నాయికా, నాయకులు ఆలంబనము, ప్రాయము, (వయస్సు) సొమ్ము (అలంకారాదులు) చేష్టలు మదనాది అవస్థలు ఉద్దీపనములు అగును.

కావ్యమునందు నాయికా, నాయికలు, రసమునకు ఆలంబనము కావున, వారు ఆలంబన విభావమగును. మిగిలిన వయస్సునీ అలంకారాదులు రసమును ఉద్దీపింపచేయును. కావున అవి ఉద్దీపన విభావములు అగును.

ఆలంబన విభావము :-

చ. అలఘుకతిక్రతీశుదమయంతినలున్నలువొందముందుగా
నలువ సృజించి యంతకతనం దనచేయుటు కెల్లఁ దీఱె నే
ర్పలవడ నీలతాంగి నరసాధిప! నిన్నును గూర్చి ప్రేమనం
కలితముగాఁగ దంపతులుగా నొనరింపఁగఁ బోలు నెంతయున్

వ్యాఖ్య : ఓ లతాంగి బ్రహ్మ ప్రప్రథమున రతి మన్మథులను, నలదమయంతులను, బ్రహ్మ సృజించి నేర్పరితనమును సాధించిన పిదప, నిన్ను. (నరసభూపాలుని) సృజించెను. ఇట నాయికా, నాయకులను వర్ణించి ఆలంబన విభావమును కలుగజేసెను.

ఉద్దీపనవిభావము, ప్రాయము:—

మ. వరవిక్రీడనవిలాసకృన్నవవయోవర్షావసానంబునం
దరుణీశైశవశీతభానుఁ డరుగన్ దత్కాంతిలక్ష్యంబు లా
నరసాంకస్థితగండశైలము లసం జాఱిపోయి యంతంతకుం
బరఁగుఁ; దత్కృతశోభరేఖ లనఁగన్పట్టు న్వళీపుంజముల్.

వ్యాఖ్య :- ముఖచంద్రునికి అందమును చేకూర్చు నూతన వయో రూపమగు శరత్కాలమున ఆమె శైశవ మనెడి నదులింకిపోవ అచట తేలిన గండశైలములో అనునట్లు చనుదోయి కనబడెను, నీరు తీసినప్పుడు కనబడు రేఖలో అనునట్లు వళులు కనబడెను.

ఇటస్త్రీనాయిక యౌవ్వనము వర్ణింపబడినది, కావున ఉద్దీపన విభావ మున ప్రాయము వర్ణింపబడినది.

సొమ్ము:—

క. వెలఁదికి మణితాటంకము
లలరున్ దిగ్విజయకాంక్ష నతనుఁడు చూపుం
జిలుకులు విశాతములుగా
నలవడ నడిఁ దీను శాణయుంత్రము లనఁగన్. 31

వ్యాఖ్య :- ఆ యువతి యొక్క చూపులనెడి బాణములను నూఱు టకై యుంచిన సానరాళ్ళవలె చెవులకున్న కమ్మలు ప్రకాశించుచున్నవి.

ఇట నాయిక యొక్క సొమ్ములన్ను నాయక రతికి ఉద్దీపనముగా వర్ణించుటచే నిది ఉద్దీపన విభావము సొమ్ము (ఆభరణముల) వర్ణన అయినది.

చేష్ట:—

చ. సుదతి నృసింహునిన్ మరలచూచువిలాసవివర్తితాస్యయై
వదలనిప్రేమ వెన్నపిలి వచ్చెడు మోమను నెంచు భీతిచేఁ
జెదరి గిరీంద్ర దుర్గములు సేరిన చీఁకటివోలె వాసనాస్పద
మగువాలుఁగొప్పు వలిచన్నుల పైఁ బసియాడుచుండఁగన్. 32

వ్యాఖ్య :- ఒక యువతి పయ్యారముగా మొగమును త్రిప్పి నరసరాజును చూడగా, ఆమె కేశభారము స్తనములపై పడగా ముఖ చంద్రుడు తన్ను వెంబడించి వచ్చుచుండగా పర్వతములలో దాగెనా! అనునట్లున్నది. ఇందు నాయిక రతికి ఉద్దీపనమయిన నాయికా చేష్ట వర్ణింపబడినది. కావున ఇది ఉద్దీపన విభావము చేష్ట.

తటస్థములు:—

చ. చిగురుఁగటారితోఁ జెఱకుసింగిణితో నలరంపపొంపుతో
నిగనిగమించు చెంగలువనేజముతో వడిఁ జిల్కతేజిపై

మగఁటిమి నెక్కి శూరుఁ డయి మారుఁడు కోకిలకంఠకాహ
ళుల్, నగడలతాంగిపై వెడలె నేఁడు నృసింహ! యెఱుంగఁ
జెప్పితిన్. 33

వ్యాఖ్య :- ఆ మన్మథుడు చిగురులనెడి కత్తితోను, చెఱకు విల్లుతోను, పూవుటమ్ముల గుంపులలోను, నిగనిగమని మెరయుచుండెడి కలువ పూవులతోను, కోకిల కంఠకాహళులతోను మన్మధుడు ఆ తాంగిపై దాడి వెడలుచుండెను. ఇందు నాయికారతికి ఉద్దీపనములగు కోకిలాలాపములను వర్ణించెను.

క. కారణ మైన విభావము
చే రస ముత్పన్న మైనఁ జెలఁగెడిదానం
బ్రూయూధకటాక్షాదిక
మారయ ననుభావ మయ్యె; నది యెట్లన్నన్. 34

వ్యాఖ్య :- విభావముచే రసముత్పన్నమయిన పిమ్మట కటాక్షదులు అనుభావము లగును.

మ. అలసాలోలములై యచంచలములై యాకేకరాగ్రంబులై
యలఘువ్రీడములై యనిందితములై యానందపూర్ణంబులై
సులభాసూయములై సుతీక్ష్ణములై సువ్యక్తరాగంబులై
చెలువం బొందెను చూపు లింతి నెఱపెన్ శ్రీనారసింహేం
ద్రుపై. 35

వ్యాఖ్య :- ఆ యింతి నారసింహునిపై ఏకాగ్రత కలిగిన అచంచల మైన, వోరచూపు కలిగిన, సిగ్గుతో కూడిన, అనిందితములైన, ఆనందముతో కూడిన, అతి తీక్ష్ణమైన కాంతి కలిగిన, అనురాగయుతమైన చూపుతో, చూచుచుండెను. ఇందు నాయికానురాగయుక్తమైన చూపును వర్ణించెను. కావున ఇది అనుభావము.

క. పరగతసుఖదుఃఖాదుల
    నరయఁగ భావించి యట్లు యులరుట సత్త్వ
    స్ఫురణము; తద్భవభావము
    లరయఁగ సాత్త్వికము లయ్యె; నవి యెట్లన్నన్. 36

వ్యాఖ్య :- పరులయొక్క సుఖదుఃఖాదులను తన మనస్సునందు భావించి తన్మయత్వము నొందుట సత్వమనబడును. ఈ సత్యము యొక్క భావములే సాత్త్విక భావములు.

ఉ. స్తంభ మచంచలత్వ; మవశత్వ మగున్ ప్రళయంబు; దృగ్జలో, జృంభణ మశ్రు వౌఁ; జెమట స్వేదము; గద్గద వాక్యవైఖరీ, గుంభము నిస్స్వరత్వము; తగుం బులకం బన రోమహర్షణా, రంభము; కంప మౌ వడఁకు; రామకుఁ
బాండురుచుల్ వివర్ణతల్. 37

వ్యాఖ్య :- ఇందు ఎనిమిది స్వాత్విక భావములు, వాని లక్షణములు వివరింపబడినవి. స్తంభ మనగా అచంచలత్వము, ప్రళయమనగా అవశత్వము, అశ్రువ అనగా కన్నీరు, స్వేదమనగా చెమట, వైస్వర్య మనగా గాద్గద్యము, రోమాంచమనగా గగుర్పాటు, కంపనమనగా వడకుట, వేవర్ణ్యమనగా పాలిపోవుట.

క. తలఁపఁగ రసకార్యములై
    జలజాక్షులయందుఁ బొడము స్వాత్త్వికభావం
    బుల కెనిమిదింటి కేర్పడ
    నలరింతుం గడఁకతో నుదాహరణంబుల్. 38

వ్యాఖ్య :- నాయికయందు జనించు ఈ సాత్త్విక భావములకు ఉదాహరణములు చెప్పబడును. నాయకుని యందును సాత్త్విక భావము వర్ణించబడినవని గ్రహించవలెను.

స్తంభము:—

చ. కలికి నృసింహభూవరుఁ గన్గొని నిశ్చలగాత్రవల్లియై
యలరు విలాసచేష్ట లొలయుం గలయంగ నటింపఁ జేయునా
వలపులసూత్రధారుఁ డనవద్యనృపాకృతిఁ జూచి తాను ని
శ్చలతవహింపఁ గాఁగదలఁజాలనిజంత్రపుబొమ్మ యోయనన్.

వ్యాఖ్య :- ఆమె నరసభూపాలుని చూచి నిశ్చలగాత్రవల్లియై ఉండగా మన్మథుడే నరసభూపాలుని ఆకృతి వహించుట చూచి నిశ్చలత్వము వహించుటచే ఆమె కదలని బొమ్మవలె నుండెను. అని వర్ణించుట వలన స్తంభమను సాత్త్వికభావము గోచరించెను.

ప్రళయము :-

ఉ. ఇత్తఱి నీతలోదరి వహించెన చేతనవృత్తి శారదా; చిత్త
ముఁ జూఱగొన్న నరసింహుఁడు నేఁడు వియోగపాండు, వా
గుత్తపుగుబ్బలాఁడి పలుకుంజవరాలివలెం జెలంగంగా
నిత్తరళాక్షిచిత్తము నహీనరసోన్నతిఁ జూఱవెట్టెనో. 40

వ్యాఖ్య :- నరసరాజు సరస్వతియందే అధికమోహము కలిగినవాడై యుండెను. అతనిని వరించిన నాయిక వియోగముచే తెల్లబాఱి సరస్వతివలె నున్నది. కావున నరసరాజుకు ఆమెపై వలపు కలిగినదేమో. ఇందు అచేతన వృత్తిరూపమగు ప్రళయము వర్ణించెను. అత్యధికమయిన సుఖము వలన అచేతనత్వము కలిగినదని భావింపవలెను.

అశ్రువు :-

చ. మగువకు నంగజానలసమగ్రశిఖుం దొనులి వేఁడి యూరుపుం
బొగ లెగయ న్ద్రవించుగతి ము త్తెపుఁజిప్పలఁ బోలు ఱెప్పల
న్నెగడు నుదశ్రుపూరములు నేత్రసరోరుహనాళచాతురిం
డిగియె; నృసింహ! యింకఁ దరుణీమణిఁ గౌగిట నాదరింపుమీ

వ్యాఖ్య : మదనాగ్నివలన కలిగిన వేడి నిట్టూర్పులకు పొగ లెక్కినవయి ముత్యపుచిప్పలవంటి కన్నుల నుండి కన్నీటి బిందువులు జాలువారుచుండగా, ఆ కన్నీటి బిందువులు నేత్ర కమలమునకు నాళము వలె కనబడుచున్నది. ఇందు విరహ దుఃఖముచే అశ్రువులు జనించిన ట్లుగా వర్ణించెను.

స్వేదము :-

చ. సతికిఁ జెమర్చె మేను జలజాతదళాక్షి చతుస్సముద్రము
ద్రిత వసుధాధురంధరుని శ్రీనరసింహుని భావవీధిలోఁ
బ్రతిదినము స్మరించు నతిభాగమువంకనో కాక సంతతా
హతదనమాత్రశస్త్రభవ పావక కీలల వేఁడివంకనో. 42

వ్యాఖ్య : ఆమె హృదయము నందు నరసింహుని భావించుట చేతనో లేక మన్మథ బాణముల వేడివలననో మేను చెమర్చి యుండెను. అని శ్రమవలన కలిగిన స్వేదము వర్ణించబడెను.

వైస్వర్యము :-

ఉ. అమరఁబరాంగనానఖముఖాంకితుఁడైన నృసింహ భూవరుం
గమలదళాక్షి చూచి తమకమ్మున దూరెడ నన్న గద్గద
త్వమునఁ బొసంగ నయ్యె నతివాక్యము లాంతరమై చెలం
గునె, య్యము హృదయేశు దూఱవల దంచు నిరోధ మొన
ర్చెనో యనన్. 43

వ్యాఖ్య :- పరసతీజన పరవనితాసక్తుడగుట తెలుసుకొని నాయిక అతనిని నిందింపదలచెను. కాని నోటమాటరాలేదు. అతనిపై గల ప్రేమ, అతనిని నిందింపవలదని అడ్డగించెనేమో. ఇందు నిరోధ రూపమైన బాధచే కలిగిన వైస్వర్యము వర్ణించబడినది.

రోమాంచము :-

చ. కలికి నృసింహునిం దలఁచఁగా నెలమిం బులకప్రకాండము
ల్మొలచె మనోజహాలికుఁడు మోద మెసంగఁ గురంగనాభపం
కిల మగు నింతిగాత్రమను క్షేత్రమున న్వలయుంగఁ జేయున
స్ఖలితమనోరథనికాయము లీరిక లెత్తెనో యనన్. 44

వ్యాఖ్య :- మన్మథుడను కర్షకుడు కస్తూరి పూతగల నాయికా శరీరమను పొలములో జల్లిన మనోరథములు మొలకలెత్తెనో అనునట్లు పులకలు జనించినవి. ఇట నాయిక నృసింహుని మనస్సున భావించుటవలన కలిగిన హర్షముచే రోమాంచము కలిగినదని వర్ణించెను.

కంపము :-

ఉ. చెన్నగు శ్రీనృసింహవిభుఁ జిత్రపటంబున వ్రాసి బింకపుం
జన్నులమీఁదఁ జేర్చుకొని చాలవడంకఁ దొడంగె బాలబాఁ
గన్నులవింటివాఁడు త్రిజగంబు జయించెద నంచుఁ గోరి చే
కొన్నకృపాణవల్లిక మహోజ్జ్వలిత న్దళిపించెనో యనన్. 45

వ్యాఖ్య : నాయిక నృసింహుని చిత్రపటము లిఖించి హృదయముపై చేర్చుకొని యుండగా, ఆ నృసింహుడు మూడు లోకములు జయించెదనని కత్తి ఝళిపించెనో ఏమో! ఆమె వడంక సాగినది ఇందు నాయికకు రాగముచే కలిగిన కంపము వర్ణింపబడినది.

వైవర్ణ్యము :-

ఉ. మానవతీలలామ యనమానసముజ్జ్వలగాత్రవల్లిపైఁ
గానఁగ నయ్యె బాండుతర కాంతి నిరంతరమై మనంబునన్
శ్రీనరసింహ భూవరు ధరింపఁగఁ దద్వదనేందుమండలీ
మానితచంద్రికారససమాజము పైపయిఁ బర్వెనో యనన్.

వ్యాఖ్య : ఆ మానవతీలలామ నిరంతరము నరసభూపాలుని మనస్సునందు భావించుచుండుటచే ఆతని చంద్రకాంతిపై కురిసెనో అను నట్లుగా ఆమె శరీరము తెల్లబాఱెను.

క. ఆహారహాము రసోత్పత్తికి
సహాయభావంబు లెబమి సంచారు లగుణ్;
మహి నవి ముప్పదిమూఁడై
మహితము లగు; వీనికిం గ్రమం బేర్పఱతుఁ. 47

వ్యాఖ్య :- రసోత్పత్తికి సహాయపడు భావములను సంచారులన బడును. సంచారి భావములన్నను, వ్యభిచారి భావములన్నను ఒక్కటే. ఇవి ముప్పది మూడు రకములు.

శా. నిర్వేదశ్రమదైన్యజాడ్యములు గ్లానిత్రాసశంకార్తిరు
డ్గర్వావేగధృతిస్మృతు ల్చపలతోగ్రత్వావహిత్థాత్రపాం
తర్వైక్లబ్యమదోత్సుకత్వమతినిద్రామోహబోధాంత ము
త్పర్వాలస్యవితర్కసుప్త్యసహతాధ్యానభ్రమాపస్మృతుల్

వ్యాఖ్య :- 1. నిర్వేదము, 2. శ్రమము, 3. దైన్యము, 4. జాడ్యము, 5 గ్లాని, 6. త్రాసము, 7. శంక, 8. ఆర్తి, 9. రోషము 10. గర్వము, 11. ఆవేగము, 12. ధృతి, 13. స్మృతి 14. చపలత, 15. ఉగ్రత్వము, 16. అవహిత్థ, 17. త్రప (లజ్జ), 18. అంతర్వైక్లబ్యము (విషాదము), 19. మదము, 20. ఉత్సుకత్వము (ఔత్సుక్యం) 21. మతి 22. నిద్ర, 23. మోహము, 24. బోధము, 25. అంతము (మరణము), 26. మదము (హర్షము), 27. ఆలస్యము, 28. వితర్కము, 29. సుప్తి (స్వప్నము), 30. అసహత (అసూయ), 31. ధ్యానము (చింత), 32. భ్రమము (ఉన్మాదము), 33. అపస్మారము ఇవి సంచారి భావములు.

క. ఈవరుసఁ ద్రయస్త్రింశ
ద్భావములకు లక్షణము లుదాహరణంబుల్
వావిరి నొనర్తు నీయెడఁ
గేవల శృంగారసూత్రకీలిత ఫణితిన్. 49

వ్యాఖ్య :- వీనికి వరుసగా ఉదాహరణములు చూపబడును.

నిర్వేదలక్షణము:-

క. నిరుపమదుఃఖేర్ష్యాదుల
నిరతము జనియించు నరతి నిర్వేద మగున్;
సురతగమనాదిసంభవ
సరసస్వేదాంబులహరి శ్రమ; మెట్లన్నన్. 50

వ్యాఖ్య :- దుఃఖము, ఈర్ష్య మొదలగు వానివలన జనించు అరతియే నిర్వేదము.

సురత వ్యాపారము వలనను, గమనాది వ్యాపారము వలనను జనించు స్వేదము శ్రమమగును.

నిర్వేదోదాహరణము:-

క. శిలలు మణిభూషణంబులు
చెలువగు హారములు జలధిఁ జిందినచినుకుల్
తలిరాకుఁబోఁడి! నా కగు,
సులభదయానిధి నృసింహుఁ జూడక యున్నన్. 51

వ్యాఖ్య :- నరసింహుని చూడక యున్నచో మణిభూషణములు శిలలుగా, హారములు నీటి చినుకులుగా, ఆ నాయిక భావించుట నిర్వేదము. ఇచ్చట విరహము, విభవము, దైన్యాదులను భావములు. దీనిచే నిర్వేదము వ్యక్తమగుచున్నది.

శ్రమలక్షణము:-

క. నరసేంద్రుఁ జూడ రయమున
నరుదెంచి లతాంగి శ్రమజలాపూరిత యై
నరనేందుకిరణపరిణతిఁ
గరఁగిన నెలచట్టుబొమ్మకై వడి నమరెన్. 52

వ్యాఖ్య : నరసేంద్రుని చూడవచ్చిన యువతి శ్రమజలముతో కూడి యుండి చంద్రకాంత శిలాకృతమగు బొమ్మవలె నుండెను, ఇందు అరుదెంచుట విభావము, స్వేదము అనుభావము. వీటి వలన శ్రమ వ్యక్తమగుచున్నది.

దైన్యలక్షణము :-

క. బలమఱి యరికిఁ దయ రాఁ
బలుకుట దైన్యం బనంగఁ బరఁగు; స్మదిలోఁ
గల కోరిక చేకూఱిన
నల వెఱఁగక యునికి జాడ్య మగు; నెట్లన్నన్. 53

వ్యాఖ్య :- బలము తగ్గి శత్రువుతో కనికరము కలుగునట్లుగా పలుకుట దైన్యమగును.

మనస్సులోని కోరిక సిద్ధించినప్పుడు కలుగు మైమఱపు జాడ్యము.

దైన్యోదాహరణము :-

క. మదన! మదిరాక్షి లక్ష్యమె
మొదలఁ బురాంతకుని నీవు మోహించిన నీ?
కిది మొదలు కరుణఁ జూడుము
సుదతి న్నరసింహుఁ గూర్పు; సుకృతము గల్గున్. 54

వ్యాఖ్య :- ఓ మన్మథుడా! త్రిపురాంతకునంత వానిని నీవు

మోయించిన నీకు స్త్రీ యొక లెక్క కాదు, కావున దీనిని దయతోఁ నరసభూపాలునితో కూర్పుము, ఇట ప్రియురాలి విరహ దుఃఖము విభావము. స్వాపకర్ష భాషణము అనుభావము. వీటిచే దూతిక దైన్యము వ్యక్తము చేయుచున్నది.

జాడ్యము :-

క. ఎదుర నృసింహుఁడు వచ్చిన
సుదతి కనుంగొనదు; చెలులఁ జూడదు; భాషిం
పదు; మిగులఁ జలింపదు; త
ద్వదనామృతపారణైకధ్యానయుఁబోలెన్. 5

వ్యాఖ్య :- నృసింహుడు వచ్చుటతోడనే ఆ యువతి ఆనందాతిశయముతో ప్రక్కలకు చూడదు. చెలులతో మాట్లాడదు, చలింపదు, అతని ముఖ చంద్రామృత పానమున ఏకాగ్రచిత్తయై ఉన్నట్లు తోచుచున్నది. ఇచట ప్రియుని దర్శనము విభావము. చెలులతో సంభాషింపకుండుట అనుభావములు. వీని వలన నాయిక జడత వ్యక్తమగుచున్నది.

క. కడు శక్తి యెడలి బడలిక
నడలుట యది గ్లాని యయ్యె; నాకస్మికమై
పొడము భయంబునఁ జిత్తము
తడఁబడు టది త్రాస మనఁగఁ దగు; నెల్లప్పున్.

వ్యాఖ్య : శక్తి తగ్గి బడలికగా నుండుట గ్లాని యగును.

అకస్మికముగా కలిగిన భయము వలన కలిగిన తడబాటును త్రాసము అందురు.

గ్లాని:-

క. నిండదె బడలిక ? మును చను
దండలబడు వ్రాఁగలేని కోమలి మేనం

గొండంతవలపు పుట్టెన;
గండరగండాంక! యోబళున నరసింహా. 57

వ్యాఖ్య : ఓ నరసింహా! ఆ కోమలి చనుకుండల బరువు మోయ లేని ఆమె శరీరముపై కొండంత వలపు పుట్టినది. ఇందు "నిండవే జవలిక" అని వాచ్యముగా గ్లాని తెలియబరిచెను.

త్రాసము :—

క. మరుఁ జిత్రలిఖితుఁ గని బి
త్తరి వెఱవఁ బరాగభూతిఁ దగ నిడి చిగురా
కరయ దిగఁదుడిచి యలులకు
విరిబోనము వోయఁ దొలఁగె వెఱపు నృసింహా. 58

వ్యాఖ్య :- మన్మధుని చిత్రపటమును చూచి నాయిక భీతి చెందగా ఆమె చెలికత్తెలు పరాగ భూతితో దిగుదుడిచి, చిగురాకులతో దిగదుడిచి, అలులకు విరిబోనవోయగా, భయము పోయెను. మన్మధుడు విభావము, రోమాంచాదు లాక్షేప్యములు, వీటివలన త్రాసము వ్యక్తమయినది.

క. తనకు ననిష్టం బగునో
యని గొందుకుట శంక; హృదయమందలి తాపం
బినుమడి యై వెలిఁ బర్విన
ననయముఁ దనుపీడ యార్తి యగు; నెట్లన్నన్. 59

వ్యాఖ్య : తనకు అనిష్టము కలుగునని సందేహించుట శంక. దీని వలన ముఖ వివర్ణత, కంపాదులు కలుగును.

హృదయమందలి వియోగతాపము అధికమయి బహిర్గతమయినచో ఆర్తియగును. ఇచట రోగవిరహాదులు విభావములు, గాత్రశైథిల్యము, నిశ్వాసము మొదలయినవి అనుభవములు.

శంక :-

క. చిలుకలపలుకో యని విన
వలుకుం జెలిపలుకుఁ దలఁకు నద్దము చూడం
గలవల చెలికాఁడో యని
చెలువ వియోగంబుకతన శ్రీనరసింహా. 60

వ్యాఖ్య :- ఓ నరసింహ! నీ చెలి చిలుక పలుకులను వినుటకు భయపడుచున్నది. మన్మథుడవని అద్దములో చూచుటకు భయపడుచున్నది వియోగము వలన ఆమె ఈ విధముగా బాధపడుచున్నది. ఇచ్చట అని ష్టము, విభావము, ముఖవివర్ణత కంపాదులు అనుభావములు దీనిచే శంక వ్యక్తమగుచున్నది.

ఆర్తి :-

క. బెడిదపుమదన జ్వరమున
మిడిసి పడుఁ హారలతలు మృగలోచనకున్
వెడవిలుతునింటికోలల
వడువున; సతి నింక నేఁచ వలదు నృసింహా. 61

వ్యాఖ్య : ఓ నృసింహ నీ చెలియ మదన జ్వరము వలన హార లతలు మన్మథ బాణములవలె ఎగిసిపడుచు బాధపడుచున్నది. ఇచట విర హము విభావము, అంగక్షేపాదులు అనుభావములు.... వీని వలన వ్యాధి వ్యక్తమగుచున్నది.

క. ఎందును గృతాపకారుల
యందు మనం బెరియ రోషమగు నది; యొరులన్
నిందించి తన్నుఁ బొగడు న
మందోన్నతి గర్వ మయ్యె మహి; నెల్లన్నన్. 62

వ్యాఖ్య : అపకారము చేసిన వానిని చూచి మనస్సు ఆవేగము చెందుట అమర్షము.

పరులను నిందించి, తన్ను పొగడుకొనుట గర్వమనబడును.

క. నిలునిలు మనంగ! యెచటికిఁ
దొలఁగెదు! నరసింహుఁడింతితోఁ గూడినఁ జా;
లలరు భవదీయచాపము
గలుగానుగఁ ద్రిప్పి పిప్పిగాఁ గావింతున్. 63

వ్యాఖ్య : నరసింహుని ప్రియురాలను బాధించినచో నీ చాపమును గానుగలో పెట్టిపిప్పి చేయగలదు" అని నాయిక చెలకత్తె పలుకుచున్నది. ఇందు తన సఖికి అపరాధము చేసిన మన్మథునిపై కోపమును వ్యక్తము చేయుచున్నది. ఇచట మన్మథాపరాధము విభావము, పరుష వచనములు అనుభావములు, దీని వలన రోషము వ్యక్తమగుచున్నది.

గర్వము:-

క. ప్రతియె కలంకాంకితునకు
సతి యగురోహిణియు నతనుసతి యగురతియుం
జతుర నృసింహునిఁ జెందిన
యతిధన్యకు నాకు ననుచు రంగన నవ్వెన్. 64

వ్యాఖ్య : కళంకి భార్యయగు రోహిణియు, అనంగుని భార్యయగు రతియు నాతో సమానులు కారు. నృసింహుని చెట్టపట్టిన నేను అతి ధన్యురాలను. అని నాయిక నవ్వెను.

నాయిక నృసింహుని చెట్టపట్టుట అతిధన్యతగా భావించుట ఆత్మోత్కర్షము విభావము, అవహేల అనుభావము వీనివలన గర్వము వ్యక్తమగుచున్నది.

క. క్రమమున నిష్టానిష్టా
గమజమనస్సంభ్రమంబు గన నా వేగం;
బమరఁగ మనము కృతార్థ
త్వముఁ జెందిన ధృతి యనంగఁ దగుఁ; నెట్లన్నన్. 65

వ్యాఖ్య : ఇష్టానిష్టము వలన కలిగిన సంభ్రమమే ఆవేగము. మనస్సు కృతార్థత్వము చెందుట ధృతియగును.

ఆవేగము:-

క. సతి హారము నిడ నెడలే
కతనునితనుసిద్ధిఁ గోరి యల రతి వ్రతనం
గతి సక్షసరము గైకొను
గతిఁ జేలను దాల్చి నృపతిఁ గనుఁగొన నరిగెన్. 66

వ్యాఖ్య : నరసరాజును చూచుటకై వెళ్ళ బయలుదేరిన నాయిక హారము మెడలో ధరించు సమయములేక చేతబట్టుకొని వుండగా మన్మథునికై వ్రతము బూని, అక్షసరమును దాల్చిన రతివలె నున్నది. ఇచట ఇష్టాగమన జనిత సంభ్రమము వర్ణించబడినది.

ధృతి:-

క. నరసేంద్రుఁడు కుండినఁ
బరువడి భావింపఁ గలుగుభాగ్యము చాలుం;
జరితార్థనైతి; మరునకు
గిరునకుఁ బ్రియ మేల వలుకఁ గీడ్పడి నాకున్. 67

వ్యాఖ్య ; నరసేంద్రుడు నా దగ్గరకు రాకపోయినను స్మరించగలిగెడు భాగ్యము కలిగినది కావున మన్మథుని ప్రతిమాలవలసిన పనిలేదు. ఇచట వివేకము విభావము, మన్మథుని ప్రతిమాలకుండుట అనుభావము, వీని వలన ధృతి వ్యక్తమగుచున్నది.

క. స్మృతి యగుఁ బూర్వానుభవ
స్మృతి; రాగద్వేషజనిత చేష్టాద్యనవ
స్థితి చాపల; మెగ్గొదవిన
నతిచండత యుగ్రభావ మగు; నెట్లన్నన్. 68

వ్యాఖ్య : పూర్వానుభవమును తలచుట స్మృతి.

రాగద్వేషము వలన కలిగిన చేష్టలు చాపలము.

ఇతరుల వలన కీడుకలుగగా జనించిన తీవ్రమైన కోపము ఉగ్రభావము, ప్రభువు చేసిన అపరాధము. లేనిదోషములను ఆపాదించుట, దొంగతనం ఆపాదించుట అనునవి విభావములు, బంధించుట, దండించుట, వధించుట అనునవి అనుభావములు.

స్మృతి:—

క. నాఁటిపరిరంభసౌఖ్యము
నేఁటిబలెం బాయ దాత్మ నిండి తొలఁకుచున్;
బోఁటి! నృసింహునిఁ బాయని
పాటలసుమగంధు లెంత భాగ్యాధికలో. 69

వ్యాఖ్య :- ఓ చెలీ! నాటి నృసింహుని పరిరంభ సుఖము మనస్సును విడిచిపెట్టకున్నది. నృసింహుని ఎడబాటు పొందని స్త్రీలు ఎంత భాగ్యవంతులో గదా! ఇందు పరిరంభ సౌఖ్యము విభావము. ఆనందాశ్రువులు, నేత్రనిమీలినాదులు అనుభావములు వీని వలన స్మృతి వ్యక్తమగుచున్నది.

చాపలము :—

క. వనిత నృసింహునిఁ గనుఁగొని
చనుగుబ్బలమీఁదివలువ చక్కఁగ దిద్దున్;
జనఁ జూచు; మరలుఁ; జెలితోఁ
బని లేకయుఁ బలుకు; నురమునయిఁ జేయిసేర్చున్. 70

వ్యాఖ్య :- నాయిక నృసింహుని చూచి స్తనములమీది పయట సరిదిద్దును, వెళ్ళుటకు ప్రయత్నించును, తిరిగి చూచుచుండును, చెలికత్తెతో కబుర్లు చెప్పును, హృదయముపై చేయి చేర్చుకొనుచున్నది. ఇందు నరసభూపాలునిపై అనురాగము విభావము, నాయిక చేయు చేష్టలు అనుభావములు వీనివలన చాపలము వ్యక్తమగుచున్నది.

ఉగ్రత :—

క. వలదు వల దేఁచఁ గలువల
చెలికాఁడ! నృసింహుఁ గూర్పు చెలిఁ; గాకున్నన్
బొలఁతుక నిట్టూర్పుఁబొగ
ల్వాలువడి నీబింబ మెల్ల వెస మాయించున్. 71

వ్యాఖ్య :- ఓ చంద్రుడ! నీవు మా చెలియను బాధింపక నృసింహునితో పొందుకూర్పుము. అట్లుకానిచో ఆమె నిట్టూర్పులను పొగలచే నీ బింబము కప్పివేయబడును. ఇందు చంద్రకృత అపరాధము విభావము. "నీ బింబమెల్ల వెస మాయించున్" అనునది అనుభావము. వీని వలన ఉగ్రత వ్యక్తమగుచున్నది.

క. భువిలో నాకృతిగోపన
మవహిత్థ; మనంబు ముడుఁగుటది త్రప; మతికిన్
వివిధోపాయాభావా
ద్యవిరతభంగము విషాద మగు; నట్లన్నన్. 72

వ్యాఖ్య :- ఆకారమును దాచుకొనుట అవహిత్థ. సిగ్గువలన, ఆనందము వలన ఆకారము దాచుకొనుట అవహిత్థమగును. భయము, సిగ్గు, దార్ష్ట్యము, కుటిలత్వము, గౌరవము మొదలగు వాటివలన జనించిన భావమును అవహిత్థమని లక్షణకారులు వివరించిరి.

మనస్సునందు కుంచించుకు పోవుట త్రప. స్త్రీలకు పరపురుష దర్శనము వలనను, పురుషులకు పరాభవము, ప్రతిజ్ఞాభంగము మొదలగు వాని వలన కలిగిన అధోముఖత్వము త్రప.

వివిధములైన ఉపాయములు లేకపోవుట వలన కలిగిన భంగపాటు విషాదమగును. ఇష్టమైనది సిద్ధింపకుండుట, రాజు, గురువుల యెడ చేసిన అపరాధము వలన కలిగిన అనుతాపము విషాదమగును.

అవహిత్థ :—

క. హారములు కరఁగ నరస
క్ష్మారమణునిఁ బాడి యొక్కసతి పులకలు మై
నీరిక లెత్తిన దాఁచును
సారెకు హారాంబుజనితశైత్యం బనుచున్. 73

వ్యాఖ్య :- నరసరాజు యొక్క సతికి పతిభావనచే పులకాంకురములు కలుగగా, వాటిని హారము ధరించుటచే పుట్టిన శీతలత్వముగా దాచుచున్నది. ఇట క్రీడ విభావము, పులకాంకురములు దాచుట అను భావము దీని వలన అవహిత్థ వ్యక్తమగుచున్నది.

త్రప :—

క. వనిత నృసింహేంద్రుఁ బరా
కునఁ బేర్కొని శిరము వంచుకొనుఁ జెలియెదుటన్
గనిపించె భావ మని మో
మనయముఁ గుచదుర్గవసతి నాఁగినభంగిన్. 74

వ్యాఖ్య :- ఒక వనిత పొరబాటున నృసింహుని పేరును ఉచ్చరించుట వలన తన మనస్సులోని భావము తెలిసిపోయెనని సిగ్గుతో తల వంచుకొనగా, తన భావము తెలిసెనని కుచదుర్గముల చాటున ఉన్నట్లుగా ఉండెను. ఇందు నరస భూపాలుని నామోచ్చారణము విభావము తలవంచుకొనుట అనుభావము. వీని వలన త్రప వ్యక్తమగుచున్నది.

విషాదము :—

క. అలరులు మరునమ్ములు; హిమ
జల మిందుకరోదితంబు; శత్రువు తలఁప
జలిగాడ్పు; శ్రీనృసింహుం
డలిగినవాఁ డెట్లు మాను నతివకుఁ గాఁకల్. 75

వ్యాఖ్య :- నృసింహునిపై కోపగించిన మన్మథుడు, అతని చెలి

యను పుష్పబాణములతోను, చల్లని నీటితోను, చల్లగాలులతోను బాధించు చుండెను. ఇచట నృసింహుని అలుక విభావము. ముఖసంకోచాదులు అనుభావములు. వీని వలన విషాదము వ్యక్తమగుచున్నది.

క. మదము మదిరాదికృతసం
మ్మద మోహవ్యతికరంబు; మఱి యౌత్సుక్యం
బదన సమయాక్షమత్వము;
మది నర్థవినిర్ణయంబు మతి; యె ట్లన్నన్. 76

వ్యాఖ్య :- మద్యము వలన కలిగిన సంతోషము మదము. మద్యము వలన కలిగిన నిద్ర, నవ్వు మొదలగునవి చిత్తవృత్తి విశేషము. మదము. ఈ మదము తరుణము, మధ్యమము, అధమము అని మూడు రకములు.

కాల విలంబనము సహింప లేకుండుట ఔత్సుక్యము. ఇష్టజన విరహాది రూపములగు ఆలంబనము చేతను, ప్రియసంస్మృతి రూపమగు ఉద్దీపన విభావము చేతను, నిద్రా, తంద్రా, గాత్రగౌరవము, చింత అను అనుభావములచే వ్యక్తమగునది ఔత్సుక్యము.

అర్థ నిర్ణయమును మతి అందురు. శాస్త్రాదులను అభ్యసించుట వలన కలిగిన కార్యనిశ్చయ జ్ఞానము మతి. ఇందు సందేహము లేకుండగ కార్యమును అనుష్ఠించుట, సందేహము తీరుట మొదలగునవి అనుభావములు.

మదము :—

క. అమరు నృసింహునివనమున
నమితావసరసము లాని యలియావతముల్
భ్రమియించు; నాడు; పాడును
రమణులతోఁ గూడి సాంద్రరాగప్రౌఢిన్. 77

వ్యాఖ్య :- మొగ తుమ్మెద పుష్పరసమును గ్రహించి ఆడ తుమ్మెదలతో ఆడుచు, పాడుచుండెను. ఇచట పుష్పాసవము విభావము. ఆట పాటలు అనుభావములు. కలయిక అను మదము వ్యక్తమగుచున్నది.

ఔత్సుక్యము :—

క. వరుఁ బిలువఁ బనిచి యెప్పు డె
డరు దెంచునో యనుచుఁ దలఁచి యభిముఖ యగు బి
త్తరి యింత పరాకై సను
నరయఁ దదాలోకవిఘ్న మగు భీతిన్. 78

వ్యాఖ్య : నాయిక తన ప్రియుని పిలుచుటకు కబురు పంపించి ఎప్పుడు వచ్చునా అని ఎదురుచూచుచు, పరాకు లేకుండగ ఉండెను ప్రియా విరహము ఆలంబనము. ప్రియస్మృతి ఉద్దీపనము. చింత, అభిముఖీ భావము అనుభావము. దీనివలన ఔత్సుక్యము వ్యక్తమగుచున్నది.

మతి :—

క. చెలువరో! శ్రీనరసింహుం
డలనాటి నృసింహమూర్తి యగుఁ గాకున్నన్
దలఁచిన తావుల నెల్లను
నెలకొని సాన్నిధ్యమొందు నిపుణత కలదే. 79

వ్యాఖ్య :- నరసింహుడు నృసింహమూర్తియే, కానియెడల తలచినచోట ఎట్లు అతడు ఏ విధముగా కనపడగలడు. ఇచ్చట శాస్త్రప్రమాణము విభావము. సంశయ విచ్ఛేదము అనుభావము. వీని వలన మతి వ్యక్తమగుచున్నది.

క. జగతిం జిత్తనిమీలన
మగు నిద్ర యనంగ; మూర్ఛ నందుట మోహం
బగు; బోధ మెలుకఁ జెందుట;
యగణితమృతియత్న మంత మగు; నెన్నఁటన్. 80

వ్యాఖ్య :- మనస్సు మూసికొని పోవుటయే నిద్ర. ఇంద్రియ శ్రమా

దులు విభావము. కండ్లు మూసుకొనుట, శరీరము కదల్పకుండుట మొదల గునవి అనుభావములు.

మూర్ఛను పొందుట మోహము. భయవియోగము వలనను, వస్తు తత్వమును గుర్తింపలేకపోవుటయు మోహము

తెలివిని పొందుట బోధము అగును.

మరణయత్నము అంతమగును.

నిద్ర :-

క. కలనైన శ్రీ నృసింహునిఁ
గలయంగల నంచుఁ గలికి కన్నులు మొగిచెం
జెలి బాహ్యేంద్రియపథమున
నలరు మనం బరుగ కుండ నాఁగినభంగిన్. 81

వ్యాఖ్య :- కలలోనైన శ్రీనృసింహుని కలియుదునని ఎంచి, మనస్సు బయటికి పోకుండగ అపుటకో అనునట్లుగా కనులు మూసుకొనెను. ఈ ఉదాహరణము స్వప్నమునకు తగిన ఉదాహరణగా నున్నది కాని, నిద్రకు కాదు.

మోహము :-

క. అతనుశరహతుల సొరిగెను
సతి విరహతపస్సమాధిజనితవ్రతయై
ధృతి శ్రీనృసింహుఁ దలఁపఁగ
మతి తన్మయ మగుచు మేను మఱచిన భంగిన్. 82

వ్యాఖ్య :- నాయిక విరహరూప తపోనియమము కలదై నరసింహుని తలచుచుండగ ఆమె మనస్సు తన్మయమైనదో అనునట్లుగా మన్మథ బాణములచే మూర్ఛను పొందును ఇందు ప్రియుని వియోగము విభావము. వస్తుతత్వమును గ్రహించుట అనుభావము. వీని వలన మోహము వ్యక్తమగుచున్నది.

బోధము:-

క. తరణికులాధీశయశ
స్త్రీస్తరుణి జడత్వంబు మాని సంఫుల్లసితాం
బురుహాక్షియు జృంభిత యై
చిరగతి మేల్కానియె శ్రీనృసింహుండు కలుగన్. 83

వ్యాఖ్య :- నృసింహుడు జన్మించుట వలన సూర్యవంశ కీర్తి నిద్రనుండి మేల్కొనినది. ఇందు నరసభూపాలుని జన్మ విభావము. ఆవులించుట అనుభావము. వీని వలన బోధము వ్యక్తమగుచున్నది.

మృతి :-

క. వల పెఱింగి రాఁడు, కౌఁగిట
వలమఁడు నరసావనీంద్రుఁ డని వగవఁ జుమీ!
చెలులును చిలుకయు నెవ్వతి
వల నగునో యనుచుఁ గొంత వగచెద నాత్మన్. 84

వ్యాఖ్య :- నరసావనీంద్రుడు వలపు గ్రహించి వచ్చి కౌగిట చేర్చుట లేదని విచారింపవలదు, చెలులును, చిలుకయు నెవ్వతివలనగునో యని కొంత విచారించెదము. నరసభూపాలునిపై గల విరహము విభావము. చెలులును చిలకయు ఎవ్వతివలన నగునో అని చింతించుట అనుభావము. వీని వలన మరణయత్నము వ్యక్తమగుచున్నది.

క. ముద మిష్టలాభభవస
మ్మద మగు; కర్తవ్యకార్య మందోద్యోగం
బది యలసత; సందేహా
భ్యుదయబహుత్వము వితర్క; మొగి నెట్లన్నన్. 85

వ్యాఖ్య :- ఇష్టము లభించుటవలన కలగిన సంతోషము ముదము అగును.

చేయవలసిన పనులయందు అలసత్వము కలిగియుండుట అలసత అగును.

అనేక సందేహములు కలుగుట వితర్కము సందేహానంతరము కలిగిన యూహను వితర్కముగా వ్యాఖ్యాతల అభిప్రాయము.

ముదము :-

క. అలులై కింశుకశిఖలోఁ
జెలఁగుచు మున్నెంత తపముఁ జేసెనొ చెలి వే
నలి; నరసింహునియురమునఁ
జెలు వగు చెంగల్వదండ చేరువఁ గలిగెన్. 86

వ్యాఖ : తుమ్మెదలు పూర్వ జన్మలో చెలియొక్క కొప్పులోవి మోదుగ పూవులనెడి అగ్నిలో తపస్సు చేయుటవలన మోక్షమును పొంది ఈ జన్మలో నరసభూపాలుని వక్షస్థలము నందున్న చెంగల్వదండను చేర గలిగెను. ఇందు దేవతానుగ్రహము విభావము అనుభావములు లేవు.

అలస్యము :-

క. చెలు లాహారాదులకుం
బిలిచిన నరగంటఁ జూచుఁ; బ్రియుండు నృసింహుం
డలఘున్నపకుంజరుం డని
యలికుంతల కుంభినీత్వ మందెనొ తానున్. 87

వ్యాఖ్య : నరస భూపాలుడు మొగఏనుగు కాగా ఆ యువతి ఆడ ఏనుగు అయినచో అనునట్లుగా చెలులు పిలిచినను అరగంట చూచు చున్నది. ఇచట విరహము విభావము. వీని వలన అలస్యము వ్యక్తమగు చున్నది.

వితర్కము :-

క. చెలు లెఱుఁగరాదు భావము:
చెలు లెఱుఁగక యున్న మఱుని చేరాయిడి యౌరా:
జెలులును మన సాకైనను
వల పెఱిఁగి నృసింహవిభుఁడు వచ్చునో రాఁడో. ౮౮

వ్యాఖ్య : తన వలపును గ్రహించి నృసింహుడు వచ్చునో రాడో అని నాయిక సందేహము కలిగి ఉండుట వితర్కము.

క. అతినిద్ర సుప్తి; యితరుల
యతిశయము సహింప కుండు టది యీర్ష్య యగున్;
హితవస్తువు చేకూఱమి
నతులాధ్యానంబు చింత యగు; నెట్లన్నన్. ౮౯

వ్యాఖ్య :-అతి నిద్రను సుప్తి అని అందురు. నిద్రలోని స్వప్నము వలన కలిగిన జ్ఞానమును సుప్తిగా వ్యాఖ్యాతలు అంగీకరించిరి. నిద్రకు నేత్రనిమీలనము, గాత్రనిష్క్రియత్వము అను భావములు.

ఇతరుల గొప్ప తనమును చూచి సహింపకుండుట అసూయ అనబడును.

ఇష్టమైన వస్తువు లభించక పోవుటవలన కలుగు ఆధ్యానము చింత అగును. వైవర్ణ్యము, అధోముఖత్వము, భూలేఖనము మొదలగు చిత్తవృత్తి విశేషము చింత.

సుప్తి:—

క. లలన నృసింహుని కౌఁగిట
నలసియొ తన లెల్ల నిద్ర నందెడి నెలమిన్
నెలపొందున రే ముద్దులు
గులికి తగ నిద్రవోవు కుముదినివోలెన్. ౯౦

వ్యాఖ్య :- రాత్రి అంతయు చంద్రుని ముద్దులతో గడిపిన కుముదిని, పగలంతయు నిద్రపోయినట్లుగా, నాయిక నృసింహుని కౌగిలిలో రాత్రి అంతయు గడిపి, పగలు నిద్రించుచున్నది. ఇందు నాయిక సుప్తి వర్ణింపబడినది.

అసూయ:—

క. ఈవికోలఁ బంతె; తనమే
నేవేళను బాండుశోభ; యెవయే నాకున్
వావిరిఁ గీర్త్యంగన యని
శ్రీ వెలయు నృసింహునొద్దఁ జిరతరలీలన్. 91

వ్యాఖ్య :- ఇందు నరసభూపాలుని కీర్తి కాంతను చూచి లక్ష్మీదేవి సహింపలేక దానిని నిందించుచు, నృసింహుని ఆశ్రయించుచున్నదని వర్ణింపబడినది. ఇందు నిందావచనములు అనుభావములు. వీనివలన అసూయ వ్యక్తమగుచున్నది.

చింత:—

క. సతి చెక్కిటఁ జేయి సేర్పఁగ
నతులకరాంగుళులు సాంజనాశ్రుయుతములై
రతిపతి శానట మించిన
శితపంచశరమ్ములనఁగఁ జెలఁగు నృసింహా. 92

వ్యాఖ్య :- నాయిక చెక్కిటపై చేయి చేర్చగా, ఆ చేతివేళ్ళు మన్మథునకు సహాయము చేయుటకు సహాయముగా నిలచిన బాణములవలె నుండెను ఇందు ప్రియా ప్రాప్తి విభావము, చెక్కిట చేయిచేర్చుట అనుభావము. వీనివలన చింత వ్యక్తమగుచున్నది.

క. అనయాంబుఁ జేతనాచే
తనసదృశమనోభ్రమంబు ధర నున్మాదం

బనఁ బొల్చుఁ; ధాతుచలనము
తనర నపస్మార మనఁగఁ దగు; నెట్లన్నన్. 93

వ్యాఖ్య :- చేతనా చేతన వస్తువులయందు సమానముగా చిత్త
భ్రాంతి ఉన్మాదము.

వియోగ, భయ, జుగుప్సాదులవలన కలిగిన వ్యాధి విశేషము, అప
స్మరమనదగును. దీనికి వియోగ శోకాదులు విభావము, కంపము, భూపా
తము మొదలగునవి అనుభావములు.

ఉన్మాదము:—

నినుఁ బ్రార్థించెద భ్రమరము!
చని నరసింహేంద్రుఁ దెమ్ము; చన వల దోహో!
చనిన నృపాలుముఖాంబుజ
ఘనవాసనఁ దగిలి నీవు గ్రమ్మఱవు గదా. 94

వ్యాఖ్య :- ఓ భ్రమరమా! నీవు వెళ్ళి నరసభూపాలుని తీసుకొని
రమ్ము! నీవు అక్కడకు వెళ్ళినచో నరసభూపాలుని వాసనల తగిలి తిరిగి
రావేమో! వెళ్ళవలదు అని నాయిక పలుకుచున్నది. ఇచట భ్రమరమునకు
నాయకుని తీసుకురాగల శక్తిలేదని నాయికకు తెలియక పోవుటయే
ఉన్మాదము.

అపస్మృతి:—

మదనగ్రహంబు సోఁకెను;
సుదతీమణి దీర్ఘదృష్టిఁ జూచెడుఁ జెలులన్;
ముదమొదవ రక్షఁ గట్టుఁడు
మదవతికి నృసింహనామమంత్రముక తసన్. 95

వ్యాఖ్య :- సుదతీమణికి మదనగ్రహము సోకినది, దీర్ఘ దృష్టి
చూచుచున్నది. కావున నృసింహనామ మంత్రముతో రక్ష కట్టుడు అని చెలి

కత్తెలు పలుకుచున్నారు. దీర్ఘదృష్టితో ఉండుటచే నాయిక అపస్మారము సూచించుచున్నది.

క. ఇరువగు నీభావంబులు
వరఁగెడు ననుభావములు విభావంబులు న
న్యరసంబులకుం గల; వవి
విరచింపఁగ నొల్ల నిందు విస్తరభీతిన్. 96

వ్యాఖ్య :- గ్రంథవిస్తర భీతిచే మిగిలిన రసముల విభావానుభావములను చెప్పుట మానివేసితిని

తే. ఇంక శృంగారచేష్టల నేర్పరింతు;
నవియు నష్టాదశాఖ్యలై యలరుచుండు;
లలితగతి వీనినామముల్ లక్షణములు
క్రమముతోఁ దెల్పి వీఁలక్ష్యము లొనర్తు. 9

వ్యాఖ్య :- పదునెనిమిది రీతులగు శృంగారచేష్టలు వివరించబడును.

క. ఇల భావహావహేలా
విలాసమాధుర్యధైర్యవిభ్రమలీలా
కిలికించితమోట్టాయిత
లలితాదులు చేష్ట లనఁ దలంపఁగ మఱియున్. 98

వ్యాఖ్య :- భావము, హావము, హేల, విలాసము, మాధుర్యము, ధైర్యము, విభ్రమము, లీల, కిలికించితము, లలితము, బిబ్బోకము, విచ్ఛిత్తి, విహృతము, చకితము, హసితము, కుట్టమితము, కుతూహలము అని శృంగార చేష్టలు పదునెనిమిది.

తే. హేలయును బిబ్బోకవిచ్ఛిత్తి విహృతచకిత
హసితకుట్టమితకుతూహలాము లనఁగ

గలవు మఱి; యందు భావంబు వెలయుచుండు
మహి రసజ్ఞానయోగ్యతా మాత్ర మగుచు. 99

క. అది యీషద్వ్యక్తముగా
సుదతులయెడ హావ మయ్యె: సువ్యక్తం బై
పొదలిన ననవరతంబును
నది మిక్కిలి హేల యయ్యె, నది యెట్లన్నన్. 100

వ్యాఖ్య :- రసజ్ఞానయోగ్యత భావమనబడును. బాల్య యౌవన నడిమి కాలమున కలిగెడి శృంగార భావమును, భావమనబడును. నాయిక యందు ఈ చేష్టలు కొద్దిగా వ్యక్తమయినచో హావము అధికముగా వ్యక్తమయిన హేలయు అగును.

భావము :-

ఉ. వరుఁడని పేరుకొన్నిరమువాంచుఁదలోదరి;సాలభంజికా
పరిణయ వేళ నెచ్చెలులఁ బాయక యెప్పటియట్ల కేళికాం
తర మొనరింపఁబోదు; చనెనా యెదఁబయ్యెదఁ జేర్చిసిగ్గునం
బరఁగుఁ బ్రియాంగనానుకృతి భావనకేలికిఁ గాఁగనిచ్చలున్

వ్యాఖ్య :- బొమ్మల పెండ్లి సమయమున ఒక బొమ్మను నరస భూపాలునిగాను, మరియొక బొమ్మను తన్నుగాను చేసి క్రీడించుచున్నప్పుడు, ఆమె తలవాల్చుచున్నది. కేళికాంతరమునకు పోవుటలేదు. ఒకవేళ వెళ్ళినను తన్నుగా భావించుకొని సిగ్గును పొందుచున్నది.

ఇట శిరము వంచుట మొదలగు చేష్టల వలన నాయిక మనోవికారము తెలియుచున్నది.

హావము :-

చ. పడఁతినృసింహుగీతములు పాడెడువేళనృసింహునామము
న్నుడువదు సిగ్గుతో; గురుజనుల్నరనాథుగుణప్రశంస శే

ర్పడు నొనరించుచో నుచితభక్తి మేయి న్గురు సేవసేయుకై
వడివడి నాలకించుఁదలవాంచుఁ;బరాకగుఁ గొంతవింతగన్.

వ్యాఖ్య :- నాయిక నృసింహుని గీతములు పాడెడు సమయమున నృసింహుని నామము పలుకదు, పెద్దలు నృసింహుని గుణములు ప్రశంసించు సమయమున, సేవచేయు నెపమున దగ్గరకుచేరి వినుచున్నది.

ఇట నృసింహుని నామము పలుక కుండుట మొదలగు చేష్ట నాయిక హావము వ్యక్తమగుచున్నది.

హేల:—

ఉ. మేలములాడుచుంగడున మేలములై చెలులెల్లఁ గూడి యో
బాలిక! శ్రీనృసింహనరపాలు వరించెదవే యటన్న నీ
లాలక యంగవల్లిఁ బులకాంకురముల్నన లొత్తనే మనం
జాలక యూరకుండెననిశంబు త్రపావృతయైన కైవడిన్ 103

వ్యాఖ్య :- చెలులందరును వేళాకోలముగా "నృసింహుని వరించెదవే?" అని అడుగగా, ఆ కన్యకు గగుర్పాటు కలిగినది. యిందు మనో వికారము సువ్యక్తమగుచున్నది, కాన హేలభావము వర్ణింపబడినది.

క. పతిఁ గనఁ దాత్కాలిక మగు
నతులవికారము విలాస మగు; సొమ్ములు లే
కతిరమ్యత్వము దలఁపఁగ
నతివలకు న్మధురభావ మగు; నె ట్లన్నన్. 104

వ్యాఖ్య:-పతికనబడగానే కలుగు మనోవికారము విలాసమనబడును.

నాయిక నగలు అలంకరించుకొనక పోయినను అతిరమ్యముగా కనబడుట మాధుర్యమనబడును.

విలాసము :-

౪. ఇరుగడల వెడలి సుడిగొని
తరళములై వెలికి వెలికి తళతళ మనుచున్
బరఁగు నుదారపుఁజూపుల
హారిణాక్షి నృసింహవిభుని కారతి సేసెన్. 105

వ్యాఖ్య :- సుడిగొన్నట్టియు, తరళములయినట్టియూ తళ తళ లాడుచున్నట్టియు చూపులతో నాయిక నరసభూపాలునికి ఆరతి విచ్చుచున్నది. ఇందు పెక్కువిధములగు చూపులను వర్ణించుటవలన విలాసమునకు ఉదాహరణమగుచున్నది.

మాధుర్యము :-

చ. కనుఁగవకెంపు సార్ద్రనఖగౌరత యుంజెలువొందు నొక్కయం
గన రతివేగశీర్ణమణికంకణనూపురహారవల్లియై
మునుపటికన్నఁ బొల్పగునముజ్జ్వలతందగెఁ గాండువర్త్రియై
కొనల నిగిర్చియున్న యతికోమలవల్లిమతల్లియో యనన్.

వ్యాఖ్య : రతి సమయమునందు నాయిక మణి కంకణము, నూపురములు జారిపోయినను కనుగవ కెంపుచేతను, ఆర్ద్రనఖ గౌరతచేతను, సముజ్జ్వలాకృతితో కనబడుచున్నది. ఇట అలంకారములు లేకపోయినను సముజ్జ్వలాకృతితో ఉన్నట్లుగా వర్ణించుట వలన మాధుర్యము వ్యక్తమగుచున్నది.

౫. కులశీలాద్యవిలంఘన
ములధైర్యం; బోడలఁ దొడవు లిడఁ దడఁబడినన్

వెలయుఁగ విభ్రమ; మధిపుని
యలఘుగుణానుకృతి లీల యగు; నెట్లన్నన్. 107

వ్యాఖ్య :- కుల శీలాదులను అతిక్రమించకుండుట ధైర్యము.

హారాదుల వలన ఆభరణములను తారుమారుగా ధరించుట విభ్రమము అనబడును.

ప్రియుని గుణములను అనుకరించుట లీల అనబడును.

ధైర్యము :-

మ. అతులైశ్వర్యసమగ్రుఁడైన నరసింహాధీశ్వరుం డెడ? నీ
పితృవాచావరతంత్రనై వ్రతతతిం బెంపొందు నే నెడ? నా
క్షితిపాలాగ్రణిపైఁ బ్రసక్తముగ నాచిత్తంబు సంధించినాఁ
డతనుండ క్కటా! నేఁట నుండివిషమాస్త్రాళిఖ్యుఁడౌ నెంత
యున్.

వ్యాఖ్య:- నరసభూపాలుడెక్కడ, తల్లిదండ్రుల చాటున ఉన్న నేనెక్కడ. మన్మధుడు నా హృదయంపై విషమాస్త్రములను ప్రయోగించెను.

ఇందు "పితృవాచావరతంత్రురాలను" అని పలుకుటవలన అచంచలమగు మనోవృత్తి వ్యక్తమై ధైర్యమునకు ఉదాహరణమగుచున్నది.

విభ్రమము :—

చ. అదననృసింహభూమిరమణాగ్రణివచ్చినసంభ్రమంబుతో
సుదతి నభోవలగ్నమునఁ జొక్కులపేరిటికంఠమాలయుం
బొదలుకుచాచలంబుల సముజ్జ్వల మేఖలయుఙ్ ధరింపఁగా
నదిక్రమమయ్యెఁదోయ్యలికి, నక్రమమయ్యెవిలాసవైఖరిన్.

వ్యాఖ్య :- ప్రియుని ఆగమనము వలన సంభ్రమముతో నాయిక నక్షత్రమాలను కంఠహారమును, నడుమునకు దాల్చెను. ఒడ్డాణమును కుచములపై ధరించెను.

ఇందు నాయిక ప్రియాగమనమువలన కలిగిన హర్షముచే భూషణములను తారుమారుగా ధరించుట వలన విభ్రమము వర్ణింపబడినది.

లీల:—

చ. ధర నకలంకభావమునఁ దామరసాహితునిన్ జయించు; నా
హరిపదన క్రమ మెలుఁగు; నారయఁ బ్రాజ్ఞులకు న్వసుంధరా
సురతరునూతనాభ్యుదయశోభ యొనర్చు యశఃపురంధ్రి; యా
వరుఁ దగు శ్రీనృసింహగుణవాసనఁ దానుఁ దెలంగు కైవడిన్.

వ్యాఖ్య :- నరసభూపాలుడు తన నిష్కళంక భావముచే కళంకియగు చంద్రుని, జయించెను. హరిభక్తుడు, కల్పవృక్షము వంటివాడు. ఆతనిని అనుకరింపదలచి, కీర్తికాంత అకళంకభావమునకు చంద్రుని జయించెను. హరిపద (ఆకాశ)ము ఆక్రమించెను. కల్పవృక్షశోభను (తెల్లదనమును) వహించెను. ఈవిధముగా నాయిక ప్రియుని గుణములను అనుకరించుటవలన లీలకు ఉదాహరణమయ్యెను.

క. అళుకు కలుక; ముదము నశ్రువుఁ
గలిసినఁ గిలికించితంబు; కడు నిష్టకథా
దుల నింగిత మెఱిఁగించుట
దలఁపఁగ మోట్టాయితంబు దగు; నెట్లన్నన్. 111

వ్యాఖ్య :- హర్షముచే కలిగిన భయము, కోపము, సంతోషము, కన్నీరు కలిసియుండుట కిలికించితము. ఇట "ప్రియాసంగమ సమయమున" అని గ్రహించవలయును.

ప్రియుని గూర్చి తన ప్రసంగములయందు మనోభావములను చేష్టలమూలమున తెలుపుట మోట్టాయిత మనబడును.

కిలికించితము:—

చ. పతి రచితాగసుం డదిరిపాటున వచ్చి దృఢోపగూహన
స్థిర నధరప్రవాళము గ్రసింప ససంభ్రమలోలహస్తయై
మతకరి! చాలుఁజాలు నిఁక మాదెసరాకుమటంచు నల్కతో
పతివ బొమల్ముడించెనయనాంబువుతెప్పలనప్పళించుచున్.

వ్యాఖ్య :- అపరాధియగు ప్రియుడు హఠాత్తుగా వచ్చి కౌగలించుకొని మోవి కొఱకగా చేతులతో విదిలించుచు చాలు, చాలు, నా కడకు రాకు'' అని కోపముతో అశ్రువులనాపుకొనుచు బొమలు ముడిచెను.

ఇట నాయకుని మతకరి (వంచకుడు)అనుట వలన ప్రియా పరాధముచే కలిగిన బొమముడులు, అశ్రువులుగా గ్రహింపవలయును.

మోట్టాయితము:—

చ. చెలులు నృసింహగీతమును జేరికగా నవరంజివీణెలో
వలఁ బలికింప నూర్చ్చుచును బాలిక యూర్ప్పలచేత దీపికా
కలిక చలింప నెచ్చెలులు! కంటిరె మాన్ఫ్రుదుగానలక్ష్మికిం
దెలియఁగ మెచ్చుచున్నయది దీపియ యంచు హసించు
నెంతయున్. 113

వ్యాఖ్య :- చెలికత్తెలు వీణతో నరసభూపాలునిపై గీతములు పాయించుచుండగా నాయిక నిట్టూర్పులకు దీపము చలించు చుండెను. చెలికత్తెలు గ్రహించకుండగా "మీ గానమును మెచ్చుకొని దీపము తలయూచుచున్నదని'' నవ్వుచు పలికెను.

ఇందు నాయిక నిట్టూర్పులతో తన మనోభావమును వెల్లడించుట వలన మోట్టాయితమైనది.

క. భాసురతనువల్లీవి
న్యాసము లలితమ్ము; సొమ్ము లల్పము లయ్యున్
భాసిల్లెడుశృంగారవి
శాసము విచ్ఛిత్తి యయ్యెఁ గవ;నెట్లన్నన్. 114

వ్యాఖ్య :- ప్రకాశించుచున్న శరీరము యొక్క విన్యాసము లలిత మనబడును.

అలంకారములు అల్పముగా ఉన్నను శృంగారముగా కనిపించుట విచ్ఛిత్తి అనబడును.

లలితము: —

చ. వడియుశ్రమంబుతోడిభుజవల్లి మృదంగముమీఁదఁ జేర్చి కీ
లెడలిననూపురంబు ఘటియింపఁగ దూతికరారవిందమం
దడుగిడి కంపితస్తనరయంబున నూర్పరదోఁప నింతి య
య్యెడ నటియించి నిల్చెసభయెల్ల ననంగునిపాలుసేయుచున్.

వ్యాఖ్య :- అలసటవలన చెమ్మగిల్లిన తన చేతిని మృదంగముపై అనిచి, నూపురమును సంధించుటకై ఒక పాదమును దూతిచేత విడి, స్తనకంపముచే వేగమును సూచించుచు, నిట్టూర్పులు విడుచు నాయిక నిల బడి యుండెను.

ఇందు నాయిక సుకుమార రూపమును వర్ణించుటవలన లలితము భాసించుచున్నది.

విచ్ఛిత్తి: —

చ. పరిమితభూషణంబులును ఫాలముపై నెలవంకనామముం
బరఁగ నొయారియై నయనపర్వ మొనర్చె వధూలలామ తా
విరళగణేయతారలు నవీనతరేందుకళావిలాసము
న్నరున వెలుంగఁగా విదియనాఁటి విభావరి నొల్చుకై వడిన్.

వ్యాఖ్య :- పరిమితమైన అలంకారములను, చంద్రవంక బొట్టును ధరించిన నాయిక విదియనాటి చంద్రుని వలె శోభిల్లుచున్నది. అని వర్ణించుటవలన విచ్ఛిత్తి వర్ణితమైనది.

క. వరునికథయం దనాదర
మరయఁగ బిబ్బోక మయ్యె; ననుమతిఁ బలుకం
దర మగు తఱి వేళల ను
త్తర మొసఁగమి విహృత మనఁగఁ దగు; నెఱ్ఱన్నన్. 117

వ్యాఖ్య :- వరుని కథ యందు అనాదరము చూపుట బిబ్బోక మనబడును.

నాయకునితో పలుకవలసిన కాలమున పలుక కుండుట విహృత మనబడును.

బిబ్బోకము:—

చ. అతఁడు గుణాభిరాముఁ డతఁ డంగజసన్నిభుఁ డంచు నెచ్చెలు
ల్పతి యగు శ్రీనృసింహనరపాలు నుతింప లతాంగి నీటుతో
శ్రుతులఁ గరాంగుళు ల్సొనిపె శోభనతచ్చరితాభిపూర్ణమై
యతిశయ మందు కర్ణయుగమందవకాశ మొనర్చకై వడిన్.

వ్యాఖ్య :- నరసభూపాలుని గుణములను చెలికత్తెలు వర్ణించుచుండెగా నాయిక తన వ్రేళ్ళతోను చెవులను వెదల్పు చేయుటలో అను నట్లుగా జొనిపెను. ఇట నాయిక అనాదరము వ్యక్తమగు చున్నది కావున బిబ్బోకము.

విహృతము:—

ఉ. బాలిక యలుకతో మరలి పలుక యుండియుఁ బ్రాణనాథుఁ డ
వ్వేళ క్షుతం బొనర్పఁగ దు వేగ చిరాయువటంచుఁ బలుకఁ గాఁ

జాలక రోషముం బ్రణయసంభ్రమము న్మదిదొమ్ములాడ నీ
లాలక కుండలద్వయ ముదగ్రగతిన్ ఘటియించె వీనులన్ 119

వ్యాఖ్య :- నాయిక అలుకతో మాటలాడకుండిన నాయకుడు క్షుతంబొనర్చినను (తుమ్మట) చిరాయువని పలుకక, చెవులకు కమ్మలు పొడుగుకానెను, అని వర్ణించుట వలన ప్రణయకోపమునున్న నాయిక పలుకకుండుట వలన వివృతోదాహరణమయ్యెను.

క. అలుకుట చకితము; నవ్వుచు
నలరుట హసితంబు; రతుల నతిసమ్మర్దో
జ్జ్వలసౌఖ్యము కుట్టమితము;
లలనకుఁ జపలత కుతూహలం; బెట్లన్నన్. 120

వ్యాఖ్య : భయపడుట చకితమనబడును.

యౌవనోదయ కారణముచే నవ్వుటను హసితము అందురు. హాస్యము వలన కలిగిన హసితము వేరుగా గ్రహింపవలయును.

రతిశ్రమవలన కలిగిన సౌఖ్యము కుట్టమితము.

సుందరమైన వస్తువునను చూచుట కుతూహలము.

చకితము :-

చ. అడుగిడి నిల్చి నిల్చి చెలి కానలు పెట్టు నడల్చుసిగ్గునం
దడఁబడుఁ గాంతుఁ డున్న మణిధామ మొగింజొరఁజాల
కెంతయు, న్వడఁకు గృహంబు సొచ్చియుఁగవాటము దాపున
నిల్చి నెచ్చెలు, ల్వెడిఁజనఁ జూచినం బెనఁగు వారిజలోచన
మాగ్ధ్యసంపదన్ 121

వ్యాఖ్య :- నాయిక వెళ్ళదలచి నిలబడి, చెలులకు ఆజ్ఞలు పెట్టుచూ సిగ్గుతో తడబడుచూ, ప్రియుని మందిరమునకు వెళ్ళుటకు భయపడి యింటికి తిరిగివచ్చి తలుపుచాటున నిలబడి, చెలులు వెళ్ళిపోవుటచూచి బాధపడుచున్నది.

ఇందు నాయిక "సిగ్గునందదబడు" అని వర్ణించబడినది. కాన భయమువలన తడబడలేదని గ్రహింపవలయును.

హాసితము :-

చ. వదనసరోజవాసనకు వచ్చినతేఁటి నదల్చి చూడఁగా
నది యసితోత్పలంబు లనియక్షులఁ బ్రాలఁగఁ జే విదుర్పఁగా
నది మరలం బయోజ మని హస్తయుగంబునఁ బ్రాలె; నవ్వెన
మ్మదవతి, యేమి సేసినను మానదిదేమి యటంచు నెంత
యున్. 122

వ్యాఖ్య :- నాయిక తన ముఖపద్మముపై వాలిన తుమ్మెదను ఆదలింపగా, నల్ల కలువని భావించి కన్నులపై వ్రాలెను. తిరిగి అదలించగా, పద్మమని భావించి, హస్తముపై వ్రాలెను. దీనిని చూచి చెలులు నవ్విరి. ఇందు నాయిక తుమ్మెద భ్రాంతిచే పొందిన చేష్టలను వర్ణించుట వలన హాసితము అయినది.

కుట్టమితము :-

చ. కెరలి ప్రియుండు మోవిపయిఁ గెంపులు నింపుటఁ బారవశ్యత
త్వరత నెఱుంగ లేక సిదకన్నిలువద్దము చూచి సిగ్గునం
దరుణి చెలుల్గనుంగొనినఁ బొరింక నేమని యాడుకొందురో
వరుని నటంచుఁ జిల్కకు నవారణ ముద్దులు వెట్టుసారెకున్
123

వ్యాఖ్య : ప్రియుడు రతియందు మోవిపై కెంపులు నింపగా, చెలుల నుండి దాచుటకై నాయిక అకారణముగా చిలుకలను ముద్దు పెట్టు కొనుచున్నది. ఇందు మోవిపై కెంపులను వర్ణించుటవలన కుట్టమితమయినది.

కుతూహలము :-

చ. కలికి నృసింహభూవిభుని గాంచినవల్ప్రణయాభిరామయై
కలితకరాబ్జకేళిరమణంబు భ్రమింపఁగఁ జేసె విభ్రమం
బలవడఁ బ్రాణనాథహృదయాబ్జము ని న్నొదఁబాయలేక యి
క్లోలము భ్రమించుచున్నదని యేర్పడఁ జెప్పెడిచందమందఁగన్

వ్యాఖ్య :- నాయిక రాజవీధి వెంటవెళ్ళుచున్న నరనరాజుని చూచి తన హృదయమున దప్పక చేర్చుకొందునని ప్రతిజ్ఞచేయుచున్నట్లుగా కేశములను తన చేతితో పట్టుకొని చూచుచుండెను. ఇందు నాయిక చాపల్యము వర్ణించబడినది,

తే. మఱియు శృంగార మంగనామణులయందు
నంకురితపల్ల వితపుష్పితాది భేద
వర్ణితాకృతియై దశావస్థ మర్యో;
వీని నామక్రమంబును విస్తరింతు. 125

వ్యాఖ్య :- అంకురావస్థ, పల్లవావస్థ, కోరకావస్థ. పుష్పావస్థ ఫలావస్థ, అని స్త్రీలయందు శృంగారావస్థలు ఐదు విధములు. ఈశృంగారావస్థలు దశావస్థలను పొందును. వీనిని క్రమముగా వివరింతును.

క. ఇలఁ జూచుట చింతించుట
తలఁచుట గుణవినుతి యరతి తాపము లజ్జా
స్థలనము గమనము మూర్ఛయు
నల ధన్యత యాన నవస్థలగు; నెట్లన్నన్. 125

వ్యాఖ్య :- చూచుట, చింతించుట, తలఁచుట, గుణవినుతి, అరతి తాపము, లజ్జాత్యాగము, గమనము, మూర్ఛధన్యత అనునవి దశావస్థలు.

చక్షుఃప్రీతి :-

మ. అనురాగాంబుధియుబ్బి వెల్వడినయట్లా పూర్ణఘర్మాంబుబుల్
దనువల్లిం దిగజాఱఁ గనుఁగవలేఁదళ్కుల్పిసాళించుచుం
నన విల్కానిపురప్రవేశకలనానాళికదామంబులై
తనరం గోమలి నిన్నుఁ జూచె నరసేంద్రా! సాంద్రతేజోనిధీ 127

వ్యాఖ్య :- అనురాగసముద్రము ఉబ్బినట్లుగా ఆమె శరీరమునుండి చెమట బిందువులు దిగజారగా, మన్మధునిపుర ప్రవేశ సమయమున కట్టిన తామర పువ్వులదండలనెడి చూపులతో ఆ యువతి నిన్ను జూచు చున్నది అని నాయిక నాయకుని చూచినట్లు వర్ణించుట వలన చక్షుప్రీతి అయినది.

చింత :-

మ. అరవిందంబు విలాసమందిరము; నీహారాంశుఁడేకోదరుం
డరయ న్గోత్రవిరోధ మేటికి? నన స్వాం; బంచునూహించి యి
ద్వ్వరఁ బొందించుపయోధికన్యకయఁ జేర్చుం గేలు గండస్థ
లిం; దరుణీరత్నము చింతచేత నరసేంద్రా! సాంద్రతేజోనిధీ
128

వ్యాఖ్య - పద్మము నా విలాసమందిరము, చంద్రుడు నా సోద రుడు. వీరిరువురకును వైరమేల ? వీరిరువురకును సఖ్యత చేకూర్చుటకై చెక్కిట చేయిజేర్చి చింతించు లక్ష్మిదేవివలె నాయిక ఉన్నది. ఇట చింతిం చుట యున్నది కావున సంకల్పము.

సంస్మృతి:—

మ. పరభూషాదులపై మనంబిడక దృగ్వ్యాపారమెంతేఁ బిర
స్పరసందర్శనాతిభిన్నమయి వ్యాపట్టంగఁ గార్యాంతర
స్మరణం బేమియు లేక నిశ్చలత నీసాంగత్యముం గోరి మా
హారిణీలోచన యాత్మయందు నరసేంద్రా! నిన్ను భావించెరా.

వ్యాఖ్య :- ఓ నరసభూపాలా నీ ప్రియురాలు, ఆభరణములపై మనస్సు పోనీక, పరస్పర సందర్శనాతి భిన్నమయి, కార్యాంతరమేమియు లేక, నీ సాంగత్యమునే కోరియున్నది. ఇందు నాయిక నాయకుని తలచి నట్లుగా వర్ణితమైనది కావున సంస్మృతి.

గుణకీర్తనము:—

మ. పలుకుం దోడగు వీణలోఁ జెలియనీపై గీతము ల్మీటఁ దో
య్యలిమైనీడ మెఱుంగుఁగాయసిరపై యవ్వీణలో వాణి యో
లలితాంగీ! మనచిత్తముం బ్రియుఁడు కొల్లల్వెట్టెఁగా యంచు
వెల్పలికెం దానుబుసాడ వచ్చెననఁ గన్పట్టు నృసింహాధిపా.

వ్యాఖ్య :- నాయిక వీణపై నరసరాజుపై గీతములు ఆలపించుచుం డగా, నాయిక యొక్క ప్రతిబింబము వీణకాయపై పడెను. ఆ ప్రతిబిం బముతో సరస్వతి నరసభూపాలుడు "మన చిత్రము కొల్లగొట్టెను కదా!" అని పలికినట్లుగా యున్నది. ఇందు నాయిక, నాయకునిపై గానము చేయు చున్నట్లు వర్ణించుటవలన గుణవినుతి కలదు.

అరతి:—

మ. నిరతం బాత్మకరాంఘ్రిభావాలనఖ కాంతిస్ఫూర్తికిం దిగ్గుడై
శరణం బొందు ప్రవాళపద్మబిసపుష్పశ్రేణికిం గ్రమ్మఱన్

శరణంబందుట హీన మంచునొమదిన్ శైత్యోపచారక్రియా
గరిమం బొల్లదు మానినీమణి కడంకన్ శ్రీనృసింహాధిపా. 131

వ్యాఖ్య :- తన చేతులు, పాదములు, బాహువులు, గోళ్ళు, వీని కాంతిచే నరిపోలుచున్న చిగురాకులు, తామరతూండ్లు, తామర పూవులను శరణ వేడుట హీనమని భావించి శైత్యోపచారములు అంగీకరించుటలేదు. ఇందు శైత్యోపచారముల యందు, ఇష్టము చూపకపోవుట అరతి.

తాపము:-

మ. ధవళాక్షీమణిమేను హేమలతయన్ తత్త్వంబు మున్నెల్లఁ ద
త్కవిలోకోక్తియటంచునుంటి; నదితథ్యం బయ్యె; నెట్లన్న భ
వ్యవియోగానలతప్తమై నిబిడబాష్పాసిక్తమై దన్నియు
న్నవశోభాతిశయంబుఁ జెందె నరసేంద్రా! సాంద్రతేజోనిధీ,

వ్యాఖ్య :- ఓ నరపేంద్రా ఆయువతి మేను బంగారు తీగ" అను మాటలు కవిప్రౌఢోక్తిగా భావించితిని, కాని నేడు ఆమె శరీరము వియోగాగ్ని తప్తమై, భాష్పాసిక్తమై కృశించు నూతన శోభను వహించుచున్నది. ఇందు నాయిక విరహతాపమును వర్ణించుటవలన తాపమైనది.

లజ్జాత్యాగము:-

మ. చెలినీమూర్తి లిఖించిచిత్రఫలకంజెన్నొందుబాష్పాంబువి
చ్ఛలమాపయ్యెదమీఁదఁ జేర్చుకొన నాచిత్రం బలక్ష్యం
బుగా, బళిరే! కట్టినచీరయుఁ బగయు కాఁ బాటించెదైవం
బటం, చలినీలాలక యార్తిఁ జెందు నరసింహా! యింకఁ
బాలింపుమీ. 132

వ్యాఖ్య :- ఓ నరసభూపాలా! మా చెలి నీ చిత్రము లిఖించుచుండగా, చిత్రఫలము కన్నీటి బిందువుల తడసిన పైటపై పెట్టుకొనగా చిత్రము కరిగిపోయినది నా చీరయే నాకు పగగా దైవము చేసెనని

బాధను పొందెను. అని వర్ణించుట వలన నాయిక లజ్జాత్యాగము చేసి చిత్రము లిఖించినట్లు భావింపవలయును.

గమనము:-

మ. చెలులన్వంచన చేసి యొక్కతియు తాఁ జెన్నొందనీ యొద్దకు
న్నళినాక్షీమణి రాఁ దలంచి నవరత్నప్రోతసౌధాంగణ
స్థలిఁ దా నవ్వని వచ్చు నిర్మలతనుచ్ఛాయ న్నిరీక్షించి నె
చ్చెలి యేతెంచె నటంచుఁ బోలు నని నిల్చెన్ శ్రీనృసింహా
ధిపా. 134

వ్యాఖ్య :- ఓ నృసింహాధిపా! చెలికత్తెలను వంచించి, తానొక్క-తియె నీ యొద్దకు రాదలచి రత్నసౌధ ప్రాంగణమునకు రాగా, తన నీడను చూచి తన చెలికత్తె వచ్చుచున్నదని భ్రమపడినది అని వర్ణించుట వలన గమనము కానవచ్చుచున్నది.

మూర్ఛ:—

మ. బలితంబైన యనంగవేదనలచేఁ బల్మాఱు నిల్పోపలే
కలినీలాలక ప్రాణము ల్వెడలి నేత్రాంభోజమార్గంబునం
గలయం బ్రాఁకుచు వచ్చియున్నలవునం గన్నీటియే యడ్డమై
నిలుపన్నిల్చె నృసింహభూరమణ! మున్నెంతంగఁ బాడింతటన్.

వ్యాఖ్య :- నృసింహభూరమణా, మన్మథ వేదనను సహించలేక నాయిక యొక్క ప్రాణములు కన్నుల మార్గమునుండి పోవునేమో యను భయము వలన కన్నీటియే అడ్డముగా నిల్చెను. ఇందు నాయిక మూర్ఛ స్థితిని వర్ణించెను.

ధన్యత:—

మ. శుకవర్గంబొక మాటలో మెలఁగనా సూనాయుధుం డాంత
రంగికుఁడై యుండె మరాళి మొక్కె గ్రేళ్ళుబ్బి

వర్తించెఁ బాయక వేడ్కన్ సుముఖత్వ మొందె శశి మాయ
ప్యాక్షి నేమంబుతో, నకలంక స్థితినీవు గూడ నరసింహా! రాజ
కంఠీరవా. 136

వ్యాఖ్య :- ఓ నరసింహ! నీవు మా చెలిని కలియగా చిలుకలు దాని మాటలలో మెలగెను. మన్మథుడాంతరంగికుడై వర్తించెను. హంసలు అనుకూలముగా ప్రవర్తించెను. చంద్రుడు సుముఖుడుగా ఉండెను. ఇందు నాయిక, నాయకుని చేరుట వలన ధన్యత చెందినట్లుగా వర్ణింపబడినది.

తే. తెలియ శృంగార మిదియును ద్వివిధ మగుచుఁ
బరఁగు సంభోగవిప్రలంభంబు లనఁగ;
నందు బహుభేదముల నగణ్యంబు కాక
యేకవిధ మయ్యె సంభోగ మెట్లటన్న. 137

వ్యాఖ్య :- శృంగారము, సంభోగ శృంగారమనియు, విప్రలంభ శృంగారమనియు ద్వివిధము. సంభోగ శృంగారము ఏకవిధము.

సంభోగము :-

మ. మరుఁడాచార్యుఁడుగా విశీర్ణకబరీమాల్యాళి పుష్పాంజలి
స్ఫురణ ల్గాఁ దదుపేతభృంగనినదస్తోమంబు గానంబుగా
వరమంజీరరవంబు తాళగతి గా వర్ధిల్లు శాతోదరి
సురత వ్యత్యయవేగ తాండవ మొనర్చుం జాతితాభిప్లముల్ 138

వ్యాఖ్య :- మన్మథుడే ఆచార్యుఁడుగా, వీడిన కొప్పులో నుండి జారెడి పుష్పములే పుష్పాంజలిగా, పూలలోని తుమ్మెదల ఝుంకారములే గానముగా, అందెల చప్పుడే తాళముగా నాయిక పురుషాయితము వర్ణింపబడినది. కావున సంభోగ శృంగారము.

క. పురుషులకుఁ దలోదరులకు
నరయంగా విప్రలంభ మభిలాషేర్ష్యా

విరహ ప్రవాసకారణ
పరిణతిచే నాల్గుగతులఁ బరంగుచు నుండున్. 139

వ్యాఖ్య :- విప్రలంభ శృంగారము అభిలాష, ఈర్ష్య, విరహ, ప్రవాస భేదములచే నాలుగు విధములుగా నుండును.

క. కలయుటకు మున్ను కోరిక
యిల నభిలాషంబు; మాన మీర్ష్య; విరహ మాఁ
గలసి యెడఁబాయు హృదయో
త్కలిక; ప్రవాసము విదేశగతిఁ యెట్లున్నన్. 140

వ్యాఖ్య : నాయిక, నాయకుని కలిసికొనుటకు ముందు కలిగిన కోరికయే అభిలాషమనబడును.

ఈర్ష్య అనగా మానము. యిట మానమనగా కోపమని గ్రహించవలయును.

నాయికా, నాయకుల ఎడబాటు విరహమగును.

నాయికా, నాయకులు భిన్న దేశముల నుండుట తటస్థించినచో ప్రవాస విప్రలంభము.

అభిలాషము :-

చ. అనయము శ్రీనృసింహులలితాంక తలంబున నుండ వచ్చు;నా
యనఘునఖాంకసంగతుల నందఁగ వచ్చు; నృపాలమౌళితోఁ
జనువునఁ గుల్క వచ్చు; గుణసంగతి మెచ్చులు చూప వచ్చు;
నో. వనజదళాక్షి! యాకనకవల్లకి నైన నుధన్యనౌదుగా. 141

వ్యాఖ్య : ఇందు నరసభూపాలునితో సుఖించవలయునను కోరికను నాయిక వ్యక్తము చేయుచున్నది. కావున అభిలాష విప్రలంభము వర్ణితము.

ఈర్ష్య :-

మ. వదనాగ్రంబున వాణి యున్నది మమున్ వ్రాక్రుమ్మనీ; నిందిరా
మదిరాక్షీమణి యున్న దక్షులఁ, మమున్ మన్నించి వీక్షింప నీ;
దదియుంగాక నృసింహ! నీవిపుల బాహాశ్లేషమే నొంద నో
ర్వదు భూదేవి; బహుప్రియా రతుని నిన్ బ్రార్థింపనింకేటికిన్ 142

వ్యాఖ్య :- వదనాగ్రమునందు వాడియుండి మాట్లాడనీయుటలేదు. కనులయందు లక్ష్మీదేవి యున్నది. బాహువులయందు భూదేవి యున్నది. కావున నిన్ను ప్రార్థింప ప్రయోజనమేమని నాయిక నరసభూపాలునిపై ఈర్ష్యను పొందుచున్నది.

విరహము :-

ఉ. నెచ్చెలు లీనృసింహధరణీవరుఁ దెచ్చెద మంచుఁ బోయి రా
రిచ్చట నీవునుం గరుణ యించుక లేక కలరంపుగుంపులం
గ్రుచ్చెదవేల? మత్ప్రియునిఁ గార్ప్వము మన్మథ; నీకు మద్విభుం
దెచ్చుటకై యొసంగెద మదీయకటాక్షము లన్నహాస్త్రముల్ 143

వ్యాఖ్య :- ఓ మన్మథా నృసింహునివి తెచ్చెదమని వెళ్ళిన చెలులు తిరిగి వచ్చుటలేదు. నా ప్రియుని తెచ్చుటకై నా కటాక్షములనెడి అస్త్రములు నీకు నిచ్చెదను. నరసభూపాలునితో ఎడబాటు పొందుచున్న నాయిక యొక్క వచనములో విరహ- విప్రలంభము గోచరించుచున్నది.

ప్రవాసము :-

చ. చితయుశ! యోబభూవర నృసింహ! భవద్రిపుకాంత కానలం
తరమున కేఁగి యుండి నిజనాథునిఁ గానక మన్మథార్తయై

వరుని సరోజవత్త్రిమున వ్రాయునెడం గరము ల్చెమర్పఁగా
సరయునిజాంగకంబె వగయయ్యెనటంచుఁదలంచు దైవమున్ 144

వ్యాఖ్య : ఓ భూవరా! నీ శత్రుకాంత అరణ్యమున సంచరించుచు భర్తను కానక, మన్మథార్తయై ఏ రోజు పత్రము వ్రాయు సమయమున చేయి చేమర్చగా తన హస్తమే తనకు శత్రువయినదని బాధపడుచుండెను ఇందు నాయికా, నాయకుల భిన్నదేశస్థితిని వర్ణితమైనది.

రసాభాసము :-

క. పలువురకొక భామినిపైఁ
దలఁపును, నొక వారసతికిఁ దగఁ బలువురపై
వలపును, మృగవిహగాదుల
కెలవు రసాభాస మయ్యె క్షితి; నెట్లన్నన్. 145

వ్యాఖ్య : అనేకమంది యువకులకు ఒక యువతిపై ప్రేమ యుండుటయు, ఒక వారాంగనకు పలువురిపై ప్రేమ యుండుటయు, మృగ విహారాదుల ప్రేమయు రసాభాసమగును.

చ. అలఘువిశీర్ణకర్ణయుగమైయమితోన్నమితోర్ధ్వకాయమై
గళరవము ల్ధలిర్పఁ బ్రియుకాంతకు ముద్దులు వెట్టియుబ్బునం
బలుమఱు మేడపై కెగసి పక్షము ద్రిప్పుచుఁ గుంచితాస్యమై
పొలఁతుకఁ బిల్చువిభ్రమకపోతముహుంకృతనాదమాధురిన్ 146

వ్యాఖ్య : ఇందు కపోతముల రతి వర్ణింపబడినది. కావున రసాభాసము.

క. భావింప భావశాంతియు
భావోదయభావసంధిభావశబలతల్
భావం బడఁగుట పుట్టుట
ద్వైవిధ్యము బహుళ యనఁగఁ దగు; నెట్లన్నన్. 147

వ్యాఖ్య :- భావశాంతి, భావోదయము, భావసంధి, భావశబలత, అని భావములు నాలుగు విధములు. భావమడగుట భావశాంతి, భావము పుండుట భావోదయము భావద్వయముండుట భావసంధి. పెక్కు భావము లొకచోట నుండుట భావశబలత అనబడును.

భావశాంతి:—

చ. తలఁపఁగ రాజశేఖరుఁ డతండు, తలోదరి! సర్వమంగళా
కలితవు నీవు; మీర లొకగాత్రముకై వడిఁ గూడి మాడుచుం
జెలఁగుటయొప్పుఁగా, కలుఁగఁ జెల్లునె మీకు? కనిబోటి ప్రమోక్షఁగా
లలనకుఁ దోఁచె బాష్పసలిలంబు నివారితమానపంకమై 148

వ్యాఖ్య :- ఆతడు రాజశేఖరుడు (పరమేశ్వరుడు), నీవు సర్వమంగళవు (పార్వతివి) మీరు ఒకచోట కలసి యుండుట ఒప్పగును అని చెలికత్తియ పలుకగా నాయికకు బాష్పసలిలములు కలిగినవి అని చెలికత్తియ ప్రార్థనవలన నాయికకు భావశాంతి కలిగినట్లుగా వర్ణింపబడినది.

భావోదయము:-

ఉ. మేలములాడువేళ నసమేలముతై చెలు లెల్లఁ గూడి యో
బాలిక శ్రీనృసింహనరపాలు వరించెదవే? యటన్న నీ
లాలకయంగవల్లిఁ బులకాంకురము ల్నన లొత్తనే మనం
జాలక యూరకుండె ననిశంబు వినమ్రముఖాంబుజాతయై 149

వ్యాఖ్య :- చెలులు వేళాకోళము చేయు సందర్భమున శ్రీనృసింహుని వరించదవే" అని పలుకగా నాయికకు పులకాంకురములు కలిగినవి. అవి వర్ణించుట వలన నాయికకు భావోదయము కలిగినట్లుగా గోచరించుచున్నది.

భావసంధి:—

మ. హరి కానంగ శరాళి యై, యరికి వేలాభీలదివ్యాశుగో
త్కరమై, శౌరికిఁ బాటలాబ్జకలికాదామంబులై, వైరికి

స్మరతాగ్నిప్రభలై వెలుంగుపరకానీకాధికోల్లానభా
సురసత్యారమణీకటాక్షములు ప్రోచున్ శ్రీనృసింహాధిపున్

వ్యాఖ్య :- సత్యభామ కటాక్షములు హరికి శృంగారాత్మకము గాను, నరకాసురునకు వీరరసాత్మకముగాను ఆనందమును కలిగించు చున్నట్లుగా వర్ణించుట వలన భావసంధి కలదు.

భావశబలత:-

మ. చెలులేమందురొ భావవీధి, నకటా! శ్రీనారసింహేంద్రుకౌఁ
గిలినా కెన్నఁడుగల్గునో? నృహరితోఁ గ్రీడింపఁగాఁ బోవుచం
చలపుంజిత్తము నేమిసేయుదు? గురున్సద్భక్తిఁ బ్రార్థింతునో?
యల ప్రాణేశ్వరుఁ జూడకున్నఁ బరితాపాటోపముల్మానునే.

వ్యాఖ్య :- నారసింహుని నెన్నడు కౌగలించుకొందునో నృసింహునితో క్రీడింపగాపోవు మనస్సును ఏమిచేయుదును, గురుని ప్రార్థింతునా? పాణేశ్వరుని చూడకున్న పరితాపము మానుట లేదు. నన్ను చూచి చెలు లేమను కొందురో అని నాయిక పెక్కు భావములు కలిగి యుండుటచే భావశబలత.

నవరససంకరము:—

మ. జయలక్ష్మీస్మరతప్తమై, ప్రతాపయుతమై, శత్రుచ్ఛి
దాధుర్యమై,
ప్రయతార్తావనమై, కపీంద్రగతియై, రక్తార్థియై, నిర్ఘనో
దయవిద్యున్నిభమై, నకంపమయి, వందారుస్పృహాశూన్యమై,
నయమొప్పన్నరసింహుఖడ్గమమరున్నానారసప్రక్రియన్.

వ్యాఖ్య :- నృసింహుని ఖడ్గము జయలక్ష్మియందు కోరిక గలదై, శౌర్యము గలదై, శత్రువులను జయించుట యందు సమర్థమై, ఆర్తులను రక్షించునదై, చంచలమై, ప్రణతులను సంహరింప కోరిక లేనిదై యుండెను. అని వర్ణించుటలో శృంగారాది నవరసములు వర్ణితమైనది.

రసాధిదేవతలు:—

సీ. హరికి శృంగారలీలాధిపత్య మొసఁగు;
గణనాథు హాస్యసంగతునిఁ జేయు;
నలికలోచనునిపై నధికరౌద్రము నిల్పు;
శక్రుపై వీరరసంబు నెఱపు;
యమునిపై శోకమహత్త్వంబు ఘటియించు;
జగతి మహాకాలు సభయుఁ జేయు;
శర్వరీంద్రుని జుగుప్సారసాన్వితుఁ జేయు;
శతధృతి నద్భుతాన్వితు నొనర్చు;
తే. శాంతిబ్రహ్మంబుఁ జేర్చు; నిచ్చలు నృసింహ
భువనభరణంబు వరపుష్పవిషహారణ
మీశతయు భోగము ననేకనృపతిహృతియు
బలియు యశముఁ మఱియు బోధాతిశయము. 158

వ్యాఖ్య :- మహావిష్ణువు శృంగార రసాధి దేవత, గణపతి హాస్య రసాధి దేవత, శివుఁడు రౌద్ర రసాధి దేవత, ఇంద్రుడు వీర రసాధి దేవత, యముడు కరుణ రసాధి దేవత, రుద్రుడు భయానక రసాధి దేవత, చంద్రుడు భీభత్స రసాధి దేవత, బ్రహ్మ అద్భుత రసాధి దేవత, పరబ్రహ్మ శాంతి రసాధి దేవత [illegible] రసములకు అధిష్ఠాన దేవతలుగా ఉండును.

సీ. మహిత కావ్యానుబంధమున శృంగారంబు
హాస్యంబు ముక్తాఫలాభగుచులఁ
కరుణ విద్రుమవర్ణ గౌరవచ్ఛాయమున
రౌద్రంబు తెఱువించునత్యుత్కలన
వీరంబు హేమేంద్రనీలకాంతిస్ఫూర్తి
భయము నైరాశ్యశోభామినమున

బీభత్స మింద్రనీలాభాగుణంబున
శాంతి నిర్మలహీరకాంతిగతుల
తే. నద్భుతము పుష్యరాగ[illegible]వేశ
విలసితంబున సాకారవృత్తిఁ గాంచి
నవరసంబులు వొల్చు నిభనవిధిఁ
బ్రబలు; సుబలనృసింహ! యోబలనృసింహ! 154

వ్యాఖ్య :- శృంగారమునకు మరకతము, హాస్యమునకు ముక్తాఫలము- కరుణమునకు విద్రుమవర్ణము, రౌద్రమునకు కురువిందరత్నము, వీరమునకు గోమేధికము, భయానకమునకు ధూమ్రవర్ణము, బీభత్సమునకు ఇంద్రనీలవర్ణము, శాంతమునకు వజ్రవర్ణము, అద్భుతమునకు పుష్యరాగవర్ణములుగా కవిసమయములందు వర్ణములు కలిగి యుండును.

క. కరుణాభయబీభత్సము
ఖరసంబులు శోకభీతిగాఢజుగుప్సా
కరములుగాను రసములై
తిర మగు; నెట్లన్న దీనిఁ దెలిపెద వరుసన్. 155

వ్యాఖ్య : కరుణ, భయ, బీభత్స, రౌద్ర రసముల వలన శోకము భయము, జుగుప్స, కలిగి ఆనందము కలుగుటకు కొంచెము విలంబముం దుండు. కాని రసములన్నిటి వలన ఆనందమే కలుగునని భావించవలయును.

ఉ. భావ మలంద్ర [illegible] ఏకస్వసనోదయ
శ్రీవిని వారితేతర విశేష విభావము లెల్ల [illegible]
వావిరి దుఃఖమైన సుఖమై [illegible]
దావలఁ బూర్ణమై సహృదయ[illegible] గేవలహర్షమై తగున్

వ్యాఖ్య : భావము అలంకార [illegible] విభావికమైన అనగా కావ్యములందు ప్రతిపాదింపబడిన [illegible] శోభనమేయును. అట్టి విభావాదులచే రసము వ్యక్తమగుచున్నది. ఆ రసము సహృదయ హృదయ

ముల విస్తరిల్లు చున్నది. ఈ క్రమమున విటీవిటులయందు సుఖ, దుఃఖాదులు సహృదయులకు పూర్ణానందము కలుగుచున్నది.

తే. అల పదార్థంబు లగు విభావానుభావ
సాత్త్వికాదులఁ గూడి రసత్వ మొందు
నవని భావంబు వాక్యార్థ మనఁగ నెగడి
తంతువులు గూడి పట మనఁ దనరు కరణి. 157

వ్యాఖ్య :- రత్యాది స్థాయి భావము పదార్థములగు విభావాదులతో కూడి వాక్యార్థరూపమగు రసముగా పరిణమించుచున్నది.

మ. రమణీయోల్బణతానమేత మగు నీరత్యాదిభావాబ్ధిలో
నమరం బుట్టుచు మున్గుచుం దగుఁ దరంగాయూథి సంచారిసం
ఘము, శేతత్ప్రతిపన్న మా రసము తత్కాలంబునం దైవన
త్యము రామాదులయంద; నాట్యమున సభ్యావాసమై
భాసిలున్.

వ్యాఖ్య :- సముద్రమునందు ఆలలవలె స్థాయిభావమగు రత్యాధికము విభావానుభావ సాత్వికభావములచే సంచారిభావములు వచ్చుచూ, పోవుచుండును. ఈ సంచారి భావములు తొలుత నాయికా, నాయకులయందుండి, పిదప వారి చరిత్ర ప్రదర్శించునప్పుడు ఆ రసము ప్రేక్షకను కలగును.

శా. శేషశ్రపతిమానవైభవ! భవాశ్లిష్టస్రవంతీమరు
చ్ఛాఖిస్ఫూర్తియశఃపరంపర! పరత్మాపాలకప్రాజ్యరా
జ్యాఖర్వస్మయపుంజభంజనకృపాణాకల్ప! కల్పాంతవే
లాఖేలత్ప్రబలారకాశకసమహోలంఘ్రివతాపోదయా.

అచలజివ్హాము :-

క. భోగాంబువాహవాహవి
భాగేహోభావు కాంగభావభవమహా

భాగమహీ భాగమహా
భోగావహ భావభోగిపుంగవభోగా. 160

కవిరాజవిరాజితము

నిరుపమరూప! దిలీపమనూపమనీతికలాప! కలాపధర
స్మరణభవానుభవానిశమానితమానసపద్మసపద్మరట
త్కరివరఘోటకకోటికరంభితకాంత! నిశాంత నిశాంత
మహా
హరిహయదిక్తరణిస్ఫురణైకవిభాధికలాభ కలాభవనా. 161

గద్యము. ఇది శ్రీహనుమత్ప్రసాదలబ్ధకవితాసారసారస్వతాలంకారనిరంకుశప్రతిభాబంధుర ప్రబంధపరనరచనాధురంధర ప్రబంధాంక వేంకటరాయభూవణసుపుత్త్ర తిమ్మరాజపౌత్త్ర సకలభాషావిశేష నిరుపమావధానశారదామూర్తి మూర్తిప్రణీతంబైన కావ్యాలంకారసంగ్రహంబను మహాప్రబంధంబునందు రసస్థాయి సామాన్య లక్షణంబును, దద్బహూకరణంబును, విభావానుభావ సంచారిభావ ప్రపంచంబును, శృంగార చేష్టాప్రకరణంబును, నవస్థానిర్ణయంబును, సంభోగవిప్రలంభభేదంబును, రసాభాసభావశాంతి భావోదయభావసంధి భావశబలతా సంకరతలును, రస వర్ణాధిదేవతావిశేషంబును నన్నది తృతీయాశ్వాసము.

—(0)—

శ్రీ ర స్తు

కావ్యాలంకారసంగ్రహము

నరసభూపాలీయము

....)o(....

చతుర్థాశ్వాసము

క. శ్రీకర! గభీరగుణర
త్నాకర! కటకాధిరాజహయపతిసేనా
భీకర! భుజప్రతాప
స్వీకృతజయసాంద్ర! నాగసింహనరేంద్రా.

తే. అవధరింపుము దోషంబు లవి వచింతు;
నవియు శబ్దార్థగతము లై ద్వివిధము లగు;
నందుఁ బదవాక్యగతములౌ నరయ శబ్ద
దోషములు; వీనిలోఁ బదదోషతతులు. 2

వ్యాఖ్య :- కావ్యమునందు దోషములు శబ్ద దోషములు, అర్థ దోషములు అని రెండు విధములు. అందు శబ్దదోషములు పదగతములు, వాక్యగతములు అని రెండు విధములు. అందు పదదోషములు ఎట్టివనగా.

సీ. అప్రయుక్తం బపుష్టార్థంబు నేయార్థ
మసమర్థకంబు నిరర్థకంబు
గ్రామ్యంబు విగతసంస్కారంబు గూఢార్థ
మన్యార్థ మశ్లీల మప్రతీత
మప్రయోజనము క్లిష్టార్థబంధంబు సం
దిగ్ధంబు విపరీతధీప్రదాయి

యవిమృష్టతరవిధేయాంశంబు పరుషంబు
నననఁగఁ గావ్యంబులం దరసి చూడ

తే. పదగతంబులు వెలయు సప్తదశ సంఖ్య
గడలుకొన; వీనిలక్ష్యలక్షణము లెల్ల
విస్తరించెదఁ గవితాప్రవీణసుకవి
నివహానిరతోపకారసర్జి ప్రథణితి. 3

వ్యాఖ్య :- 1) అప్రయుక్తము, 2) అపుష్టము, 3) నేయార్థము, 4) అనమర్థము, 5) నిరర్థకము, 6) గ్రామ్యము, 7) చ్యుతసంస్కారము 8) గూఢార్థము, 9) అన్యార్థము, 10) అశ్లీలము, 11) అప్రతీతము, 12) అప్రయోజకము, 13) క్లిష్టము, 14) సందిగ్ధము, 15) విరుద్ధమతికృత్తు, 16) అవిమృష్ట విధేయాంశము, 17) పరుషము అని పదగతదోషములు పదునేడు.

క. ఈకవితాదోషోత్కర
మేకడ నీ వానఁగుమాడ్కి నియ్యకొలుతా
నా కుఱుకుఱుదాతలకు ను
హాకుకవు లొనర్చు కృతులయందు వసించున్. 4

వ్యాఖ్య :- ఈ దోషములు కావ్యములయందు కవులు చేయుచుందురు.

అప్రయుక్తము:-

క. కవులు ప్రయోగింపని పద
మవనిం దగ నప్రయుక్త మగు; నెట్లన్నన్
ద్రవిడైలబిలుం డలదు
శ్చ్యవనమహాభోగిఖేటనం స్తుతుఁ డనఁగన్. 5

వ్యాఖ్య :- కవులు ప్రయోగింపని పదములు ప్రయోగించుట అప్ర

యుక్తమగును. ఇలబిల, దుశ్చ్యవన, ఫేటు, శబ్దములు అప్రయుక్తదోషములుగా చెప్పబడెను.

అపుష్టార్థము:—

క. ఎనయఁ బ్రకృతోపయోగం
బును జెందక యున్నపద మపుష్టార్థంబౌఁ;
దని వెను వింశత్యర్థా
వను వింశత్యర్థరథునినందనుఁ డనఁగన్. 6

వ్యాఖ్య :- ప్రకృతమునకు ఉపయోగింపని పదములు ప్రయోగించుట అపుష్టార్థము దోషమగును. ఇట రావణాసుడు అనుటకు "వింశత్యర్ధానసుఁడని" ప్రయోగించుటయు దశరథుడనుటకు "వింశత్యర్ధరథుఁడని" ప్రయోగించుట అపుష్టార్థ దోషము కలిగినది.

నేయార్థము:—

క. ఇలఁ దనసంకేతంబున
నిలిపినపద మెంచి చూడ నేయార్థం బౌ;
బలు తేనెడిండిగమి నగు
నల సాగరకర్ణయానయుఁలక లనంగన్. 7

వ్యాఖ్య :- కవి స్వయముగా కల్పించుకొన్న సంకేతమున పదమును ప్రయోగించుట నేయార్థము అనబడును. ఇందు "సాగరకర్ణయాన" (మదగజగమ) తేనె దిండిగమి (తుమ్మెదల[?]గమనము)అని ప్రయోగించుట నేయార్థము.

అనమర్థము :—

క. ధర నప్రసిద్ధయోగం
బగని ప్రయోగించు పదము యనమర్థం బౌ;
శరధరరాజనికేతను
గురుపంకజ చక్రహస్తుఁ గొలుతు నటన్నన్. 8

వ్యాఖ్య :- కవి ప్రయోగించు పదమునకు వ్యుత్పత్త్యర్థమును బట్టి రెండర్థములున్నను, పదమును ప్రసిద్ధార్థమునందే ప్రయోగింపవలయును. అప్రసిద్ధార్థమున ప్రయోగించుట అసమర్థదోషము. ఇందు "శరధర" పదము సముద్రార్థము, పంకజము, శంఖము అర్థమున ప్రయోగించుట దోషము.

నిరర్థకము :,

క. ఇలఁ బాదపూరణార్థం
బలవడిన పదంబు కృతి నిరర్థక మయ్యెన్;
దలఁపఁగ వెలయుచు లలి ను
జ్జ్వల మగునీతనిఖిలాననసౌష్ఠవ మనఁగన్. 9

వ్యాఖ్య :- పాదపూరణార్థము ప్రయోగించు పద్యములు నిరర్థకము. తలపగ, వెలయుచు, లలి,ఉజ్జ్వలమగు, మొదలగు పదములు నిరర్థకములు.

గ్రామ్యము :-

క. పామరులభాష గ్రామ్యము;
భామినికటిగల్లములు విభాసిల్లు ననన్,
గోమలిచన్నులుఁ గన్నులుఁ
గామునికందువు లొసర్చెఁ గడువడి ననఁగన్. 10

వ్యాఖ్య :- పామరుల భాషను ప్రయోగించుట గ్రామ్యమను దోషము. చన్నులా, కన్నులా, గ్రామ్యపదములుగా కవి సూచించెను.

చ్యుతసంస్కారము :-

క. వ్యాకరణదుష్ట మగు పద
మేకడఁ జ్యుతసంస్కారాఖ్య; మిది యె ట్లన్నన్
శ్రీకమలాకాంతవదనే
వాకర్మరుఁ డనఁగఁ గరుణ వారిధి యనఁగన్. 11

వ్యాఖ్య :- వ్యాకరణ దుష్టమగు పదములను ప్రయోగించుట చ్యుత సంస్కారమను దోషమగును, కమలకాంత (కమలాకాంత) కరుణ వారధి (కరుణావారధి) అని ప్రయోగించుట దోషము.

గూఢార్థము, అన్యార్థము :-

క. కృతి నఖ్యాతము గూఢం;
బతిశయరూఢిన్ వ్యపేత మన్యార్థంబై
క్షితిఁ దగు; 'శోణితనయనుం
డితఁ' డనఁగ 'సమానుఁ డితఁ డహిధ్వజుఁ' డనఁగన్. 12

వ్యాఖ్య :- కావ్యమునందు గూఢార్థమున అన్యార్థమున ప్రయోగించుట అన్యార్థమను దోషము. ఇందు రుధిరమునకు శోణిత శబ్దమును పాటల వర్ణముగా ప్రయోగించుట గూఢము, సమానుడను శబ్దమును మానసహితుడను అర్థమునందు ప్రయోగించుట అన్యార్థము.

అశ్లీలము :-

క. వ్రీడజుగుప్సా మంగళ
శీలము లగు పదము లొకటఁ జేర్చిన నవి య
శ్లీలము లగుఁ గృతి; నేత
న్మూలము లగు త్రివిధభేదముల నెఱిఁగింతున్. 13

వ్యాఖ్య :- వ్రీడా, జుగుప్సాకరము అమంగళకారకము అని అశ్లీలము మూడు విధములు.

క. వసుదేవయోని గోపీ
వినరమహాపీనకుచవపీనాశ్లేషో
ల్లసితుం డనఁ, గాలిందీ
రసవిహారణకరణనిత్యరసికుం డనఁగన్. 14

వ్యాఖ్య :- ఇందు యోని, మహాపీన, కాలింది పదములు వరుసగా వ్రీడా, జుగుప్సా, అమంగళకారకములు.

అప్రతీతము :-

క. అల శాస్త్రపురాణములనె
కల శబ్దం బప్రతీతకం బగుఁ గృతులం;
దలఁతు వృషాకపిఁ ద్రిజగము
నెలమి నజావృతముఁ జేయు నీశ్వరు ననఁగన్. 15

వ్యాఖ్య :- శాస్త్ర, పురాణములలోనే ప్రసిద్ధమగు పదమును ప్రయోగించుట అప్రతీతికము. ఇందు వృషాకపి, (శివుడు, విష్ణువు) అజా (మాయ) అనుశబ్దములు లోక వ్యవహారమున కానరావు.

అప్రయోజనము :-

క. అవిశేషవిధాయకమై
కవిసిన పద మప్రయోజనము; భూతివిభా
ధవళితహరసుతుఁ గొలుతును
నవనలినహరద్విపాస్యు జయముగ ననఁగన్. 16

వ్యాఖ్య :- ప్రయోజనము లేని విశేషణ పదమును ప్రయోగించుట అప్రయోజకమగును ఇందు హర శబ్దమునకు "భూతివిభాధవళిత" అను విశేషణము, ద్విపద శబ్దమునకు "నవనళినహర" విశేషణము ప్రయోజన రహితమైనవి.

క్లిష్టము :-

క. దూరార్థము క్లిష్టం బగు;
ధారుణిఁ బవనాశనేంద్రధరమకుటాలం
కారమణిజనకవరపు
త్రీరమణకుమారరూపదీపితుఁ డనఁగన్. 17

వ్యాఖ్య :- తాత్పర్యమును నిర్ణయించుటకు సామగ్రి లేక దూరార్థముగా నుండుట క్లిష్టము అను దోషము పవనాశవేంద్ర ధర=శివుని యొక్క, మకుటాలంకారమణి=చంద్రుని యొక్క, జనక=సముద్రుని

యొక్క, వరపుత్రి=లక్ష్మీదేవియొక్క, రమణ=విష్ణుమూర్తి, కుమార=మన్మథుని, రూప=రూపముతో, దీపితుఁడు=శోభిల్లువాడు ఇందు అర్థక్లిష్టత ఉన్నది.

సందిగ్ధము:—

క. సందిగ్ధ మనఁగఁ జెలఁగును
సందేహాస్పదపదంబు; సమరధరిత్రీ
సందీపితజయశాలి పు
రందరనుతవిక్రముండు రాముఁ డనంగన్. 18

వ్యాఖ్య :- అర్థ నిర్ణయమునకు సందేహము కలిగించునట్లు వర్ణించుట సంధిగ్ధము. ఇందు రాముడనగా శ్రీరాముడా, పరశురాముడా అను సందేహము కలుగుచున్నది కావున సందిగ్ధమను దోషము కలదు. కాని ఈ పద్యము ప్రకరణమునుబట్టి అర్థము నిర్ణయింపదగును.

విపరీతధీప్రదము:-

క. జగతి విరుద్ధమతికర
మగునది విపరీతధీప్రదాఖ్యం బనఁగాఁ
దగుఁ గృతుల; నకులహీనుం
డగు నితఁ డన, నంబికావిటాసక్తుఁ డనన్. 19

వ్యాఖ్య :- ఉద్దేశించిన అర్థమునకు, విరుద్ధమైన అర్థమును కలిగించు పదములను ప్రయోగించుట విపరీత ధీప్రదము. అకులహీనుడు, అంబికా విటాసక్తుడు, అను పదములు క్రమముగా కులము లేనివాడు, తల్లికి మిండడగు వాని యందాసక్తుఁడని, విరుద్ధార్థములనిచ్చు చున్నవి.

అవిమృష్టవిధేయము:-

క. అవిమృష్టవిధేయం బగుఁ
దవిలిన వర్ణ్యాంశ మప్రధానం బైనన్;

నవనవసంఫుల్లలతాం
తవసంతము వచ్చె నిపుడు ధరణి కనంగన్. 20

వ్యాఖ్య :- ప్రధానభూతమగు వర్ణ్యాంశమును అప్రధానముగా వర్ణించినచో అవిమృష్ట విధేయాంశము. ఇందు "నవనవ సంపుల్లల తాంత వసంతము" అను స్థలమునందు విధేయము ముందును, అనువాద్యము తరువాతను వచ్చినవి కావున అవిమృష్ట విధేయాంశము.

పరుషము :-

క. శ్రుతికటువు లైన పదములు
కృతిఁ బరుషము లనఁగఁ జెలఁగు నిలఁ; గుధ్రేడ్జా
పతిమూర్ధధృతార్ధోడ్వధి
పతిఁ గొల్తు నభీష్టసిద్ధిఫలమునకనఁగన్. 21

వ్యాఖ్య :- శ్రుతికటువులైన పదములను ప్రయోగించుట పరుష మనబడును "కుధ్రేడ్జా" వంటి పదములు పరుషము.

వాక్యదోషములు:-

సీ. అక్రమంబు విసంధి ప్రక్రమభంగంబు
పునరుక్తియుత మసంపూర్ణ తరము
వాక్యసంకీర్ణంబు వ్యాకీర్ణ మధికప
దంబు వాచ్యవివర్జితం బరీతి
న్యూనోపమం బధికోపమంబు సమాప్త
పునరాత్త మస్థానఘనసమాస
మనియతచ్ఛందంబు యతిభంగము పతత్ప్ర
కర్షంబు భిన్నలింగంబు భిన్న
తే. వచన మక్రియసంబంధవర్జితములు
వాక్యగర్భితమును నన వాక్యదోష

వితతు లిరువది రెం డయి వినుతిఁ గాంచు;
పినిలక్షణలక్ష్యము ల్విస్తరింతు. 22

వ్యాఖ్య :- 1. అక్రమము, 2. విసంధి, 3, ప్రక్రమ భంగము, 4 పునరుక్తి, 5. అసంపూర్ణము, 6. వాక్యసంకీర్ణము, 7. వ్యాకీర్ణము, 8. అధికపదము 9. వాచ్యవివర్జితము, 10. అరీతికము, 11. న్యూనోపమము, 12. అధికోపమము, 13. సమాప్త పునరాత్తము, 14. అస్థానసమాసము, 15. అవియతచ్ఛందము, 16. యతిభంగము, 17. పతత్ప్రకర్షము 18. భిన్నలింగము, 19. భిన్నవచనము 20. అక్రియము, 21. సంబంధవర్జితము. 22. వాక్యగర్జితము అని వాక్యదోషములు ఇరువది రెండు.

అక్రమము:—

క. క్రమహీన మక్రమం బగు;
సమధిక మగు నితనికీర్తిశౌర్యచ్ఛాయా
సముదయమునకుఁ దినకర
హిమకరకిరణోత్కరంబు లెనయే యనఁగన్. 23

వ్యాఖ్య :- క్రమమున విడచుట అక్రమమనబడును. ఇందు "దినకర హిమకరకిరణోత్కరంబు" అనుటవలన అక్రమ దోషము కలదు. "చంద్రసూర్య" అని అనవలసి ఉన్నది.

విసంధి:—

క. అపగతలక్షణమును, గ్రా
మ్యపుసంధియుఁ దగ విసంధి యనఁ దగు; నరిగె
న్నపరగిరి కినుఁ డనంగా;
నృపు లొప్పెదు రధికగుణవినిద్ర తనంగన్. 24

వ్యాఖ్య :- లక్షణ దోషమగు సంధియు, గ్రామ్యపు సంధియు విసంధి దోషమనబడును. "అరిగెన్న పరగిరి" అనునప్పుడు అరిగెన్+అపరగిరి="అరిగెనపరగిరి" అని యుండవలెనుగాని, నకారమునకు ద్విత్వము వచ్చుట లక్షణము కానరాదు.

ప్రక్రమభంగము :-

ఆ. ప్రక్రమంబు విడువఁ బ్రక్రమభంగంబు
శౌరి దానవారిఁ జక్రధారి
నభవు నమితవిభవు ననవద్యచారిత్రు
విష్ణుఁ గొల్తు జిష్ణుఁ గృష్ణు ననఁగ, 25

వ్యాఖ్య :- ప్రారంభించిన మార్గమును విడచుట ప్రక్రమమనబడును. రెండవ పాదమున "శౌరి, దానవారి, చక్రధారి" అను పదములు "రి" వర్ణాంతములుగా చెప్పబడినవి. మూడవపాదమున అభవు, అమిత విభవు, అనవద్యచారిత్రు" అని వు వర్ణాంతములతో ఆరంభించి, నాల్గవ పాదమున "విష్ణుగొల్తుఁ జిష్ణుఁ గృష్ణుఁ ననఁగ" అను విశేషణముల నడుమ "గొల్తు" అని ప్రయోగించుట ప్రక్రమభంగము,

పునరుక్తియుతము :-

క. ఎనయఁగ శబ్దార్థంబులు
పునరుక్తము లైన నదియె పునరుక్తియుతం
బనఁదగుఁ; జక్రాంచలమున
దనుజావళిఁ ద్రుంచుఁ జక్రధరుఁడితఁ డనఁగన్ 26

వ్యాఖ్య :- శబ్దమును, అర్థమును పునరుక్తమైన దోషమగును. "చక్రాంచలమునఁ జక్రధరుఁడు దనుజావళిఁద్రుంచును" అనుచోట "చక్ర" పదము అదే అర్థమున పునరుక్తమయినది.

అపూర్ణము :-

క. ధరలోఁ గ్రియాన్వయంబుల
సరిపోని దపూర్ణ మనఁగ సన్నుతి కెక్కుఁగా:
నరపతి యొసఁగును ద్రవ్యము
పరఁగఁగ నౌదార్యశాలి బహుళము ననఁగన్. 27

వ్యాఖ్య : క్రియాన్వయము సంపూర్ణముగా లేనిది అపూర్ణము. "నరపతి.... ననఁగన్" అనుచోట క్రియాపదము లేదుగనుక అపూర్ణము.

వాక్యసంకీర్ణము :-

క. ఏకడ వాక్యాంతరితప
దాకీర్ణము వాక్యకీర్ణ మగుఁ; బోగడుదు రీ
భూకాంతులు జను లెల్లన
నేకగుణాన్వితుఁ డటంచు నిలలో ననఁగన్. 28

వ్యాఖ్య :- వాక్యాంతర పదములతో, వాక్యాంతరములు కలియుట వాక్య సంకీర్ణము అగును. "పొగడుదు.... నిలలో" అను వాక్యములలోని పదములు సంకీర్ణత నొందినవి.

వ్యాకీర్ణము :-

క. భ్రాంతికరం బగు నన్వయ
మెంతయు వ్యాకీర్ణమయ్యె; నిడుఁడు తిలకముం
గుంతలములఁ గాంతకును ల
తాంతంబులు సెరువుఁ జిప్పు డంగన! లనఁగన్. 29

వ్యాఖ్య :- అన్వయము భ్రాంతికరముగా నున్నచో వ్యాకీర్ణమను దోషము కలుగుచున్నది. "తిలకమిడుడు.... సెరువఁజిప్పుడు" వాక్య మును ప్రయోగించుట సరియగు అన్వయము.

అధికపదము :-

క. తలఁపఁగ మిక్కిలి పదములు
గలిపినయది యధికపదము; కమలారికలా
కలితవిలాసమ్మెల్లన
దలఘుయశోవిభవశాలి యగు నితఁ డనఁగన్. 30

వ్యాఖ్య :- చెప్పదలచుకున్న భావమునకు మించి అధిక పదము లను ప్రయోగించుట అధికపదమనుదోషమగును. కమలారి.... నితఁడ నఁగన్" అనుచోట "కమలారియశ్మాలి" అనిన చాలును. మిగిలిన పద ములు అధికపదమను దోషమగును.

వాచ్యవివర్జితము :-

ఆ. వాచ్య ముజ్జగింప వాచ్య వివర్జితం
బనఁగ నెగడు; నాజి నభవు నైనఁ
దెగడు నితని బాహుదీప్తి యనుచోట
"నాజి నభవుఁ దెగడు" ననుచుఁ బలుక. 31

వ్యాఖ్య :- చెప్పవలసిన దానిని విడిచివేయుట వాచ్య వివర్జితము. "ఆజి నభవునైనఁ దెగడు నతని బాహుదీప్తి" అను వాక్యము నందు "ఐన" అనుదానిని విడిచిపెట్టుట వాచ్య వివర్జితమను దోషము.

అరీతి :-

క. రసమున కనుచితమగు పద
విసర మరీతి యనఁ బొల్చు; విటజనహృదయ
గ్రసనాగ్రహగ్రహీదళదృ
ష్టిసముగ్రోదగ్ర మతివశృంగార మనన్. 32

వ్యాఖ్య:- రసమునకు అనుచితమగు విధముగా నున్నచో "అరీతి" అనుదోషమగును. "విటజన హృదయ.... శృంగారమనన్" అను వాక్యమునందు కోమల పదములు, అల్పసమాసములు, లేకపోవుటచే "అరీతి" అను దోషము కలిగినది.

న్యూనోపమము, అధికోపమము :-

తే. ఉపమ చాలకున్న న్యూనోపమముఁ; బధి
కోపమాఖ్య మధిక మొకఁడ యైన;
హైమవసనుఁడైన హరి మేఘనిభుఁడన,
నతివ పల్లవితలతాభ యనఁగ. 33

వ్యాఖ్య :- ఉపమానము చాలకున్న న్యూనోపమ, అధికమయినచో అధికోపమను దోషమగును. ఇందు మేఘనిభుఁడనుట వలన "బం

గౌరు చేలకు" తగిన పదము లేకపోవుటవలన న్యూనోపమ అయినది. "అతివ పల్లవిత, లతాభ" అనుచోట "భూషణములు ధరించిన అతివ" అని లేకపోవుట వలన "పల్లవిత" పదము "అధిక కోపమును దోషము యినది.

సమాప్తపునరాత్తము:—

క. క్రమమున ముడిగి మరలఁ బూనిన
సమాప్తపునరాత్తమయ్యె; కౌశ్వేతు సభపుం
గమలాక్షుఁ గమలాభుం
గమలాపతిఁ గొల్తు ముక్తికై విభు ననఘన్. 34

వ్యాఖ్య :- సమాప్తమయిన దానిని పునరావృత్తము చేయుట సమాప్త పునరాత్తమను దోషమగును. "కమలాక్ష....ముక్తికై" అనుచోట తిరిగి "విభున్" అని ప్రయోగించుట దోషమగుచున్నది.

అస్థానసమాసము:—

క. అపదసమాసం బస్థా
నికటునసమాసంబు; రిపుల ననిఁ దునిమెద నే
నవు డపి వికటభ్రుకుటీ
విపులక్రోధాంధుఁ డయ్యె వీరుం డనఘన్. 35

వ్యాఖ్య :- స్థానము కానిచోట సమాసమును ప్రయోగించుట అస్థాన సమాస దోషమగును ఇందు "రిపులదునిమెద" అని వీరుడు పలికెడి స్థలమునందు సమాసమును ప్రయోగించుటను విడిచిపెట్టి కలివర్ణితము నందు "వికట భృకుటీ విపులక్రోధాంధుఁడు" అని వర్ణించుట అస్థాన సమాసము దోషమగుచున్నది.

ఛందోభంగము యతిభంగము:—

క. ఛందము యతియుం దప్పిన
ఛందోయతిభంగము లగు; సంగతి నితఁడు

కుందేందువిశదయశుఁడై
ముందుగఁ బూజించినాఁడు నరహరి నసఁగన్. 36

వ్యాఖ్య :- ఛందో భంగము, యతి భంగము కలిగిన దోషమగును. ఇందు రెండవ పాదము చివర గురువు లేకపోవుట దోషము. నాలుగవ పాదమున యతిదోషమున్నది.

పతత్ప్రకర్షము:—

క. క్షితి నుత్కర్షము దక్కనఁ
బతత్ప్రకర్షంబు; గవయ భల్లూకమృగీ
వితతివిశేదనగర్వా
యతసింహాభీల మీ మహాటవి యనఁగన్. 37

వ్యాఖ్య :- పద్యమునందలి యెత్తుగడ క్రమముగా పడిపోవుట పతత్ప్రకర్షమను దోషమగును. ఈ పద్యమున పతత్ప్రకర్ష దోషము కానరాదు.

భిన్న లింగము, భిన్న వచనము:—

ఆ. ఉవిదఁ బురుషుఁ బోల్చి, నొకని బల్వురఁ బోల్చ
భిన్న లింగ మనఁగ, భిన్న వచన
మనఁగఁ జెల్లఁగు; నింతి వనజారివలె నను,
ఖడ్గ మురగవరులకరణి ననఁగ. 38

వ్యాఖ్య :- ఉపమానోపమేయములు భిన్న లింగములో నున్న భిన్న లింగ దోషము, భిన్న వచనములో నున్న భిన్న వచన దోషము సంభవించును. "ఇంతి వనజారివలె" ఇంతి స్త్రీ లింగము, వనజారి పులింగము కావున భిన్నలింగ దోషము. ఖడ్గము సర్పములవలె ఉన్నది" అను నప్పుడు ఖడ్గము ఏక వచనములోను, సర్పములు బహువచనములోను ఉన్నది కావున భిన్న వచన దోషమున్నది

అక్రియము లేక అశరీరము:—

క. మొదలఁ గ్రియాశూన్యము లగు
పదంబు లశరీర మనఁగఁ బరఁగు; న్విభవా
స్పద మగుమధుమాసంబునఁ
బొదలు తరూత్కరము కుసుమపూర్ణం బనఁగున్. 39

వ్యాఖ్య :- క్రియా పదములేని వాక్యము అశరీరదోషమగును. "పొదలు తరూత్కరము" అనునప్పుడు "పొదలు" శబ్దము తద్ధర్మార్థక విశేషణము: భాసిలు అనునటువంటి క్రియ లోపముయినది.

సంబంధవర్జితము:—

క. సంబంధవర్జితం బగు
సంబంధము విడువఁ; గరులు శైలములు తురం
గంబులు భంగంబులు నను
రాంబుధివరతరణి యితనియసిలత యనఁగన్. 40

వ్యాఖ్య :- చెప్పవలసిన సంబంధమును విడిచిపెట్టుట సంబంధ వర్జితము ఇందు సమరమే సముద్రము, ఏనుగులే సముద్రమందలి కొండలు, గుఱ్ఱములే అలలు, కత్తియే నదవ" అని సంబంధ నిబంధన పూర్వకముగా చెప్పవలసియుండగా, సమరాంబుధి" అని ప్రధానపదమగు సమర పదము అప్రధానముగా నుండుటచే సంబంధమును బోధించుట లేదు.

వాక్యగర్భితము:—

క. నమును నొకవాక్యపద్ధతి
తొడరిన నది వాక్యగర్భదోషము; ఖలుతో
విడమతులతోడిసంగతి
కడుహీనె మది నీ కొనర్పఁ గా వల దనఁగన్. 41

వ్యాఖ్య :- ఒక వాక్యము నడుమ వేఱొక వాక్యమును దూర్చి చెప్పుట వాక్యగర్భితమను దోషమగును. ఇందు "ఖలుతో విడమతుల తోడి

సంగతి నీ కొనర్పఁగా వలదనఁగన్" అను వాక్యము నడుమ "నీకిది కడుహితము" అను వాక్యాంతరము ప్రవేశించినది కావున వాక్యగర్భిత దోషము.

అర్థదోషములు:—

క. క్రమమున నిఁక నర్థజదో
షముల నెఱిఁగింతు సుకవిజనులకు హీనో
పమ మధికోపమ మసమో
పమ మఖ్యాతోపమంబు పరుషము మఱియున్. 42

తే. వ్యర్థ మేకార్థము ససంశయం బపక్ర
మము విరుద్ధంబు విరసాతిమాత్ర హేతు
రహిత నిరలంకృతాశ్లీల సహచరచ్యు
తములు భిన్నంబు నన వీని క్రమ మొనర్తు. 43

వ్యాఖ్య :- 1) హీనోపమము, 2) అధికోపమము, 3) అసమోపమము, 4) అఖ్యాతోపమము, 5). పరుషము, 6) వ్యర్థము, 7) ఏకార్థము, 8) ససంశయము, 9) అపక్రమము. 10) విరుద్ధము. 11) విరసము 12) అతిమాత్రము, 13) హేతురహితము, 14) నిరలంకృతము, 15) అశ్లీలము, 16) సహచరచ్యుతము 17) భిన్నము. అని అర్థదోషములు పదునేఁడు.

హీనోపమము, అధికోపమము :-

తే. ఉర్వి ఘను నల్పుఁ బోల్ప హీనోపమంబు;
శ్వానమునుబోలె నితఁడు విశ్వాసి యనఁగ
నరయు నధికోపమం బల్పు నధికుఁ బోల్పఁ;
బునుకవట్టినపే నీశుఁ బోలు ననఁగ. 44

వ్యాఖ్య :- గొప్పవానిని అల్పునితోఁబోల్చినహీనోపమ, అల్పుని అధికునితోఁ బోల్చిన అధికోపమ అను దోషములు కలుగును. "ఇతడు శ్వానమువలె విశ్వాసి" అనుచోట శ్వానము అల్ప వస్తువు, ఇతడు అధికుడు, కావున హీనోపమ అయినది "పునుకపట్టిన పేనీశుఁబోలు" అనుచోట పేనుఅల్ప వస్తువు, ఈశ్వరుడు అనల్పవస్తువు కావున అధికోపమ దోషమయినది.

అసమోపమము, అఖ్యాతోపమము :—

తే. ఉపమ సరిపోని దిల నసమోపమంబు;
హాలధరుఁడు మేరుగిరివోలె నలరు ననఁగ;
విను ప్రసిద్ధంబు గాని దఖ్యాతోప
మంబు; వదనంబు కుముదంబుమాడ్కి యనఁగ 45

వ్యాఖ్య :- పోలిక కుదరనిచో అసమోపము, బలరామునకు మేరుగిరితో సామ్యము కుదరదు. అప్రసిద్ధమయిన ఉపమానము అఖ్యాతోపము "మొగము కుముదమువలె నున్నది" ముఖ కుముదములు అప్రసిద్ధము. కావున అఖ్యాతోపము.

పరుషము :—

క. పరుషార్థంబులు గలయది
పరుషం బను దోష మయ్యెఁ; బరఁగెడు నీభూ
వరు సౌందర్యమునకు నే
మఱు సరియౌ మంటఁ బడ్డ మదనుం డనఁగన్. 46

వ్యాఖ్య :- అతి పరుషమయిన అర్థము కలది పరుషదోషమగును మన్మథుడు అనేక మారులు మంటలలో భస్మమయినచో బంగారము వలె వన్నె పెరిగి ఈ రాజుతో సమానమగును అని భావము. ఇందు "మంటఁ బడ్డ" అను పదము రూక్షాక్షరము.

వ్యర్థము, ఏకార్థము :—

తే. అప్రయోజనంబు వ్యర్థ మౌ; ఫేనిలం
బైన జలధి వాఁటె సలిలమయముఁ
దనరు; నభిన్న వాక్య మరయ నేకార్థ మౌ;
సుగుణఖని చరిత్రశోభి యనఁగ. 47

వ్యాఖ్య :- ప్రయోజనములేని అర్థము "వ్యర్థము" అను దోషమగును. ఇందు "ఫేనిలము" అను పదము వ్యర్థము. ఒకే అర్థము గల వాక్యముగాని, పదముగాని మరల ప్రయోగించుట ఏకార్థము. ఇందు "సుగుణఖని", చరిత్రశోభి" అను పదములు ఏకార్థములు.

ససంశయము :—

క. క్రమమతి పదములు సంది
గ్ధము లైన ససంశయంబు; ధరణీ వరుధై
ర్యము నగము గెల్చె ననఁగా,
సమరెడు సతిమేను మించు హాసియించు ననన్. 48

వ్యాఖ్య :- వాక్యమునందలి, పదములు(కర్తృ, కర్మములయందు) వలన అర్థ సంశయము కలుగుట సంశయమనుదోషమగును. "ధరణీవరు ధైర్యము నగము గెల్చె, సతిమేను మించు" అను వాక్యముల యందు కర్త, కర్మలు నిర్ణయింపవీలు కాకున్నది. కాన ససంశయమను దోషం కలిగినది.

విరుద్ధము :—

క. క్రమ మెడలి దేశకాలా
సముచితము విరుద్ధమయ్యె; సమదవిలోల
భ్రమరము చంపకవన మన,
సముదంచితకైతకంబు చైత్రం బనఁగన్. 49

వ్యాఖ్య :- లోక విరుద్ధమైనది, విరుద్ధమనుదోషమగును, ఇందు "చంపకవనమున భ్రమరము చరించుచున్నదనుట దోషమగును. "మొగలి పువ్వు చైత్రమాసమునందు" ఉండదు. ఇది కాలవిరుద్ధము.

విరసము :—

క. ధర ననుచితరసభావము
విరసం బగు; నితనిసమదవిద్వేషితలో
దరులు దరులందుఁ గుందఁగ
సరసము లాడుదురు ప్రేమ శబరు లటన్నన్. 50

వ్యాఖ్య - అనుచితమగు రసభావమును వర్ణించుట విరసమగును శత్రుకాంతలు గుహలలో విచారించు చుండగా కిరాతులు వారితో సరసము లాడుచుండిరి అని వర్ణించుటలో ఔచిత్యము లేకపోవుటను విరసమను దోషము గలదు.

అతిమాత్రము, హేతురహితము :—

క. క్షితిలో లోకాతీతం
బతిమాత్రము; నింగి నిండె నబ్జాక్షికుచ
ద్వితయ మన; హేతుశూన్యము
సతిఁ గనుఁగొని భృంగపంక్తి చనుదెంచె ననన్. 51

వ్యాఖ్య :- లోకాతీతమగు అర్థమున ప్రయోగించుట అతిమాత్రము అను దోషము, "ఆయువతి స్తనద్వయము" నింగి నిండెను అని వర్ణించుటవలన లోకాతీతమను దోషము. హేతువును చెప్పకుండుటవలన హేతుశూన్యమను దోషమగును. "సతిఁ గనుఁ గొని, భృంగపంక్తి చనుదెంచె ననన్" అని వర్ణించుటలో భృంగపంక్తి వచ్చుటకు హేతువు చెప్పబడలేదు.

నిరలంకృతి, అశ్లీలము :—

క. ధర జాతిమాత్ర శూన్యము
నిరలంకృతి, బాహుయుతుఁడు నృపుఁ డన; లజ్జా

కర మశ్లీలము; పద్మిని
సరసాంగజగృహము పద్మసౌరభ మనఁగన్. 52

వ్యాఖ్య :- అలంకార రహితముగా వర్ణించుట నిరలంకృతి అను దోషమగును. "ఈ రాజు బాహుబలుఁడు" ఇందేయలంకారము లేదు. లజ్జాకరమయిన వర్ణన అశ్లీల మగును. "పద్మిని సరసాంగజ గృహము పద్మసౌరభమనఁగన్" ఇందు "సరసాంగజ గృహము అను పదము అశ్లీల దోషము.

సహచరచ్యుతము :—

క. సరిగా సరి గానిది యు
ర్వరపైఁ బొందింప సహచరభ్రష్టం బౌఁ;
బరఁగు నెలచేత గగనం
బరుదుగ ఫేనంబుచేత నంబుధి యనఁగన్. 53

వ్యాఖ్య :- సరికాని దానిని కూర్చుట సహచరచ్యుతము. "చంద్రుడు లేని రాత్రి" ఉత్కృష్టము, నురుగులేని సముద్రము అప కృష్టము.

భిన్నము :—

క. భిన్నం బగు సంబంధవి
భిన్నం; బీతనివిరోధపృథివీశ్వరుఁడా
పన్నుం డై తననుదురున
నన్నలినజు వ్రాఁత శూన్య మని పలుకఁ ననన్. 54

వ్యాఖ్య : సంబంధము లేని దానిని వర్ణించుట భిన్నమను దోష మగును. శత్రువు ఆపన్నుడనుటకును, బ్రహ్మవ్రాతకును సంబంధము లేకుండుటచే భిన్నమనుదోషమగుచున్నది.

క. రసములు వాచ్యము లై నను
వెస నదియును దోషమయ్యె; విపులోగ్రరణం

బసదృశబీభత్సరసో
ల్లసితము శృంగారసహితలలన యనంగన్. 55

వ్యాఖ్య :- రసములు వాచ్యములైనచో వాచ్యత్వమను దోషము కలుగును. "విపులోగ్రరణంబసదృశబీభత్సరసోల్లసితము" ఇందు బీభత్స రసమను పేరును వాచ్యము చేయుటవలన దోషము కలిగినది.

గుణములు :—

తే. ఇంక గుణముల వివరింతు; నివియుఁ గృతుల
దొరసి శ్లేష ప్రసాద మాధుర్య సౌకు
మార్య సమతార్థదీపనౌదార్య కాంతు
లనఁగ నోజస్సమాధులు నసఁ జెలంగు. 56

వ్యాఖ్య :— శ్లేష, ప్రసాద, మాధుర్య, సౌకుమార్య, సమతా, అర్థదీపన, ఉదాత్తా, కాంతి, ఓజస్సు, సమాధులు అను పది గుణములు కావ్యములందు గలవు.

క. ఇల సంధిఁ గూడి పదములు
నెలకొని యొకపదము రీతి నిలిచిన శ్లేషం
బలరుఁ; బ్రసిద్ధపదంబుల
నలఘుయుక్తి ప్రసాద మయ్యె; నది యెట్లన్నన్. 57

వ్యాఖ్య :- సంధి వశమున పదములు ఒక్క పదమువలె భాసిల్లిన శ్లేషమను గుణమగును.

ప్రసిద్ధపదములను కావ్యములందు వాడుట ప్రసిద్ధమను గుణము అగును.

శ్లేషము :—

శా. ఆలావణ్యామగణ్యఁ; మాగుణగణం బవ్యాజ; మాతే
జము
ద్వేలం; బావినయం బమేయతర;మావీర్యంబనిర్వాచ్య; మా

యాలాపం బతిసత్య; మాచితేశం శాశ్వతవిశ్రాంత మా
శీలం బార్జవమూల; మెన్నఁదరమే శ్రీ నారసింహాధిపున్. 58

వ్యాఖ్య : ఇందు ఊకార సంధిగలిగిన పదములు ఏక పదములుగా భాసిల్లుచున్నవి గాన శ్లేషమను గుణము కలిగినది.

ప్రసాదము :—

ఉ. ముంగిటి పెన్నిధానము; మిలుముం దటికల్పక; మర్థకోటియుం
గొంగుపసిండి: చెంగటన కూడిన బంగరుకొండ; దొడ్డిలో
నం గల కామధేను వదనం బెవి యాఁగలు లేని చొక్కపు
న్దొంగెటి జున్ను నీ వితరణంబు; నృసింహనృపాలశేఖరా. 59

వ్యాఖ్య : ఈ పద్యమునందు ప్రయోగించిన పదములు అన్నియు ప్రసిద్ధములే కావున ప్రసాదమను గుణము కలదు.

క. సరసము లగు వాక్యంబులు
పరుసను వేర్వేరు మించువగ మాధుర్యం;
బరయఁగ బొట్లు పిఱుందుల
నరుదగునది సౌకుమార్య; మది యెట్లన్నన్. 60

వ్యాఖ్య : దీర్ఘసమాసములు లేని సరసమగు పదములను ప్రయోగించినచో మాధుర్యమను గుణము కలుగును.

బిందు పూర్వకమైన పదములు ప్రయోగించిన సౌకుమార్యమను గుణము అగును.

మాధుర్యము :—

చ. అనయము యంత్రమత్స్యమును నొకమ్మున శ్రీనరసింహుడేఁ
యుఁగా, వెనుకకుఁ బాఱి పుల్లలచి వేషము మూర్ఛ బింబము
దూఱి తా, నసమున కేఁగి సిగ్గున నణంగి ధరంబడి వీఁగి తా

విమం; బెనసి నతి స్భజించి నను లీఁది భ్రమించెను రాసు
లన్నియున్. 61

వ్యాఖ్య :- నరసభూపాలుడు మత్స్య యంత్రమును ఛేదింపగా మిగిలిన రాసులన్నియు వెనుకకు పరుగులెత్తెను ఆయారాసుల సహజ స్వభావమును వర్ణించుచు, దీర్ఘసమాసములు లేకుండగా పద్యము రచించుట వలన మాధుర్యమను గుణము లభించినది.

సౌకుమార్యము:—

ఉ. చెందొవవిందు మందువలెఁజిందరుచిందగఁజందనంబువె
చ్చందన మొందు నిందుముఖిచందము డెందమునందలంవ నీ
యందమునందె నందనమునందు ములిందము పొందు పొంది
కం, జెందె నృసింహా! కౌఁగిటను జేర్పుము ముందుగ మంద
గామినిన్. 62

వ్యాఖ్య :- ఇందు బిందు పూర్వక దకారముతో కూడిన పదములు ప్రయోగించుటవలన సౌకుమార్యమను గుణము కలుగును. పరుషత్వము లేని పదములు ప్రయోగించుటయు సౌకుమార్యము.

క. లలితార్థభంగిఁ బాదం
బులు నాల్గిట నేకసరణిఁ బొదువ సమత యౌ;
నిల నర్థము వ్యక్తం బై
నలు వొందిన నర్థదీపనం; బెట్లన్నన్. 63

వ్యాఖ్య :- సుకుమారమగు అర్థముతో నాలుగు పాదములు ఒకే విధముగా ఉండునట్లు ప్రయోగించిన సమతయగును.

అర్థము స్పష్టముగా గోచరించినచో అర్థవ్యక్తి అనుగుణము అగును.

సమత:—

సీ. శరవేగములు లేవె చలయంత్ర పాటన
పాటనక్రియకు నేర్పడవు గాక;

చాతుర్యములు లేవె శారదాభాండార
చోరకారశ్రీకిఁ జోరవు గాక;
వితరణంబులు లేవె వివిధయాచకనృపా
లకకంఠదఘ్నము లాఁకవుగాక;
సామర్థ్యములు లేవె సరిదన్యపథయాన
శాసనప్రౌఢికిఁ జనవు గాక;
తే. తొలుత గడిదుర్గముల నున్న దొరలు లేరె?
మహిమ నీమాడ్కిఁ గదనదుర్మ్మదసపాద
సారసప్తాంగహారణులు లేరు గాక;
నరనుతాటోప! యోబయనరసభూప. 64

వ్యాఖ్య :- పద్యమంతయు ఒకే విధముగా నడచుటవలన సమతకు ఉదాహరణమయినది.

అర్థవ్యక్తి :—

సీ. నలువొందు నమరేంద్రునాగంబుసాటిగా
సామజంబుల నెల్ల నంతరించి
విఖ్యాతి కెక్కిన వలిమావుసాటిగా
సైంధవముల నెల్ల నవరణించి
మహిమ మించిన మింట్రమాఁకులసాటిగాఁ
బాదపంబుల నెల్లఁ బాముకొల్పి
వన్నె కెక్కిన దేవవాహినిసాటిగా
నిల నెల్లయేఱుల నెరవుకొల్పి
తే. స్వర్గసృష్టికి బ్రతిసృష్టి నలుపుకీర్తి
వసుధఁ గౌశికగోత్రపావనుఁడవైన

నీకె తగుఁగాక! మఱి యన్యనృపుల కగునె?
సరసగుణహార! యో బయ్యనరసధీర. 68

వ్యాఖ్య :- నరసరాజు కీర్తి అన్ని లోకములకు వ్యాపించగా దాని తెల్లదనమువలన ఏనుగులు ఐరావతములుగాను, గుఱ్ఱములు ఉచ్చైశ్రవసములుగాను, చెట్లు కల్పవృక్షములుగాను, నదులు ఆకాశ గంగవలెను, విశ్వామిత్రుని గోత్రమునందు జన్మించుట వలన, నరసరాజు కీర్తి సృష్టికి ప్రతి సృష్టి చేయుచున్నది. ఇందు అర్థము స్పష్టముగా గోచరించుట వలన అర్థవ్యక్తి అయినది.

క. కతిపయసంయుక్తాక్షర
వితతం బౌదార్య మయ్యె; విమలవిచిత్రా
యతివర్ణావృత్తులు గల
యతిమృదుబంధంబు కాంతి యగు; నెట్లన్నన్. 69

వ్యాఖ్య :- కొన్ని సంయుక్తాక్షరములు గల పదబంధము ఔదార్యమగును.

వచ్చిన వర్ణమే మరల వచ్చునట్లుగా ప్రయోగించుట "కాంతి" యగును.

ఔదార్యము:—

చ ఎదిరిసయోబశౌరి నరసేంద్రునికీర్తినిజాంశుపంక్తికిన్
మదనవిరోధి భీతుఁ డయి మార్కొన కేఁగినఁ దద్రథంబు ద
త్సదనము నాక్రమించి రభసంబున నావృషభాధిపధ్వజున్
వెదకఁ జుమీ యజాండముల వేవెడ లెంగడ లేనియీసునన్.

వ్యాఖ్య :- నరసరాజు శివుని ఎదుర్కొనగా అతడు పారిపోయెను. అంత నరసరాజు కైలాసమునాక్రమించెను. ఇందు సంయుక్తాక్షర పదములను ప్రయోగించుటవలన ఔదార్యమను గుణము కలదు.

కాంతి:—

సీ. నెలవంకతోడి వెన్నెలవంక గలమేటి
నెలవంక రహితాంశునియతిఁ దెగడి
నన యమ్ము వానిఁ గన్న నయమ్ము గలయింతి
ననయమ్ము దాల్చువాననన్నుఁ జెనకి
కడలేక తరిగొండ కడలేకడలఁ ద్రోయు
కడ లేకమైనమీఁగడల గెల్చి
కపురాలవన్నె చొక్కపురాల నగుమేని
కపురాలపోతు బింకంబు నణఁచి
తే. తనరుచులు లోకములు నిండఁ దనరుచుండు
లాటకరవాటలలనాలలాటఫలక
మలయజము లైన నీదునిర్మలయశంబు
లమితగుణసాంద్ర! నారసింహక్షితీంద్ర. 68

వ్యాఖ్య :- ఈ పద్యమున నరసరాజు కీర్తి వర్ణింపబడినది ఇందు కొన్ని వర్ణములు ఆవృత్తి యగుట వలన కాంతి యనుగుణము కలిగినది.

క. విలసితసమాసభరితో
జ్జ్వలబంధం బోజ మయ్యె సరి; యన్యగుణం
బులు మఱి వేఱొక్కటిపై
నలరింప సమాధి యయ్యె; నది యెట్లన్నన్! 69

వ్యాఖ్య :- దీర్ఘ సమాసములు గల బంధముతో ఓజస్సు అగును. ఒకదాని ధర్మములు వేరొక్క దానియందు ఆరోపించుట "సమాధి" అను గుణము అగును.

ఓజము:—

సీ. మందారబిసకుందకుందాదివిధిబృంద
బృందారకాస్త్రశోభితయశుండు
హేలావిజితహాలహాలాహలోత్తాల
తాలాంకభుజదండతాండవుండు
దీనావననిదానదానాంబుజదీన
దీనాథకరిణయుస్థితినిధాయి
భీమాసురవిరామారామాతిశయధామ
ధామాంబకనిభాసిదారికారి
తే. రాజమాత్రుండె వసుధాధిరాజమకుట
నికటవికటమహానీలనికరసుకర
మధుకరకరంభితాంఘ్రికమ్రద్వయుండు
నరసగుణహారి యోబయనరసశౌరి. 70

వ్యాఖ్య :- నరసరాజును వర్ణించుపద్యము ఇందు దీర్ఘసమాసములు ప్రయోగించుట వలన ఓజస్సు అనుగుణము కలిగినది.

సమాధి:—

సీ. అల బలీంద్రునిచేత నడుగు వెట్టఁగ నేర్చి
ధారాధరముచేత నీరు మోచి
కానీనుచేఁ గంచుకముఁ బూనఁగా నేర్చి
యొలమి దధీచిచే నెమ్ము బలిసి
క్షీరాంబురాశి ద్రచ్చినవెన్ననిడేరి
నైలింపగవిచన్నుఁబాలఁ బెరిఁగి
కల్పపాదపఫలోత్కరములఁ జవిగాంచి
వనజారి నెమ్మేన ననఁగి పెనఁగి

తే. ధరణిఁ బ్రోది వహించిన దానకన్య
సకలయాచకబాంధవు ల్సంతసిల్ల
నీకరగ్రహణావాప్తి నెరసె నార!
వైరిగజసింహ! ఘోబయనారసింహ. 71

వ్యాఖ్య :- ఇందు దానకన్యను వర్ణించెను, అడుగు పెట్టుట, నీరు మోయుట, కంచుకముఁ బూనుట, ఎమ్ముబలియుట, అనుధర్మములు, బలి, ఆకాశము, కానీన, దధీచి మునులకు సంబంధించినవి. ఈ లక్షణములు దాన కన్యయందు ఆరోపించుట వలన సమాధి గుణము కలిగినది.

శబ్దాలంకారములు:—

తే. ఇఁక నలంకారనికరంబు తేర్పరింతు
నవియుఁ గవితాలతాంగిక హారకటక
కంకణాదులక్రియ నలంకరణకరణ
పరిణతులచే నలంకారభావ మొందు 72

వ్యాఖ్య :- ఇక కావ్యకన్యకు ఆభరణముల వంటిదగు అలంకారములు వివరింతును.

క. ఇవియును శబ్దార్థంబుల
ద్వివిధములై క్రమముతోడ వెలయు నను ప్రా
సవిశేషంబుల నుపమా
దివిశేషమ్ములను గావ్యదీపితసరణిన్. 73

వ్యాఖ్య :- అలంకారములు, శబ్దార్థ భేదములచే రెండు విధములుగా నుండును. అనుప్రాసాదులు శబ్దాలంకారములు. ఉపమాదులు అర్థాలంకారములు.

తే. అం దనుప్రాస భేదంబులై నశబ్ద
భవదలంకారముల మున్ను ప్రస్తుతింతు;

నడర నెడ లేక రెండు రెండక్షరంబు
లెనయు నియమంబు ఛేకమౌ; నట్లటన్న. 74.

వ్యాఖ్య:- వ్యవధానము లేకుండగా రెండేసి హల్లులు ఆవృత్తి కలిగినచో ఛేకాను ప్రాసయగును

పంచచామరము

స్ఫురత్కృపాబలప్రశాంతభూతి ధైర్యభూధరా
ర్చిరంగ దానబుద్ధినైఖరి న్హారిన్హారి స్ఫుధా
హారు న్హారు న్గిరి న్గిరి న్మహానలు న్నలు ప్రసమా
గురు న్గురు న్జయింతు వౌ; దగు న్నృసింహభూవరా.75

వ్యాఖ్య :- ఇందు "అరిన్హారి, హారున్హారు" "గిరినిరి" అను పదములు వ్యవధానము లేకుండగా, రెండేసి హల్లులను ప్రయోగించుటవలన ఛేకాను ప్రాస ఆయినది.

తే. ఒక్క వర్ణంబు కడఁబాఁగ నుద్ధరింపఁ
బరఁగు జృంభణ వృత్త్యనుప్రాసమయ్యెఁ;
దలఁపఁ బునరుక్తి యయ్యుఁ దాత్పర్యభేద
మొనయు నియమంబు లాటమౌ; నెట్లన్నన్. 76

వ్యాఖ్య :- ఒకే వర్ణము అనేకమారులు ఆవృత్తి చేసినచో వృత్త్యను ప్రాసాలంకారమగును.

శబ్దములు పునరుక్తి అయినను తాత్పర్య భేదమున్నచో అది లాటానుప్రాసమగును.

వృత్త్యనుప్రాసము :—

చ. సమదవిపక్షశిక్షణ విచక్షణదక్షిణదోరనుక్షణ
ప్రథమదసిద్ధుర్నిరీక్ష సమరక్షపితక్షితిపక్షతక్షర

త్సమధికశోణితక్షరకృతక్షణరక్షితపక్షిలోక నిర్
గమలదళాక్షుఁ జేలు బలగౌరవసింహా! నృసింహా భూవరా.

వ్యాఖ్య :- ఇందు క్ష కారము అనేక పర్యాయములు ఆవృత్తి చేయబడినది. కావున నృత్యను ప్రాసాలంకారము అయినది.

లాటానుప్రాసము :—

చ. ఘనతనృసింహుఁ జూడఁగలకన్నులు కన్నులు; వాని కౌఁగిటం
జనువున నేపు చూడఁగల చన్నులు చన్నులు; వాను మోవికిం
జొసపిన పాటలాధరముజున్నులు జున్నులు;వానిమేనఁ జే
ర్చిన సరసాంగవల్లికలచెన్నులు చెన్నులువోతలోదరీ.78

వ్యాఖ్య :- ఇట "కన్నులు, కన్నులు, చన్నులు చన్నులు, జున్నులు జున్నులు, చెన్నులు చెన్నులు" అను శబ్దములు, అర్థములు సమానమయిన, తాత్పర్య భేదము కలిగి ఉండుటవలన లాటానుప్రాసము యినది. కన్నులు శ్రేష్ఠమయినవి, చన్నులు శ్రేష్ఠమయినవి, ఈ రీతి మిగిలిన పదములను ప్రయోగించబడినవి.

క. సమవర్ణ యుగాధికమై
యమరిన నియమంబు యమక మగుఁ గృతులం; దా
యమకం బనేకవిధ మగుఁ;
గ్రమమున నొక రెండు మూఁడుగతు లెఱిఁగింతున్; 79

వ్యాఖ్య :- సమానమైన వర్ణములుగల పదములను జంటను, ఆవృత్తి చేయుట యమకము. యిందు అనేక విధములున్నను, రెండు మూడు విధములు మాత్రము తెలుపబడును.

క. మేలిమి రెండవపాదము
నాల్గవపాదంబు నొక్కసలువునఁ దనరం

జాలిన యమకము కృతులం
దాలింపఁగఁ బాదయమక మగుఁ నెట్లన్నన్. 80

వ్యాఖ్య : రెండు నాలుగు పాదములయందు ఒకే విధముగా ప్రయోగించిన పాదయమకమనబడును.

పాదయమకము :-

క. ఔరా! యోబన్నృపాలకు
మారా! మను మదనసమరమాధుర్యుఁడవై
ధీరా! నృసింహా! కూడితి
మా రామను మదనసమరమాధుర్యుఁడవై 81

వ్యాఖ్య :- యిందు రెండు, నాలుగు పాదములు సమానముగా ప్రయోగించుటవలన పాదయమకమైనది.

క. ప్రస్తుత ముక్త పద
గ్రస్తం బన; నవియుఁ గృతులఁ బరఁగు బదాంతో
దస్తము పాదాద్యంతను
విస్తృతము, పదాంతసింహావిక్షణ మనఁగన్. 82

వ్యాఖ్య :- పాదాంతమందలి పదముతో తరువాతి పాదము ప్రారంభమగుట ముక్తపదగ్రస్తమనబడును. సింహావలోకన ముక్తపదగ్రస్తమని మరియొక విధముగాను విభజించెను.

పాదాంతపాదాదిముక్తపదగ్రస్తము:—

క. సుదతీనూతనమదనా!
మదనాగతురంగపూర్ణ మణిమయసదనా!
సదనామయగజరదనా
రదనాగేంద్రనిభకీర్తిరసనరసింహా. 83

వ్యాఖ్య :- ఇందు పదాంతమగు "మదనా" అను పదమే ద్వితీయ పాదాది యందును, ద్వితీయ పాదాంతమగు "సదనా" పదము, తృతీయ

పాదాది యందును, తృతీయ పాదాంతమగు "రదనా" పదము చతుర్థ పాదాది యందును ప్రయోగించుట వలన ముక్తపదగ్రస్తమయినది.

సింహావలోకనము క్తపదగ్రస్తము:—

క. మన లేటికి నూతనమా
తనమాయెడఁ బ్రేమ? దనకుఁ దక్కితి ననుమా!
నను మానక దయ దనరం
దనరంతులు మాని వరసధవు రమ్మనవే. 84

వ్యాఖ్య :- ఇందు వెనుకటి పద్యమువలె పాదాంత పదమును, పాదాదియందు ప్రయోగించుచు, పద్య ప్రారంభములోని "మనవే" అను పదమును, నాల్గువ పాదము చివర "రమ్మనవే" అని ప్రయోగించుట వలన సింహావలోకన ముక్తపదగ్రస్తమయినది.


పద్మబంధము:—

చ. కనుఁగొన రేకు లెన్మిదియుఁ గర్ణిక చుట్టిడి స్రగ్ధరాంఘ్రిల
న్మనువటి యేడువర్ణములను౯ గడ యేడుఁ బ్రవేశనిర్గతు
ల్గనుపడ నాల్గు దిగ్దళముల న్లిఖియించి విదిగ్దళంబులం
దెనయఁగ బాదమధ్యగము లేడును వ్రాయఁగ బద్మబంధమా.

వ్యాఖ్య :- మొదట కర్ణికను వ్రాయవలయును. పిదప ఏనిమిది దిక్కులవైపు ఏనిమిది రేకులు వ్రాయవలయును, అందు స్రగ్ధరావృత్త పాదములోని మొదటి ఏడు అక్షరములు చివరి యేడక్షరములు వ్రాయవలయును. ఆ యేడు అక్షరములు ప్రవేశ, నిర్గమన భేదములచే పదు నాలుగు అగుచుండును. నాల్గు మూలల యందును స్రగ్ధరా పాదమున నడుమ నున్న ఏడక్షరములు వ్రాయవలయును. కర్ణిక నుండి వ్రాత ప్రారంభించ వలయును.

స్రగ్ధర

రామాకశ్రీసమగ్రారణకృతభయముద్రాసనక్షారమారా
రామారక్షాసనద్రాప్త్రిభరణకటిమాత్రాసకుస్త్రీకుమారా
రామాకుస్త్రీకుసత్రాక్షకటతరవిచిత్రావివత్రాసమారా
రామాసత్రాపవిత్రాశ్రేయనరసరుచిగ్రామసశ్రీకమారా. 86




చక్రబంధము:—

క. పదిచుట్లు నాఱురేకులు
పదిలక్షరిచి సుకవి పేరు, కృతిపేరును లోఁ
బొదలంగ నేవంవిధగుణ
విదితం బగు చక్ర బంధవిధ మా; సెటనన్. 87

వ్యాఖ్య :- పదిచుట్లు, ఆరు రేకులు ఉండునట్లు చక్రమును గీయవలయును, పాదముల యందలి పదవ అక్షరము మధ్యకు రావలయును. శార్దూల విక్రీడితముతో నింపవలయును. పడమటి దిక్కు నుండి, తూర్పునకు మొదటి పాదము, వాయవ్యము నుండి ఆగ్నేయమునకు గల రెండు రేకులయందు, రెండవ పాదము. ఈశాన్యము నుండి నైఋతికి గల రెండు రేకుల యందు మూడవ పాదము, ఈ మూడు పాదముల యందు పదవ అక్షరము 'ఒకటే ఉండ వలయును, నైఋతి దిక్కున గల రేకు మొదలుకొని, రేకులకు నడుమ నున్న భాగములందు నాల్గవ పాదపు 2, 3, 5, 6, 8, 9, 11, 12, 14, 15, 17, 18, అక్షరములు అపసవ్య పద్ధతిని పూరించవలెను.

మూడవ పాదము చివరి అక్షరము, నాల్గవ పాదము మొదటి, తుది అక్షరములు అభిన్నములు. పద్యమున కవిపేరు, కృతిపతి పేరు ఇమిడి యుండవలయును.

శా. రత్నానాకరమూర్తి భాసురగభీరావిక్రమోపాస్పదా
దత్తారమ్యమతిస్థిరాభరణవిద్యాకృత్యశోభాన్వితా
వక్షస్సింధువకన్యకా నరసభవ్యా తిగ్మధీతంత్రదా
దాక్షిణ్యారతనాదవైభవవినోదా హేమనాగాశ్వదా. 88



వృత్తకందగర్భసీసము

మహితవిద్వజ్జనమండలీవినుతసా
హిత్యప్రియంభావుకాత్యుదార
వితతభీమాహవవిక్రమక్రమసము
ద్యద్వైరినిర్భేదనాభిరాము
వినుతవిశ్రాణనవిభ్రమాఢ్యహసితా
మానామరక్ష్మారుహా నృపేంద్ర

వినతభూపాలకవిస్ఫురన్మకుటర
త్నద్యోతితాంచత్పదా మహాత్మ
తే. 'నిరుపమదయాపయోనిధినిగతభరిత
చారుచరితనిర్మలతరసత్యరుచిర
తరణికులమణీవరసింహధరణిరమణ
ఘనతరగుణనిధీ' యని జనులు పొగడ 89

వ్యాఖ్య :- ఈ పద్యమందలి నాల్గు పాదముల ప్రథమ వర్ణము ను, పాదాంతమందలి మూడు వర్ణములను విడిచి చదివినచో మత్తేభ వృత్తము వచ్చును అదే విధముగ గీత పద్యమందలి నాల్గవ పాదమందలి 'గుణనిధి' అన్నంతవరకు కందపద్యము వచ్చుచున్నది. కావున గర్భ కవిత్వ మగుచున్నది.

ఓష్ఠ్యనిరోష్ఠ్యసంకరము:—

శా. భూనాథోత్తమ! జంభభంజనమహాభోగాభిరామశ్రియా!
దానోజ్జృంభితవారిపూరభరితోద్యద్వార్ధివీచివ్రజా!
మానాంగ యా! సుధాబ్ధినిర్మలగుణా! మాద్యన్మహాయూథస
శ్రీనూత్నప్రథమానభాగ్యవర! వైరివ్రాతభేదివ్రతా. 90

వ్యాఖ్య :- ప్రతి పదమునందు పవర్గీయాక్షరములు (ఓష్ఠ్యములు) ప్రక్కన అక్షరములు కలిసి యుండునట్లు కూర్చుట ఓష్ఠ్య, నిరోష్ఠ్య సంకరమనబడును.

క. నీహారశిఖరిశిఖర
వ్యూహామితతుహినకణమహామహిమ! మహా
మోహాపహావిమతివరా
రోహామణిహారిన రూఢవిహారా. 91

వ్యాఖ్య :- ఇందు ఓష్ఠ్య, నిరోష్ఠ్య వర్ణములతో సంకరము నమ కూర్పబడినది.

లయగ్రాహి

మిత్రకులభూషణ! యమిత్రకులభీషణ! వి
చిత్రమృదుభాషణ! చరిత్ర మణిహారా!
చైత్రవిశిఖాసన! చెలిత్రిపురశాసన! ప
విత్రగుణభాసన! నగోత్రిభృతిధీరా!
క్షాత్రశుభలక్షణ! సుపాత్ర జనరక్షణ! కు
శాత్రవవిశిక్షణ! యకృత్రిమవిహారా!
గోత్రసమసింధుర! కళత్రి తవసుంధర! ప
తత్రిరథబంధుర తనుత్రభుజసారా! 92

గద్యము. ఇది శ్రీహనుమత్ప్రసాదలబ్ధకవితాసారసారస్వతాలంకారలిరంకుశప్రతిభాబంధుర ప్రబంధషరసరచనాధురంధర ప్రబంధాంక వేంకటరాయభూషణ సుపుత్త్రి తిమ్మరాజపౌత్త్రి సకలభాషావిశేష నిరుపమావధాన శారదామూర్తిమూర్తి ప్రణీతం బైన కావ్యాలంకారసంగ్రహం బను మహాప్రబంధంబునందుఁ ద్రివిధదోష నిర్ణయంబును, గుణప్రకరణంబును, శబ్దాలంకారసంగ్రహంబు నన్నది చతుర్థాశ్వాసము.

—(0)—

శ్రీ ర స్తు

కావ్యాలంకారసంగ్రహము

నరసభూపాలీయము

....)o(....

పంచమాశ్వాసము

క. శ్రీసదనసౌందర్య! బు
ధానందనకీర్తివిజితహారిచందన! మే
ధానయనిధాన! దానే 1

తే. అవధరింపుము లక్ష్మలక్ష్యముల నెల్ల
ననఘ! భవదీయనామధేయాంకితముగ
బహువిధోక్తుల నొనరింతుఁ బద్యవితతి;
నింకఁ జతురార్థభవదలంకృతులు వరుస. 2

వ. ఉపమానన్వయోపమేయోపమాస్మరణరూపకపరిణామ సందేహ భ్రాంతిమదపహ్నవోల్లేఖోత్ప్రేక్షాతిశయోక్తి సహోక్తి వినోక్తి సమాసోక్తి వక్రోక్తి స్వభావోక్తి వ్యాజోక్తి మీలన సామాన్య తద్గుణాతద్గుణ విరోధాభాసవిశేషాధిక విభావనావిశేషోక్త్యసంగతి విచిత్రాన్యోన్య విషమ సమతుల్యయోగితా దీపకప్రతివస్తూపమాదృష్టాంత నిదర్శనా వ్యతిరేక శ్లేష పరికరాక్షేప వ్యాజస్తుత్యప్రస్తుత ప్రశంసా పర్యాయోక్తి ప్రతీపానుమాన కావ్యలింగార్థాంతరన్యాస యథాసంఖ్యార్థావృత్తి పరిసంఖ్యోత్తర వికల్ప సముచ్చయ సమాధి భావిక ప్రత్యనీక వ్యాఘాత పర్యాయ సూక్ష్మోదాత్త పరివృత్తి కారణమాలైకావళీ

మాలాదీపక సార రసవత్ప్రేయ ఊర్జస్వి సమాహితంబు లన నెబ్బది యలంకారంబులు. అందురూపక పరిణామ సందేహ భ్రాంతిమదుల్లేఖాపహ్నవోత్ప్రేక్షా స్మరణ తుల్యయోగితా దీపక ప్రతివస్తూపమా దృష్టాంత సహోక్తి వ్యతిరేక నిదర్శనా శ్లేషంబులు పదియాఱును బ్రతీయమానౌపమ్యంబులు; సమాసోక్తి పర్యాయోక్త్యాక్షేప వ్యాజస్తుత్యుపమేయోపమానన్వయాతిశయోక్తి పరికరా ప్రస్తుతప్రశంసానుక్తనిమిత్తవిశేషోక్తులు పదియును బ్రతీయమానవస్తుకంబులు; రసవత్ప్రేయ ఊర్జస్వి సమాహిత భావికంబులేనును బ్రతీయమానరసభావంబులగు; కడమ యుక్తనిమిత్తవిశేషోక్తిసహితంబు లగు నుపమాద్యలంకారంబులు నలువదియునస్ఫుట ప్రతీయ మానౌపమ్యరస భావంబులగు;

సంధు.

వ్యాఖ్య :- అలంకారములలో ప్రతీయమాన ఔపమ్యాలు 16, ప్రతీయమాన వస్తుకములు 10, ఉపమాదులు 40, రసవత్, ప్రేయస్, ఊర్జస్వితో, సమాహితాలు 4, మొత్తము 70 అలంకారములు.

సీ. అవని సాధర్మ్యంబు త్రివిధమౌ; భేదప్ర
ధాన మభేదప్రధాన మరయ
నుభయప్రధాన మై; యోగి దీపకము తుల్య
యోగితయుఁ బ్రతివస్తూపమయును
దృష్టాంతమును సహోక్తియు నిదర్శన ప్రతీ
పము వ్యతిరేకంబు ప్రబలు భిన్న
సామ్యము; రూపక సందేహ పరిణామ
ములు భ్రాంతిమదపహ్నుతులు నభిన్న

తే. సామ్యధర్మంబు లుల్లేఖసంగతముగ;
నుపమ యుపమేయోపమయు ననన్వ
యంబు స్మరణంబుఁ దలఁప భేదావిభేద
సహితసాధర్మ్యగుణవిశిష్టములు; మఱియు.

వ్యాఖ్య :- సాధర్మ్యములు మూడు విధములు, భేద ప్రధానము, అభేద ప్రధానము, భేదా భేద ప్రధానము అవి సాదృశ్యములు మూడు విధములు, దీపకము, తుల్యయోగిత, ప్రతివస్తూపమ దృష్టాంతము, సహోక్తి, నిదర్శనము, ప్రతీపము, వ్యతిరేకము, అను ఎనిమిదియు, భేద ప్రధానమగు సాదృశ్య అలంకారములు, రూపక, సందేహ, పరిణామ, భ్రాంతిమత్, అపహ్నవ, ఉల్లేఖాలంకారములు భేదప్రధానమగు సాదృశ్యముగల అలంకారములు ఉపమానోపమేయములకు భేద ప్రధానమగు సాదృశ్యముగోచరించును. అభేదప్రధానమున ఉపమానోపమేయములకు అభేదము ఉన్నట్లుగా గోచరించును. ఉపమ, ఉపమేయోపమ, అనన్వయము, స్మరణము, భేదా భేద ప్రధానమగు సాదృశ్యముగల అలంకారములు.

సీ. అతిశయోక్త్యుత్ప్రేక్ష లధ్యవసితమూల;
లౌగి విభావన విశేషోక్తివిషమ
ములు ససంగతిచిత్రము లతద్గుణాన్యోన్య
ములు భావికవిశేషములు విరోధ
జన్యము; ల్వ్యాఘాతసహితంబుగాఁగ స
ముచ్చయంబు వికల్పముఁ బరిసంఖ్య
ముల యథాసంఖ్య మర్థావృత్తి పర్యాయ
భవములు; పరివృత్తి ప్రత్యనీక

తే. తద్గుణసమాధులు వినోక్త్యుదాత్తసమము
లును స్వభావోక్తి లోకవర్తనభవములు;

గరిమ ననుమాన కావ్యలింగములు తర్క-
జంబు లర్థాంతరన్యాససంగతముగ. 5

వ్యాఖ్య :- అతిశయోక్తి, ఉత్ప్రేక్ష, అనునవి అధ్యవసాయ మూలకములు విభావన, విశేషోక్తి, విషమ, అసంగతము, చిత్ర, అతద్గుణ, అన్యోన్య, భావిక, విశేష, వ్యాఘాతములు విరోధ మూలకములు, సముచ్చయ, వికల్ప, పరిసంఖ్య, యథాసంఖ్య, అర్థాపత్త్యలంకారములు వాక్యన్యాయ మూలకములు, పరివృత్తి, ప్రత్యనీక, తద్గుణ, సమాధి, వినోక్తి, ఉదాత్త, సమ, స్వభావోక్తులు, లోక వ్యవహార మూలకములు. అనుమానము, కావ్యలింగము, అర్థాంతరన్యాసము తర్క న్యాయమూలకములు.

సీ. కారణమాలికై కావళీసార మా
లాదీపకంబు లుల్లసితశృంఖ
లావిచిత్రత్వమూలములు; వ్యాజోక్తి వ
క్రోక్తి మీలన మపహ్నుతిభవములు;
పరఁగు సమాసోక్తిపరికరంబులు విశే
షణజాతచాతుర్యసంభవములు;
కడమ శ్లేషాద్యలంకారము లుర్వోక్త్యాది
తన్యాయనిరపేక్షతాయుతంబు;

తే. లీయలంకారముల కెల్ల నిలఁ బ్రధాన
మైన యుపమయె ముందుగా ననువు కొల్పి
యొకటి కొకటికి భేదము ల్ప్రకటములుగ
సరవి నెఱిఁగింతు లక్ష్మలక్ష్యమ్ము లెలమి. 6

వ్యాఖ్య :- కారణమాల, ఏకావళీ, సార, మాలాదీపకాలంకారములు, శృంఖలావిచిత్ర తత్త్వమూలములు, వ్యాజోక్తి, వక్రోక్తి, మీలనము అపహ్నుతి మూలకము, సమాసోక్తి, పరికరము విశేషణ వైచిత్రి మూలకము శ్లేషాది అలంకారములు ఎట్టి న్యాయమును అపేక్షింపవు. ప్రధాన

మైన ఉపమాలంకారమును తేనియబరిచి, మిగిలిన అలంకారములు తెలుప బడును.

సీ. ఉత్ప్రేక్షవలె నసిద్ధోపమానకన
　　　న్వయముకైవడి నభిన్నంబు గాక
హీనోపమయుఁబోలె నిల నహృద్యము గాక
　　　యుపమాన మనఘమై యుండెనేని
శ్లేషంబువలెఁ బదశ్లిష్టమాత్రము గాక
　　　సార్థమై యల రూపకాదుల క్రియ
వ్యంగ్యంబు గాక సామ్యము వాచ్య మగునేని
　　　యౌపమ్యము ప్రతీప మట్లు తలఁపఁ
తే. క్రమవిపర్యాససహితంబు గాక యున్న
నలరు నుపమేయకోపమయట్లు సామ్య
ధర్మమిరుమాఱు వరుసలఁ దడవ కున్న
నుపమ యగు; దీని భేదంబు లుగ్గడింతు. 7

వ్యాఖ్య :- ఉత్ప్రేక్షయందు ఉపమానము ప్రసిద్ధముగా నుండదు. అనన్వయాలంకారమున ఉపమానోపమేయములు అభిన్నములు. హీనోపమయందు ఉపమానము హృదయముగా నుండదు. శ్లేషయందు శబ్ద సామ్యమేగాని, అర్థసామ్యముండదు. సందేహాదులయందు సామ్యము వ్యంగ్యముగాను, ప్రసిద్ధముగాను, ఉపమానోపమేయములు భిన్నముగాను హృద్యముగాను అర్థసామ్యముతోను ఉండును.

తే. ఒనరు నది పూర్ణయును లుప్తయును ననంగ;
నందు నుపమాన ముపమేయ మలరు సమత
సామ్యవాచకమును గూర్పఁ జాలుఁ బూర్ణ;
కొన్ని కడ మైన లుప్తయై కొమరు మిగులు. 8

వ్యాఖ్య :- ఈ ఉపమాలంకారము పూర్ణోపమా, లుప్తోపమా అని

రెండు విధములు. ఉపమానము, ఉపమేయము, సామాన్య ధర్మము, సామ్యవాచకము అను నాలగు అంశములలో ఏది లోపించినను లుప్తోపమ అగును. అన్నియు కలిగి ఉన్నది పూర్ణోపమ అగును.

తే. అందు నుభయాఖ్య యగుఁ బూర్ణ యార్థి శ్రౌతి
యనఁగ; రఘురామసన్నిభుఁ డనెడిచోట
నార్థి; కందర్పుడునుబోలె నలరుచుండు
నధిపుఁ డనుచోట శ్రౌతియై యతిశయిల్లు. 9

వ్యాఖ్య :- ఆర్థీ, శ్రౌతి అను భేదములచే పూర్ణోపమను రెండు విధములు. ఆతడు రఘురామ సన్నిభుఁడు అనుచో "సన్నిభ" "ఆర్థి" అయినది. అధిపుఁడు కందర్పుఁడును బోలె నలరుచుండు" అనుచోట "పోలెన్" పద ప్రయోగముచే శ్రౌతియు అగును.

క. ధరయం దార్థియుఁ ద్రివిధాం
తర మయ్యె సమాసవాక్యతద్ధితగతియై;
తిరముగ వాక్యసమాసా
చరణంబుల ద్వివిధ యగుచు శ్రౌతియుఁ దనరున్. 10

వ్యాఖ్య :- సమాసగతము, వాచ్యగతము, తద్ధితగతము అని ఆర్థి పూర్ణోపమ అను మూడు విధములు. వాక్యగతము. సమాసగతము అని శ్రౌతి రెండు విధములు.

క. అల తద్ధితములయందుం
దెలియ వతిప్రత్యయంబు తెలుఁగున లేమిం
గలిగిన కల్పప్రత్యయ
మలరుచు నయ్యార్థియంద యది గనుపట్టున్. 11

వ్యాఖ్య :- సంస్కృతమునందువలె "వతి" తద్ధితప్రత్యయము తెనుగు నందు లేమింజేసి, ఆంధ్రమున "కల్ప" ప్రత్యయ ప్రయోగమే "ఆర్థి" యందు ప్రయోగించబడును.

ఉ. కావునఁ బూర్ణ పంచవిధ; కన్గొనలుక్తయు సామ్య ధర్మవిా
ర్తావిధిఁ గూర్చ కున్నయెడ శ్రౌతియునార్థియునై యథో
క్తసం
భావనవాక్యయుక్తయు సమస్తయు వాక్యసమానతద్ధిత
శ్రీవిశదాత్మయై ధరణిఁ జెన్నగు సాయకసంఖ్య;
నెల్లన్నన్. 12

వ్యాఖ్య :- పైన చెప్పిన విధముగా పూర్ణోపమ ఐదు విధములు. లుప్తోపమ సాధారణ ధర్మము ప్రయోగించునపుడు శ్రౌతి, ఆర్థి, భేదము లచే రెండు విధములు. శ్రౌతి వాక్యగత సమానగత భేదములచే రెండు విధములు. ఆర్థి వాక్యగత, సమాన తద్ధితగల భేదములచే మూడు విధ ములు. ఈ విధంగా లుప్తోపమ ఐదు విధములు.

సమానగతపూర్ణార్థి:-

క. ఈవియుఁ జల్లఁదనంబును
గేవల సౌందర్యగుణము గిటికొనఁగఁ గళా
భావకుఁడైన నృసింహ
క్ష్మావల్లభుఁ డమరుఁ బూర్ణచంద్రోపముఁడై. 13

వ్యాఖ్య :- ఈ పద్యమునందు నృసింహుడు ఉపమేయము పూర్ణ చంద్రుడు ఉపమానము. "ఉపమ" అను పదము ఉపమావాచకము. కళా భావుకత్వము సాధారణ ధర్మము. నాలుగు ధర్మములు పాటించుటవలన పూర్ణోపమ. "ఉపమ" అను పదము ప్రయోగించుటవలన "ఆర్థి" యు అయినది. పూర్ణచంద్రోపముఁడై " అని సమాసము ప్రయోగించుట వలన సమాసగతము అయినది.

వాక్యగతపూర్ణార్థి :—

క. వెలయుఁ బవరాంధ్రుడు తలఁపుల
వలపును నిలుపంగఁ జాలు వరరూపమునం

జెలఁగుచు నృసింహుఁ డలరుల
విలుకానికి సాటి యయ్యె విశ్రుతలీలన్. 14

వ్యాఖ్య :- "నృసింహుండలరు విలుకానికి సాటియయ్యె" అను వాక్యమున ఉపమాన, ఉపమేయ, సాధారణ ధర్మ ఉపమావాచకములు కలవు. కావున పూర్ణోపమ అయినది "సాటి" అను పదము సమానుడు అను ధర్మిని తెలిపి, పిదప అర్థసిద్ధి అగునట్లు చేయుచున్నది. వ్యస్తముగా నుండుటవలన వాక్యగతమగుచున్నది. "సాటి" పదమువలన ఆర్థి అగుచున్నది.

తద్ధితగతపూర్ణార్థి :—

క. ఏయెడల నియ్యనియ్యం
గాయలు గాచిన నృసింహుకర మర్థులకుం
బాయని వేడ్కఁ ఫలించుచు
నాయతగతిఁ గల్పకల్పమై విలసిల్లున్. 15

వ్యాఖ్య :- దానమును చేయగా, చేయగా, కాయలు కాచిన నృసింహుని కరము ఫలించుచు కల్పకమయి విలసిల్లుచున్నది" అనునప్పుడు నృసింహుని కరము ఉపమేయము. కల్పకము ఉపమానము, "కల్ప" ప్రత్యయము ఉపమావాచకము "కల్పకల్పః" అనునది తద్ధితగత పూర్ణార్థి ఇందు శ్లేషతో గూడిన ఉపమయుగలదు.

వాక్యగతపూర్ణశ్రౌతి :—

క. దివియును భువియు భుజంగమ
భువనంబును నిండి విమలభూరిప్రభతో
దివిజేంద్రతటినియో యన
నవిరళగతిఁ బొల్చు నీదుయశము నృసింహా. 16

వ్యాఖ్య :- నరసరాజు కీర్తి ముల్లోకములు నిండి ఆకాశగంగను పోలుచు అవిరళగఁ బోల్చుచున్నది" అను ఉదాహరణమున "కీర్తి" ఉపమేయము. దివిజేంద్రతటి (ఆకాశగంగ) ఉపమానము. "దివియు....

వెండుట భూరిప్రభ కలిగియుండుట సాధారణ ధర్మము. "ఓ యన" ఉపమావాచకము. కావున పూర్ణోపమ.

సమాసగతపూర్ణ శ్రౌతి:—

క. కరముల శంఖము చక్రము
నిరవుగ నురమందుఁ జెంది యిందిర దనరన్
హరివలె వెలయుదు వౌరా!
నరసాహసయోబరాజనరసింహనృపా. 17

వ్యాఖ్య :- నరసరాజు కరమున శంఖచక్రములను, ఉరమున ఇందిరను ధరించినహరివలె నున్నాడు" అనునప్పుడు నరసింహుడు ఉపమేయము. హరి ఉపమానము. శంఖ చక్రధారణ, సాధారణ ధర్మము. "హరివలెనె" సమాసము కాన సమాసగతపూర్ణోపమ అయినది.

పంచవిధానుపాత్తధర్మలుప్తోపమలు :—

శా. నీదోఃఖడ్గమహీంద్రుఁడో యనఁదగు; నీ దివ్యతేజో భరం
బాదిత్యుండునుబోలెఁ బొల్చు;భవదీయాలాపము ల్వల్లకీ
నాదబ్రహ్మముసాటి; నీకరము మందారోపమానంబు; నీ
ప్రాదుర్భావము మాధవాభ్యుదయకల్పంబౌ నృసింహాధిపా.

వ్యాఖ్య :-

1. వాక్యగత-శ్రౌతి-అనుపాత్త ధర్మలుప్తము
"నీ దోఃఖడ్గమహీంద్రుడో" అనుచోట దోఃఖడ్గము ఉపమేయము, అహీంద్రుఁడుపమానము. "జో యనన్" ఉపమావాచకము. సాధారణ ధర్మము లుప్తము.

2. సమాసగత-శ్రౌతి- అనుపాత్త ధర్మలుప్తము
"నీ దివ్యతేజోభరంబాదిత్యుఁడును బోలె" ఇందు తేజస్సు ఉప

మేయము. "ఆదిత్యుండును బోలె" సమాసగత ఉపమానము. ఇందు ధర్మవాచకము లేదు.

3. వాక్యగత-ఆర్థీ-అనుపాత్త ధర్మలుప్తము.
"భవదీయాలాపము వల్లకీ నాదబ్రహ్మముసాటి" ఆలాపము ఉపమేయము. వల్లకీ నాద బ్రహ్మమూ ఉపమానము. "సాటి" ఉపమా వాచకము. సాధారణ ధర్మము లుప్తము. నాద బ్రహ్మము తోడ సాటి" అన్నచో వాక్యగతమగును.

4. సమాసగత-ఆర్థీ-అనుపాత్తధర్మలుప్తము
"నీ కరము మందారోపమానంబు". కరము ఉపమేయము; మందారము ఉపమానము, ఉపమా పదము ఉపమా వాచకము "మందారోపమానంబు" అనుచో సమాసగతము.

5. తద్ధితగత-ఆర్థీ-అనుపాత్తధర్మలుప్తము
"ప్రాదుర్భావము మాధవాభ్యుదయకల్పంబౌ" ప్రాదుర్భావము ఉపమేయము- మాధవాభ్యుదయము ఉపమానము- "కల్ప" "ప్రత్య" యము ఉపమావాచకము. ధర్మములు లుప్తము.

అనుపాత్తోపమానలుప్త:—

సీ. జలదంబుగతి నిచ్చి వెలవెల్లఁ బోఁటక
కలశాంబునిధిరీతిఁ గసరుకొనక
యీగిమ్రానువలె ఫలం బిడి జిగి దప్పక
సురభికై వడిఁ గొలు వరసి యీక
కమలారివలె నిచ్చి క్రమ్మఱఁ గైకోక
బలిమాడ్కిఁ నర్థిచే భంగపడక
చండాంశుసుతుపోలిఁకఁ గుండమార్పులు గాక
వాసవమణిభాతిఁ బ్రాసమంద
తే. కొసఁగ నేర్తువు యాచకవ్యూహమునకు
భూనుతానూనదానవిద్యానిరూఢిఁ;

బోసఁగ నీతోడ నెవ్వాని బోల్ప వచ్చు?
నరసగుణహార! యోబయనరసధీర. 19

వ్యాఖ్య : నరసభూపాలుడు ఉపమేయము. "ఒసగనేర్చుట" సాధారణ ధర్మము. "పోల్చవచ్చు" ఉపమావాచకము. పోల్చదగిన వారు లేరని చెప్పబడుటవలన నుపమానము లుప్తమయింది.

అనుపాత్తవాచకలుప్త :—

సీ. దర్పితాహితనృపోత్తములు నిన్నాదరింపఁ
గలరె ధీరోత్తమగండబిరుద!
విమతకీర్తిప్రతాపములు నీచే నమ
కట్టునే యుభయరగండబిరుద!
యరివధూతాటంకగరిమంబు నీచేతఁ
గలుగునే గండరగండ బిరుద!
పరిపంథిగంధసింధురపంక్తి నీప్రోల
నుండునే గండభేరుండబిరుద!
తే. యరుణపరిణతధామ! రామాభిరామ!
రామణీయకనిర్జితప్రసవబాణ!
బాణసాహిత్యపరిపాక! పాకవైరి
విభవసౌభాగ్య! యోబభూవిభునృసింహ. 20

తే. 'అరుణపరిణత ధామ రామాభిరామ'
యనెడిచో భానుకైవడి నలరు కాంతి
పంక్తిగలవాఁడు, రామునిపగిదిఁ బోల్చు
వాఁడు నను వాచకం బవివక్షితంబు. 21

వ్యాఖ్య :- నరసభూపాలుఁడు ఉపమేయములు అరుణ పరిణతధామ, రామాభిరామ, ఉపమానములు, పరిణతధామత్వము, రామాభిరామత్వము సాధారణ ధర్మములు. "ఇవ, వలె" ఉపమావాచకత్వములు లుప్తములు కాన వాచక లుప్తమైనది.

అనుపాత్తవాచకధర్మోపాదానలుప్త:—

సీ. ఇటు చేసి తేజీల నెనయు మిన్నులతేరి
జోదు పుట్టినకొండఁ జూచినాఁడ;
నిటు నేలజేజేల కెఱుకైన చెంగావి
సుదసంజఁ దగు కొండఁ జూచినాఁడ;
నిటు కోడెకాతు మైనిద్ర సొమ్ములమేఁత
సొంపు లీనెడుకొండఁ జూచినాఁడ;
నిటునల్ల దేవరయింట నంటిన తెల్ల
జోటి వాయని కొండఁ జూచినాఁడ;

తే. నిందు నందును నీతోడియీడువానిఁ
గడకతోఁ గానఁగానను గాన ననుచు
నిక్క మేబాస కైనను నిల్చువాఁడ
నరనుతాటోప! యోబయనరసభూప. 22

వ్యాఖ్య :- నరసభూపాలుఁడు ఉపమేయము, ఉదయాద్రి, పశ్చిమాద్రి, హిమాద్రులయందు నీసాటి వాడులేరనుట వలన ఉపమావాచకము లేదు ధర్మవాచకము లుప్తము.

అనుపాత్తవాచకధర్మోపమానలుప్త:—

మ. మహితప్రాభవమానధుర్య! మితవాఙ్మర్యాద! మీనాంకవి
గ్రహ! ముఖ్యాన్వయమూర్తి! శౌర్యరసమేఘత్యాగ!
మైత్రీరఘూ

ద్వహా! మేధాన్విత! మౌక్తికాభరణ! మంత్రప్రౌఢ! మస్తాగ్రన
క్షత్రహారిశ్రీచరణాబ్జ! వర్ధిలు గుణాధారా! నృసింహాధిపా. 23

తే. అలర 'మీనాంకవిగ్రహుం' డనెడిచోట
నిందు మీనాంకుమైవలె నింపు మీఱు
విగ్రహము గల్గువాఁడన వెలయు సామ్య
వాచకోపమానంబు లసూచితములు. 24

వ్యాఖ్య :- "మీనాంకవిగ్రహుడు" అనుచో "మీనాంకుని యొక్క విగ్రహము వంటి విగ్రహము కలవాడు" అని విగ్రహవాక్యము మొదటి విగ్రహవాక్యము ఉపమానవాచకము. "వంటి" ఉపమావాచకము- సాధారణ ధర్మము లుప్తము.

క. ద్వివిధం బగు సాధర్మ్యము
భువి నుపమానోపమేయముల కొక్కటియై
తవులుటయు, రెంటికి ద్వివిధం
బవుట యును; ద్వితీయగతియు నలరు ద్వివిధమై. 25

క. శ్రుతి నేకార్థము శబ్ద
ద్వితయంబున సంఘటించు వెలయును వస్తు
ప్రతివస్తుత; యగు బింబ
ప్రతిబింబత యర్థశబ్దపార్థక్యమునన్. 26

వ్యాఖ్య :- ఉపమాలంకారమున సాధారణ ధర్మములు ఉపమానోపమేయములకు ఒకటే యుండుట, రెండింటికి రెండు విధములుగా నుండుట జరుగుచుండును. ఈ రెండవ విధానము నందు సాధారణ ధర్మమా శబ్దద్వయమునకు నేకార్థమునే చెప్పినచో వస్తు, ప్రతివస్తు భావము, అర్థ, శబ్ద భేదములచే చెప్పినచో బింబ ప్రతిబింబ భావమనియు చెప్పవలయును.

వస్తుప్రతివస్తూపమ:—

క. అవనిఁ బరిష్కృత మయ్యెన్.
రవివంశం బోబశౌరినరసింహునిచే
దివిచరతరుభూషితమై
నవనవగతిఁ బొల్చు నందనవనం బనంగన్. 27

వ్యాఖ్య :- కల్ప వృక్షములచే నందన వనము "భూషిత"మయినట్లు గానే, సూర్యవంశము నరసరాజు చేత అలంకరింపబడినది. ఇందు రవి వంశము ఉపమేయము, నందన వనము ఉపమానము. "పరిష్కృతము, భూషితము" అను పదములు ఏకార్థమున సామాన్య ధర్మములుగా చెప్ప బడినవి కావున వస్తు ప్రతి వస్తూపమ అయినది.

బింబప్రతిబింబోపమ:—

క. గురుశౌర్యయుతము నాయత
కరవాలము నగు నృసింహునభుజ మలరున్
దరళఫణామణికిరణ
స్ఫురణము జిహ్వాలమైన భోగియుఁ బోలెన్. 28

వ్యాఖ్య :- శౌర్యము కలిగి, గొప్పకత్తిని ధరించిన నరసరాజు కరవాలము, పడగయందలి మణికాంతులతో, పొడవైన నాలుకలు గల సర్పమువలె ఉన్నదని భావము. ఇందు ఉపమేయము నరసరాజు కరము. ఉపమానము సర్పము, శౌర్యము కలిగి యుండుట, ఆయత కరవాలము ధరించుట ఉపమేయ ధర్మములు. "మణి కిరణ స్ఫురణము, జిహ్వాలము" ఉపమాన ధర్మములు. ఇందు ఉపమాన, ఉపమేయముల ధర్మములకు అభేదము చెప్పుట వలన బింబ ప్రతి బింబోపమ అయినది.

అనన్వయము:—

క. సరసం బగు నొక్కటికే
ధర నుపమానోపమేయధర్మము దిరమై

వరఁగిన ననన్వయం బగు;
నరయంగా దీనిలక్ష్య మాపాదింతున్. 29

వ్యాఖ్య :- ఒకే వస్తువును ఉపమానముగాను, ఉపమేయముగాను చెప్పినచో అనన్వయాలంకారమగును.

క. నీదయకు నీదు జో డగు
నీదయ; నీజయముసాటి నీజయ; మిలలో
నీదానమునకు నెన యగు
నీదానము; నీకు సాటి నీవె నృసింహా. 30

వ్యాఖ్య :- నీ దయ నీ దయ వంటిది, నీజయము, నీజయము వంటిది, నీదానము నీదానము వంటిది. నీకుసాటి నీవే అని భావము. ఇందు ఒకే వస్తువు ఉపమానముగాను, ఉపమేయముగాను వర్ణించుట వలన అనన్వయాలంకారము.

ఉపమేయోపమః —

క. నిపుణస్థితి నుపమేయం
బుపమానముఁ బోల మఱియు నుపమానం బా
యుపమేయముఁ బోలఁగుఁ దగు
నుపమేయోపమ యనంగ నొగి; నెట్లన్నన్. 31

క. శరణాగతభరణంబున
నరసింహునిసాటి వచ్చు నరసాహసుఁ డీ
నరసింహు, డితని కెన యా
నరసింహుఁడె కాక యితరవరులకు వశమే. 32

వ్యాఖ్య :- ఉపమేయము ఉపమానముగాను, ఉపమానము, ఉపమేయము,పోలునట్లుగాను చెప్పుట ఉపమేయోపమ అగును

శరణాగత రక్షణమున నరసరాజుకి నృసింహుడు సాటి, నృసింహునికి, నరసింహుడు సాటి అనుట వలన ఉపమేయోపమ అయినది.

స్మరణము:—

క. ధర నొకవస్తువుఁ గనుఁగొని
వరుసం దత్సదృశమైన వస్తువు దలఁచన్
స్మరణం బని పాటింతురు
రరయ నలంకారవేత్త; లది యెట్లన్నన్. 33

క. ఇల యంత్రమత్స్యమేయను
విలు పూనిన శ్రీనృసింహవిభుఁ గాంచి జనుల్
తలఁతురు ద్రుపదకన్యా
కలితకరగ్రహణనమిత కార్ముకుఁ బార్థున్. 34

వ్యాఖ్య :- ఒక వస్తువును చూచినచో మఱొక వస్తువు స్ఫురణకు వచ్చినచో స్మరణాలంకారము అగును.

మత్స్య యంత్రము వేయుటకై విల్లు ఎత్తిన నరసభూపాలుని చూచి, అర్జుననిగా తలంతురు అనుట వలన స్మరణాలంకారము అయినది.

రూపకము:—

మ. అల సందేహముమాడ్కిఁ గాక యుపమేయం బెన్న
నచ్ఛన్నమై, యలఘూత్ప్రేక్షయు నా నభిన్నమతిజంబై
యుండ కారోప మిం పలరం గాఁ బ్రకృతోపయోగిపరిణా
మారోపతుల్యంబుగా, కల యారోపిత మిందు రంజనము
సేయన్ రూపకం బై తగున్. 35

వ్యాఖ్య :- ఒక వస్తువునందు వేరొకవస్తువు యొక్క ధర్మమును ఆరోపించుట ఆరోపము. సందేహాలంకారమునందు ఉపమేయము తిరోహితము. ఉత్ప్రేక్షయందు అధ్యవసాయిగర్భము, పరిణామము నందు ఆరోపము ప్రకృతోపయోగితముగా నుండు. రూపకమున ఆరోపము రంజకత్వము కలుగును.

క. అరయు రసజ్ఞులమతమున
నరు దగు నీరూపకంబు సావయవంబున్
నిరవయవంబును బరుసం
బరంపరిత మనఁగఁ ద్రివిధభావము నొందున్. 36

వ్యాఖ్య :- ఈ రూపకము సావయవము, నిరవయవము, పరంపరితము అని మూడు విధములు

చ. అరయ సమస్తవస్తువిషయంబును నేకతలప్రవర్తియై
యరుదుగఁ బొల్చు సావయవ; మవ్వలఁ గేవలమాలికాఖ్య
మై,నిరవయవంబు; శ్లిష్టమును నేర్పున శ్లేషవిహీనమై పరం
పరితము;తత్ప్రభేదములఁ బాయక కేవలమాలికాఖ్యమై 37

క. కావున రూపక మష్టవి
ధావహ మగు; లక్షణంబు లల లక్ష్యంబుల్
వావిరి నొసర్తు పీసికి
భావజధనురసమరసవిభాసితఫణితిన్. 38

వ్యాఖ్య :- సావయవ రూపకము, సమస్తవస్తు రూపకము, ఏకతల వివర్తి రూపకమనియు, నిరవయవము కేవల రూపకము, మాలా రూపకమనియు, పరంపరితము, కేవల శ్లిష్ట పరంపరితము, కేవలా శ్లిష్ట పరంపరితము, శ్లిష్టమాలా పరంపరితము, అశ్లిష్టమాలా పరంపరితము అని మొత్తము ఎనిమిది విధములు.

క. అవయవియు నవయవంబులు
వివరింప సమస్తవిషయం బిలలోఁ;
నవయవియవయవగమ్యం
బవునది యేకతలవర్తి యగుఁ; నెట్లన్నన్. 39

వ్యాఖ్య :- అవయవియు, దాని అవయవములును సమగ్రముగా

రూపింపబడినచో సమస్త వస్తు సావయవ రూపకమగును. అవయవ నిరూపణచే అవయవియు గమ్యమానమగుచో ఏక దేశ వివర్తి రూపకమగును.

సమస్తవస్తువిషయసావయవరూపకము :—

మహాస్రగ్ధర

హిమశైలద్వీపదీప్తం; బిసమణిమహితం! బిందుశంఖాభిరామం;
బమరాంభోమత్స్యయుక్తం! బహిప లహరికం;బభ్రశైవాల జాలం, బమితాశాకుంభివక్రం; బజహాదుదుకణం; ఛాత్రసంధ్యాప్రవాళం, బమరుక్ శ్రీనారసింహోద్యతవిశదయశో హారిదుగ్ధాబ్ధి వేడ్కన్. 40

వ్యాఖ్య :- ఇందు నరసరాజు కీర్తి పాల సముద్రమని (అవయవి) దానికి అవసరములగు అవయవములు వర్ణింపబడినవి. కావున ఇది సమస్తవస్తువిషయమగు సావయవ రూపకము అగును.

ఏకదేశవివర్తిసావయవరూపకము :—

క. ధర నొఱ యను వల్మీకము
నరభసగతి వెడలి నీదుచేఁయులాసి మదో
ద్ధురచరదరిధరణీధురం
ధరజీవానిలముఁ గ్రోలు నరసింహనృపా. 41

వ్యాఖ్య :- ఇందు "ఒఱ" మొదలగు అవయవముల, రూపణము వలన, అవయవియగు ఖడ్గమునందు సర్పత్వ రూపణము గోచరించుచున్నది.

క. అవయవిమాత్రంబుననే
కవిమతి విశ్రాంతమైనఁ గన నిరవయవం;
బవని నిది కేవలంబును
ద్వివిధత మాలికయు నయ్యె; విను మెల్లన్నన్. 42

వ్యాఖ్య :- అవయవికి మాత్రమే రూపణం ముండిన నిరవయవము అనబడును. నిరవయవము కేవలం, మాలిక అని రెండు విధములుగా వుండును.

కేవలనిరవయవరూపకము :—

క. ఇల నీదుకీర్తిచంద్రిక
యలఘుతరస్ఫూర్తి నలినజాండకరండం,
బులు నిండి వెల్లివిరిసె
న్నలనహుషసమానశీల! నరసన్నృపాలా. 43

వ్యాఖ్య :- ఇందు నరసరాజు కీర్తి చంద్రిక ఒక్కటే వర్ణింపబడి నది. కీర్తియందు చంద్రిక ఆరోపింపబడుటవలన కేవల నిరవయవము.

మాలానిరవయవరూపకము :—

క. హరశిఖరిదరుల భాషా
తరుణీకుచగిరుల నమరతరులం జెలఁగుం
ఝురులై సరులై విరులై
పరనుతముగ నీదుకీర్తి నరసింహనృపా 44

వ్యాఖ్య :- నరసరాజు కీర్తి కైలాస గుహలయందు ప్రవాహరూప మున, సరస్వతియందు ముత్యాల సరములలై కల్ప వృక్షములయందు పుష్పములవలె ప్రకాశించుచున్నది. ఇందు అవయవియగు కీర్తిని, ఝురీ రూపముగాను, సరులుగాను, విరులుగాను, వర్ణించుటవలన మాలానిరవ యవ రూపకమయినది.

క. రూపక కారణమై తగు
రూపకము పరంపరితము రూపింపఁగ, నిం
దేపగు నాల్గు విభేదము
లాపాదించెద నుదంచితాయతఫణితిన్. 45

వ్యాఖ్య :- ఒక రూపకమునకు ఇంకొక రూపకము కారణమైనచో పరంపరిత రూపకము అది శ్లిష్టనిబంధనము అశ్లిష్ట నిబంధనము అని రెండు విధములు. రూపణము శ్లేషమూలకమైన శ్లిష్టనిబంధనము, అట్లు కానిచో అశ్లిష్టనిబంధనము, మఱల కేవల, మాలా భేదములచే రెండు విధములు - మొత్తము పరంపరిత రూపకాలంకారము నాలుగు విధములు,

శ్లిష్టకేవలపరంపరితరూపకము :—

క. నిరతంబు రాజహంసలఁ
బరువెత్తఁగఁ జేయు నౌర! పటుచటులభవ
త్క్రూరకరవాలకరాళ
స్ఫురితాంభోదము నృసింహ భూపాలమణీ. 46

వ్యాఖ్య : నరసరాజు చేతిలోని ఖడ్గమను మేఘము, రాజశ్రేష్ఠులను రాజహంసలను పరుగెత్తించుచున్నది. ఇందు రాజహంసలు శ్లిష్ట రూపకము. దీనివలన "కరవాల కరాళస్ఫురితాంభోదము" అనునది రూపకము. ఇది నిరవయవము. కావున నిరవయవ శ్లిష్టపరంపరితము.

శ్లిష్టమాలాపరంపరిత రూపకము :—

క. కువలయవికసనహిమకరుఁ,
డవిరళదానాంబుదిగ్గజాగ్రణి, పద్మో
త్సవసౌభాగ్యదివాకరుఁ
డవనిని నరసింహుఁ; డితని కన్యులు సరియే 47

వ్యాఖ్య :- ఇందు నరసింహుడు కువలయ వికసన హిమకరుడు, దానాంబు దిగ్గజాగ్రణి, పద్మోత్సవ సౌభాగ్య దివాకరుడు" అని మూడు విధములుగా వర్ణించబడినది. హిమకరుడు అను రూపకమునకు కువలయమను కువలయము అను శ్లిష్టరూపకము. నరసభూపాలుడు "దిగ్గజాగ్రణి" అను రూపకమునకు "దానాంబువులు అనుదానాంబువులు" అనునది శ్లిష్టరూపకము, "నరసభూపాలుడు దివాకరడు" అను రూపకమునకు

కారణము "పద్మోత్సవమను పద్మోత్సవము" ఈ విధముగా అనేక రూపకములు ప్రయోగించుటవలన శ్లిష్టమాలా పరంపరితము అయినది.

అశ్లిష్టకేవలపరంపరితరూపకము :—

క. శాతరతర విమతధ్వజి
నీతతికాంతార తతికి నీ చేతిమహా
హేతి దవజ్వలనోజ్జ్వల
హేతి సుమీ యోబళధారుణీశ్వరునరసా. 48

వ్యాఖ్య :- శత్రుసేన అను అరణ్యమునకు నీచేత ఖడ్గము దావాగ్ని శిఖవంటిది ఇందు ఖడ్గమగ్ని శిఖ రూపకమునకు "సేనాకాంతారము" కారణమయినది, ఇందు శ్లేషలేదు. కావున అశ్లిష్ట కేవల పరంపరిత రూపకము అయినది.

అశ్లిష్టమాలాపరంపరితరూపకము :—

మ. వనితానేత్రచకోరచంద్రిక: యశోవల్లీవసంతోదయం;
బనిదంపూర్వకథాసుధాబ్ధి; భుజగర్వాదిత్యపూర్వాచలం;
బనఘోద్యద్గుణరత్నరోహణము నీయాకార; మెవ్వారికిన్
వినుతింప న్వశమే? నృసింహ కరుణావిన్యాసధన్యాత్మకా. 49

వ్యాఖ్య :- నరసరాజు రూపము వనితల నేత్రములను చకోరములకు వెన్నెల, యశస్సను తీగకు వసంతఋతువు. చరిత్రమను అమృతమునకు సముద్రము, భుజదర్పమను సూర్యునికి తూర్పుకొండ. ఇందు ఆకారమను చంద్రిక రూపకమునకు "నేత్రచకోరము" అను రూపకము హేతువగుచున్నది. ఇట్లే మిగిలినవి ఊహ్యములు. ఈ విధముగా మాలా పరంపరితముగా రూపకములు ప్రయోగించుట వలన అశ్లిష్టమాలా పరంపరితరూపకము అయినది.

పరిణామము:—

క. ధరలో నుపమేయమునను
నరుదుగ నారోప్యమాణ మగు నుపమానం
బరయఁ బ్రకృతోపయోగా
కరముగఁ బరిణామ మయ్యెఁ; గను మెల్లప్పన్. 50

క. నైలింపసతులకౌఁగిట
దేలుటకై దివికి నేఁగు ద్విప్రారులకున్
నీలాలనిచ్చె నాయెను
నీలాలితహేతి యోబన్నృపనరసింహా. 51

వ్యాఖ్య:- ఉపమేయమునందు ఆరోపింపబడిన ఉపమానము ప్రకృతము ఉపయోగించినచో పరిణామాలంకారమగును.

దేవతా స్త్రీలను అనుభవించుటకు స్వర్గమునకు వెళ్ళుచున్న నీ శత్రురాజులకు నీ చేతి ఖడ్గము నిచ్చెన ఆగుచున్నది. ఇందు ఉపమేయమగు ఖడ్గము నిచ్చెనగా ఆరోపింపబడి ప్రకృతోపయోగియగుచున్నది కాన పరిణామాలంకారము.

సందేహము:—

తే. విషయి విషయంబుఁ గవిమతి విహితసామ్య
దీప్తసందేహ మొంద సందేహ; మదియు
గరిమ శుద్ధంబు, నిశ్చయగర్భితంబు
నిశ్చయాంతంబు నగు; దీని నిశ్చయింతు. 52

వ్యాఖ్య:- ఉపమానోపమేయములు కవి ప్రతిభచే సాదృశ్యమై సందేహింపబడినచో సందేహాలంకారమగును. శుద్ధము, నిశ్చయ గర్భము, నిశ్చయాంతము అని మూడు విధములు.

శుద్ధసందేహము:—

ఉ. ఇంద్రుఁడొ? యాయుపేంద్రుఁడొ? బలీంద్రుఁడొ? పార్వణ
చంద్రుఁడొ? హరిశ్చంద్రుఁడొ? రామచంద్రుఁడొ? రసాథ
రణాప్రవణాత్ముఁడైన నాగేంద్రుఁడొ? యానగేంద్రుఁడొ?
మృగేంద్రుఁడొ? యంచుఁ దలంతు రార్యులీ, సాంద్రభుజ
ప్రతాపవరణసాహసు నోబయనారసింహునిన్. 53

వ్యాఖ్య :- ఇందు నరసరాజుని చూచిన రసజ్ఞులు, అరదు ఇంద్రుడో, చంద్రుడో, నిశ్చయించు కొనలేకపోవుచున్నారు. కావున ఇది శుద్ధ సందేహము.

నిశ్చయగర్భసందేహము:—

మ. హరుఁడో యాఘనుఁడైన మాళిధృతతోయంబెద్ది? హైతే
యసం,హరుఁడో యీనృపుఁడైన నవ్విహగనాహం బెద్ది?
వాణీమనో,హరుఁడో యివ్విభుఁడైన పారసనివాసాధ్యా
సనం బెద్ది? యం,చు రసజ్ఞుల్ నుతింతు రాత్మ నరసక్ష్మోణీశు
వీక్షించుచున్. 54

వ్యాఖ్య :- ఈ నరసరాజు శివుడైనచో గంగానది యేది, విష్ణువైనచో గరుడ వాహనమేది అని మొదట, శివుడా, విష్ణువా, బ్రహ్మనా భావింపక పోయినప్పటికి పిదప నిశ్చయమైనది కావున నిశ్చయ గర్భసందేహము అయినది.

నిశ్చయాంతసందేహము:—

సీ. తలపోయ వల్లిమాల్లి కేగఁగల్గె
పలసాలసానూనపల్లవంబ?
భావింప మణిసాలభంజిక కెటు లబ్బె
లాలితాలాపలీలావిలాప?

మూహించు వినూత్నవిద్యుల్లేఖ కేలీల
నొదవు భ్రాంతి భాగ్యయోగగరిమ?
మరియుంగ మదనమంత్రాధిదేవతకు నే
గతిఁ గల్గె సంగసంగ్రహసంగ?

తే. యనుచు శబరులు సందియం బంది యంది
తెలియుదురు; త్రోవ సీతాటి కలికి తలఁకి
యహితవనితలు వనవాటి నడలుచునికి
నరసి తాటోప! యోబయనరసభూప. 55

వ్యాఖ్య :- నీ శత్రురాజుల భార్యలను శబరులు చూచి, లతలు గాను, సాలభంజికలుగాను, విద్యుల్లతలుగాను, మదన మంత్రాది దేవతలుగాను భావించిరి కాని, యానము, ఆలాపము, భూమి యందుండుట, దేహముతో నుండుట అను కారణము వలన "సీతే" అని నిశ్చయము పొందుట వలన నిశ్చయాంత సందేహమయినది.

భ్రాంతిమంతము:—

క. అల యుపమేయము ఛన్నత
నలరఁగ నారోప్యమాణ మగు నుపమానం
బిలఁ దెలుపఁబడఁగ భ్రాంతిమ
దలంకరణ మయ్యె? దీని నాపాదింతున్. 56

వ్యాఖ్య :- కవి కల్పిత సాదృశ్యము వలన ఉపమేయము దాగి యుండి, ఉపమానము యొక్క అనుభవము గోచరించినచో భ్రాంతిమదలంకారము అగును.

శా. చూడం జూడ నృసింహకీర్తిచయ మీక్షోణీనభోమధ్యమం
దేడం జూచినఁ దానయై నెగడఁగా నీక్షించిమిన్నేటనీ

రాడంబోయెసి చేసితాపసులు మే తా! గ్రమోల
సిద్ధించెఁగా
యాడంబోయిన తీర్థమంచు మదిలో హర్షింతుర గ్రాంత
మునీ.

వ్యాఖ్య :- నరసరాజు కీర్తిని చూచి ఆకాశగంగయని భ్రమించి సప్తర్షులు స్నానముచేయ పోవుచుండిరి. ఇందు కీర్తి ఉపమేయము, ఆకాశగంగ ఉపమానము. హర్షము ఉపమానానుభవము.

అపహ్నవము:—

క. ఉపమేయము గా దది యిది
యుపమానమె యనఁగ నెంతయు నపహ్నవమా!
నపు డవి ప్రాగారోపము
నపహ్నవారోపమును, ఛలాదియు నయ్యెన్. 58

వ్యాఖ్య :- ఉపమేయము కాదు ఉపమానమే అని చెప్పినచో అపహ్నవాలంకారము అగును ఇందు ప్రాగారోపము, అపహ్నుతారోపము. ఛలాది శబ్ద ప్రయోగము అని అపహ్నుతి మూడు విధములు. ఆరోపించి, అపహ్నవించుం ప్రాగారోపము, అపహ్నవించి అరోపించుట అపహ్నవారోపము అకృతి, ఛల, మిష, కైతవాది పదప్రయోగములు చేయుట అని మూడు విధములు.

త్రివిధాపహ్నవములు :—

మ. గురుచక్రప్రభ గాని శౌర్యసుషమాంకురంబుగా; దిందుభా
స్వరకీర్తిద్యుతిపంక్తి గాదు బిజాంచత్పాంచజన్యప్రభా
భర మౌఁగా; నటుగాన విశ్వభరణప్రారంభముం గోరియీ
నరసేంద్రాకృతి నుద్భవించెఁ గమలానాథుండు విశ్వంభరన్

వ్యాఖ్య :- శౌర్యసుషమాంకురమును చూచి, చక్రప్రభ అని ఆరోపించబడినది. ఇందు మొదట చక్రప్రభ ఆరోపింపబడి, పిదప శౌర్య

సుషమాంకురము అపహ్నవముచేయఁబడినది. కావున ఇది ప్రాగారోపము.

"ఇందు భాస్వర కీర్తిద్యుతి పంక్తిగాదు నిబిడాంచత్పాంచజన్య ప్రభ" అనుచో ముందుగా "కీర్తిద్యుతి గాదు, అని ముందుగా అపహ్నవము చెప్పి, పిదప "పాంచజన్యము" అని ఆరోపమును చెప్పెను. కావున ఇది అపహ్నవారోపము.

"నరసేంద్రాకృతి" అనుచోట "ఆకృతి" పదముచే నరసేంద్రుడు కాడని ప్రతిపాదించుటచే ఛలాది అయినది.

ఉల్లేఖము :—

క. అల్పరగ గ్రహీతృభేదం
బుల నొకటియే పెక్కు రూపముల నెడ నెడలం
దలపోయఁగ నుల్లేఖం
బలంకరణరాజ మయ్యె! ఇది యెట్లన్నన్. 60

వ్యాఖ్య : గ్రహీతృ భేదమునబట్టి ఒకే వస్తువు అనేక రూపములలో గ్రహించినచో నుల్లేఖాలంకారము అగును.

క. బాణుఁ డని బుధులు, మురజి
ద్బాణుం డని విమతభూమిపాలురు, సుమనో
బాణుఁ డని సతులు తలఁతురు
రేణాంకసమాను నోబళేంద్రుదు నృసింహునన్. 61

వ్యాఖ్య : నరసరాజును, బాణకలిగా; శివునిగాఁ (మురజిద్బాణుడు) మన్మథునిగా, చంద్రునిగా భావించినట్లు వర్ణించుట వలన నుల్లేఖాలంకారం అయినది.

ఉత్ప్రేక్ష :—

క. ఉపమేయమునకుఁ గలిగిన
యుపమానగుణక్రియాదియోగముచే నా

యుపమానమె యని తలఁచిన
నది యపు డుత్ప్రేక్ష యయ్యెఁ; నదియును ధరణిన్. 62

వ్యాఖ్య :- ఉపమానము యొక్క గుణ, క్రియాది సంబంధముచే ఉపమేయము ఉపమానముగా ఊహింపబడినచో అది ఉత్ప్రేక్ష అనబడును.

క. క్రమమున వాచ్యయును, ప్రతీ
యమానయును నగుచు ద్వివిధ యగుఁ; వాచక శ
బ్దము గలుగ వాచ్య యనఁదగు
నమరఁగ లేనియెడల గమ్య యనఁదగు వరుసన్. 63

సీ. అల రెండు నీరెంటియందు జాతి గుణక్రి
యాద్రవ్యముల వాచ్య యబ్ధిసంఖ్యఁ;
యవి నాల్గు వరుస భావాభావములఁ జెంద
నిల వసుసంఖ్యఁ; యాయెనిమిదియును
నిరువది నాలుగా హేతు, ఫల, స్వరూ
పముల వేర్వేఱఁ ద్రిభంగిఁ జెంద;
నందు నెన్మిది, యెన్మిదగు హేతువు, ఫలంబు
నలరు వాచ్యఁ; గుణ, క్రియానిమిత్త

వ్యాఖ్య:- ఉత్ప్రేక్ష వాచ్యము, గమ్యము అని ద్వివిధము. మానము ధ్రువము, ప్రాయము, అనన్, శకించు, కాఁబోలు, ఊహించు, భావించు, అనుమానించు మొదలగు వితర్క పదములతో ప్రయోగించినచో వాచ్యోత్ప్రేక్ష అనియు, అట్టి పదములు లేనిది గమ్యోత్ప్రేక్ష అనియు రెండు విధములు.

తే. ములఁ బదాఱు బదాఱు నౌఁ; నలస్వరూప
గతనిమిత్తంబులకు వాచ్య, గమ్యగతులు

గానఁ బదియాఱు నగు వాచ్యగస్వరూప!
మరయు గమ్యస్వరూప మష్టాఖ్య మయ్యె 64

వ్యాఖ్య :- ఈ వాచ్య, గమ్య భేదములు జాతి, గుణ క్రియా భేదములచే నాలుగు విధములు. ఈ నాలుగు విధములు భావము, అభావము. భేదముచే రెండేసి భేదములు. ఈ ఏనిమిది విధములు హేతు, ఫల, వస్తు భేదములచే ఇరువది నాలుగు భేదములగును. పై ఎనిమిది విధములు తిరిగి గుణ నిమిత్త, క్రియానిమిత్త భేదములచే పదాఱు విధములగును.

స్వరూపోత్ప్రేక్షలు ఎనిమిదియు వాచ్య, గమ్య, భేదములచే రెండు విధములు అగును. నిమిత్తము వాచ్యమయినప్పుడు గుణ, క్రియానిమిత్త, భేదములచే పదాఱు విధములగును. నిమిత్తము గమ్యమయినప్పుడు ఎనిమిది విధములే ఉండును. ఇటుల వాచ్యోత్ప్రేక్ష ఏబదియాఱు విధము లగును.

క. అల హేతు, ఫలనిమిత్తం
బులకుఁ గమ్యత్వమైన భువి హేతుఫలం
బులు లేకరుచిర మగు నని
యలవడ గమ్యత్వ మిందు నగదిత మయ్యెన్. 65

వ్యాఖ్య :- హేతూత్ప్రేక్షయందు ఫలము నిమిత్తము. ఫలోత్ప్రేక్ష యందు హేతువు నిమిత్తము. ఆ రెండింటియందును ఫల, హేతువులు ఉపాత్తము కాని యెడల "అరుచిరముగా" నుండును. కావున ఫల, హేతురూపనిమిత్తోపాదానము ఆవశ్యకము.

క. కావున నేఁబదియాఱగు
నా వాచ్యోత్ప్రేక్ష; గమ్య యటువలెనే భే
దావహ మగుచు నిమిత్త
ద్వైవిధ్యము నందు గమ్యతాస్థితి లేమిన్. 66

క. హేతు, స్వరూప ఫలములు
నాతతగతి నెన్మి దెన్మి దయి యవియు నిమి

త్ప్రేక్షావ్యాప్తిఁ బదాఱుగ
నేతఱి గమ్యయును నల్వదెనిమిది యయ్యెన్. 67

వ్యాఖ్య :- వాచ్యోత్ప్రేక్ష పదియాఱు విధములు. గమ్యోత్ప్రేక్ష నలుబదెనిమిది భేదములు మాత్రము గలవు. జాతి, గుణ, క్రియా, ద్రవ్య భేదములచే వాచ్యోత్ప్రేక్ష నాలుగు విధములు, అవి తిరిగి భావా, భావములచే ఎనిమిది విధములు. తిరిగి హేతు, ఫల, స్వరూప భేదములచే ఇరువది నాలుగు భేదములు. అవి గుణ, క్రియా నిమిత్త భేదములచే నలువదెనిమిది భేదములు, వాచ్య,గమ్యోత్ప్రేక్షలు, మొత్తము తొంబదియాఱు భేదములు.

వ. ఇందు నేఁబదియాఱుభేదంబులంబొల్చు వాచ్యోత్ప్రేక్షకుం గొన్ని నామధేయంబు లెఱింగించెద. ఉపాత్తగుణనిమిత్తజాతిభావస్వరూపోత్ప్రేక్షయు, నుపాత్త క్రియానిమిత్తజాతిభావస్వరూపోత్ప్రేక్షయు, నుపాత్త గుణనిమిత్తజాత్యభావస్వరూపోత్ప్రేక్షయు; నుపాత్త క్రియానిమిత్త జాత్యభావస్వరూపోత్ప్రేక్షయు, అనుపాత్తనిమిత్తజాతిభావస్వరూపోత్ప్రేక్షయు: ననుపాత్తనిమిత్తజాత్య భావస్వరూపోత్ప్రేక్షయు, నుపాత్తగుణనిమిత్తజాతి భావహేతూత్ప్రేక్షయు, నుపాత్తగుణనిమిత్తజాత్యభావహేతూత్ప్రేక్షయు, నుపాత్తగుణనిమిత్త జాతి భావఫలోత్ప్రేక్షయు,నుపాత్త గుణనిమిత్త జాత్యభావఫలోత్ప్రేక్షయు, నుపాత్తక్రియానిమిత్త జాతిభావహేతూత్ప్రేక్షయు నుపాత్తక్రియానిమిత్త జాత్యభావహేతూత్ప్రేక్షయు, నుపాత్త క్రియానిమిత్త జాతిభావఫలోత్ప్రేక్షయు, నుపాత్తక్రియానిమిత్త జాత్యభావఫలోత్ప్రేక్షయు ననఁ జతుర్దశభేదంబులఁ బొల్చు జాత్యుత్ప్రేక్ష. ఇట్లు గుణోత్ప్రేక్షయుఁ, గ్రియోత్ప్రేక్షయు, ద్రవ్యో

త్ప్రేక్షయుఁ బరస్పరచతుర్దశ భేదంబులం బొంద వాచ్యోత్ప్రేక్ష యేఁబదియాఱగు; జాతి యనఁగ సముదాయంబును క్రియ యనఁగ కృత్యంబును, గుణం బనఁగ రూపాదియు, ద్రవ్యం బనఁగ నొకవస్తువు నగు; నేతదధికాధ్యవసాయ మూలంబు లగు నేఁబదియాఱు భేదంబులకును దాహరణంబు లొనరించినఁ జాల యగు నను భయంబున దిఙ్మాత్రంబుగ లక్ష్యంబులు నిరూపించెద; నెట్లనిన. 68

ఉపాత్త గుణ నిమిత్తజాతిభావస్వరూపోత్ప్రేక్ష:—

క. భవదీయ బాహుపీఠిం
దవిలిన భూదేవి యుచితధనలాభమహో
త్సవకృతకుంకుమరుచి నై
భవ మన నీశౌర్యశోభ వరఁగు నృసింహా! 69

వ్యాఖ్య :— నరపరాజు బాహుపీఠమున నిలచిన భూదేవి, తనకు తగిన భర్త లభించుటచే చేయుచున్న ఉత్సవములోని కుంకుమ కాంతి శోభయో అనునట్లు నీ శౌర్యశోభ ప్రకాశించుచున్నది అని భావము.

ఇందు శౌర్యశోభా ఉపమేయము. కుంకుమ కాంతి ఉపమానము. "రుచి" పదము జాతివాచకము. భావరూపము, "అనన్" ఉత్ప్రేక్షావాచకము. కావున ఇందు జాతిభావ స్వరూపము, ఉపాత్త గుణనిమిత్తము అయినది.

ఉపాత్తక్రియానిమిత్త జాతిభావస్వరూపోత్ప్రేక్ష:—

క. నిరుపమరణదీక్షావ్రత
విరచిత మగు విజయలక్ష్మి వేణియుఁ బోలెం
బరఁగుఁ గరాళభవత్కర
కరవాలమతల్లి యోబఘన నరసింహా! 70

వ్యాఖ్య :- నరసరాజు చేతిలోని కత్తి విజయలక్ష్మి, యుద్ధమను వ్రతమును పూని, జడను ధరించెనో అనునట్లున్నది.

ఇందు ఉపమేయము ఖడ్గము, ఉపమానము వేణి. ఇది జాతి వాచకము, భావరూపము. దీక్షావ్రతము క్రియారూపము నిమిత్తము. కావున ఉపాత్త క్రియానిమిత్తజాతి భావ స్వరూపోత్ప్రేక్ష అయినది.

అనుపాత్తనిమిత్త జాతి భావస్వరూపోత్ప్రేక్ష:—

క. నీచరణకమలనఖరుచి
వీచికలు నతారివీరవిభవము మనుడం
బ్రోచు నమృతాచీనసుధా
వీచికలనఁ బొల్చు, నౌబళిభునరసింహా. 71

వ్యాఖ్య :- నరసరాజు కాలిగోళ్ళకాంతి తరంగములు శత్రువీరులను రక్షించు అమృత తరంగములవలె ఉన్నవి.

నఖరుచివీచికలు, ఉపమేయము. సుధావీచికలు ఉపమానము. ఇది జాతి వాచకము, భావరూపము. ఇందు నిమిత్తము చెప్పబడలేదు కావున అనుపాత్త నిమిత్తజాతి భావ స్వరూపోత్ప్రేక్ష అయినది.

అనుపాత్తనిమిత్తజాత్యభావస్వరూపోత్ప్రేక్ష:—

క. ఇల ననముద్రమువలె నీ
బలధూళి యొనర్చి సమదకరిమదధివధూ
విలసితబాష్పోదకముల
జలనిధికేతకము ఘటించు జగతి నృసింహా! 72

వ్యాఖ్య :- నరసరాజు సైన్య ధూళి భూమి మీద సముద్రము లేనిదానిగాచేసి, తిరిగి శత్రురాజుల బాష్పోదకముచే అనేక సముద్రములను సమకూర్చుచున్నది.

"ఇల" ఉపమేయము, అసముద్రము ఉపమానము అసముద్రము అభావరూపము, గుణక్రియారూపము, గుణక్రియారూప నిమిత్తము చెప్ప

బడలేదు. కావున అనుపాత్త నిమిత్త జాత్యభావ స్వరూపోత్ప్రేక్ష అయినది.

జాతిహేతూత్ప్రేక్ష:-

క. పొందిన నృసింహానృపకనం
క్రందనునత్కీర్తిచేతఁ గడఁగి త్రిలోకీ
మందస్మితంబుచేఁ బలె
జెందొవచెలియంకరుచిపిశేవ మడంగెన్. 73

వ్యాఖ్య :- నృసింహుని కీర్తి త్రిలోక మందస్మితమువలె చంద్రుని కళంకమును పోగొట్టెను.

ఇందు హేతూత్ప్రేక్ష కలదు. హేతువుకాని దానిని హేతువుగా భావించుట హేతూత్ప్రేక్ష. నరసరాజు కీర్తి వలన చంద్రుని కళంకము పోగొట్టబడినప్పటికి హేతువు కాని "త్రిలోకీ మందస్మితమును" హేతువుగా భావించుట వలన హేతూత్ప్రేక్ష అయినది ఇందు "స్మితము" జాతి వాచకము, కావున జాతిహేతూత్ప్రేక్ష అయినది.

జాత్యభావహేతూత్ప్రేక్ష:—

క. రేల రవిలేమి నిరులాఁ
త్రైలోక్యం బటియుఁ బోలె ధాత సృజించెన్
లాలితనిరుపమతేజో
నాళీకవనాప్తుఁడైన నరసింహేంద్రున్. 74

వ్యాఖ్య :- రాత్రులందు సూర్యుడు లేకపోవుట వలన ముల్లోకములు అంధకారమగునని బ్రహ్మ సూర్యతేజస్సమానుడగు నరసరాజుని సృజించెను. ఇందు నరసరాజు జన్మించుటకు హేతువుగాని రాత్రులందు సూర్యుడు లేకపోవుటకు హేతువుగా భావించుట వలన హేతూత్ప్రేక్ష అయినది.

రవి జాతివాచకము. "రవి లేదు" అనుట వలన జాత్యభావము. జాత్యభావమును హేతువుగా చెప్పుటవలన జాత్యభావ హేతూత్ప్రేక్ష అయినది.

జాతిఫలోత్ప్రేక్ష:—

క. ప్రమదమునఁ జెలఁగు జయరమ
కమలకు రంగస్థలంబు గావలసి సుమీ!
క్రమమున నరసింహేంద్రుని
సమధికభుజమధ్య మతివిశాలం బయ్యెన్. 75

వ్యాఖ్య :- జయలక్ష్మికి రంగస్థలము కావలసి కాబోలు, నరసరాజు భుజ మధ్యమున విశాలముగా ఉండెను.

ఇందు భుజ మధ్యమున విశాలముగా ఉండుట ఫలము. ఈ ఫలము కాని దానిని ఫలముగా ఉత్ప్రేక్షించబడినది. రంగస్థలము జాతివాచకము. ఈ రంగస్థలమే ఫలముగా ఉత్ప్రేక్షించుట వలన జాతిభావ ఫలోత్ప్రేక్ష అయినది.

జాత్యభావఫలోత్ప్రేక్ష:—

క. తగవరులు జగతి మగువలఁ
దెగటార్పరు గాన నీదు దృష్టారాతుల్
మగఁటిమి డిగవలసి సుమీ
గత భీరువు లగుట యోబధరణీపునరవ‑! 76

వ్యాఖ్య :- ఉత్తమవీరులు స్త్రీలను సంహరింపరు. కావున నీ శత్రువులు తమ మొగతనము విడుపుకొనుటకై భీరువులగుచున్నారు. ఇందు భీరువులగుటకు ఫలము మొగతనము విడుపుకొనుట హేతువుగా ఉత్ప్రేక్షించబడినది. ఇందు "మగఁటిమి డిగవలసి" జాత్యభావము. ఇదియే ఇచట ఫలము, కావున జాత్యభావ ఫలోత్ప్రేక్ష అయినది.

క్రియాస్వరూపోత్ప్రేక్ష:—

చ. అనఘ! నృసింహ! నీఘనజయానకజాతభయానకాధిక, ధ్వ
నులు గుహాగృహాగ్రముల వ్రాలఁ బ్రతిధ్వనిమేదురంబులై
తవరె దిగంతశైలములు తమ్ము నెదుర్కొనువైరికోటికిన్
నిను శరణంబు వేఁడుమని నేర్పిన బుద్ధులు నేర్పకై వడిన్.

వ్యాఖ్య :- ఓ నృసింహా! నీ దుందుభుల ధ్వనులు గృహాలయందు ప్రతి ధ్వనించి, అచట దాక్కొనుటకు వచ్చుచున్న శత్రువులను నిన్నే శరణు వేడమని బోధించుచున్నట్లుగా ఉన్నది. "ఇందు దిగంత శైలము" ఉపమేయము. "బుద్ధులు నేర్పకైవడిన్" క్రియా స్వరూప ఉత్ప్రేక్ష. నిమిత్తము ధ్వని కావున క్రియాస్వరూప ఉత్ప్రేక్ష అయినది.

క్రియాభావస్వరూపోత్ప్రేక్ష:—

చ. భవదరిభూమిపాలకులపాలిక చెంచెత కాత్మదుర్దశల్
వివరముగా వచింప వనవీధి దయామతిఁ బల్కనీనిచు
ట్లవిరళమందమారుతచలాచలచారుపలాశహస్తముల్
తవిలి విదుర్చు; శౌర్యగుణధామ! నృసింహనృపాలశేఖరా!

వ్యాఖ్య :- నీ శత్రు కాంతలు అరణ్యములో చెంచెతలకు తన దుర్దశను వినిపించుచుండగా "పలకనీయనట్లుగా" (ఓదార్చుటకె) అను నట్లుగా చిగురాకులు విదిలించుచుండెను.

వనవీధి ఉపమేయము "పల్కనీయనట్లు" క్రియా అభావరూప ఉత్ప్రేక్ష, కావున క్రియాభావస్వరూపోత్ప్రేక్ష అయినది.

క్రియాహేతూత్ప్రేక్ష:—

చ. మొగముముడించెఁగచ్ఛపము; మోమరవాంచె భుజంగపుంగ
డగము చలింపఁగా వెలిచె;నాదివరాహము మోరత్రోపునం

దెగువఁ బయోధిఁ జొచ్చె; సుమతీమకరాంక! నృసింహభూప! నీ
జగదభివంద్యభూభరణశక్తికృతాభిభవంబుచే బలెన్. 79

వ్యాఖ్య :- నీ భూభరణ శక్తి వలన కలిగిన పరాభవముచే ఆది కూర్మము మొగము ముడుచు కొనెను. శేషుడు మొగము వంచెను. పర్వతములు కదల లేకపోయెను. వరాహము సముద్రములో మునిగెను.

ఇందు కూర్మాదులు ముఖమును వంచుకొనుటకు హేతువుకాని పరాభవ క్రియ హేతువుగా చూపబడినది.

క్రియాభావహేతూత్ప్రేక్ష:—

చ. సరస నృసింహ! నీయశముఁ జంద్రునిఁ ద్రాసునఁ దాత తూఁచినన్
సరభసవృత్తి నెత్తుడిగి సామ్యనిరూఢి వహింపలేమినో
యరయ గురుత్వహేతువని నాంకనిరంతుశిలోహటంకసం
కరమును జెందెఁ జంద్రుఁడు, జగంబు మృగం బని చూచుచుండఁగన్. 80

వ్యాఖ్య :- నీ కీర్తిని చంద్రుని తులలో తూచగా, చంద్రుడు తన బరువు పెంచుకొనుటకై లోహపు గుండెను ధరించెను. అదియే మృగమని అందరు భావించుచున్నారు.

ఇందు "సామ్య నిరూఢి వహింప లేమిచో" అనునది క్రియాభావము. దీనిని హేతువుగా ఉత్ప్రేక్షించుటవలన క్రియాభావ హేతూత్ప్రేక్ష అయినది.

క్రియాఫలోత్ప్రేక్ష :—

చ. సరనుతశౌర్యవైభవసనాథ! నృసింహధరాధినాథ! నీ
వరజయభేరిభాంకృతిరవంబు దివిం బరిపూర్ణమయ్యె; నా

సురగణికావరంపరకుఁజోద్యముగా ననురూపనాయక
స్థిరపరిరంభసంభ్రమవిశేషము దెల్పఁగ నేఁగుకై వడిన్. 8[illegible]

వ్యాఖ్య :- నీ జయభేరి ధ్వని, దేవతా స్త్రీలకు అనురూపనాయక విశేషములు తెల్పుటకై వెళ్ళుచున్నదో అనునట్లు ఉన్నది.

ఇందు "అనురూపనాయక స్థిర పరిరంభ సంభ్రమ విశేషముఁగ దెల్పఁగ నేగుకై వడిన్" అను క్రియాఫలమునే ఉత్ప్రేక్షగా ఊహించుట వలన క్రియాఫలోత్ప్రేక్ష అయినది.

క్రియాభావఫలోత్ప్రేక్ష :—

ఉ. కందువుఁగొండపై, నివము గ్రమ్మెడిమాత్రికనిర్ఝరీతటీ
చందనవాటిలోఁ, గనకసైకతసాంద్రగుహాగృహావళిం
జెంది ఫణీంద్రకన్యలు సృసింపవు నమందయశోమరందని
ష్యందముఁ గ్రోలుచుందురు విషాగ్ని సహింపఁగ లేమికింబలెన్

వ్యాఖ్య :- మలయ పర్వతమునందలి నాగకన్యలు, చందన వనములోని విషాగ్నులను భరించలేక కాబోలు నీ కీర్తి మకరందమును గ్రోలుచుందురు. ఇందు "యశోమరంద" పానమునకు హేతువు కాని "విషాగ్ని సహింపలేమి" కారణముగా ఊహించబడినది. "సహింపలేమి" క్రియా, భావముకాన క్రియాభావఫలోత్ప్రేక్ష అయినది.

గుణస్వరూపోత్ప్రేక్ష :—

క. నరసింహ భాగ్యసూచక
సురుచిరదృక్కోణశోణశోభ చెలంగెన్
శరణాగతభరణాయుతి
కరుడుగ సాకార మగు దయారస మనఁగన్. 83

వ్యాఖ్య :- నరసరాజు దృక్కాంతి రూపము వహించిన దయారసమో అనునట్లు ప్రకాశించుచున్నది. ఇందు దృక్కోణ శోభ ఉపమేయము, సాకారమగు దయారసము గుణము ఉపమానముగా ఉత్ప్రేక్షింపబడినది. కావున గుణ స్వరూపోత్ప్రేక్ష అయినది.

గుణాభావస్వరూపోత్ప్రేక్ష:—

క. బల, శశి, హర, భామలకును
బోలుపుగ మితిలేనిమాడ్కి మొలబంటై లో
మ్ముల బంటై, మెడబంటై
తలమునుకలు నయ్యె నరసధరణిపుకీర్తుల్. 84

వ్యాఖ్య :- నరసరాజు కీర్తి బలరామ, శశి, హర, సరస్వతుల కళంకములను కప్పుచున్నది. ఇందు కీర్తులు ఉపమేయము. అవి "మితి లేనివి" అని గుణాభావరూపముగా ఉత్ప్రేక్షించుట వలన గుణాభావస్వరూపోత్ప్రేక్ష అయినది.

గుణహేతూత్ప్రేక్ష :—

మ. అరయన్ శ్రీనరసింహుకీర్తిచయ ముద్యన్ముఖ్యవర్ణోదయా
కరసామ్యంబున ధాతపైఁ గినిసియే కాఁబోలుఁ దత్సైంధవో
త్కరసౌభాగ్యముఁ దన్మహానవరుచిం గారించి భాషావర
స్థిరరూపం బయి తా సృజించె నరులన్ శ్రీకంఠసంకాశులన్

వ్యాఖ్య :- నరసరాజు కీర్తి తనతో సామ్యము పొందిన బ్రహ్మయందు కోపగించి కాబోలు శివుని వంటి తెల్లని మనుష్యులను రూపొందించెను. ఇందు "కినియుట" అను గుణము హేతువుగా ఉత్ప్రేక్షించుట వలన గుణహేతూత్ప్రేక్ష అయినది.

గుణభావహేతూత్ప్రేక్ష :—

క. హరిగరిమఁ దెగడి, సత్పథ
పరిచయలంఘన మొనర్చి భ్రమియించుఁ జుమీ
నరసింహభూమిపాలుని
యురుదగు సత్కీర్తి యవినయంబునఁ బోలెన్. 85

వ్యాఖ్య :- నరసరాజు కీర్తి అవినయముచేకాబోలు, విష్ణువును

లేగడి నస్వధము నతిక్రమించి.... తిరుగుచున్నది. యిందు అవినయము గుణాభావము. దీనిని హేతువుగా నుత్ప్రేక్షించుట వలన గుణాభావహేతూత్ప్రేక్ష అయినది.

గుణఫలోత్ప్రేక్ష :—

క. వడి నీ కీర్తులఁ బోలెడి
కడిమిం దనకందు తెలుపు గావలసినుమీ
కడకడలిమొదల గ్రుంకును
వెడవిల్తునిమామ యోబవిభునరసింహా. 87

వ్యాఖ్య :- చంద్రుడు నీ కీర్తితో పోలవలెనని కాబోలు పడమట సముద్రమున స్నానము చేయుచుండెను. ఇందు "తెలుపుగావలసినుమీ" అనునది గుణము" "క్రుంకుట" ఫలముగా నుత్ప్రేక్షించుటవలన గుణఫలోత్ప్రేక్ష అయినది.

గుణాభావఫలోత్ప్రేక్ష :—

చ. తెగువరియై చెలంగు భవదీయకృపాణము వైరికోటియం
దగణిత దానకేలికత మయ్యును జీవన మీదటన్న లో
భగుణము లేమికి బలే విపక్షనృపాలుర కెల్ల జీవనం
బొసఁగు దృణవృత్తినిచ్చు నిజయోన్నత శ్రీనరసింహభూవరా!

వ్యాఖ్య :- నీ ఖడ్గమునకు లోభగుణము కలదను అప్రతిష్ఠను పోగొట్టుకొనటకై శత్రురాజులకు తృణవృత్తిలో జీవము యిచ్చుచున్నది ఇందు తృణవృత్తితో జీవము నిచ్చుటకు ఫలము కాని "లోభగుణ" అభావము ఫలముగా వర్ణించుట వలన గుణాభావఫలోత్ప్రేక్ష అయినది

ద్రవ్యస్వరూపోత్ప్రేక్ష:—

సీ. నటలెకా నొక కొంత చాలదు పౌరుషం
బాయుధ ప్రౌఢిమింతైన లేదు

జనన మెంచినఁ బ్రవోషంబునా లోట; మా
టికిఁ బుట్టినట్టి చోటికిని జేటు
నెత్తిఁ జిన్నవాని కెన్నకవాని తఁబల్కి
ద్వేషిఁ గన్నవా నోరు తెఱచుకొనుట
పాటింప నోరి బొబ్బాట మేవడిగాని
ఘోరరాజిలో బుసకొట్టుచుంట
తే. కొదవ దనరించుఁ బ్రగల్భ సునీతుఁడైన
యుల్ల వరసింహాఁడునుబోలె సమసమర
స్థమరఘోరప్రకాశుఁడై వెలుఁగు దాన!
సరసగుణహార! రాబయసఁ సధీర! 89

వ్యాఖ్య :- నరసింహావతారములోని లోపములను పోగొట్టుకొనుటలో అను నట్లు ఈ నరసింహాఁడు ఉదయించెను అనుటవలన నరసింహాఁడు ద్రవ్యము. నిమిత్తము సావగుణము. ద్రవ్యస్వరూపములను ఉత్ప్రేక్షించుట వలన ద్రవ్యస్వరూపోత్ప్రేక్ష యయినది.

ద్రవ్యాభావస్వరూపోత్ప్రేక్ష:-

సీ. పొగడొందు చదలేటిపాఁ దామరలు గోసి
శిరసుల నౌ ఆపురాఁ జేరవ్రవారు
చలి దేలు కల్పకాసవసేవ లుకొఁ జ
తోరకంబుల దాని నూన్చువారు
వేల్పుఁగన్నియల వపెర జెరిపించు
బిట్టుఁజేతల దాని బెట్టువారు
నమరు నేజాజల్లు లను వాని జేసితా
పసులకూర్చము లాప్పఁ బజచువారు

తే. నగుచు భవదసివిదళితయవననృపతు
లహరహము రాయిడీ యొనర్ప నమరపురము
వాసవుఁడు లేనికైవడి వఱలుచుండు
నరసురాటోప! యోబయనరసభూప! 90

వ్యాఖ్య :- నీచే సంహరింపబడిన తురుష్కవీరులు స్వర్గమునకు పోయి చిందరవందర చేయగా స్వర్గము ఇంద్రుడు లేనిది ఆయినట్లుగా ఉన్నది. ఇందు "స్వర్గ అవానవత్వము" అనునది ద్రవ్యాభావము. "రాయిడి" నిమిత్తము ద్రవ్యాభావ స్వరూపమును ఉత్ప్రేక్షించుట వలన ద్రవ్యాభావ స్వరూపోత్ప్రేక్ష అయినది

ద్రవ్యహేతూత్ప్రేక్ష:—

క. నరసింహా యోబభూవరు
నరసింహా! భవద్భుజాగ్రపటదసిచే భూ
పరిచితరాహువుచే బలె
నరితేజోభానుబింబ ముగ్రహ్యాత మయ్యెన్. 91

వ్యాఖ్య :- ఓ నరసింహా! నీ చేతి యందలి కత్తి భూమికి దిగిన రాహువువలె శత్రురాజుల తేజోరూపమగు సూర్యుని మ్రింగివేయుచున్నది. ఇందు రాహువును హేతువుగా ఉత్ప్రేక్షించబడినది. తేజోపహరణము నిమిత్తము, రాహువు ద్రవ్య వాచకము. ద్రవ్యమును హేతువుగా ఉత్ప్రేక్షించుటవలన ద్రవ్యహేతూత్ప్రేక్ష అయినది.

ద్రవ్యాభావహేతూత్ప్రేక్ష:—

చ. స్థిరబల! యోబభూవరునృసింహ! భవన్నవకీర్తిభూనభోఽం
తరముల నిండఁ దద్రుచివితానముతోన విలీనమౌ సుధా
శరనిధి లేమిచే బలెఁ బ్రశాంతనిరంతరతాపకాశతూం
తరసుఖవాస మందె మురదానవభంజనుఁడెల్లకాలమున్. 92

వ్యాఖ్య :- నరసరాజు కీర్తి భూనభోంతరములు వ్యాప్తి చెందుట వలన సుధాసముద్రము కప్పివేయబడుటవలన, విష్ణువు, నీ హృదయమున నివసించుచుండెను. ఇందు "సుధాశయనిధికేమి" ద్రవ్యాభావము, దీనిని హేతువుగా ఉత్ప్రేక్షించుట వలన ద్రవ్యాభావహేతూత్ప్రేక్ష అయినది.

ద్రవ్యఫలోత్ప్రేక్ష:—

ఉ. రాజపురందరుండ వయి రంజిలు నీ కుచితంబు గాఁగ నీ
రాజితకీర్తి యభ్రగజరాజయి యున్కికిఁ గాదె తారకా
రాజకరాంబుశీకరపరంపరలుం దెలిమబ్బుజల్లులుం
దేజముతో ధరించె సుదతీమకరాంక! నృసింహభూవరా! 93

వ్యాఖ్య :- నరసరాజా రాజేంద్రుడగుటవలన అతని కీర్తి ఐరావతము కాదలచి, చుక్కలను, తెలిమబ్బులను, నీటిజల్లును ధరించుచున్నది. ఇందు అభ్రగజరాజము ద్రవ్యము నీటి తుంపరులు, మబ్బులు ఫలములు. ఇందు ద్రవ్యమునకు ఫలము కాని దానిని ఫలముగా ఉత్ప్రేక్షించుటవలన ద్రవ్యఫలోత్ప్రేక్ష అయినది.

ద్రవ్యాభావఫలోత్ప్రేక్ష:—

చ. తనరు ననంఖ్యవాజిగజదారుణమై తగు నీదు మ్రోల నేఁ
డెనిమిదిసైంధవేభముల నిడుగఁ దాల్చుట యెట్లటంచు నా
కినుక నభంబు లేకునికిఁ బలె శ్రీనరసింహునైత్రవా
హిని యనిలోన నింగి కెగయుంచు సముదంచితరేణుపుంజముల్.

వ్యాఖ్య :- నరసరాజు సైన్యముచే పైకెగొట్టబడుచున్న ధూళి, సూర్యాశ్వములు, అష్టదిగ్గజములు కలిగిన ఆకాశము నాకు సమానము కాదని, ఆకాశము లేకుండగా చేయుటకు కాబోలు ధూళి నింగికెగయుచున్నది. ఇందు "నభంబు లేకుండుట" ద్రవ్యాభావము దుమ్మునెగజిమ్ముట ఫలము ఇందు ద్రవ్యాభావమును ఫలముగా ఉత్ప్రేక్షించుట వలన ద్రవ్యాభావఫలోత్ప్రేక్ష అయినది.

క. ధర వాచ్యోత్ప్రేక్ష కుదా
హరణము లివి కొన్ని; కడమ యన్యకృతులయం
దరయఁగఁ దగు; గమ్యోత్ప్రే
క్ష రచింపఁగ లేదు నేర్పు చాలమి నిందున్. 95

వ్యాఖ్య :- వాచ్యోత్ప్రేక్షకు మిగిలిన ఉదాహరణములు కావ్యము లందు చూడవలెను. గమ్యోత్ప్రేక్షకు ఉదాహరణము తెలుపలేదు.

అతిశయోక్తి:-

క. ఉపమేయము నింత దడవక
యుపమానము నుడువ నతిశయోక్తి; కవిమహా
నిపుణోక్తిమూలమై
నపరిమితప్రౌఢి నదియు నైదువిధములై. 96

వ్యాఖ్య :- ఉపమేయమును చెప్పక ఉపమానము మాత్రమే చెప్పినచో అతిశయోక్తి అగును ఇది ఐదు విధములు.

తే. వరఁగ సంబంధమం దసంబంధ మనఁగ
మఱి యసంబంధమందు సంబంధ మనఁగ
భేదమందు నభేద, మభేదభేద
భావమును, కార్య హేతువిపర్యయ మన. 97

వ్యాఖ్య :- సంబంధమున్నను లేనట్లు చెప్పుట, సంబంధము లేకున్నను ఉన్నట్లు చెప్పుట, భేదమున్నను లేనట్లు చెప్పుట భేదములేకున్నను ఉన్నట్లు చెప్పుట, కార్య కారణ భావములను విపర్యయముగా చెప్పుట అనునవి అతిశయోక్తి యందలి భేదములు.

సంబంధాసంబంధాతిశయోక్తి:—

మ. అలఘుప్రౌఢిమ నీవదాన్యవిభవం బాలించి యాలించి ని
చ్చలు దానస్ఫురణంబడంగె సురభూజశ్రేణికిం; గ్లైనా

బలిభిద్వారణగండకాషకలన ప్రత్యగ్రలగ్నాధికో
జ్జ్వలదానంబొకవేళ గల్గు, నరసక్ష్మాపాలచూడామణీ! 98

వ్యాఖ్య :- ఓ నరసక్ష్మాపాలచూడామణీ! నీదాన వైభవమును విని, విని కల్పవృక్షములు దానగుణమును విడిచిపెట్టినవి. ఒకవేళ కొద్దిగా ఉన్నను, ఐరావతము తన గండ స్థలమును రాచుకొనుటచే అందుకొన్న (దానము)మదము కలుగుచున్నది. ఇందు కల్పవృక్షములకు దానగుణము ఉన్నను లేనట్లు వర్ణించుట వలన సంబంధాసంబంధాతిశయోక్తి అయినది.

అసంబంధసంబంధాతిశయోక్తి:-

ఉ. చందనశైలసానువులఁ జాలఁ జెలంగు భుజంగబాలికా
బృందము శ్రీ నృసింహవిభుఁ బేర్కొని పాడఁ దదీయగాన ని
ష్యందము లాను వేడ్కఁ బెరయంగఁ గురంగతురంగ మేఁగమిన్
మందగతిప్రసంగములు మానవు దక్షిణగంధవాహముల్ 99

వ్యాఖ్య :- మలయ పర్వతముపై నాగకన్యలు నరసభూపాలుని గూర్చి గానము చేయుచుండగా, ఆ గానము వినుటకై దక్షణమారుత వాహనమైన కురంగము మెల్లగా నడచుచున్నది. ఇందు కురంగమునకు గానము వినవలెననెడి కోరిక లేకున్నను ఉన్నట్లుగా వర్ణించుటవలన అసంబంధ సంబంధాతిశయోక్తి అయినది.

భేదాభేదాతిశయోక్తి:—

క. అగు నొకటి కర్ణభూషణ
మగు నొక్కటి కర్ణవైరి, హరిచందనపుం
జిగురును, నీచేఁ జిగురుం
బొగడొందుట కిదియె భేదము నృసింహనృపా! 100

వ్యాఖ్య :- హరిచందన పల్లవములు కర్ణభూషణములు (చెవికి అలంకారములు) హస్త పల్లవములు కర్ణవైరి (కర్ణునకు శత్రువు) ఇందు

"కర్ణ" శబ్దమునకు భేదమున్నను శ్లేషమూలమున భేదము లేనట్లుగా వర్ణించుట వలన భేదా భేదాతిశయోక్తి అయినది.

అభేదభేదాతిశయోక్తి:—

సీ. అమృతమూర్తికి కళంకావాప్తి యెట్లని
మిహికాంశునిఁ గళంకరహితుఁ జేయ
లోకబాంధవున కుగ్రాకార మెట్లని
భానుఁ బూర్ణశీతభానుఁ జేయ
మృత్యుంజయుని కేల మెడచుట్టు విస మని
గరళకంఠుని సితకరుఁ జేయఁ
దలపోయ నరుడైన దాత కేమాలిన్య
మనుచితం బని ఘను సములఁ జేయ

తే. మహితభవదీయసత్కీర్తిమధురవిధుర
వక్ర మగు బ్రహ్మసృష్టి నతిక్రమించి
కమలజాండకరండంబు గడచి వెడలె
వైరిగజసింహ! యోబయనారసింహ! 101

వ్యాఖ్య :- అభేదమున్నను భేదము చెప్పిన యెడల, అభేదభేదాతిశయోక్తి అగును. నరసింహుని కీర్తి బ్రహ్మసృష్టి కన్న భిన్నము కాకున్నను భిన్నమయినట్లు వర్ణింపబడినది.

కార్యకారణవిపర్యయరూపాతిశయోక్తి:—

సీ. వెస నీప్రతాపాగ్ని దెసలఁ బర్వక మున్నె
పొగయు శాత్రవరాజపురవరంబు
లల పురంబులధూమ మగ్గలింపక మున్నె
ప్రబలు వైరికళత్రబాష్పవితతు

లల జలంబులు ధాత్రి నవఘళింపక మున్నె
క్రేళ్ళుబ్బు, వారి యకీర్తిపంక
మాపంకసంకరం బంకురింపక మున్నె
పొడము నసత్కీర్తిపుండరీక

తే. మవుర! కవిబుధశుకపికనివహానిరిత
ఫలితసురుచిరసురతరుపటిమఘటన
కలితకరతలకుసుమితకరజనికర
గరిమ మను పోచిరాజోబఘునన్నృసింహ. 102

వ్యాఖ్య :- కారణముకన్న కార్యము ముందు జరిగినట్లు వర్ణించి నచో కార్యకారణ విపర్యయ రూపాతిశయోక్తి. ఇందు అగ్ని కారణము, ధూమము కార్యము. అగ్ని వ్యాపించకుండగనే ధూమము వ్యాపించినట్లు వర్ణించబడినది. ఈ రీతి మిగిలినవి ఊహ్యములు.

సహోక్తి:—

క. నిపుణత ముఖ్యాన్వితమా
నుపమేయంబును సహార్థయోగాన్వితమా
నుపమానంబును బెరసిన,
బ్రపంచితం బగు సహోక్తి రహిఁ; నెట్లన్నన్. 103

వ్యాఖ్య :- ఉపమేయమునకు ముఖ్యాన్వయమును, ఉపమానము నకు సహార్థసంబంధముతోను అన్వయము కలిగిన యెడల సహోక్తి అగును.

సీ. నానారిభూనాథసేనాతతులతోన
కటకముల్ దూఱు నీపటహరవము
భీతారిజాతాసువాతావళులతోన
దివి కేఁగు నీచమూభవరజంబు

ధీరాతిధీరాతిఘోరాంగములతోన
 వడఁకు నీకరతలోజ్జ్వలకృపాణ
మస్త్రాదిశస్త్రవిస్తారములతోన
 నతిఁ జెందుఁ దావకోన్నతశరాన
తే. మహితనృపరాజ్యలక్ష్మియున్ గాక్షితోన
 వేడ్కఁ నిన్ఁ జెందు సంగ్రామవిజయలక్ష్మి
 యనఘతరపోచిరాజవంశాబ్ధిచంద్ర!
 నరనుతాటోప! యోబయనరసభూప! 104

వ్యాఖ్య :- ఇందు "పటహరవము" కారణము. సేనాపతులతో కటకము దూసాట కార్యము. పటహరవాదులు క్రియలతో ముఖ్యాన్వయము, సేనాపతులు శబ్దము సహార్థ సంబంధముతో అర్థాన్వయము పొందుచున్నది. ఇట్లే మిగిలిన ఊహ్యములు.

వినోక్తి :—

క. సంబంధిఁ బాసి యితరొక
 సంబంధికిఁ జారుతయు, నచారుతయుం బ్రా
 ప్తంబుగఁ బ్రజ్ఞాధికులను
 తంబున నది యగు వినోక్తి ధర; నె ట్లన్నన్. 105

వ్యాఖ్య :- సంబంధమున్న దానిని విడిచిపెట్టుటవలన వేఱొక దానికి సుందరముగాని, అసుందరముగాని యుండునట్లు వర్ణించినచో వినోక్తి అగును.

చారుతావినోక్తి :—

ఉ. క్రూరత లేని చూపు; నెలకొన్న వికారము లేని రూ; పహం
 కారము లేని యేపు; కలకాలము వేనటలేని ప్రాపు; సం

ప్రేరితయంత్రమీనతను భేదముసక్ సరిలేని తూపు; ని
ద్ధారుణి నీకెపొల్చు గుణధామ! నృసింహనృపాలశేఖరా

వ్యాఖ్య :- ఇందు క్రూరత్వాదులు లేని నృసింహుని రూపమును వర్ణించుట వలన, అతని సుందరత్వము వ్యక్తమగుచున్నది. కావున వినోక్త్యలంకారమగుచున్నది.

అచారుతావినోక్తి :—

క. కవి లేని రాజుకీర్తియు
రవిలేని నభంబు, రూపరసభావములం
జవిలేని భామపొందును
రవలేని విభూషణంబు రహి నరసింహా! 107

వ్యాఖ్య :- ఇందు కవిలేని రాజు కీర్తి మొదలగు అసుందరము లను వర్ణించుట వలన వినోక్తి అగుచున్నది.

సమాసోక్తి :—

క. ప్రకృతము విశేషణంబులు
సకలంబును సామ్యధర్మ సహితములై య
ప్రకృతముఁ దలఁపింపఁగ నది
యా కృతి సమాసోక్తి యయ్యె; నది యెట్లన్నన్. 108

వ్యాఖ్య :- ప్రకృతము వర్ణితమగు వస్తువు యొక్క విశేషణముల సామ్యము వలన అప్రకృతార్థము తలపునకు వచ్చినచో అది సమాసోక్తి అగును.

క. కలకంఠరుతులఁ బిలుచును
ఫలములు చవి చూపుఁ దమముఁ బదములఁ బెనఁగుక్
బలమతి పఱచు భవద్రిపు
లలనాకృతిఁ గాంచ వింధ్యలతలు నృసింహా! 109

వ్యాఖ్య :- ఓ నరసింహా! నీ శత్రుకాంతలు అరణ్యముల పరిగిడు నప్పుడూ, అచటి లతలు "కలకంఠరుతులతో ఫలములతో తను ఆతిథ్యము స్వీకరింపుడని పిలుచుచున్నవి. ఇందు లతలయందు చేతనత్వము ఆరోపింపబడి పుణ్యస్త్రీల ఆతిథ్యము స్ఫురించుచున్నది, కావున సమాసోక్తి అగుచున్నది.

వక్రోక్తి :—

క. వేరొక వివక్షఁ బలికిన
చారూక్తికి శ్లేష కాకుసంబంధముచే
వేఱొక యోజన దెచ్చిన
సారయ వక్రోక్తి యయ్యె నది; యెట్లన్నన్. 110

వ్యాఖ్య : ఒక అభిప్రాయముతో పలికిన వాక్యము శ్లేషచే కానీ కాకు స్వరముచేగాని వేఱొక అభిప్రాయము కలిగినచో వక్రోక్తి అగును.

ఉ. ఇంతి! భవన్మనోఽబ్జగతుఁ డెవ్వఁ? డినుం; డినుఁడైనఁ
బద్మినీ, కాంతుఁడో? రాజశేఖరుఁడు గా నితఁ డాతఁడు
గాఁడు; రుద్రుఁడో?, కాంత! లలాటలోచనుఁడు కాఁడు;
నృసింహుఁడు; మాధవుండో? ని, న్నింతట మెచ్చితిం
జెలి! విశేషుఁడు మాధవుఁడా శుభాకృతిన్. 111

వ్యాఖ్య :- ఇందు చెలికత్తె ప్రశ్నకు నాయిక సమాధానము చెప్పుచున్నది. నీ ప్రియుడు ఎవడు? అన్న చెలికత్తె ప్రశ్నించగా నాయిక "ఇనుడడు" అని పలుకగా చెలికత్తె సూర్యుడు అనుఅర్థమును గ్రహించి "పద్మినీ కాంతుడు" అని పలుకగా శివుడు అని చెలికత్తె "రాజేంద్రుడు" అని నాయిక అర్థమున ప్రయోగించిరి. అదే విధముగా "నృసింహుడు పదమునకు నరసరాజు, విష్ణువు అను అర్థమున ప్రయోగించబడినది. ఆ విధముగా శ్లేషచే వక్రోక్తి సాధించుట వలన శ్లేషచే వక్రోక్తి అయినది.

స్వభావోక్తి:—

క. సహృదయహృదయంగమమై
మహి నున్నది యున్న యట్లు మాటల చేతల్
బహుళంబుగాఁ జెప్పిన
మహితోక్తియె జాతి యయ్యె మది; నెట్లన్నన్. 112

వ్యాఖ్య :- సహృదయులకు హృదయానందము కలిగించుచు నున్నది ఉన్నట్లుగా వర్ణించినచో స్వభావోక్తి అగును.

సీ. తలచూపి మోసులై క్రాసులై తళుకెక్కి
నిక్కి నక్కలవలె నెరసి బెరసి
గెఱకట్టి కళుకులై గరలి, సోకంతలై
వింతలై చెంతల విరివిఁ జెంది
జిగిదొట్టి మిట్టలై బిగువులై బుగడలై
మొగడలై నిగనిగన్నిగల నగడి
కొన లుబ్బి గబ్బులై గుబ్బలై యదరంజి
కుండలై కొండలై దండ నించి
తే. దొరసి యొండొంటి నొఱసి క్రిక్కిఱిసి మెఱసి
యగణితస్ఫూర్తి మొగమున కెగయు నీదు
వలుదవలిచన్నుగుబ్బ లోవలపులాఁడి!
నేఁడు నరసింహుకౌఁగిట నెఱుపఁ గలిగె. 113

వ్యాఖ్య :- ఇందు నాయిక స్తనముల క్రమాభివృద్ధి స్వభావసిద్ధముగా వర్ణించబడినది.

వ్యాజోక్తి:—

క. తేజరిలు వేడ్కతోన
వ్యాజనమున ఖ్యాతమైన వస్తువు నెలమిన్

వ్యాజంబు చేసి డాఁచిన
వ్యాజోక్తి యనంగఁబొల్చు నది; యెట్లన్నన్. 114

వ్యాఖ్య :- ప్రకటితమైన వస్తువును, వేరొక కారణముచే కప్పివేసి నచో వ్యాజోక్తి అగుచున్నది.

క. బాలామణి నరసింహనృ
పాలాగ్రణిఁ జూచి ప్రమదబాష్పావృతయై
లీలాసౌధసముత్థిత
కాలాగురుధూప మెంత ఘన మని పలుకన్. 115

వ్యాఖ్య :- నాయిక నరసభూపాలుని చూచుటవలన ఆనంద బాష్పములు రాలుచుండగా, ఆ ఆనందము ప్రకటితము కాకుండగా "సౌధమంతయు అగరుధూపము కమ్మివేసినదని" పలుకుచున్నది. తన బాష్పములకు కారణము అగరుధూపమని వ్యాజముచే కప్పిపుచ్చుచున్నది కావున వ్యాజోక్తి అయినది.

మీలనము: —

క. అపసంప్రబలంబగు వ
స్తువుచె వస్త్వంతరంబు సొరిది నడఁగినం
గవులమ్మంతంబున మీలన
మను నది యన్వర్థ మగుచు; నది యెట్లన్నన్. 116

వ్యాఖ్య :- ప్రబలమగు వస్తువుచే అల్ప వస్తువు కప్పివేయబడినచో అది మీలనము అగును.

శా. సీధాటీవిచలద్భలోద్భటభటాసీకోదయద్భీతిచే
బాధాహేతువనోగ్రజంతుభయముం బాటింపకాత్మన్ రిపు
స్త్రీనాథీశాంగన లద్రికందరల నెల్గించుం భుజంగస్ఫటా
సాధూద్యన్మణిపంక్తిఁ గప్పదురు దోశ్శక్తి న్నృసింహాధిపా

వ్యాఖ్య :- నీ సైన్యము వలన కలిగిన భయము వలన శత్రుకాంతలు క్రూరజంతువుల భయమును మఱచి పర్వత గుహలలో ప్రవేశించి సర్పముల మీది మణికాంతులను కప్పివేయుచున్నారు. ఇందు సైన్యభయముచే క్రూరమృగాదుల యందలి భయము కప్పివేయ బడినది కావున మీలనము అయినది.

సామాన్యము:—

క. అవిరళగుణసామ్యంబున
నవనిన్ వస్త్వంతరంబునం దేకంబై
ప్రవిమలవస్తువు మెఱసిన
నవు నది సామాన్య మనఁగ; నది యెట్లన్నన్. 118

వ్యాఖ్య :- వస్తువుల గుణ సామ్యమునుబట్టి ఏకాకారముగా గోచరించినచో సామాన్యాలంకారమగును

క. నీకీర్తికాంతిలోపల
శ్రీకంఠుం డేక మైన, శివుఁ గానక యా
నాకనది జలధి కేఁగుం
బాకారిసమాన! యోబపార్థివునరసా! 119

వ్యాఖ్య :- ఓ నరసరాజా! నీ కీర్తి లోపల పరమేశ్వరుడు అంతర్హితమగుటవలన, గంగానది, పరమేశ్వరుడు కానక సముద్రములో పడుచున్నది. ఇందు పరమేశ్వరుడు, కీర్తికాంతయు శ్వేత గుణసామ్యమున ఏక వస్తువుగా భాసించినట్లు వర్ణించుట వలన సామాన్యాలంకారము అయినది.

తద్గుణాతద్గుణములు:—

క. తనగుణము విడిచి యన్యము
నసఘుగుణముఁ గొనుట తద్గుణాఖ్య; మొుగుణం

బనయము హేతువు గలిగియు
నెనయమియు యతద్గుణాఖ్య; మిది యె ట్లున్నన్, 120

వ్యాఖ్య :- తన గుణమును విడిచి ఇతర వస్తువుయొక్క గుణమును స్వీకరించినచో తద్గుణాలంకారమగును.

తగిన కారణమున్నను ఇతర వస్తువుయొక్క గుణము స్వీకరించనట్లుగా వర్ణించుట అతద్గుణాలంకారమగును.

తద్గుణము :—

ఉ. కానల కేఁగి నీవిమతకాతరలోచన ప్రాణనాథుఁడుం
దాను భుజింపఁగా ఫలవితానము గోసెద నంచుఁ బోయి నా
నానిరవద్యకోకనదవర్ణ నఖాంగుళి పాటలాంశురే
ఖానిబిడంబులైన కసుగాయలె కోయు నృసింహ భూవరా! 121

వ్యాఖ్య :- ఓ మహారాజా! నీ శత్రుకాంతలు అరణ్యములో ఫలములు కోసుకొనుటకు వెళ్ళిన సమయమున తమ చేతి కాంతిచే పండబారినట్లు గోచరించిన పచ్చికాయలను కోసుకొనుచున్నారు.

ఇందు కాయలు తమ పచ్చదనమును విడిచిపెట్టి చేతివేళ్ళ ఎఱ్ఱని కాంతిని గ్రహించినట్లుగా వర్ణించుటవలన తద్గుణాలంకారము అయినది.

అతద్గుణము :—

చ. బలరిపుభోగ! యాబనత పాలనృసింహ! భవద్యశంబుచేఁ
దెలుపగునిందు లాంఛనము; దెల్పగుఁ బ్రాక్తనభోగి భోగముల్;
దెలుపగు రుద్రుకంధరము; దెల్పగు భారతికొప్పు; గానిత్వ
త్ఖలరిపుదుర్యశోరుచివితానము తెల్పయి యుండదెన్నఁడున్. 122

వ్యాఖ్య : నీ యశస్సుచే లోకములోని వస్తువులన్నియు తెల్లగా మారుచున్నాను. నీ శత్రువుల అపకీర్తిమాత్రము తెలుపును పొందుటలేదు. ఇందు అపకీర్తి, కీర్తిగుణమును స్వీకరించుటలేదు అని వర్ణించుట వలన అతద్గుణాలంకారమగుచున్నది.

విరోధాభాసము :—

క. అమరవిరోధం బాభా
సము గాఁగ విరోధ మయ్యె; జగతి నదియునుం
గ్రమమున జాత్యాదివిభే
దముల బహుత్వంబుఁ జెందె తగు; నెట్లన్నన్. 123

వ్యాఖ్య : పైకి విరోధము కనబడుచున్నను, పరమార్థమున విరోధము లేకుండుట విరోధాభాసము. ఇది జాతి, గుణ, క్రియా ద్రవ్య భేదములచే అనేక విధములు.

తే. జాతి జాత్యాదికముతోడ, జగతిఁ గ్రియక్రి
యాదికముతోడ; గుణము గుణాదితోడ
ద్రవ్యమును ద్రవ్యమున విరోధంబుఁ జెందఁ
బది విరోధంబు లగువీనిఁ బదిలపఱతు. 124

వ్యాఖ్య: జాతి, జాతి గుణద్రవ్యక్రియలతోడను, గుణము, గుణ క్రియా, ద్రవ్యముతోడను, క్రియ, క్రియాద్రవ్యముతోడను, ద్రవ్యము ద్రవ్యముతోడను విరోధము చెందును ఈ విధముగా ఈ అలంకారము పది భేదము లగును.

జాత్యాదివిరోధ, క్రియాదివిరోధములు :—

సీ. ధారాధరం బయ్యెఁ దనరు నీకౌక్షేయ
మనతవాహిని కజీవనద మయ్యె;
కమలాకరం బయ్యె నమరు నీశౌర్యంబు
ఘనరాజహంసభీకరతఁ దాల్చె

నీరంధ్రగతిమహావారణం బయ్యె నీ
సత్కీర్తి హరిఘటాసఖ్య మొందె
నవనీప్రభానిధి యయ్యె నీ దేహంబు
జైవాతృకత్వంబు సంఘటించె
తే. ధర్మకర మయ్యెఁ బ్రతిపక్షధర్మభేది
నరనుతవిహార మయ్యెఁ గర్ణప్రమోద
శీల; మురుగోత్రభృతి యయ్యె జిష్ణు వగుచుఁ
జెలఁగు నీబాహుయుగము నృసింహ భూప! 125

వ్యాఖ్య :- (1) లోకమున మేఘము జలమునిచ్చు (జీవ నదము) చున్నది. నీ కత్తి శత్రువులకు ప్రాణమీయుటలేదు. ఇది జాతిక్రియా విరోధము.

(2) కమలాకరము లోకమున రాజహంసలకు ఆహ్లాదకరము, కాని యిట భీకరమగుచున్నది. కమలాకరము లక్ష్మిని చేయుచున్నది. రాజహంసలు, రాజశ్రేష్ఠులు, శత్రురాజులు. ఇది జాతి గుణవిరోధము.

(3) సత్కీర్తి గొప్ప గజమయ్యెను (మహావారణము) సింహముల గుంపుతో(హరిఘటము)స్నేహము చేయుచుండెను. మహావారణము పెద్ద అవరణ గలది. చంద్రులకు సాటియైనదని అర్థము. ఇది జాతి ద్రవ్యమునకు విరోధము.

(4) శరీరము ప్రభావిధి అయ్యెను. జీవాతృకత్వము సంఘటించెను. ఇందు జాతి ద్రవ్యముతో విరోధము శరీరము కాంతి కలదను అర్థమున విరోధము పరిహరింపదగినది.

(5) నరసరాజు బాహుయుగములు ధర్మకరములు అయ్యెను, ప్రతిపక్షముల ధర్మమును భేదించును. శత్రుధర్మము నశింప చేయునవి భావము. ఇందుక్రియాద్వయ విరోధము కలదు,

(6) అర్జునిచే కొనియాడబడిన విహారము కలదైనను, కర్ణ ప్రమోదకరము. నరులచే పొగడబడిన విహారక్రియ కర్ణములకు (చెవులకు) ఆనందము కలిగించును అను అర్థముచే విరోధము పరిహరింపబడుచున్నది, యిందు గుణక్రియావిరోధం కలదు.

(7) నీ బాహు యుగములు గోత్రభృతియగుచు జిష్ణువు అయినది. నీ బాహువు వంశరక్షకరమయి జయశీలమైనదని భావము. ఇందు క్రియా ద్రవ్య విరోధము.

గుణాదివిరోధ, ద్రవ్యవిరోధములు ;—

మ. తలిరుంబోఁడి సరాగ యయ్యు ధవళత్వం బొందు, నుచ్చైః
స్తనా,చలభారాసహ యయ్యెఁదా నచల యాఁ; జర్చింపఁగా
నార్యాయై, చెలువం బందియు నన్యభావ యగు;నీచేతో
జశస్త్రీహతిఁ, నలినాక్షిమణి నేలుమింక నరనేంద్రా!

సాంద్ర తేజోనిధీ 126

వ్యాఖ్య : ఇందు గుణమునకు, గుణ ద్రవ్యములతో గల విరోధము ద్రవ్యమునకు ద్రవ్యముతోగల విరోధము ఉదాహరింపబడినది.

1) ఆమె ఎరుపురంగు కలది ఆయ్యును, ధవళత్వమును పొందుచున్నది. ఆమె అనురాగము కలిగి యుండుటచే ధవళత్వమును పొందుచున్నదని గ్రహించవలెను. యిది గుణమునకు, గుణముతోడి విరోధము.

2) ఆమె స్తనములు (పర్వతములు) భారము సహింపనిదయ్యును, అచలములు ఆ యువతి సాత్విక భావములచే అచలత్వమును పొంది స్తన భారము సహింపరాకున్నదని భావము ఇది గుణ ద్రవ్య విరోధము.

3) పార్వతి సరస్వతి యగును. యిందు ఆద్యురాలయిన ఆమె మన్మథావస్థచే (అన్యభాష) మతిమాటలు కలదని అర్థమును గ్రహించవలయును. యిది ద్రవ్య ద్రవ్య విరోధము.

విశేషము :—

క. ధారణి నాధేయము నా
ధారముగా, నొకటి నేకతరకలితముగా
సారెకు నశక్యకరణం
బారూఢముగా విశేష మగు: నెట్లన్నన్. 127

వ్యాఖ్య :- ఆధారము లేకుండగా ఆధేయమును చెప్పుట, ఒకే వస్తువును అనేక స్థలములలో ఉన్నట్లుగా వర్ణించుట, అశక్యవస్తుకరణము అని విశేషాలంకారము మూడు విధములు.

ఆధారరహితాధేయము :—

చ. దురమున శ్రీనృసింహుఁ డతిదుర్మదవీరవిరోధిపై కత్తి పై
నరభసవృత్తి నెత్తలను సాంద్రబదీప్తములయ్యెఁ దన్మహా
మరకత, పుష్యరాగ, నవమౌక్తిక, విద్రుమ, నీలకాంతిచే
సురపదవీథిపై జనులచూడ్కి కభిత్తికచిత్రకర్మముల్. 128

వ్యాఖ్య :- నరసరాజు కత్తిని పైకి ఎత్తగా అందలి మరకత, పుష్యరాగాదుల కాంతి ఆకసమున ఆధార రహిత చిత్రమువలె గోచరించు చున్నది. ఇందు చిత్రమునకు ఆధారము లేనట్లు వర్ణించు ఆధేయమును చెప్పుట వలన విశేషాలంకారము అయినది.

ఏకానేకగోచరము:—

క. కలఁడు కలఁ డన్నచోటం
గలుగు నృసింహుఁడపుగానఁ గానల గిరులం
గలలోన ద్రోహుఁ బిమ్మట
నలఘుస్థితి నీవ యగుదు వరికి, నృసింహా! 129

వ్యాఖ్య :- నరసభూపాలుడు శత్రువులకు, అడవులలో, పర్వతములలో, కలలోను కనిపించుచుండెను. అని అనేక స్థలములలో ఉన్నట్లుగా వర్ణించుటవలన విశేషాలంకారము అయినది.

అశక్యకరణము:—

సీ. దారుణాఖండమార్తాండమండలము ను
ప్పొంగి గుటుకున మ్రింగవచ్చు
గంభీరఘుమఘుమారంభసంరంభదు
గ్ధపయోధి చంగున దాటవచ్చు
జండిశాజానేయగండప్రకాండముల్
వీఁకఁ జివాలున వ్రేయవచ్చుఁ
గుటిలోగ్రశతకోటికోటిసంఘాతముల్
కినిసి ఘుణిల్లునఁ దునుమవచ్చుఁ
తే. గాని పశ్యదలీకభీకరదృగగ్ర
జాగ్రదుగ్రానలోజ్జ్వలజ్వాల నెనయు
గురుభుజాశౌర్య! నినుఁ జెనకుఁదరమె యరుల
కౌబలేంద్రుని నారసింహాక్షితీంద్ర! 130

వ్యాఖ్య :- సూర్యుని మ్రింగవచ్చును, సముద్రమును దాటవచ్చును, సింహమును కొట్టవచ్చును, వజ్రాయుధమును భేదింపవచ్చునుగాని, నిన్ను జయింపలేము అని వర్ణించుటవలన అశక్యకరణీయమను విశేషాలంకారము వర్ణితము.

అధికము:—

క. ఆధారం బల్పం బై
యాధేయం బధికమైన, నది యల్పం బై
యాధారంబును నధికం
బై ధర రంజిల్ల నధిక మగు; నెట్లన్నన్. 131

వ్యాఖ్య :- ఆధారము అల్పముగాను, ఆధేయము అధికముగాను ఉన్నయెడల ఆధేయము అల్పముగాను, ఆధారమధికముగాను ఉన్న యెడల అధికాలంకారమగును.

అధికాధేయము:—

క. ఘనరోమకూపవాతా
యనముల కణుపంక్తులగు నజాండంబులచేఁ
దనరు హరికుక్షి నడఁగక
యనఘా! జ్జితవెడలె నీదుయశము నృసింహా! 132

వ్యాఖ్య :- శ్రీ మహావిష్ణువు యొక్క ఉదరమున నీ కీర్తి యిమడక నాభికమలరూపమున బయటకు వచ్చెను, ఇందు ఆధారమగు ఉదరము కన్న ఆధేయమగు కీర్తి అధికముగా వర్ణింపబడినది కావున అధికాధేయము.

అధికాధారము:—

క. నీదునిరవద్యకీర్తి మ
హాదుగ్ధపయోధిలోన నాదిమరాజ
ప్రాదుర్భూతయశంబులు
ప్రోదిం బుద్బుదములట్లు పొల్చు నృసింహా! 133

వ్యాఖ్య :- నీ కీర్తియను పాల సముద్రమున పూర్వరాజుల కీర్తి అడుగేను. ఆధేయమగు పూర్వరాజుల కీర్తి కన్న ఆధారమగు అధికాధారమను అలంకారమయినది.

విభావనా, విశేషోక్తులు:—

క. కారణము లేక కార్యము
ప్రారూఢం బైన నది విభావన; పెక్కుల్
కారణము లయ్యుఁ గార్యము
చేరక యుండుట మహిన్ విశేషోక్తి యగున్. 134

వ్యాఖ్య :- కారణము లేక కార్యము కలిగినట్లుగా వర్ణించినచో విభావనాలంకారమగును.

పెక్కు కారణములున్నను కార్యము పుట్టకున్నట్లుగా వర్ణించుట విశేషోక్తి అను అలంకారమగును.

విభావన:-

సీ. నలినారి లేని వెన్నెలలు; రాత్రులు లేని
తారలు; లతలేని కోరకములు
కొలను లేని సితాబ్జములు; స్వాతిచినుకులు
లేని ముత్తెము; లేఱు లేని నురువు
లలరు వెల్తురు లేని వెలిమబ్బులు; హిమాద్రి
లేని మంచులు; వార్ధి లేని సుధలు
గని లేని వజ్రముల్; గంధాద్రి లేని గం
ధములు; నభము లేని తారవితతు
తే. తార! నీకీర్తిరుచులు మహానుభావ!
భావజాకార! కారుణ్యభానమాన
మానకురురాజ! రాజన్యమకుటనిహిత
చరణరాజీవ! యోబభూవరునృసింహా! 135

వ్యాఖ్య :- ఇందు తారకలు చంద్రుడు, రాత్రులు లేకపోవుట మొదలగునవి కారణములులేని కార్యములు వర్ణించుటచే విభావనాలంకారమయినది.

విశేషోక్తి:—

క. అని నీచాపఘనాఘన
ఘనము శరోత్కరముఁ గురియఁ గపటాహితరా
డ్వనితలకు నెట్టి చోద్యమొ!
యనువొందవు కంకణంబు లౌబళనరనా! 136

వ్యాఖ్య :- నీ చాపమనెడు వర్షాకాల మేఘములు కురియగా శత్రు కాంతల జలకణములు (గాజులు) కనబడుతున్నవి. ఇందు వర్షాకాల మేఘ మను కారణమున్నను జలకణములు (వర్షము, గాజులు) లేనట్లుగా వర్ణించుట వలన విశేషోక్తి అను అలంకారమగుచున్నది.

అసంగతి:—

క. నేరుపుతోఁ గార్యంబును
గారణమును భిన్న దేశగతములుగా ని
ర్ధారణిలోన నసంగతి
యై రంజిలు నంద్రు సుకవు లదియెట్లనన్. 137

వ్యాఖ్య:-కార్యకారణములు రెండును భిన్నదేశస్థములుగా వర్ణించుటచే అసంగతి అను అలంకారమగును.

క. అనిలోన నీభుజాగ్రం
బనుపమతరవారిధార నందిన నేలా
యనయంబుఁ బాము వసఁకుదు
రన తారలు శ్రీనృసింహా! యతిబలసింహా! 138

వ్యాఖ్య :- ఓ రాజా! నీవు కత్తిని పట్టగానే నీ శత్రువులు వణుకుచున్నారు. ఇందు రాజు కత్తిని పట్టగానే అను కార్యము ఒకచోట జరుగగా శత్రువులు వణుకుట అను కార్యము వేఱొకచోట జరిగినట్లు వర్ణించుట వలన అసంగతి అను అలంకారమయినది.

విచిత్రాన్యోన్యములు:—

క. స్వవిరుద్ధఫలంబునకై
యవిరళయత్నము విచిత్ర; మన్యోన్యము భూ
ష్యవిభూషణభావంబునఁ
దవులుట యన్యోన్య మయ్యె ధర; నెట్లన్నన్. 139

వ్యాఖ్య :- విరుద్ధ ఫలమును కోరి ప్రయత్నించుట విచిత్రాలంకారమగును.

రెండు వస్తువులు భూష్యభూషణ భావము పొందినట్లుగా వర్ణించుట అన్యోన్యాలంకారమగును.

విచిత్రము:—

క. నతిఁ జెందుదు రున్నతికై
ప్రతీపభూపతులు; నీమహాభవనాగ్రబహిః
స్థితిఁ జెందుదురు గృహాంత
స్స్థితికై, నరసింహ! శౌర్యజితనరసింహా! 140

వ్యాఖ్య :- ఇందు విరుద్ధ ఫలయత్నములు వర్ణింపబడినవి. కావున విచిత్రాలంకారము.

అన్యోన్యము:—

క. లలన నృసింహునిఁ జెందెడి
తలఁపున మైఁబొడవు లిడఁగఁ దనులత చెలఁగెన్
గలితవిభూషణములచే
లలితవిభూషణము లంగలతచేఁ జెలఁగెన్. 141

వ్యాఖ్య :- నాయిక ధరించిన ఆభరణములచే నాయికకు, ఆమె శరీరశోభవలన ఆభరణములకు శోభ చేకూరినది అని రెండు వస్తువులకు భూష్యభూషణభావము వర్ణించుట వలన అన్యోన్యాలంకారమయినది.

విషమము:—

క. అవిరళవిరుద్ధకార్యో
ద్భవము, ననర్థాంకురాభివర్తనవిధానం
బు, విరూపఘటన మనఁగా
వననిం త్రివిధంబు విషమ; మది యెట్లన్నన్. 142

వ్యాఖ్య :- కారణమువలన విరుద్ధకార్యము పుట్టుట, కారణమువలన కార్యముగాక అనర్థము సంభవించుట, విరుద్ధములగు రెండు వస్తువులను ఒకచో సమకూర్చుట అనునవి విషమములో భేదములు.

విరుద్ధకార్యవిషమము:—

క. కాలాహినీల మగు నీ
వాలాహవభూమియందు వఱలుచు రిపుభూ
పాలాననపై వర్ణ్యవి
భాలాభ మొనర్చె నోబపార్థివవరసా! 143

వ్యాఖ్య :- కాలసర్పమువలె నల్లనైన నీ ఖడ్గము శత్రురాజుల మొగము తెల్లగా మార్చుచున్నది. ఇందు నల్లనికీర్తి వలన వెల్లబాటు, కలుగుట అను విరుద్ధ కార్యములు కలిగినట్లుగా వర్ణించుట విరుద్ధ కార్యోత్పత్తి.

అనర్థవిషమము :—

చ. అమరుభవత్ప్రతాపతపనాతప మంబరవీథిఁ బర్వఁగా
సమదవిరోధిభూరమణచంద్రముఖీవదనారవిందముల్
క్రమమునహర్ష మొందమియుకా, దనయంబు దృగంబునిర్ఝరీ
హిమజలదూషితంబులగు నెంతయు శ్రీనరసింహభూవరా 144

వ్యాఖ్య :- నీ ప్రతాప సూర్యాతపమునకు శత్రువుల భార్యల ముఖార విందములు వికసింపకున్నవి. ఇందు కారణమువలన కార్యము పుట్టుటలేదు

విరూపఘటనవిషమము :—

సీ. హయగజారూఢులై యలరు రాజన్యపుం
గవు లేడ? గవు లేడ? కంబుకంఠి!
ఘనభోగభాగ్యసంగతులైన మంత్రికే
సరు లేడ? సరు లేడ? చంద్రవదన!
సౌధవీథికలలోఁ జరియించు పుష్పకో
మల లేడ? మల లేడ? తలిరుఁబోఁడి!

చీనిచీనాంబరశ్రీఁ జెందు బాలికా
వలు లేడ? వలు లేడ? వామనయన!
తే. యనుచు సీదాడి కోడి కాఁజడవిఁ బడిన
వైరిభూపాలకుల దురవస్థఁ జూచి
కాంతతోఁ బల్కు వింధ్యపక్కణకిరాతుఁ
డరిజయాటోప! తోరగంటినరసభూప! 145

వ్యాఖ్య:- ఇందు రాజులకు, గుహకు వైరూప్యము వర్ణింపబడినది ఇది విరుద్ధ వస్తువుల సంఘటనము వర్ణింపబడినది.

సమము :—

క. అనురూపము లగు వస్తువు
లనయము నెనయంగ నది సమాలంకృతియై
ఘనత రసజ్ఞులమతమునఁ
దనరుం గావ్యంబులందు ధర; నెట్లన్నన్. 146

వ్యాఖ్య :- అనురూపములగు వస్తువుల సంబంధము వర్ణించుట సమాలంకారమగును.

చ. అలరు రతిన్ రతీశు, దమయంతి నలున్, నలువొంద ముందుగా
నలువ సృజించి యందుకతనన్ దనచే యతుకెల్లఁ దీటి నే
ర్పులవడ నోలతాంగి! నరసాధిపు నిన్నును గూర్చి ప్రేమసం
కలితము గాఁగ దంపతులఁగా నొనరింపఁగఁ బోలు; మెచ్చితిన్.

వ్యాఖ్య :- రతిమన్మథులను సృజించి బ్రహ్మ నేర్పరియై నిన్ను సృజించి దంపతులుగా చేసినాడు.

తుల్యయోగిత :—

క. ప్రకృతంబులకైనను న
ప్రకృతంబులకైనఁ దుల్యభావము కలుగం

ప్రకట మగుఁ దుల్యయోగిత
యకలంకౌపమ్యగమ్యమై, యెట్లన్నన్. 148

వ్యాఖ్య :- కేవల ప్రకృతములకు, కేవలఅప్రకృతములకు ఉపమానముచే తుల్యభావము చెప్పినచో తుల్యయోగిత అగును.

ప్రకృతతుల్యయోగిత :—

క. నరసింహరాజశేఖర!
నగనుత మగు నీదువితరణంబును, రణముౘ
నిరతస్వాస్థ్యంబుగఁ బ్ర
మ్మెఱ దేహీయనంగనీక మనుచుం బరులన్ 149

వ్యాఖ్య :- ఇందు నరసభూపాలుని వితరణ గుణము, రణమును వర్ణింపఁబడినది. వితరణము, రణముతో సమానమను ఉపమానము వాచ్యముగాకాక గమ్యముగా భాసిల్లుచున్నది. ఇందు రెండును ప్రకృతములే కావున కేవల ప్రకృతతుల్యయోగితాలంకారమయినది.

అప్రకృతతుల్యయోగిత :—

క. కొండలు, రంభాదులచనుఁ
గొండలు వడి నదరుచుండు ఘోరాజుల నీ
చండజయపటహారవము ల
జాండంబులు నిండ, నోబయప్రభునరసా! 150

వ్యాఖ్య :- నీ జయధ్వనులు బ్రహ్మాండము నిండగా కొండలు, రంభాదుల చనుకొండలు, అదురుచున్నవి. ఇందు అదురుట అనునది ధర్మైక్యము. కొండలకు, చనుగొండలకు ఉపమానము గమ్యము. ఈ రెండును అప్రకృతములు. కావున కేవలాప్రకృతతుల్యయోగితాలంకారమయినది.

దీపకము :—

క. ప్రకృతము, లప్రకృతంబులుఁ
బ్రకటంబుగఁ గూడి తులగభావము చెందౘ

నుకవీంద్రుల మతమున దీ
పక మగు; నది గమ్యసామ్యపర; మెల్లన్నన్. 161

వ్యాఖ్య :— ప్రకృతాప్రకృతములకు రెండింటికిని జౌపమ్యము గమ్యమయినచో దీపకాలంకారమగును

క. ధారుణి సదాళిసన్నుత
సారస్యం బగుచు విమలజలజము, రాకా
నీరేజవైరిబింబము
నీరమ్యయశంబుఁ బోల్చు నెన్నఁ నృపాలా!

వ్యాఖ్య :- తెల్ల తామరయు, పున్నమి చందురుడు, నీ కీర్తియు "సదాళి సన్నుత సారస్యము"ను పొందుచున్నవి. ఇందు "సదాళిసన్నుత" సదా+అళిసన్నుతము. తామరపువ్వు, సత్+అళిసన్నుతము=నక్షత్రముల పంక్తిచే పొగడబడినది చంద్రబింబము సత్+ఆళి=విద్వత్సమూహముచే పొగడబడిన కీర్తి. ఇందు ప్రకృతము కీర్తి. అప్రకృతము చంద్రబింబము, తెల్లదామరయు. వీనివలన ఉపమానము గమ్యమానమగుచున్నవి.

ప్రతివస్తూపమ :—

క. వేర్వేఱ వాక్యయుగమునఁ
బర్విన సాధర్మ్య మమరఁ బ్రఖ్యాతం బై
యుర్విం బ్రతివస్తూపమ
సర్వజ్ఞుల మతము నందుఁ జను; నెట్లన్నన్. 163

వ్యాఖ్య :- వేర్వేఱు వాక్యములందు ప్రత్యేకముగా ఒకే సమాన ధర్మము విదాదించినచో ప్రతివస్తూపమాలంకారమగును. ఇందు జౌపమ్యము గమ్యమానమై ఉండును.

క. రవి యొకఁడె ధురంధరుఁడౌ
కవిసీ తమోవితతి నడఁపఁ, గవిదైన్యతమో

నివహంబు నడఁచ నీవీ
యవనిని ధూర్వహుఁడ వోబయప్రభునరసా! 154

వ్యాఖ్య :- చీకటిని అణచుటకు సూర్యుడొక్కడే ధురంధరుడు. కవి దైన్యమనెడి చీకట్లను అణచుటకు నీవే ధూర్వహుఁడవు. ఇందు "ధురంధరుడు, ధూర్వహుడు" అను వేర్వేరు పదములు ప్రయోగించ బడినవి. ఇవి సాధర్మ్య రూపకము.

దృష్టాంతము :—

క. బింబప్రతిబింబత్వము
నం బరఁగిన వాక్యయుగమునం గల సాధ
ర్మ్యంబు చెలంగిన దృష్టాం
తం బగు నది కృతులయందు: ధర నెట్లన్నన్. 155

వ్యాఖ్య :- రెండు వాక్యములందు సాధర్మ్యము బింబ ప్రతిబింబత్వము యుండినచో దృష్టాంతమగును.

క. అనదసురవినదవిశసన
రసవిస్మృమరసాహసుండు రాముఁడె; ధరలో
ననమనమరతలనమదా
రిసమూహవిభేది వీవె, శ్రీనరసింహా! 156

వ్యాఖ్య :- రాముడు రాక్షస సంహారమున సాహసుడు, యుద్ధములందు శత్రుసమూహ విభేదివి నీవే. యిందు సాధర్మ్యము ఒక్కటే అయినను, భిన్న భిన్నపదములలో చెప్పబడినది, భిన్నధర్మములు బింబ ప్రతిబింబ రూపమున విబద్ధమై ఉన్నవి. యిది సాధర్మ్య దృష్టాంతమునకు ఉదాహరణ.

నిదర్శన :—

క. ధర నన్వయంబు గూడక,
గరిమఁ సామ్యంబు నెచట గమ్యముఁ జేయం

బరఁగునది నిదర్శన యన
నిరవొందును గృతులయందు; నిది యెట్లన్నన్. 157

వ్యాఖ్య :- ఉపమానోపమేయములకు అవ్యయము కూడని ధర్మ మునకు సాదృశ్యము నిబంధించినచో నిదర్శనాలంకారమగును.

క. బలవదరిరాజిసేనా
జలధిఁ జీవనముఁ గ్రోలి జలధరశోభా
విలసనముఁ దాల్చె నీయసి
యలఘురణోత్సాహసరస! యాఖండలసరసా! 158

వ్యాఖ్య :- ఓ రాజా! నీ ఖడ్గము శత్రురాజు సేనాజలధి యందు జీవనములను త్రాగి మేఘశోభను దాల్చెను. ఇందు ఖడ్గము ఉపమేయము, మేఘము ఉపమానము. మేఘ శోభవంటి శోభను వహించెనని బింబ ప్రతిబింబమును ఆక్షేపించుకొనవలెను.

వ్యతిరేకము :—

క. ధర నుపమానముకన్నను
నరుదగు నుపమేయ మధిక మాానన సామ్యం
బురుభేద కారణంబై
యిరవుగ వ్యతిరేక మయ్యె; నిది యెట్లన్నన్. 159

వ్యాఖ్య :- ఉపమానము కన్నా ఉపమేయమధికమై సాధర్మ్యము గమ్యమానమైనచో వ్యతిరేకము.

సీ. బహుతరాశాభ్రాంతి బయలు ద్రావక యున్నఁ
గువలయద్వేషంబుఁ గోరకున్న
నీటితమ్ముల నిరివోటు సేయక యున్న
దోషాభిభూతుఁడై తొలఁగకున్న

జగతి నందఱకును బగ లొనర్చక యున్న
వారుణీసక్తిని బాఱకున్న
ద్విజరాజపరిభవోద్వృత్తి చేకొనకున్న
సరసుల నింకింపఁ జాలకున్న
తే. సాటియగు విశ్వవినుతశశ్వత్ప్రతాప
వైభవధ్వస్తదుర్వారవైరి వీరుఁ
డైన యోబయనరసింహునమితభువన
భవనభృతతేజమున కబ్జబాంధవుండు. 160

వ్యాఖ్య :- ఇందు సూర్యునికన్న నరసభూపాలుని తేజము అధిక
మని వర్ణించుటవలన, ఉపమానముకన్న ఉపమేయము అధికమగుటవలన
వ్యతిరేకాలంకారమయినది.

శ్లేషము:—

క. ప్రకృతము లప్రకృతంబులు
ప్రకృతాప్రకృతములు శబ్దపాటవమాత్ర
ప్రకటితసామ్యముఁ జెందిన
సకలంకశ్లేష మయ్యె; నదియును వరుసన్. 161

క. నిరతము శ్లిష్టవిశేష్యత
నరుదందును ప్రకృతములును నప్రకృతములున్
ధర నశ్లిష్టవిశేష్యము
లరయం బ్రకృతాప్రకృతము; లవి యెట్లన్నన్. 162

వ్యాఖ్య :- ప్రకృతమునకుగాని, అప్రకృతమునకుగాని, ప్రకృతా
ప్రకృతములకుగాని యెచట శ్లేషించునో అది శ్లేషాలంకారమగును. ఇందు
రెండర్థములు ప్రకృతమయినచో ప్రకృతశ్లేష రెండర్థములు అప్రకృత
మయినచో అప్రకృతశ్లేష, ఒక అర్థము ప్రకృతమును వేరొకటి అప్రకృ
తము అయినచో ప్రకృతాప్రకృతశ్లేష.

ప్రకృతశ్లేషము:—

క. పరిణతగుణభరితములై
నిరుపమతరశాస్త్రకలన నిర్నిద్రములై
యిరవగు నీధర్మంబులు
పరనుత! యోబక్షితీంద్రుపరసింహనృపా. 163

వ్యాఖ్య :- ఓ నరసరాజా నీ ధర్మములు (విండ్లు) గుణభరితములై శాస్త్రకలన నిర్నిద్రములై ఉన్నవి. శ్లేషార్థమున నీ రాజధర్మములు (రాజ ధర్మములు) గుణభరితములై శాస్త్రకలన నిర్నిద్రములై ఉన్నవి. ఇందు రాజవర్ణన, రాజధర్మములు రెండును ప్రకృతము కావున ప్రకృతశ్లేష అయినది.

అప్రకృతశ్లేషము:—

క. అసదృశకాష్ఠాశ్లేషో
ల్లసితుల నుగ్రకరయోగలక్షితుల విభా
వసుల నగు నీదు తేజో
వివరము నరసింహ! యోబవిభునరసింహా! 164

వ్యాఖ్య :- నీ తేజము సూర్యుని, అగ్నిని చూచి నవ్వుచున్నవి. కాష్ఠ=దిక్కు, కాష్ఠము=కట్టె, విభావసులు=సూర్యాగ్నులు. ఇందు ప్రకృతము తేజము, సూర్యాగ్నుల వర్ణన అప్రకృతము.

ప్రకృతాప్రకృతశ్లేషము:—

క. అరిదరకరుఁడై సుమనో
హరభరణధురీణుఁడై యవారితలక్ష్మీ
స్థిరవాసభాసురుం డై
నరసింహుఁడు పొల్చు నాజి నరసింహుఁ డనన్. 165

వ్యాఖ్య :- నరసభూపాలుడు, నరసింహునివలె అరిదరకరుడై, సుమనోహర భరణధురీణుడై, అవారిత లక్ష్మీ స్థిరవాస భాసురుడై ఉం

డెను. అరి=శత్రువు, చక్రము, దరము=భయము, శంఖము, సుమనోవరులు=దేవతలు, పండితులు, ఇందు నరసభూపాలుఁడు ప్రకృతము. నరసింహుని వర్ణన అప్రకృతము. ఇట విశేషణములే శ్లేషించినవి కావున ప్రకృతాప్రకృతశ్లేష అయినది.

పరికరము:—

క. సాకూతములై సఫలత
చేకొన్న విశేషణములు చెలఁగఁ బరికరం
బై కృతుల వెలయుచుండు మ
హాకవినంస్తుత్య మగుచు, నది, యెల్లన్నన్. 166

వ్యాఖ్య :- విశేషణము సాభిప్రాయముగా ప్రయోగించినచో పరికరాలంకారమగును.

సీ. దర్పితాహితనృపోత్తములు నిన్నెదిరింపఁ
గలరె? ధీరోత్తమగండ బిరుద!
వినుతకీర్తిప్రతాపములు నీచే నమ
కట్టునే? యుభయరగండబిరుద!
అరివధూతాటంకగరిమంబు నీచేతఁ
గలుగునే? గండరగండబిరుద!
పరిపంథిగంధసింధురపంక్తి నీప్రామ
నుండునే? గండభేరుండ బిరుద!
తే. అరుణపరిణతధామ! రామాభిరామ!
రామణీయకనిర్జితప్రసవబాణ!
బాణసాహిత్యపరిపాక! పాకవైరి
విభవసౌభాగ్య! యోబభూవిభునృసింహ! 167

వ్యాఖ్య :- ఇందలి సంబోధనలు సాభిప్రాయ గర్భితములు కావున పరికరాలంకారము.

ఆక్షేపము:—

క. ధర నిష్ట మపరమార్థ
స్ఫురణంబుగా దన, ననిష్టమున పరమార్థ
స్ఫురణ విధింపఁగ రెండై
యరయఁగ నాక్షేప మమరు; నది యెట్లన్నన్. 168

వ్యాఖ్య :- విశేషము చెప్పబోవు మాటకుగాని, వాక్యమునకుగాని నిషేధాభాసము కూర్చినయెడల ఆక్షేపమనబడును. ఈ ఆక్షేపము ఇష్ట విషేధము, అనిష్ట నిషేధము అని రెండు విధములు.

ఇష్టనిషేధాభాసము:—

సీ. మదిలోనఁ బాయకుండుదు నన్నఁ బునరుక్తి
నీసొమ్ము నన్న గాణాక్యవృత్తి
నినుఁ బాసి నిలువలే నన నసంభావ్యంబు
పతి నీ వనఁగ నభఃప్రసవవాంఛ
అతనుఁడు గారించు నన నసాత్త్వికసూక్తి
చలిగాలి వేఁడన్న జనవిరుద్ధ
మెలమి నిచ్చుటికి రావలయు నన్న మదోక్తి
చను దెంతు నే నన్నఁ జాపలంబు

తే. వెలయఁ ద్వదధీన యగు నన్న వేఁచు నలక
లాధరుం డన్న భవదుపాలంభనరణి
గాన నేయుక్తులు నెఱుఁగఁ; గరుణఁ జూడు
సరసగుణహార! మోబయనరనధీర. 169

వ్యాఖ్య :- ఇందు “పాయకుండు” మొదలగు పనులు ఇష్టములు కావి వాటివి తాపాధిక్యమగు విశేషమును తెలుపుటకయి అభావరూపమగు వానిని విషేధములుగ కూర్చబడినవి.

అనిష్టవిధ్యాభాసము:—

చ. అలుగఁగ నేల? మీరు వసుధాధిపు; లెన్న స్వతంత్రులై
మమున్; వల దనమిచ్చ, మీమనసు వచ్చినచోటికి నేఁగుఁ;
డేఁగినన్, నెలకొను నీప్రియాంగనకు నీకును మార్గమున లేక
యుండ నర్మిలి సుకరంబు గాఁగ నొనరించెదఁ గాక నృసింహ
భూవరా! 170

వ్యాఖ్య :- ఇందు నాయిక నాయకునితో పలుకు మాటలు "మీ మనసు నచ్చినచోటికేగుఁడు" అను వాక్యములో విధిరూపమున పలుకుచున్నది. ఈ వాక్యములో పరాంగనవద్దకు పోవలదని భావన కావున ఇది అనిష్ట విధ్యాభాసము.

వ్యాజస్తుతి:—

క. సతతంబు నిందచేతను
స్తుతియున్, స్తుతిచేత నింద చొప్పడ వ్యాజ
స్తుతియై చెలువగుఁ గృతులం
దతులితకవివినుత మగుచు; నది యెట్లన్నన్. 171

వ్యాఖ్య :- నిందా వ్యాజముచే స్తుతియు, స్తోత్ర వ్యాజముచే నిందయును చేయుట వ్యాజస్తుతి అగును.

నిందాకృత స్తుతి:—

సీ. నెఱి జీవనము లేక నింగిపై భ్రమియించు
మత్స్యంబు నుసము లేమాటవాసి?
త్రిజగతీమాతవాగ్దేవిభండారంబు
చూఱఁగాఁగొనుట యే సుగుణితనము?
వేఁడినవారికి వెండియు నొకమాఱు
విత్తమీకుంట యే వితరణంబు?

అల యనాదిప్రవాహము లైన యేళ్ళవం
కలు దిద్దు చే వివేకంబుకలిమి?
తే. పఱలు నీకీర్తి ద్విజరాజవైభవంబు
లపహరింపఁగ నీయాజ్ఞ యలఁదు చెంత?
పోచిరాజాన్వయాంభోధిపూర్ణచంద్ర!
నరసుతాటోప! యోరగంటివరసభూప! 172

వ్యాఖ్య :- ఇందు నిందావ్యాజముచే స్తోత్రము చేయబడినది.

స్తుతినింద:—

క. అసమరణరంగముల నీ
యసిపటి నటియింపఁ గనుల, హారులన్, సిరులన్
వెస నొసఁగు నౌర! యెంతటి
రసికుఁడు నీవైరి, యోబరాజనృసింహా! 173

వ్యాఖ్య :- ఇందు స్తోత్రవ్యాజముచే శత్రునింద చేయబడుచున్నది.

అప్రస్తుతప్రశంస:—

క. క్షితి నప్రస్తుతముఁ బ్ర
స్తుతవస్తు గమ్యమగుచు సొంపొందిన నీ
శ్రుతులఁ దలపోయ నప్ర
స్తుతప్రశంసాఖ్యమయ్యెఁ దుది; యెట్లన్నన్. 174

వ్యాఖ్య :- అప్రస్తుతమును వర్ణించుటవలన ప్రస్తుతవస్తువు గోచ
రించినచో అప్రస్తుతప్రశంసాలంకారమనబడును.

క. నసలు మొనలెత్తెఁ; దేసలు
చిని కెం; జిగురాకు కందెఁ; జెదరె పలితతుల్
చనువున నీపూఁడేఁగకు
ఘనమైన నృసింహునిపొందు కలుగఁగఁ బోలున్. 175

వ్యాఖ్య :- ఇందు అప్రస్తుతమగు పూఁదీఁగను వర్ణించుట వలన ప్రస్తుతమగు నాయికానాయక వర్ణన గోచరమగుచున్నది.

పర్యాయోక్తి :—

క. ప్రస్తుతకార్యస్తుతిచేఁ
ప్రస్తుత కారణము తోఁప, బర్యాయోక్తం
బస్తోకసుకవికావ్య
ప్రస్తుతమై చెలఁగుచుండు రహి; నెట్లన్నన్. 176

వ్యాఖ్య :- ప్రస్తుత కార్యవర్ణనచే ప్రస్తుత కారణము స్ఫురించిన ప్రర్యాయోక్తిలంకారమగును.

ఉ. చక్కెర పెట్టవే వికచసారసలోచన! మాట నేర్పవే
చొక్కపుగుబ్బలాఁడి! ననుఁ జొప్పడఁ బాణితలంబుఁజేర్పవే
చెక్కులనిగ్గులాఁడి!యని చిల్కలువల్కు, నృసింహ! పూర్వ
పు, న్మకుటవనీవిరోధినృపమందిరచిత్రవధూపరంపరన్ 177

వ్యాఖ్య :- ఇందు నీ శత్రురాజుల భార్యలు రాయిలు వారి భార్యలతో రాజ్యము విడిచిపోయిరి. అను కారణము గమ్యామానమగుచున్నది.

ప్రతీపము :—

క. ఉపమేయమె చాలుఁ ధర
నుపమానం బేల? యనఁగ నొకరుఁ బ్రతీపం
బపరిమితసుకవికృతులం
దపారవిస్ఫూర్తిఁ జెంది; యది యెట్లన్నన్. 178

వ్యాఖ్య :- ఉపమేయమే చాలు ఉపమానము ఎందులకు! అనునట్లుగా వర్ణించినచో ప్రతీపమను అలంకారమగును.

సీ. సత్పథక్రమకళాచాతురి నెఱపదో
కమలాధికామోదకరము కాదొ

వివిధచక్రానంద విభవం బొనర్పదో
సతతంబు నుదయసంగతము కాదొ
యిల మహాగ్రహరాజజృంభణం బలమదో
యమితదోషోన్మనహరము కాదొ
మహితగాంగేయధామస్ఫూర్తి(జెలు(గదో
యచ్యుతోగ్రాకారహారి గాదొ

తే. నీ ప్రతాపంబు తనవలె నిఖిలలమ్ము
నడ(ప(గా లేదొ, తా నేల యరుగుదెంచు(,
గుంటిసారథితో నల్ల కుముదవైరి,
నరనుతాటోప! యోబయనరసభూప! 179

వ్యాఖ్య :- ఇందు సూర్యుడు చేయుపనులను, ప్రతాపమే చేయుచుండుట వలన సూర్యునితో పని యేమని వర్ణించుటవలన ప్రతీపాలంకారము యైనది.

అనుమానము ;—

భువి సాధనసంపదచే
నవిరళస్ఫూర్తి సాధ్యమనుమేయముగా
వివిధశ్లేష విశేషా
ద్వ్యవియుత మనుమాన మయ్యె; నది యెట్లన్నన్. 180

వ్యాఖ్య :- చమత్కార విశేషముచే సాధనముచే సాధ్యమును నుమానించుట అనుమానాలంకారము.

సీ. కమలాక్షు(డీమేటి కాం(బోలు(; గా కున్న(
గరముల శంఖచక్రములు గలవె?

కమలారి యీరాజు కాఁబోలుఁ; గా కున్న
సకలకలావిలాసములు కలవె?
కమలాప్తుఁ డీప్రౌఢ కాఁబోలుఁ, గా కున్న
నధిగతమండలవ్యాప్తి గలదె?
కమలజుం డీస్వామి కాఁబోలుఁ, గా కున్నఁ
జతురాననవచఃప్రశస్తి కలదె?

తే. యనుచుఁ గొనియాడుదురు నిన్ను నంగ, వంగ
మాళ, వావంతి, గౌళ, నేపాళ, చోళ,
కుకురు, కురు, పాండ్య, శక ముఖక్షోణిపతులు
నరసుతాటోప! యోబయనరసభూప 18

వ్యాఖ్య :- ఇందు శంఖచక్రాది సాధనముచే కమలాక్షమలి? సాధ్యములక్ష్మిసాధింపబడినది. ఇది శ్లేషగర్భమగు అనుమానము.

కావ్యలింగము:—

క. హేతువు వాక్యార్థంబై
యాతతవిస్ఫూర్తితోఁ బదార్థంబును నై
ఖ్యాతిఁ గనఁ గావ్యలింగం
బై తగు సత్కృతులయందు; నది యెట్లన్నన్. 18

వ్యాఖ్య :- కార్య సాధనమునకు కారణమయిన హేతువు పదరూపమునగాని, వాక్యరూపమునగాని ప్రయోగించిన కావ్యలింగము.

వాక్యార్థహేతుకము:—

మ. అరుదై పొల్పగు 'సోబిరాజు నరసింహా' యన్న యష్టాక్షర
వరమంత్రం బిదె యెల్లకాలము నరుల్ వాక్రువ్వ సిద్ధించుఁబ
కరు, లాందోళిక, లశ్వముల్, విభవముల్, గ్రామంబు, లత్యు

జ్జ్వలాంగ, బరముల్, సొమ్ములు, పల్లకీల్, పరిణయప్రారంభ
సంరంభముల్. 183

వ్యాఖ్య :- ఆ నగరమందలి జనులు "పోచిరాజు నరసింహా" అను అష్టాక్షర మంత్రమును జపించుట వలన సుఖముగా జీవించుచున్నారు. ఇందు అష్టాక్షర వరమంత్రం జపియెల్ల కాలము నరుల్ వ్రాక్రున్న అను వాక్యమును ప్రయోగించుట వలన వాక్యా పదార్థ హేతువు.

పదార్థహేతుకము:—

క. గురునఖదళితక్షతిపా
కరిచిత్రితభిత్తికలితఘనమణివీక్షా
పరిశోభయుతములై నీ
యరిపురములఁ [illegible] హరులు నృసింహా! 184

వ్యాఖ్య :- నరసరాజు శత్రుపట్టణములలో గోడలపై చిత్రించబడిన ఏనుగుల కుంభస్థలములనుండి ముత్యములు రాలగా సింహాలన్నియు శాంతించుచున్నవి. ఇందు సింహములు కోపము తగ్గుటకు కారణము "మణివీక్షణము" అను పదార్థము కూర్చుట వలన పదార్థహేతువను కావ్యలింగాలంకారమయినది.

అర్థాంతరన్యాసము:—

క. మహి విశేషంబుచేత సామాన్యమును, ప్రబ
సక్తసామాన్యమున విశేషము సమర్థి
తముగ నర్థాంతరన్యాస మమరు చుండు
నెలమి రెండు విధంబులై, యెట్లటన్న. 185

వ్యాఖ్య :- విశేషముచేత సామాన్యము, సామాన్యముచేత విశేషము గాని సమర్థించినచో అర్థాంతర న్యాసమగును.

విశేషసమర్థితసామాన్యార్థాంతరన్యాసము:—

క. విమలాత్ముఁ డెచట నుండిన
విమలుం డగు, నె ట్లటన్న వినుము సురాగా
రమునఁ జనించియు నీయశ
మమలస్థితి గాదె యొంబయ్యప్రభువరసా! 186

వ్యాఖ్య :- విమలాత్ముడు ఏచట ఉన్నను విమలాత్ముడే నీ కీర్తి ఆకాశమున చరించినను విమలమే యగుటవలన "కీర్తి" అను విశేషముచే సామాన్యమును సమర్థించుటవలన అర్థాంతరన్యాసమయినది.

సామాన్యసమర్థితవిశేషార్థాంతరన్యాసము:—

చ. జలనిధిరాజకన్యకనుసన్న మెలంగుచునుండు, వాణియుఁ
మెలఁగును మాటలోన, నెలమిం జెయినన్నఁజరించుఁగీర్తి, నీ
లలితభుజోపగూహనవిలాసము మానదు ధాత్రి, సద్గుణో
జ్జ్వల!నరసింహ! మంత్రబలవంతులకింతులు చిక్కుటబ్రమే?

వ్యాఖ్య :- లక్ష్మి, సరస్వతి, కీర్తి, భూదేవులు, నీ వశమై యున్నారు. అనునది విశేషార్థము మంత్రబలవంతులకు స్త్రీలు చిక్కుట అనునది సామాన్యార్థము ఇందు సామాన్యార్థముచే విశేషార్థము సమర్థింపబడినది.

యథాసంఖ్యము:—

క. సమముగ నేవరుసఁ బదా
ర్థము లుద్దిష్టంబు లయ్యెఁ దగ నాపర్యా
యమున ననూద్దిష్టములై
యమర యథాసంఖ్య మయ్యె; నది యెట్లన్నన్. 188

వ్యాఖ్య ;- పదార్థములు ఏక్రమమున ఉద్దేశించబడినవో అదే క్రమమున పర్యాయమున ఉద్దేశించినవో యథా సంఖ్యాలంకారమగును.

చ. వరకరుణా, ధరాభరణవైభవ, సద్గుణ, బుద్ధిచాతురీ,

పరమవిభుత్వ, పావనవిభా, బల, ధైర్యవిజృంభణంబులన్
వరుస హరిం, గిరిం, గలశవార్నిధి, గీర్నిధిఁ, శూలిఁ, గీలి, నా
కరిఁ, గిరి గెల్తు వౌర! త్రిజగన్నుత! శ్రీనరసింహభూవరా!

వ్యాఖ్య :- నరసరాజు కరుణయందు హరిని, ధరాభరణమున గిరిని, వైభవ సద్గుణమున కలశవార్నిధిని, పరమ విభుత్వమున శూలిని, పావన విభయందు గీలిని, బలమున కరిని, ధైర్యమున గిరిని గెలిచెదవు. అని ఉద్దిష్టములకు క్రమముగా అనూద్దిష్టములు వర్ణించబడినది.

అర్థాపత్తి:—

క. వరుస నొకానొక వస్తువు
గిరికొన వస్త్వంతరంబు కిముతన్యాయ
స్ఫురితంబై చనుదెంచఁగ
ధర నర్థాపత్తి యయ్యెఁ దగ; నెట్లన్నన్. 190

వ్యాఖ్య :- ఒక అంశమును చెప్పినప్పుడు వేరు చెప్పవలసిన పని లేదు (కిముతన్యాయము) అను అర్థము సిద్ధించునట్లుగా వర్ణించుటవలన అర్థాపత్తి అను అలంకారమగును.

సీ. అమరశైలము చిన్నదంతగాఁ దలపోసి,
ఈశాచలము దారమెత్తుఁ జేసి,
వెలయు మంథానాద్రి వేళ్ళతోఁ బెకలించి
మైనాక మబ్ధిలోఁ ద్రొక్కఁ జేసి
అనుపమావంధ్య వింధ్యస్ఫూర్తి నిలఁ ద్రొబ్బి
మలయాగ ముర్వికి వెలి యొనర్చి
యల క్రౌంచగిరికి రంధ్రాన్వేష మొనరించి
వలిగుబ్బలికి వింత వణఁకు గూర్చి
తే. యదరు నీ ధైర్యమనిశ మెవ్వరగిరులు
సాటిరా వని మఱి వేఱ చాటనేల ?

పోఁచిరాజాన్వయాంభోధిపూర్ణచంద్ర!
వైరిగజసింహ! మోజయమారసింహ! 191

వ్యాఖ్య :- ఇందు పరువరాజు ధైర్యము అన్ని కొండలను అతి క్రమించినట్లుగా వర్ణింపబడినది. ధైర్యము ముందు ఇతర వస్తువుల అల్పత్వము వెలుగా అడుగనేల అను అర్థమున ప్రయోగించుట వలన అర్థాపత్తి అలంకారము అయినది.

పరిసంఖ్య :—

క. తలఁపఁగ నొకటి యనేక
స్థలముల సంబంధసంగతం బగు నెడలన్
బలిమి నొకయెడనె నిలుపుట
వెలయుం బరిసంఖ్య యగుచు; విను మెల్లన్నన్ 192

వ్యాఖ్య :- ఒకేసారి పెక్కు స్థలములయందు సంభవించినట్లుగా ఒకే వస్తువును ఒకే స్థలమున నియమించుట పరిసంఖ్యాలంకారమగును.

సీ. అందమై, త్రిభువనానందమై, జితకుంద
బృందమై నభమున బెరయు నద్ది?
పాండురమై, భృగుతర క్తపంక్తమై సమరవి
శ్శంకమై వినుతింపఁ జాయు నద్ది?
తోరమై దానైకధీరమై, సజ్జనా
ధారమై ధారుణిఁ దవరు నద్ది?
తండమై, చండిమాఖండనమై, సంభృతా
జాండమై దండిమై నలరు నద్ది?
తే. వినుము నీ కీర్తి, నీభుజానిర్తతకృపాణి
నీ కరము, నీచయ కాంతి నెఱయఁ గాదు
విధుపాండుత్వ, కాదు కుపి, కాదు వేల్పుమ్రాను
గాదు రవిబింబ. మోజభూకాంతునరస. 193

వ్యాఖ్య :- అందమైన భూలోకములకు ఆనందము కూర్చునది నరసరాజు కీర్తి, కాని చంద్రబింబము కాదు. పట్టినయు, పొగడబడునది అతని కత్తిగాని వజ్రాయుధము కాదు. దాతలకు ఆధారమైనది అతని కరముగాని, కల్పవృక్షముకాదు బ్రహ్మాండమును ఆక్రమించినది అతని ప్రచండముగాని, సూర్యబింబము కాదు అని వర్ణింపబడినది.

ఉత్తరము :—

క. ఎత్తఱి నున్నైయుంబో
నుత్తరమునఁ బ్రశ్న, మఱియు నుత్తరమును; వెసన్
మొత్తమయి పొల్చు నెత్తఱి
నత్తఱి నుత్తరము నెసఁగు; నది యెట్లన్నన్. 194

వ్యాఖ్య :- ఉత్తరముచే ప్రశ్న యూహింపనట్లుగాను, ప్రశ్నోత్తరమాలికగాను వర్ణించినట్లయిన ఉత్తరోత్తి యను అలంకారమగును.

ఉత్తరోన్నేయప్రశ్నోత్తరము :—

సీ. అలరారు పూఁదీవ యని తలంచితిఁ గాని
యబల! నీతనువల్లి యగుట యెఱుఁగ
నాలోలపల్లవం బని భ్రమించితిఁ గాని
చెలువ! నీకేసన్న సేయు టెఱుఁగ
నళిబాలికాజాల మనుచుఁ జూచితిఁ గాని
సుదతి! నీచికురముల్ సుమ్ము టెఱుఁగ
నల కోకిలాలాప మనుచుఁ దలఁచితిఁ గాని
పడఁతి! నీ వెలుఁగు కీర్తి కలదని టెఱుఁగ
తే. నలుక చాలింపు మనుచు నుత్సహించెనృపతి
తావకోద్భటధాటికిఁ దల్లడిల్లి
యడవులకు నేఁగి కులకాంతలకు వదరిను
నరసు తాటోప! యోబయనరసభూప! 195

వ్యాఖ్య :- ఇందలి నాయకుని వాక్యములచే "నరసభూపాలుని శత్రురాజులు తమ భార్యలను ఎట్లు ఊరడించెనో అను ప్రశ్న ఊహించ బడినది.

ప్రశ్నోత్తరమాలికోత్తరము :—

ఉ. ఎవ్వఁడు దేవతాగురుఁ? డహీనశయానుఁ; డవక్రవిక్రముం
డెవ్వఁడు? రామభద్రుఁడు; మహీవలయైకధురాధురంధరుం
డెవ్వఁడు భోగిభర్త; జగదేకవిజృంభితదానదీక్షితుం
డెవ్వఁడు? తోచిరాజునరసేంద్రుఁడె వార్ధిపరీతమేదినిన్. 196

వ్యాఖ్య :- ఇందు ప్రశ్న, సమాధానములు మాలారూపమున వర్ణించుట వలన అర్థాపత్తి అలంకారమైనది.

వికల్పము :—

క. సమబలయుతవస్తువులకు
సమితవికల్పన మొనర్ప ననఘాలంకా
రము తద్జ్ఞులమతమున నది
యమరు వికల్పం బనంగ; నది యెట్లన్నన్. 197

వ్యాఖ్య :- తుల్యబలముగల వస్తువులకు వికల్పము వర్ణించబడినచో వికల్పాలంకారమగును. ఈ రెండువస్తువులకు ఔపమ్యమూలకమగు విచ్ఛిత్తి కలిగియుండవలయును.

సీ. 'అలఘుకాంచనమయస్థలనివాసము మేలొ?
కాంచనస్థలవాసకలన మేలొ?
పుండరీకంబుల దండ నుండుట మేలొ?
పుండరీకంబుల దండ మేలొ?
మహనీయవాహినీమధ్యసంస్థితి మేలొ?
వాహినీశ్వరమధ్యవసతి మేలొ?

మహిషసహవాసవిహారణంబులు మేలో?
మహిషీసహవాసమహిమ మేలో?
తే. శైలకటకాశ్రయంబులు మేలో! యతని
యంఘ్రికటకాశ్రయము మేలో! యధిపులార!'
యనుచు నీశాత్రవులమంత్రు లనువయింతు
రరిజయాటోప! తోరగంటినరసభూప! 198

వ్యాఖ్య :- ఇందు వికల్పము గోచరించుచున్నది. శబ్దసాధర్మ్య మూలకమగు ఔపమ్యముచేత, సుందరత్వము గోచరించుచున్నది. కాంచనము=బంగారము, ఉమ్మెత్తచెట్టు పుండరీకము= తామర, పులి,వాహిని =సేన, నది=మహిషి, రాణి, గేదే అని వికల్పార్థమును గ్రహింపవలయును.

సముచ్చయము :—

క. మిగుల గుణక్రియ లెక్కుడ
యుగపత్ప్రాప్తంబులుగ సముచ్చయము కృతిఁ
బొగడఁ దగుఁ ద్వివిధంబై
యగణితకవివినుత మగుచు; నదియెట్లన్నన్. 199

వ్యాఖ్య :- గుణములు, క్రియలు ఒకేసారి సంభవించినట్లు వర్ణింపబడినచో సముచ్చయము అను అలంకారమగును.

గుణసముచ్చయము :—

క. నరసింహశౌర్యశోభా
స్ఫురణంబున జగము లెల్ల శోణము లయ్యెన్

బరరాజవదనవితతులు
హారినీలనిభంబు లయ్యె ననవరతంబున్. 200

వ్యాఖ్య :- ఇందు ఎరుపు నలుపు గుణములు ఒకేసారి కలిగినట్లు వర్ణింపబడినవి. కావున గుణ సముచ్చయము అయినది.

క్రియాసముచ్చయము :—

చ. అలకలు ముట్టి ముట్టి, జఘనాంబరముం గికిఁ గిట్టి కిట్టి గు
బ్బలు రతిఁ బట్టిపట్టి, కరపల్లవముల్ నులిపెట్టి పెట్టియుం
జెలువగు తారహారములు చిక్కులు పెట్టు; నృసింహ! నీద్వివ
ల్లలన వనాలి కేఁగ, విటలక్షణ లక్ష్యములై మహీజముల్.

వ్యాఖ్య :- ఇందు క్రియలకు యోగపద్యము చెప్పబడినది.

ద్వితీయసముచ్చయము :—

క. హాయక ఖలేకపోత
న్యాయమున ననేకకారణము లొకకార్యం
బేయెడ సాధింపఁగ నుత
మై యపరసముచ్చయాఖ్య మగు; నెట్లన్నన్. 202

వ్యాఖ్య:- ఒక కార్యమును సాధించుటకు పెక్కు కారణము లున్నట్లు వర్ణించినచో సముచ్చయము అను అలంకార భేదము అగును.

క. శూరతయును, ధీరతయు, ను
దారతయు, గభీరతయును, ధార్మికతయు నీ
కారణజన్మస్ఫురదవ
తారము సూచించె నోబళధరణిపునరసా! 203

వ్యాఖ్య :- ఇందు అవతారము కారణము. దీనికి శూరతా, ధీరతా ఉదారతా, గభీరతా అను పెక్కు కారణములు వర్ణించబడినవి.

సమాధి:—

క. కారణ మొక్కటి కార్యము
ధారుణి సాధింపఁ గాకతాళీయమునం
గారణము వేఱొకటి రా
నాయాధి సమాధి యయ్యె; నది యెట్లన్నన్. 204

వ్యాఖ్య:- ఒక కార్యమును సాధించుటకు ఒక కారణము ఉండగా కాకతాళీయన్యాయాను సారముగా మరొక కారణముచే ఈ కార్యము సాధింపబడినట్లుగా వర్ణించుట సమాధి అను అలంకారమగును.

చ. అని మొన శ్రీనృసింహవసుధాధిపుత్రిపచమూసమూహముం
గనుఁగొని యద్భుతం బొదవ భూపవజీవులు వేళ్ళు నోళ్ళఁ
జొనుపఁగఁ గాకతాళీయకోభఁ దదీయ నఖాంగుళీవివే
కనములు ప్రాణరక్షణవిచారధురీణము లయ్యె వారికిన్. 05

వ్యాఖ్య :- నరసభూపాలుని సైన్యమునుచూసి శత్రురాజులు ఆశ్చర్యముతో నోటిపై వేళ్ళుపెట్టుకొనిరి, కాకతాళీయముగా ప్రాణ రక్షణకయి అట్లు చేయుచుండిరని భావించిరి.

భావికము:—

క. క్షితిలోన నతీత మనా
గతమును బ్రత్యక్షమువలెఁ గన్పట్టుట య
ద్భుతవిరూపసూక్తికథనం
బతిశయముగ భావికాఖ్య మగు; నెట్లన్నన్. 206

వ్యాఖ్య :- కవి తన వర్ణనా చాతుర్యముచే జరిగిపోయిన దానిని సాటిలేని దానిని ప్రత్యక్షముగా వర్ణించుట భావికము అను అలంకారమగును.

మ. వరవల్గావిభవంబు దష్టభుజగవ్రాతంబుగా సింగిణుల్
గురుపక్షద్వితయంబు గాఁగ నరసక్ష్మోణీశ్వరారూఢమా
తురగోత్తంసము,నిందిరాహృదయనాథుంబాల్పుప్రత్యక్షబం
ధురపక్షీంద్రునిలీలఁ జూచు సహితస్తోమంబు భీమంబుగన్.

వ్యాఖ్య :- నరసభూపాలుఁడు అధిష్ఠించిన గుఱ్ఱము సర్పములను నోటదాల్చి, రెక్కలను ధరించిన గరుత్మంతునివలె శత్రువులు ప్రత్యక్షముగా చూచుచుందురు. ఇది భూతభావికము వర్ణింపబడినది.

ప్రత్యనీకము:—

క. పగవాఁడు సమర్థుఁడుగా
మగఁటిమి వెస నతనిమీఁద మార్కొన కిల నా
పగవానిహితుల నొంచుట
యగుఁ గృతులం బ్రత్యనీక; మది యెట్లన్నన్. 208

వ్యాఖ్య :- బలవంతుడగు శత్రువును ఎదిరింపలేక అతని మిత్రుని బాధించినట్లు వర్ణించినచో ప్రత్యనీకాలంకారమనబడును.

క. నీదురవగాహశౌర్యము
భేదింపఁగ లేక విమతపృథివీశుఁ డనిన్
భేదించు నృసింహ భవ
న్మోదురభయదప్రతాపమిత్రునిమిత్రున్. 209

వ్యాఖ్య :- నీ శత్రురాజులు నీ శౌర్యమును భేదింపలేక మిత్రుడగు మిత్రుని (సూర్యుని) భేదించుచున్నాడు. ఇది శ్లేషతో సంయోగము చెందినది.

వ్యాఘాతము:—

క. ఒకఁ డొకటిచేత నొకపని
నకలంకతఁ జేయ, దాని నా హేతువుచే

నొకఁడు మఱి వేఱె చేయఁగఁ
బ్రకటవ్యాఘాత మెన్నఁబడు; సట్లన్నన్. 210

వ్యాఖ్య :- ఒకడు సాధించిన సాధనమే వేఱొకని చేతిలో విరుధ కార్యము సాధించినట్లు వర్ణించినచో వ్యాఘాతమను అలంకారమగును.

క. రాజీవబాంధవుఁడు నిజ
తేజమున నొనర్చుఁ బ్రిజగతీ తాపము, న
వ్యాజవిరాజిత తేజో
రాజిఁ హరియింతు వోబగాజునృసింహా! 211

వ్యాఖ్య :- సూర్యుఁడు తన తేజస్సుచే ముల్లోకములను తపింప చేయుచుండగా, నీ తేజస్సుచే లోకములోని తాపమును హరించుచు న్నావు.

సూర్యుడు ఏ సాధనముచే కార్యమును సాధించుచున్నాడో అదే సాధనముచే కార్యమును సాధించినట్లు వర్ణించుటవలన ప్రత్యనీకాలంకార మగును.

పర్యాయము:—

క. ఏకాధేయం బరయ న
నేకాధారంబులందు నిర వై క్రమముం
జేకొనఁ బర్యాయంబు మ
హాకవిసంస్తుత్య మయ్యె; నవి యె ట్లన్నన్, 212

వ్యాఖ్య :- ఒకే వస్తువు అనేకాధారములందు కాలభేదమున్నట్లు వర్ణించుట పర్యాయాలంకారమనబడును.

సీ. కందర్పహరునందుఁ గనువిచ్చఁగా నేర్చి
శరవణోద్భవునందు శక్తి యెఱిఁగి

రాముసం దచలాంబరముఁ గట్టఁగా నేర్చి
జలధిలంఘనమునందు జంగ యెఱఁగి
ఘటజునం దుభయపక్షములఁ బొర్లఁగ నేర్చి
వెస ద్రౌణియెడఁ బాలు వేఁడ నెఱఁగి
మొగి వృకోదరునందు ముష్టి పూనఁగ నేర్చి
విజయునియెడఁ గర్ణవేధ యెఱఁగి
తే. యనుదినంబును నభివృద్ధిఁ దనరు శౌర్య
శిశువు భవదీయదోః స్తంభజృంభమాణ
ఖురళిఁ గౌక్షేయచాలనస్ఫురణ మెఱఁగె
వైరిగజసింహ! యోబయనారసింహ! 213

వ్యాఖ్య :- ఇందు శౌర్య శిశువునకు అనేకములగు ఆధారమున్నట్లుగా వర్ణించుటవలన పర్యాయము అను అలంకారమనబడును.

సూక్ష్మము :—

క. ఈక్షితిఁ దలపోయుననం
లక్షితసూక్ష్మార్థకౌశలప్రకటనపై
చక్షణ్యము సూక్ష్మం బగు
నక్షీణకవిప్రశస్త; మది యెట్లన్నన్. 214

వ్యాఖ్య :- సామాన్యులకు తెలియని సూక్ష్మార్థమును ఆకారేంగితములచే ప్రకాశింపచేయుట "సూక్ష్మము" అను అలంకారమగును.

ఉ. ప్రాణమువంటి నాకు నిజభావము దాఁపఁగఁ జెల్లునమ్మ! నీ
ప్రాణవిభుం బ్రభూతగుణబంధునకుఁ దెల్పఁగదమ్మ! యంచు వి
న్నాణముగా సఖీజనాలు వల్ల డెలం గదియంగ సైకత
శ్రోణియురంబుమీఁద నఖసూచిక నేర్చెనృసింహభూవరా!

వ్యాఖ్య :- "ఊరంబుమీఁది నఖసూచికను" చూపుట వలన నాయిక తనప్రియుడు నరసింహుఁడు అని తెలుపుచున్నది. ఇందు "ఆకారేంగితముచే" సూక్ష్మార్థమును వ్యక్తము చేయుట వలన "సూక్ష్మము" అను అలంకారము అగుచున్నది.

ఉదాత్తము :—

క. విశ్వోన్నతమై చెలఁగెడు
నైశ్వర్యము గలుగువస్తు వభినుతి చేయన్
శాశ్వత మగుచు నుదాత్తము
విశ్వంభరలోనఁ బొల్చు; వినుమెల్లన్నన్. 316

వ్యాఖ్య :- ఒక వస్తువును ఐశ్వర్యయుక్తముగా వర్ణించినచో.... ఉదాత్తమను అలంకారమగును.

మ. నృపు లర్పించినఁజేడెలూడ్చు పెలికిన్ నేర్పొప్పఁగా
గుప్పఁగా
నెపుడుం జల్లినముగ్గుము త్తెములు, ధాత్రీశాంగదస్వర్ణచూ
ర్ణపుఁబ్రోవుల్ దగునిగ్గృహాంగణములం దాధాత్రిధాత్రీధరా
ధిపముల్ స్వవ్యయభీతనిన్ గొలుచురీతిన్ శ్రీనృసింహాధిపా!

వ్యాఖ్య :- ముత్యము, బంగారము నరసరాజును ఆశ్రయించియున్నట్లుగా వర్ణించుటవలన ఉదాత్తమను అలంకారము.

పరివృత్తి :—

గీ. సమమిచ్చి సమము గొను, న
ల్పము నిచ్చి యనల్పముఁ గొను, భావింప నన
ల్పము నిచ్చి యల్పముం గొను
నమరుం బరివృత్తి త్రివిధమై; యెల్లన్నన్. 317

వ్యాఖ్య :- సమానమైనది ఇచ్చి సమానమైనది గ్రహించుట, అధికమైనది ఇచ్చి, అల్పమైనది గ్రహించినట్లు వర్ణించుట, అల్పమైనది ఇచ్చి

అధికమైనది గ్రహించునట్లు వర్ణించుట అను మూడు విధములుగా పరివృత్తి అను అలంకారము.

సమపరివృత్తి :—

క. శ్రుతి, హృదయ, రత్నభూషా
కృతులు కృతుల్ నీకు నొసంగి కృతులు నృసింహ
క్షితివర! నీచేఁ గాంతురు
శ్రుతిహృదయాభరణములు విశోభితలీలన్, 219

వ్యాఖ్య :- ఇందు కవులు శృతి హృదయ రత్న భూషాకృతు లగు కుతులను ఇచ్చి శృతి హృదయరత్న భూషలు గ్రహించుచున్నారు. అని సమమైనది ఇచ్చి సమమైనది గ్రహించబడినది. శృతి=చెలి; హృదయము= మనస్సు, కృతులు=నేర్పరులు.

అధికదానాల్పాదానా పరివృత్తి :—

క. నరసింహ! నీదు వైరులు
కరి, సింహ, లులాయ, భల్ల గవయా, హివరం
పరకుఁ దమగృహాము లొసఁగుచు
వరుస భజింతురు తదీయవనమందిరమున్. 220

వ్యాఖ్య :- నరనరాజు శత్రువులు తమ గృహములను ఏనుగులకు సింహములకు యిచ్చి, వాటి గుహలను వీరుగ్రహించుచున్నారు. యిందు ఆధికమయిన తమ గృహములను యిచ్చి, అల్పమయిన తమ గుహలను స్వీకరించినట్లుగా వర్ణించుటవలన "అధిక దానాల్పదానపరివృత్తి" అలంకారమయినది.

అల్పదానాధికాదానపరివృత్తి :—

క. నరతనువు నీకరానికి
నరి యొసఁగి నృసింహభూప! యనువమరంభా

పరిరంభగుంభసంభ్రమ
భరితామరతాళుభప్రభావముఁ జెందున్. 221

వ్యాఖ్య :- నీ శత్రువులు నీ కత్తికి తమ శరీరమును అర్పించి స్వర్గమునురంభాదుల పరిష్వంగమున దేవత్వమును పొందుచున్నారు. ఇందు అల్పమయిన శరీరమును యిచ్చి అధికమైన దేవత్వము పొందినట్లుగా వర్ణించుటవలన అల్పదానాధికాదాన పరివృత్తి అను అలంకారమయినది.

కారణమాల :—

క. ఇల నుత్తరోత్తరములకుఁ
బొలుపొందఁగఁ బూర్వపూర్వములు హేతువులై
యలరఁగఁ గారణమాలిక
యలంకరణరాజ మయ్యె; నది యెట్లన్నన్. 222

వ్యాఖ్య :- ఇందు పూర్వము త్తరోత్తరంబు కారణమయినచో కారణమాలాలంకారమగును. అనగా మొదటి కారణము రెండవ దానికి, దానికి మూడవది, ఈ విధముగా విశేషణ మగుచుండును.

మ. హరిపాదాంబుజపూజనాభిరతిచే నైశ్వర్య, మైశ్వర్యచాతురిచే సజ్జనరక్షణంబు, సుజనస్తోమావనస్ఫూర్తిచేఁ
జిరపుణ్యంబులు, పుణ్యవాసనలచేఁ జెన్నొందుసత్కీర్తియున్
నరసింహాధిప! నీకె పొల్చు బుధసంతానైకచింతామణీ. 223

వ్యాఖ్య :- ఇందు హరిభక్తి శ్రీశ్వర్యమునకు, ఐశ్వర్యము సజ్జనరక్షణకు, సజ్జన రక్షణ పుణ్యమునకు, పుణ్యము కీర్తికి కారణము అవి వర్ణించుట వలన కారణమాలాలంకారమయినది.

ఏకావళి:—

క. ధరఁ బూర్వపూర్వమున కు
త్తరోత్తరము క్రమనమగ్రత విశేషణమై

పరఁగిన నేకావళి యన
నరుదగు సత్కృతులయందు; నది యెట్లన్నన్. 224

వ్యాఖ్య పూర్వ, పూర్వమునకు ఉత్తరోత్తరము విధిరూపమున విశేషణముగా నిబంధించినచో ఏకావళి

క. అవనిధవాస్థానంబులు
కవియుతములు; కవులు రచితకావ్యులు; కావ్య
వ్యవహారము లమితభవ
న్నవనవగుణభూషితములు నరసింహనృపా! 225

వ్యాఖ్య :- ఇందు రాజాస్థానములకు కవులును, కవులకు కావ్యములును, వానికి నరసరాజు గుణములు విశేషములుగా వర్ణించుటవలన ఏకావళి అను అలంకారమయినది.

మాలాదీపకము:—

క. మహిఁ బూర్వపూర్వమునకున్
రహి మీఱఁగ నుత్తరోత్తరము రమ్యగుణా
వహముగ మాలాదీపక
మహీనవిఖ్యాతిఁ జెందు; నది యెట్లన్నన్. 226

వ్యాఖ్య :- పూర్వపూర్వమునకు ఉత్తరోత్తరము ఉత్కృష్టముగా ఉన్నట్లు వర్ణించినట్లయిన మాలాదీపకమగును.

క. గురుచాపముచే శరతతి,
శరతతిచే శత్రుశిరము, శత్రుశిరముచే
ధర, ధరచే నీబాహువు
పరిలబ్ధం బయ్యె నోబపార్థివనరసా! 227

వ్యాఖ్య :- చాపముచే శరతతి, శరతతిచే శత్రుశిరస్సు, శిరస్సుచే ధర, ధరచే నీ బాహువు ఉత్కృష్టములయ్యెను. ఇందు ఉత్తరోత్తరము ఉత్కృష్టముగా వర్ణించుటవలన మాలాదీపకము అను అలంకారము.

సారము:—

క. నిరవధిక ముత్తరోత్తర
నిరతోత్కర్షంబు దెలుప నిఖిలకృతులయం
దరుదై తగు సారాలం
కరణము కవివినుత మగుచుఁ గడు; నెల్లన్నన్. 228

వ్యాఖ్య :- పూర్వము పూర్వము కంటెను, ఉత్తరోత్తరము ఉత్కృష్టమయిన సారాలంకార మగును.

సీ. స్థావరజంగమాధారముల్ త్రిజగంబు
లల జగంబు లజాండములఁ జెలంగు
నాయజాండము లుండు హరిరోమకూపమం
దాశౌరియును భోగిపై శయించు
నాభోగి జలధికోణావాస మొందు, నా
కదలి కుంభజుచులుకంబుఁ జెందు
నాకుంభజుఁడు నింగి కేకఖద్యోతాభుఁ
డానింగికబరియై యతిశయిల్లు

తే. నీయశోలక్ష్మి, కక్షీణనీతిచతుర!
చతురుదధి మేఖలావృతక్షితిధురీణ
చటులభుజదండ! దండితోత్కటమదారి
వీరపరివార! రాయబభూవిభునృసింహ! 229

వ్యాఖ్య :- ఇందు స్థావర, జంగమ, లోక, బ్రహ్మాండ, హరి రోమ కూప, భోగి, జలధి, చళుక, కుంభజ, కీర్తులు ఒకదానికంటె ఒకటి ఉత్కృష్టములని వర్ణించబడినవి కావున సారాలంకారము.

క. రసవత్ప్రేయము, లూర్జ
స్విసమాహితములును నిచట వివరింపఁగ లే
దసమరసప్రకరణమున
రసభావాద్యుపనిబద్ధరసములు గానన్. 230

వ్యాఖ్య :- రసభావాద్యలంకారములు లక్షణము రసప్రకరణము లోని రసభావాదులను బట్టి తెలియును. రసము, మరియొక దానికి అంగమైన రసవదలంకారమగును. భావము మరియొక దానికి అంగమైన ప్రేయోఽలంకారము, రసాభాస, భావాభాసము మొదలగు అలంకారములగును. అన్యాంగములైనచో ఊర్జస్వి భావశాంతి అలంకారములగును.

ఉ. సొమ్ములు సొమ్ములుం గలయ సొంపులుప్పొడమురీతిఁ గావ్యజా
లమ్ములయం దలంకృతు లలంకృతులం గలయంగ శోభమై
నిమ్మహిం బొల్చుఁ దద్ఘటన మొక్కటితోఁ దిలతండులాప్తిరూ
పమ్మనఁ బాలునీరనయు భాతిఁ దగుం ద్వివిధత్వ మొందుచున్

క. తిలతండులరూపమ్మన
నలరుఁ జ సంసృష్టి; సంకరాఖ్యము పాల్నీ
రిల నేకమైనకైవడిఁ
దెలుపుం; దత్సంకరంబు త్రివిధము కృతులన్. 282

వ్యాఖ్య :- లోకమున అలంకారముల సంయోగమున సౌందర్యం కలుగునట్లుగా రూపకాది అలంకారములు సంయోగము వలన సౌందర్యం కలుగును. ఈ సంయోగము తిలతండూలాన్యాయమువలె నుండును. మరి యొకటి పాలు నీరువలె కలసి సంకరాలంకారమగును.

తే. ఎలమి నంగాంగిభావంబు, నేకవాచ
కానుబంధంబు, సందేహ మనఁగ; నిట్లు
పొలుచు సంసృష్టి, సంకరములకు వరుస
లక్ష్యముల నేర్పరించెద లలితఫణితి. 283

వ్యాఖ్య :- ఈ సంకరము అంగాంగి భావసంకరము, ఏకవాచకాను ప్రవేశసంకరము, సందేహసంకరము మూడు విధములు.

సంసృష్టి :—

క. హరిదబలాకులగిరికుచ
వరచందనరజములగు భవత్కీర్తికుచుల్

నిరవద్యసుధాంభోధి
స్ఫురణంబు వహించె నోబభూవరునరసా! 234

క. 'హరిదబలా చందనమయి
యొరుదగు' నను రూపకంబు నమృతాంభోధి
స్ఫురణంబుఁ దాల్చె ననియెడి
సరసనిదర్శనయుఁ బొల్చు సంసృష్టియనన్. 235

వ్యాఖ్య :- ఇందు "హరిదబలా" అనుచో రూపకాలంకారము "సుధాంబోధి స్ఫురణము" అనుచో నిదర్శనాలంకారము కాన అర్థాలంకార సంసృష్టి ఆయినది.

అంగాంగిభావసంకరము :—

క. అసిజిహ్వాభయదం బై
యసమమహాబలవిశేషహారియు నై, యి
వ్వసుధ భవద్భుజదండము
పొసఁగుఁ ఫణిమాడ్కి నోబభూవరునరసా! 236

క. 'అసిజిహ్వక' యను రూపక
మసమమహాబలవిశేషహారిశ్లేషం
బెసఁగు ఫణిమాడ్కి భుజ మను
దెస నంగాంగిత్వ మొందెఁ దెలియ నుపమతోన్. 237

వ్యాఖ్య :- ఇందు "ఫణిమాడ్కి" అనుచో ఉపమాలంకారము, "అసిజిహ్వ" అనుచో రూపకము "మాహాబల" అనుచో శ్లేషయు గలవు. ఇందుగల అలంకారములు సమకాయ సంకరము కలదు.

ఏకవాచకానుప్రవేశసంకరము :—

క. విశ్వామిత్రమదాసహ
శాశ్వతసౌభాగ్య మగుచు సతతోన్నత మై
విశ్వనుత! శ్రీనృసింహమ
హీశ్వర! నీయసి వసిష్ఠునీడనఁ బొల్చున్. 238

క. 'నీవాలు వసిష్ఠునివలె
నేవేళఁ జెలంగు' నన్న నేకపదవిశే
షావిర్భూతము లగుచుఁ
శ్రీ వెలయఁగ శ్లేష, ముపమ చెలఁగును నిచటన్. 239

వ్యాఖ్య :- ఇందు నరసరాజు కర్తి విశ్వామిత్రునిమదము అణచెడి వసిష్ఠుని వలెనున్నాడు. "విశ్వామిత్ర" పదమునందు శ్లేషయూ "వసిష్ఠునీడునఁబోల్చు" అనుచో ఉపమాలంకారము అయినది. ఇందు "వసిష్ఠ" శబ్దముచే రెండలంకారముల సాంకర్యము కలిగినది.

సందేహసంకరము :—

క. పాకారితురగ, రాకా
లోకారికళానుకారి, కోమలరుచియై
యేకాలము రంజిల్లును
నీకీర్తిమురారి యోబనృపనరసింహా! 240

క. ఇలఁ 'గీర్తి హంసి' యనుచో
సలలితగతి హంసివంటి సత్కీర్తి యొ కా
కిల కీర్తి యనెడు హంసియొ
తెలియదుపమ, రూపకంబు తేటఁగ నిచటన్. 241

క. ఈరీతిం గొని యలం
కారము లేర్పఱిచినాఁడఁ; గడమ లడవనే
నేరక వర్జించుట గాఁ;
దారయ విస్తారభీతి నాపాదింపన్. 242

వ్యాఖ్య :- ఇందు "నీ కీర్తిహంసి" అనుచో హంసవంటినత్కీర్తి అని ఉపమాలంకారమో, కీర్తి అనెడు హంసి అని రూపకాలంకారమో స్పష్టముగా తెలియకుండుటచే సందేహ సంకరము అను అలంకారము అయినది.

శా. మక్షామండువపండు వాభయుదదోర్మాహాత్మ్య! ధాటీమహా
తుక్షారప్రతిరుద్ధభూభువన! హిందూరాజ్యసంస్థాపనా!
ప్రాక్షిద్యోతకులోత్థితధ్వజపట! ప్రాయఃప్రసర్పద్యశః
ప్రక్షీరీకృతశర్వశంకణసమస్యాజాలకోలాహలా! 243

క. సాహిత్యభోజ! భూజన
సాహిత్యనిదాన! దానసంతాన! మహా
బాహావదానవాహా
రోహణరేవంత! లలితరూపజయంతా 244

వర్గపంచకరహితసుగంధివృత్తము:—


హార, హీర, సారసారి, హారశైల, వానవో
ర్వీరుహా, హిహార, శేషవేషహాసలాలన
శ్రీరసోరుయాశసాంశుశీల వైరివీరనం
హార! సారశౌర్యసూర్య హార్యవార్యసాహసా. 245

గద్యము. ఇది శ్రీహనుమత్ప్రసాదలబ్ధకవితాసారసారస్వతాలం కారనిరంకుశప్రతిభాబంధుర ప్రబంధకరసరచనాధురంధర ప్రబంధాంక వేంకటరాయభూషణ సుపుత్త్రితిమ్మరాజపౌత్త్రి సకలభాషావిశేష నిరుపమావధానశారదామూర్తి మూర్తి ప్రణీతం బైన నరసభూపాలీయం బనఁదగు నామధేయాంకితంబై పొల్చు కావ్యాలంకారసంగ్రహం బను మహాప్రబంధంబునం దర్థాలంకారవిభాగంబును, సంకర సంసృష్టి నిర్ణయంబు నన్నది సర్వంబును బంచమాశ్వాసము సంపూర్ణము.

—:సమాప్తం:—

అనుబంధం—1


నరసరాజు వంశవృక్షము




అనుబంధము_2

నాయక భేదములు

నాయిక (౧౬)




౧+౨+౧౨+౧ = ౧౬.



అనుబంధము - 4

వాచ్యోత్ప్రేక్ష-భేదములు

వాచ్యోత్ప్రేక్ష-భేదములు



హే. హేతువు.

ఫ. ఫలము.

స్వ. స్వరూపము.

గు. గుణనిమిత్తము


క్రి. క్రియానిమిత్తము.

వా. వాచ్యనిమిత్తము.

గ. గమ్యనిమిత్తము.

అనుబంధము-5

గమ్యోత్ప్రేక్ష—భేదములు



హే. హేతువు.

ఫ. ఫలము.

స్వ. స్వరూపము.

గు. గుణనిమిత్తము.

క్రి. క్రియానిమిత్తము.